# విషయ సూచిక

## అ


1 అడవి వృక్షములలో

2 అత్యున్నతమైన సింహాసనమందు

3 అత్యున్నత సింహాసనముపై

4 అత్యున్నత సింహాసనముపై ఆసీనుడా

5 అదిగదిగో అల్లదిగో

6 అదే అదే ఆ రోజు

7 అనురాగ దేవుడు

8 అనురాగాలు కురిపించె

9 అనుక్షణము

10 అన్ని నామముల కన్నా

11 అపరాధిని యేసయ్యా

12 అభిషేకం నా తలపైన

13 అమూల్య రక్తము ద్వారా

14 అంతులేని ప్రేమతో

15 అంజూరపు చెట్టొకటి

16 అందాల ఉద్యానవనమా

17 అలసిపోయిన విశ్వాసీ

18 అల్ఫాఓమెగయైన మహిమాన్వితుడా


## ఆ


19 ఆకాశమందున్న ఆశీనుడా

20 ఆకాశవాసులారా

21 ఆగిపోను నేను

22 ఆత్మస్వరూపుడా

23 ఆత్మతో నింపుమయ్యా

24 ఆత్మీయ గానాలతో నిన్నే

25 ఆదరణకర్తవు

26 ఆదరించు దేవుడు ఆదుకోను

27 ఆనందము ప్రభు నా కొసగెను

28 ఆనందం మహానందం

29 ఆనంద యాత్ర ఇది ఆత్మీయ యాత్ర

30 ఆపదకాలములో నా యెహోవా

31 ఆయనే నా సహాయము

32 ఆరాధనా ఆరాధనా ఆరాధనా ఆరాధనా

33 ఆరాధనా ఆరాధనా ఆరాధనా

34 ఆరాధనా .... ఆరాధనా దేవాదిదేవా

35 ఆరాధించెదను నిను

36 ఆశైతే వుంది నాలో

37 ఆశలన్నీ నీ మీదనే తీర్చవా ప్రభూ

38 ఆశ్రయదుర్గమా నా యేసయ్యా

39 ఆశ్రయ స్థలము

40 ఆశ్చర్యమైన ప్రేమ


## ఇ


41 ఇదిగో దేవా నీ జీవితం

42 ఇదిగో నీ రాజు

43 ఇదే నీకు అనుకూల
44 ఇంతగ నన్ను
45 ఇంతకాలం నీదుకృపలో
46 ఇకనైనగాని ఎప్పుడైనగాని
47 ఇశ్రాయేలు సైన్యమునకు

**ఈ**

48 ఈ స్థితిలో ఉన్నానంటే

**ఉ**

49 ఉత్సాహగానము చేసెదము
50 ఉన్నత స్థలములపై
51 ఉల్లసించే హృదయములు

**ఊ**

52 ఊహించలేని మేలులతో నింపిన

**ఎ**

53 ఎగురుచున్నది విజయపతాకం
54 ఎదగలేవు ఎదగలేగా
55 ఎన్ని తలచినా
56 ఎడబాయని నీ కృపలో
57 ఎడబాయని నీదు కృప
58 ఎల్లవేళలందు
59 ఎవరు నన్ను చేయి విడిచిన
60 ఎవరు సమీపించలేని
61 ఎండిన ఎడారి బ్రతుకులో

62 ఎంతకాలమో
63 ఎంతదూరమైన అది ఎంత
64 ఎంత మంచి దేవుడవయ్యా
65 ఎంత రమ్యములు
66 ఎందుకో నన్నింతగా నీవు
67 ఎందుకమ్మా దిగులు
68 ఎందుకయా ఇంత బాధ

## ఏ

69 ఏ కొండవాగులో
70 ఏ గుంపులో నున్నావో యెరిగి తెలుసుకో
71 ఏ ఘడియా కానీ నీవు లేకుండా
72 ఏ తెగులూ నీ
73 ఏ పాపమెరుగని యోపావనమూర్తి
74 ఏమున్నా లేకున్నా
75 ఏముంది నాలో నీ పరిశుద్ధత లేదే
76 ఏమని నేపాడెదన్
77 ఏమని నే పాడను యేసయ్యా
78 ఏలోయి - ఏలోయి లామాసబక్తానీ
79 ఏసమయమందైనా
80 ఏ క్షణమైన

## ఐ

81 ఐక్యతను ఇవ్వవా ప్రభూ
82 ఐక్యపరుచుమయ్యా

## ఓ


83 ఓ కరుణానిధీ

84 ఓ తల్లికన్నను... ఓ తండ్రికన్నను...

85 ఓ నా హృదయమా

86 ఓ ప్రభువా ఉజ్జీవము నిమ్ము

87 ఓ ప్రభువా ఓ ప్రభువా

88 ఓ పెండ్లి కుమారా...!

89 ఓ యేసు నీప్రేమ

90 ఓ విశ్వాసి నీవు మెలకువగా

91 ఓ సంఘమా - సర్వాంగమా

92 ఓ సోదరా... ఓ సోదరీ..


## క


93 కన్నతల్లి చేర్చునట్లు నన్ను

94 కన్నీటితో నిను అభిషేకింతును

95 కన్నీటి చుక్కలలోన

96 కన్నీరు తుడుచువాడా!

97 కన్నీళ్ళు విడిచి నీ పాదాలనే కడుగునా

98 కన్నీళ్ళతో విత్తనము

99 కన్నీరేలమ్మా కరుణించు

100 కరుణించి తిరిగి

101 కలువరిగిరిలో సిలువధారియై

102 కాపాడు కరములలో నన్ను

103 కాలం సమయం నాదేనంటు

104 కావాలి కావాలి పరిశుద్ధాత్మ
105 కీర్తినీయుడా క్రీస్తేసునాథుడా
106 క్రీస్తుని స్వరము విందును
107 క్రీస్తు సాక్షిగా నీవు ఉంటావా...
108 క్రీస్తేసు ప్రభువు
109 క్రీస్తేసువా నా ప్రియ నాయ
110 కుతూహల మార్భటమే
111 కుమ్మరి ఓ కుమ్మరి
112 కృప కనికరముల
113 కృపగల దేవా
114 కృపాక్షేమము
115 కృపామయుడా
116 కృపా సత్య సంపూర్ణుడా
117 కృపా క్షేమము
118 క్రైస్తవ జీవితం
119 కొంతసమయమే మిగిలినది
120 కోకొల్లలుగా ఉన్నారు
121 క్షమియించుము ఓ ప్రభువా

## గ

122 గతకాలమంత నిన్ను కాచిన
123 గడిచిన కాలం కృపలో మమ్ము
124 గాలి సముద్రపు అలలకు

125 గీతం గీతం జయ జయ గీతం
126 గురి యొద్దకే పరుగిడుచుంటిని
127 గొర్రెల గొప్ప కాపరీ నా యేసూ
128 గొర్రెపిల్ల వివాహోత్సవ

**చ**

129 చాలునయ్యా చాలునయ్యా
130 చాలును దేవా నీకృప
131 చిన్ని మనస్సుతో నిన్ను ఆరాధింతును
132 చిరకాల స్నేహితుడా
133 చింతలేదిక యేసు పుట్టెను
134 చూడాలని లేదా
135 చూడుము ఈ క్షణమే
136 చెప్పన సత్యము మహిమ యుక్తము

**జ**

137 జయజయ యేసు జయయేసు
138 జయా జయంబులు పాడుడి
139 జీవనదిని నా హృదయములో
140 జీవమునిచ్చిన పరమపిత
141 జీవితమెవ్వరికి
142 జుంటి తేనె ధారలకన్న యేసునామే మధురం
143 జైజై యేసురాజా
144 జ్యోతిర్మయుడా

## త

145 తల్లి ఒడిలో పవళించె బిడ్డవలెనే

146 తల్లిలా లాలించునూ

147 తండ్రి నిన్నే చూడాలనీ..

## ద

148 దయగల హృదయుడవు

149 దిగిరిమ్మ.....

150 దినములు గడుచుచున్నవి

151 దినమెల్లనే పాడిన కీర్తించిన

152 దేవ నడిపించుమా అనుదినము

153 దేవరనీ దీవెనలు

154 దేవా నా దేవా యెహోవా

155 దేవా నా ఆర్తధ్వని

156 దేవా నిన్నే నేకొనియాడెదన్

157 దేవా నీ తలంపులు

158 దేవుని స్తుతించుడి - ఎల్లప్పుడు

159 దేవునికి స్తోత్రము గానము

160 దేవుని స్వరూపము కలిగినవాడా

161 దేవుడే యేసు దేవుడే

162 దేవుడు మంచి చెడ్డలను

163 దేవుడు దేనికి శిల్పియును

164 దైవ జనమా

165 దైవ జనులు కావాలి
166 ధన్యము ఎంతో ధన్యము

**న**

167 నజరేయుడా నా యేసయ్యా
168 నడిపించు నా నావ
169 నన్ను దాటిపోకయ్యా
170 నన్నెంతగానో – ప్రేమించెనూ
171 నమ్మదగిన వాడవు సహాయుడవు
172 నమ్మి నమ్మి – మనుష్యులను
173 నమ్ముమురా – దేవుని బలమున్
174 నా అర్పణలు నీవు
175 నా కన్నుల కన్నీరు తుడచిన
176 నా కొండకోట నీవే
177 నాకు ఆశ్రయపురమైన యేసురాజా
178 నాకెన్నో మేలులు చేసితివే
179 నాతో..నీవు..
180 నా తోడుగా
181 నాతో మాట్లాడు ప్రభువా
182 నా దీపము – యేసయ్యా
183 నా దేశమును నా భారత దేశమును
184 నా ప్రాణ ప్రియుడా
185 నా ప్రాణమా – నా అంతరంగమా
186 నా ప్రాణమా – నా జీవమా

187 నా ప్రియుడా - యేసయ్యా
188 నా ప్రియుడా నా ప్రియ యేసు
189 నా ప్రియమైన యేసుప్రభు
190 నా ప్రియ యేసురాజా
191 నా మార్గమునకు దీపమైన
192 నా మార్గము - నా గమ్యము
193 నాలోన నీవు - నీలో నేను
194 నాలో యేసు ఉన్నాడు
195 నా విమోచకుడా యేసయ్యా
196 నా స్తుతులపైన నివసించువాడా
197 నా సంకటములన్నియు తీరిపోయె
198 న్యాయాధిపతియైన దేవుడు
199 నిబంధన జనులం
200 నిన్న నేడు నిరంతరం
201 నిను చూచు కనులు
202 నిన్నే ప్రేమింతును
203 నిలువెల్ల నను కడుగుము
204 నిషేదించబడినది రాయి
205 నీ ఆనంద తైలముతో
206 నీకేనయ్యా - నా ఆరాధన
207 నీ కృప గొప్పది నా యేసయ్యా
208 నీకృపయే నన్ను బ్రతికించింది
209 నీ కృప నిత్యముండును

210 నీటి వాగుల కొరకు
211 నీ చల్లని నీడలో
212 నీ చల్లనైన నీడలో
213 నీ చేతితో నన్ను పట్టుకో
214 నీ చేతిలో రొట్టెను నేనయ్యా
215 నీ జల్దరు వృక్షపు నీడలలో
216 నీ జీవితములో
217 నీతి నివశించె - లోకముల
218 నీతినీ భక్తినీ నెమరు వేయుమా
219 నీతిమంతుల గుడారములో
220 నీతో సమమెవరు
221 నీ దేవుని సన్నిదిని
222 నీ ధనము నీ ఘనము
223 నీ నామము స్తుతియింతును
224 నీ పాదం - మ్రొక్కెదన్
225 నీ ప్రేమ ఎంతో
226 నీ ప్రేమ మాధుర్యము
227 నీ ప్రేమా... నీ కరుణా
228 నీ ప్రేమే నన్ను ఆదరించేను
229 నీ బాహుబలము
230 నీ మందిర ఆవరణములో
231 నీ మందిరమునందు

232 నీ మనస్సులోన ఏమి తలచి
233 నీ ముఖము మనోహరము
234 నీ రక్తమే నీ రక్తమే
235 నీ రాక నిజమయ్య దేవా
236 నీలాంటి దైవం
237 నీ వాక్యము నాకెంతో మధురము దేవా
238 నీ వాక్యమే నన్ను బ్రతికించెను
239 నీవుండగా నాకేది అక్కరలేదు
240 నీవు చేసిన ఉపకారములకు
241 నీవుంటే నాకుచాలు యేసయ్యా
242 నీవు నన్ను పరిశోధించి
243 నీవు గాక నా కిలలో
244 నీవు చూడకుంటే
245 నీవెళ్లు స్థలములకు
246 నీవే చాలయ్యా
247 నీవే చాలయ్యా – నీవుంటే మేలయ్యా
248 నీవైపే చూస్తున్నా
249 నీ స్వరము వినిపించు ప్రభువా
250 నూతన యెరూషలేము
251 నేను పాడుచు స్తుతి
252 నేను వెళ్లే మార్గము
253 నేను కూడ ఉన్నానయ్యా
254 నేనెందుకని – నీ సొత్తుగా మారితిని?

255 నేనేమైనా ప్రభువా
256 నే సాగెద ఏసుని మార్గములో
257 నే సాగెద యేసునితో


## ప


258 పరమ కుమ్మరి యేసునాధుని
259 పరమ కుమ్మరీ నాయేసయ్యా
260 పరమ జీవము నాకు నివ్వ
261 పరవాసిసినే జగమున ప్రభువా
262 పరుగిడు పందెమందు
263 పరిశుద్ధ – పరిశుద్ధ
264 పరిశుద్ధాత్ముడా
265 పండిన ఫలములు
266 ప్రభు ప్రేమ నీమీద
267 ప్రభుయేసు నా రక్షకా
268 ప్రభు యేసు మనతో నుండగా
269 ప్రభువా నీలో జీవించుట
270 ప్రభువా కాచితివి ఇంతకాలం
271 ప్రభువా తరతరముల నుండి
272 ప్రభువా నా ఆశ తీర్చవా
273 ప్రభువా నీవే నాకు ముద్దు
274 పాదాలు నే కడగనా
275 పావురమా సంఘముపై
276 ప్రార్థన వినెడి పావనుడా

277 ప్రార్థన - యేసుని సందర్శన
278 ప్రార్థనే మన ఆయుధం
279 ప్రియ యేసునాథ
280 ప్రియ యేసు నిర్మించితివి
281 ప్రియుడా నీప్రేమ
282 ప్రేమా యేసుని ప్రేమా
283 ప్రేమా ప్రేమా
284 ప్రేమించేదన్ అధికముగా
285 పునరుత్థానుడా నా యేసయ్యా
286 పోరాటం - ఆత్మీయ పోరాటం
287 ఫలములనాశించిన

## బ

288 బలపరాక్రమముగల దేవా
289 బండ సందున పావురమా
290 భక్తులారా స్మరియించెదము
291 భజింపరండి ప్రభుయేసుని
292 భయము చెందకు భక్తుడా
293 భాసిల్లెను సిలువలో పాపక్షమా

## మ

294 మరచిపోగలనా
295 మరలి రండి దైవజనమా!
296 మరువని దేవుడవు
297 మహిమగల తండ్రి

298 మహిమ ఘనతకు

299 మహిమ ప్రభునికే

300 మహిమ స్వరూపుడా

301 మహిమాన్వితము

302 మహోఘనుడవు, మహోన్నతుడవు

303 మహోఘనుడు, మహోన్నతుడు

304 మహోఘనుడు, మహోన్నతుడు

305 మహోన్నతుడా నీ కృపలో

306 మందలో చేరని గొర్రెలెన్నో

307 మా ఆరాధనకు అర్హుడవు నీవేనయ్యా

308 మారని దేవుడవు

309 మార్పులేని మానవుండా

310 మార్గము జూపుము యింటికి

311 మీరు బహుగా ఫలించినచో

312 మేలుకో... మేలుకో... మేలుకో

313 మేము భయపడము

## య

314 యుగ యుగములకు

315 యుదా రాజసింహం తిరిగి లేచెను

316 యూదా స్తుతి గోత్రపు సింహమా

317 యుద్ధము యెహోవాదే

318 యెడబాయని నీ కృపలో

319 యెహోవా నా కాపరి నాకు లేమి లేదు

320 యెహోవా నా కాపరి

321 యెహోవాను గానము

322 యెహోవా నీనామము

323 యెహోవా నా బలమా

324 యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా

325 యేసయ్యా త్వరగా వస్తున్నావు

326 యేసయ్యా నా హృదయ స్పందన

327 యేసయ్యా - నిన్ను స్తుతియింతును

328 యేసయ్యా నిన్ను చూడాలనీ

329 యేసయ్యా నీవె నాకని

330 యేసయ్యా - నీవే నా కాపరి

331 యేసయ్యా కనికర పూర్ణుడా

332 యేసయ్యా - యేసయ్యా

333 యేసయ్యా .... ఆ....

334 యేసయ్యా నామములో

335 యేసు గొరియ పిల్లను

336 యేసు రాజు రాజుల రాజై

337 యేసు ప్రభును స్తుతించుట

338 యేసుతో - ఠీవిగాను పోదమా

339 యేసుతో సాగిపో

340 యేసురాజుగా వచ్చుచున్నాడు

341 యేసుని ప్రజలు బలవంతులు

342 యేసు త్వరలో వచ్చుచుండె ఎరిగి

343 యేసు నాలో నీవు

344 యేసు చావొందె సిలువపై

## ర

345 రక్షకుండుదయించినాడట

346 రక్షణ ఔన్నత్యము

347 రాకడ సమయములో

348 రాజ – జగమెరిగిన నా యేసురాజా

349 రాజా నీ భవనములో

350 రాజుల రాజు యేసే

351 రారాజు వస్తున్నాడో

352 రావా యేసు

353 రుచిచూచి ఎరిగితిని

354 రెండే రెండుదారులు

355 రేయిపగలు నీ పదసేవే

## ల

356 లెక్కించలేని

357 లెమ్ము తేజరిల్లుమునీకు

## వ

358 వ్రతనియమముతో వేడుచు

359 వాగ్దానములిచ్చి – నడిపించినా

360 విజయగీతము మనసార

361 వీనులకు విందులు చేసే

## శ


362 శక్తిచేత కాదనెను

363 శుభవేళ - స్తోత్రబలి

364 శాశ్వతమైనది నీవు నాయెడ

365 శ్రీయేసు మారాజా

366 శ్రీ యేసుండు జన్మించె


## ష


367 షారోను పొలములో పూచిన పుష్పమా

368 షారోను వనములో పూసిన పుష్పమై


## స


369 సదాకాలము నీతో నేను

370 సర్వకృపానిధియగు ప్రభువా

371 సర్వాధికారి - పరమోపకారి

372 సర్వాధికారి సర్వజ్ఞుడవు

373 సర్వోన్నతుడా - నీవే నాకు

374 సర్వయుగములలో సజీవుడవు

375 సర్వసృష్టిలోని

376 సమకూర్చువానికి ఆరాధనా

377 సమర్పణ చేయుము ప్రభువునకు

378 సమర్పణ చేయుము దేహమును

379 సమయమిదే సమయమిదే

380 సాగిలపడి - మ్రొక్కెదము

381 సాక్ష్యమిచ్చెద - మన
382 సాధ్యము అన్నీ సాధ్యము
383 సిలువచెంత - చేరినాడు
384 సిలువపై వ్రేలాడు
385 సిలువలో సాగింది యాత్ర
386 సిలువలో - సిలువలో
387 సిలువలో - వ్రేలాడే నీ కొరకే
388 సిలువలో ఆ సిలువో
389 సీయోను పాటలు సంతోషముగ
390 సీయోనులో నేనిన్నే చూడాలి
391 సీయోనులో స్థిరమైన పునాది నీవు
392 సుగుణాల సంపన్నుడా
393 సుధామధుర కిరణాల
394 స్తుతి పాడెదనూ - ప్రతిదినమూ
395 స్తుతి చేయుచున్నాము తండ్రీ
396 స్తుతి పాడుచు - స్తోత్రము చేయుచు
397 సూర్యుని ధరించి
398 స్తోత్రబలి స్తోత్రబలి
399 స్తోత్రబలి స్తోత్రబలి తండ్రి
400 స్తోత్రించెదను - స్తోత్రించెదను
401 స్తోత్రం చెల్లింతుము
402 స్తోత్రించి కీర్తింతుము
403 స్తోత్రింతుము నిను

404 స్తోత్రము స్తుతి చెల్లింతుము

**హ**

405 హృదయమా...
406 హృదయారణ్యములో
407 హల్లెలూయ పాట
408 హల్లెలూయ పాడెద
409 హల్లెలూయ పాటలతో
410 హల్లెలూయా ప్రభు యేసుకే
411 హల్లెలూయా యేసు ప్రభున్
412 హల్లెలూయ స్తుతి మహిమ
413 హోసన్ననుచూ - స్తుతి పాడుచూ
414 హల్లెలుయా, హల్లెలుయా స్తోత్రములు

**క్ష**

415 క్షణికమైన బ్రతుకు పైన
416 క్షమియించుము ఓ ప్రభువా

417 చెవులు ఉన్నాయా
418 ముద్దులొలికే చిన్న నోటితో

**1**

పల్లవి: అడవి వృక్షములలో – జల్దరు వృక్షమెట్లున్నదో
పరిశుద్ధుల మధ్యలో – అతిశ్రేష్టుడై నా ప్రభుని
పాడెదన్ – నాడు ప్రియుని
జీవకాలమెల్ల – అరణ్యయాత్రలో – కృతజ్ఞతతో పాడెదును.

1. నిందదూషణ యిరుకులలో – నన్ను సుగంధముగ మార్చెను
నీ కృపలో నను నడిపి – నూతన జీవమునిచ్చితిరే ॥అ॥

2. నా కష్టతరంగములో – దుఃఖసాగరము లోనుండగ
మీకుడి హస్తము చాపి – భయపడకని పలికితిరే ॥అ॥

3. నీ చిత్తము చేయుటకు – నన్ను నీకు సమర్పించెదన్
నా పరుగును తుదముట్టించి – నీ సన్నిధిలో నిలిచెదన్ ॥అ॥

4. ఆనందభరితుడై నేను – నీ ప్రేమలో నుండుటకూ
నీ స్వరము నాక తి మధురం – నీ ముఖము మనోహరము ॥అ॥

**2**

ప॥: అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడై
యుండగా నేను చూసితిని ఆయనకే హల్లెలూయా ॥7॥

1. యేసు నీ రక్తముతో శుద్ధీకరించుమా
పరిశుద్ధ అగ్నితో వెలిగింపచేయుమా
ఆయనకే హల్లెలూయా ॥7॥ ॥అ॥

2. సర్వలోకము యేసయ్య సన్నిధిలో
గొప్పస్వరముతో ఆసక్తితో ఆరాధించున్
ఆయనకే హల్లెలూయా యేసునకే హల్లెలూయా
ప్రభువునికే హల్లెలూయా పరిశుద్ధునికే హల్లెలూయా
ఆయనకే హల్లెలూయా ॥అ॥

**3**

ప॥: అత్యున్నత సింహాసనముపై ఆసీనుడవైన మా దేవా

అత్యంత ప్రేమా స్వరూపిని నీవే ఆరాధింతుము నిన్నే
అహహా... హల్లెలూయా ఆహహా... హల్లెలూయా
అహహా... హల్లెలూయా... ఆ.. ఆమెన్..

1. ఆశ్చర్యకరుడా స్తోత్రం ఆలోచన కర్తా స్తోత్రం
బలమైన దేవా నిత్యుడగు తండ్రి సమాధాన
అధిపతి స్తోత్రమ్ ॥ఆహహా॥

2. కృపాసత్య సంపూర్ణుడా స్తోత్రమ్ కృపతో
రక్షించితివే స్తోత్రం – నీ రక్త మిచ్చి
విమోచించినావే మా రక్షణ కర్తా స్తోత్రమ్ ॥ఆహహా॥

3. ఆమెన్ అనువాడా స్తోత్రమ్ అల్ఫా ఓమెగా స్తోత్రం
అగ్ని జ్వాలల వంటి కన్నులు కలవాడా
అత్యున్నతుడా స్తోత్రం ॥ఆహహా॥

**4**

ప॥: అత్యున్నత సింహాసనముపై ఆసీనుడా
దేవదూతలు ఆరాధించు పరిశుద్ధుడా
యేసయ్య నా నిలువెల్ల నిండియున్నావు
నా మనసార నీ సన్నిధిలో సాగిలపడి నమస్కారము చేసెద

1. ప్రతి వసంతము నీ దయాకిరీటమే
ప్రకృతి కళలన్నియు నీ మహిమను వివరించునే
ప్రభువా నిన్నే ఆరిధించెద – కృతజ్ఞతార్పణలతో ॥అ॥

2. పరిమళించునే నా సాక్ష్యజీవితమే
పరిశుద్ధాత్ముడు నన్ను నడిపించుచున్నందునే
పరిశుద్ధాత్మలో ఆనందించెద – హర్షధ్వనులతో ॥అ॥

3. పక్షిరాజువై నీ రెక్కలపై మోసితివే
నీవే నాతండ్రివై నా బాధ్యతలు భరించితివే
యెహోవా నిన్నే మహిమపరచెద – స్తుతిగీతాలతో ॥అ॥

**5**

పల్లవి: అదిగదిగో అల్లదిగో – కల్వరి మెట్లకు దారదిగో
ఆ ప్రభువుని వేసిన సిలువదిగో

1. గెత్సెమనే ఒక తోటదిగో – ఆ తోటలో ప్రార్థన స్థలమదిగో
ఇచటనే వుండి ప్రార్థించమని
పలికిన క్రీస్తు మాటదిగో ॥అది॥

2. శిష్యులలో ఇస్కరియోతు
యూదాయను – ఒక ఘాతకుడు
ప్రభువును యూదుల కప్పగింప
పెట్టిన దొంగ ముద్దదిగో ॥అది॥

3. లేఖనము నెరవేరుటకై
ఈ లోకపు పాపము పోవుటకై
పావనుడేసుని రక్తమును గల
ముప్పది రూకల మూటదిగో ॥అది॥

4. చలి కాచుకొను గుంపదిగో
ఆ పేతురు బొంకిన స్థలమదిగో
మూడవసారి బొంకిన వెంటనే
కొక్కొరొకోయను కూతదిగో ॥అది॥

5. యూదుల రాజువు నీవేనా
మోదముతో నీ వన్నట్లే
నీలో దోషము కనుగొనలేక
చేతులు కడిగిన పిలాతడుగో ॥అది॥

6. గొల్గొతా స్థల అద్దరిని
ఆ యిద్దరు దొంగల మధ్యమున
సాక్షాత్తు యెహోవా తనయుని
సిలువను వేసిరి చూడదిగో ॥అది॥

7. గొల్లున ఏడ్చిన తల్లి అదిగో
ఆ తల్లికి చెప్పిన మాటిదిగో
యూదుల రాజా దిగిరమ్మనుచు
హేళన చేసిన మూకదిగో ॥అది॥

8. దాహము గొనుచున్నాననుచు
ప్రాణము విడచెను పావనుడు
పరిశుద్ధుడు మన రక్షకుడేను
మన మది యేమో గమనించు ॥అది॥

## 6

పల్లవి: అదే అదే ఆ రోజు – యేసయ్య ఉగ్రత రోజు
ఏడేండ్ల శ్రమల రోజు – పాపులంతా ఏడ్చే రోజు

1. వడగండ్లు కురిసే రోజు – భూమి సగం కాలే రోజు
నక్షత్రముల్ రాలే రోజు – నీరు చేదు అయ్యే రోజు
ఆ రోజు శ్రమ నుండి – తప్పించే నాధుడు లేడు ॥అదే॥

2. సూర్యుడు నలుపయ్యే రోజు – చంద్రుడు ఎరుపయ్యే రోజు
భూకంపం కలిగేరోజు – దిక్కులేక అరిచే రోజు
ఆ రోజు శ్రమ నుండి – తప్పించే నాధుడు లేడు ॥అదే॥

3. మిడతల దండొచ్చే రోజు – నీరు రక్తమయ్యే రోజు
కోపాగ్ని రగిలే రోజు – పర్వతములు పగిలే రోజు
ఆ రోజు శ్రమ నుండి – తప్పించే నాధుడు లేడు ॥అదే॥

4. వ్యభిచారులు ఏడ్చే రోజు – మోసగాళ్ళు మసలే రోజు
అబద్ధికులు అరిచే రోజు – దొంగలంతా దొర్లే రోజు
ఆ రోజు శ్రమ నుండి – తప్పించే నాధుడు లేడు ॥అదే॥

5. ఓ మనిషీ యోచింపవా నీ బ్రతుకు ఎలా ఉన్నదో
బలము చూచి భంగపడకుమా ధనము చూచి దగాపడకుమా
ఆరోజు శ్రమనుండి తప్పించె నాధుడు లేడు ॥అదే॥

**7**

పః: అనురాగ దేవుడు ఆనంద దేవుడు
అందరిని ఒకేరీతిగా ప్రేమించే దేవుడు యేసు
ఆహా ఆహా ఓహో – 2

1. దిక్కులేకయున్న నన్ను చేరదీసెను –
మక్కువతో ప్రక్కచేరి స్వస్థపరచెను – 2
స్వస్థపరచెను – నాచిక్కులు వీడెను – 2
నేను ఎక్కడ ఉన్న నాక్కడే జయము – 2 ఆహా ఆహా ఓహో ॥అను॥

2. మూగియున్న జనములలో ముందుచేరితి
దాగిదాగి ప్రభు వస్త్రము చెంగుతాకితి – 2
ఆగిపోయెను – నా రక్త ధారలు
నేను సాగిపోదును – నా ప్రభునీ వెంబడి – ఆహా ఆహా ఓహో ॥అ॥

3. ఏడ్చి ఏడ్చి కన్నీలతో కాళ్ళు కడిగితి –
నాముచ్చటయినా కురులతో కాళ్ళు తుడిచితి
ముద్దులిడితిని పరిశుద్ధ పాదముల్
నా పాపములన్ని క్షమియించెనప్పుడే – ఆహా ఆహా ఓహో ॥అ॥

**8**

పః: అనురాగాలు కురిపించె నీ ప్రేమ తలచి
అరుదైనరాగాలనే స్వరపరచి
ఆనందగానాలే సప్తస్వరాలుగా నే పాడనా
యేసయ్యా నా హృదయసీమను ఏలుమయా
నీ దివ్య సన్నిధి చాలునయా

1. నీజ్ఞాన ఆత్మయే వికసింపజేసెను నన్ను
సర్వసత్యములో నేనడచుటకు
మరపురాని మనుజాశలను విడచి
మనసారకొనియాడ జీవించెద ఇకనీకోసమే ॥అను॥

2. అపురూపదర్శనమే బలపరచుచున్నది నన్ను
వెనుదిరిగి చూడక పోరాడుటకు
ఆశ్చర్యకరమైన నీకృపపొంది
కడవరకు నీ కాడినేమోయుట నాతుదినిర్ణయమే ॥అను॥

3. నీనీతి నియమములె నడిపించుచున్నవి నన్ను
స్వర్ణకాంతిమయమైన నగరముకొరకు
అమూల్యమైన విశ్వాసముపొంది
అనుక్షణము నిన్నుతలచి హర్షించెనే నాలోనా ప్రాణమే ॥అను॥

**9**

అనుక్షణము – నిన్నే ...
అనుక్షణము నిన్నే కొలుతు – పునరుద్ధానుడా ॥2॥
పునరుద్ధానుడా – పరిశుద్ధుడా ॥2॥ ॥అను॥

1. అధికారులైన – దేవదూతలైన ॥2॥
వస్త్రహీనతైనా – ఉపద్రవమైనా ॥2॥
కరువైనా – ఖడ్గమైనా .... ॥2॥ ॥అను॥

2. రోగినైన – నాకై – త్యాగమైనావే ॥2॥
ద్రోహివైన – నాకై దాహము గొన్నావే ॥2॥
ఊహకందదయ్యా – నీ ధర్మము ॥2॥ ॥అను॥

3. శ్రమలైనా – హింసలైనా ॥2॥
రాబోవునవైనా – ఉన్నవైనా ॥2॥
మరణమైనా – జీవమైనా ॥2॥ ॥అను॥

4. ఒంటరినైనా – నా కంటినీరు తుడిచావే ॥2॥
కంటి పాపలా నీ యింట చేర్చుకొన్నావే ॥2॥
మంటినైన నన్ను నీ బంటుగా చేశావే ॥2॥ ॥అను॥

**10**

ప॥: అన్ని నామముల కన్నా పై నామము – యేసుని నామము

ఎన్ని తరములకైన ఘనపరచతగినది – క్రీస్తేసు నామము
యేసు నామము జయం జయము
సాతాను శక్తుల్ లయం లయము (2)
హల్లెలూయా హోసన్నా హల్లెలూయా హల్లెలూయా ఆమెన్

1. పాపముల నుండి విడిపించును
యేసుని నామము – నిత్యనరకాగ్నిలో నుండి రక్షించును క్రీస్తేసుని నామము
2. శరీర వ్యాధులన్నీ బాగుచేయును – నజరేయుడైన యేసు నామము
సమస్త బాధలను తొలగించును – అభిషక్తుడగు క్రీస్తు నామము
3. సాతానుపై అధికారమిచ్చును – శక్తి కలిగిన యేసు నామము
శత్రుసమూహముపై జయము నిచ్చును – జయశీలుడైన యేసు నామము

**11**

ప॥: అపరాధిని యేసయ్య – కృపజూపి ప్రోవుమయ్యా
నెపమెంచకయే నీ కృపలో – నపరాధములను క్షమించు ॥అప॥

1. శిలువకు నిను నే గొట్టితి – తులువలతో జేరితిని
కలుషంబులను మోపితిని – నపరాధములను క్షమించు ॥అప॥
2. పక్కలో బల్లెపుపోటు – గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని – మక్కువ జూపితివయ్యా ॥అప॥
3. ముళ్ళతో కిరీటంబు – నల్లి నీ శిరమున నిడితి
నావల్ల నేరమాయో – చల్లని దయగల తండ్రీ ॥అప॥
4. దాహంబు గొనగా చేదు – చిరకను ద్రవనిడితి
ద్రోహుండనై జేసితిని – దేహంబు గాయంబులను ॥అప॥
5. ఘోరంబుగా దూరితిని – నేరంబులను జేసితిని
కౄరుండనై గొట్టితిని – ఘోరంపు పాపిని దేవా ॥అప॥
6. చిందితి రక్తమునాకై – పొందిన దెబ్బలచేత
నిందలు పెట్టితినయ్యా – సందేహ మేలనయ్యా ॥అప॥
7. శిక్షకు పాత్రుడనయ్యా – రక్షణ దెచ్చితివయ్యా

అక్షయ భాగ్యము నీయ – మోక్షంబు జూపితివయ్యా ॥అప॥

**12**

ప॥: అభిషేకం నా తలపైన – ఆత్మయైనవాడు నాలోన
ప్రకటించెదా శుభవార్త – దీనులైన వారందరికి

అ.ప: అభిషేకం నాపైనా – ఆత్మయైన వాడు నాలోన ॥2॥

1. హృదయములు నలిగిన వారు అనేకులనేకులు
గాయం కట్టెద దేశమంతా యేసుని నామములో ॥అభి॥

2. స్తుతివస్త్రం ధరింపచేయు భారభరితులకు
దు:ఖముకు ప్రతిగాను ఆనందతైలం కావాలి ॥అభి॥

3. దు:ఖపడువారందరునూ ఓదార్చబడాలి
స్థిరపరచి బలపరచి జీవింపచేయాలి ॥2॥ ॥అభి॥

**13**

పల్లవి: అమూల్య రక్తము ద్వారా – రక్షణ పొందిన జనులారా
సర్వశక్తుని ప్రజలారా – పరిశుద్ధులారా పాడెదము

1. మన యౌవన జీవితముల్ – శరీరాశకు లోబరచి
చెడు మాటలను పలుకుచు – శాంతిలేక యుంటిమిగా ॥అమూ॥

2. చెడు మార్గమును పోతిమి – దాని యంతము మరణము
నరక శిక్షకు లోబడుచు – పాపపు ధనము పొందితిమి ॥అమూ॥

3. నిత్యసత్య దేవుని – నామమున మొరలిడక
స్వంత నీతితోడనే – దేవుని రాజ్యము కోరితిమి ॥అమూ॥

4. కనికరముగల దేవుడు – మానవరూపము దాల్చెను
ప్రాణము సిలువను బలిజేసి – మనలను విమోచించెను ॥అమూ॥

5. తన రక్తధారలలో – మన పాపములను కడిగి
మన కన్నులను తెరచి – మనలను నింపెను జ్ఞానముతో ॥అమూ॥

6. మన రక్షకుని స్తుతించెదము – మనలను జేసెను ధన్యులుగా
క్రుమ్మరించెను మన ప్రభువు – కృతజ్ఞత చెల్లింతును ॥అమూ॥

7. మన రక్షకుని స్తుతించెదము – మనలను జేసెను ధన్యులుగా
మన దేవుని కర్పించెదము – ఆత్మ జీవ శరీరములన్ ॥అమూ॥

**14**

పః: అంతులేని ప్రేమతో నన్ను ప్రేమించుచున్నావు
అధికమైన కృపా నా యెడ చూపుచున్నావు
ఎంతటి వాడను నేను యేసయ్య
ఇంతగా నాయెడ దీర్ఘ శాంతమా
ప్రేమ అ... అ... అ...
నా వర్ణకందనిది నా ఊహలకందనిది

1. నిన్ను మరచిన నన్ను మరువని
నామంచి స్నేహము నీవేనయ్యా
నాస్థానములో నిలిచి ప్రాణమునిచ్చి
లేపి లాలించిన తండ్రివి నీవే
ప్రేమ..... అ అ అ
నే ఏమని పాడను ఎంతని కొలువను

2. ఎవరు నన్ను చూడకపోయిన
దివరాత్రులు నన్నే చూచుచున్నావు
నాకేమి కావాలెనో అనుగ్రహించుచున్నావు
అమ్మగా నాన్నగా ప్రేమించుచున్నావు
జాలి......... అ అ అ
నా ఊహలకందానిది నా మాటలకందానిది

3. అలసినపుడు – నన్ను చూసి
జాలిగా చంకన – ఎత్తుకున్నావు
అమ్మకంటే మిన్నగా – ప్రేమించిన ప్రియుడా
ముద్దాడి ప్రేమించి – నన్ను చేరదీశావు
జాలి...... అ... అ... అ... నా పాటల కందనిది

నా మాటలకందనిది

**15**

పల్లవి: అంజూరపు చెట్టొకటి నాటెను ద్రాక్షావనమందూ

పూతరాదే పిందెరాదే పచ్చని ఆకులతో నిండి

1. యజమాని దేవుడు మూడేండ్లు వెదకినా కనబడలేదే ఒక ఫలమైనా

ఈ భూమి ఏల వ్యర్థమని పలికే నరికించమనే ఆ చెట్టును ॥అం॥

2. తోటమాలి యేసు అమితమైన ప్రేమతో

అడిగెను గడువు ఒక వత్సరము

పాదును త్రవ్వి రాళ్లను ఏరి

ఫలియించుటకై బహుశ్రమపడెను ॥అం॥

3. ఆయన రక్తముతో ప్రతి తీగను తడిపి

వేసెను కంచె పరిశుద్ధాత్మతో

తోటలోనికి శత్రువు రాకుండగను

కాచెను ఏసు నిద్దురమాని ॥అం॥

4. వాక్యమనే వర్షము ప్రతిదినము త్రాగుచూ

ముళ్ళుతుప్ప పెరిగిన ఎడలా

పనికిరాని తీగవలే మనమున్నాము

పడవేయబడెదము అగ్నిలో తుదకు ॥అం॥

5. ప్రేమ సంతోషము దీర్ఘశాంతములో ఫలియించుము

బహుగా ప్రభు ఏసులో మారు మనసు పొంది మరణం

దాటి జీవములోకి చేరుము నేడే ॥అం॥

**16**

ప॥: అందాల ఉద్యానవనమా ఓ క్రైస్తవ సంఘమా

పుష్పించలేక ఫలియింపలేక

మోడై మిగిలావు నీవు మోడై మిగిలావు నీవు ॥4॥

1. ప్రభుప్రేమలో బాగుచేసి శ్రేష్టమైన ద్రాక్షగా

నాటాడుగా, కాచావు నీవు కారు ద్రాక్షలు
యోచించు ఇది న్యాయమేనా యోచించు ఇది న్యామయేనా

2. ఆకలిగొని నీవైపుచూడ ఆశానిరాశాయో ప్రభుయేసుకు
పెరిగావు నీవు ఫలియింపలేక
యోచించు ఇది న్యాయమేనా యోచించు ఇది న్యాయమేనా

3. ప్రభుయేసులో నీవు నిలచి పరిశుద్ధాత్మతో నీవు పయనించుమా
ఇకనైన నీవు నిజమైన ఫలములే ప్రభు కొరకై
ఫలియించలేవా ప్రభు కొరకై ఫలియించలేవా ॥అందాల॥

కోరస్: అందాల బేతేలు వనమా

**17**

పః: అలసిపోయిన విశ్వాసీ – తలువ బోకుము లోకమును
సొమ్మసిల్లిన నీ హృది పధమున – తుడిచివేయకు కల్వరి ధ్యానము

అ. గనుమా ... ప్రభువున్ – కడుమట్టుకునూ
మోసెన్ ... సిలువన్ – శిరమున్ వంచి

1. అలసి ఆశించెను ఏశావు – వదలుకొనియెను జ్యేష్టత్వంబును
వగచి కుమిలి ఏడ్చిన చివరకు
దొరకదాయెను ఆశీర్వాదము ॥గనుమా॥

2. అలసినను తరిమెను గిద్యోను... అంతమొందగ తన శత్రువులన్
విజయధ్వనులతో వెనుకకు తరలెను –
వెంటనుండిన మున్నూరుగురితో ॥గనుమా॥

3. సొమ్మ సిల్లడు అలయడు ఆయన – జ్ఞానమును శోధించుట సాధ్యము
సొమ్మ సిల్లిన వానికి బలమును – శక్తినిచ్చును అలసిన వానికి ॥గ॥

4. అలసిపోకుము అంతర్యమున – బాహ్య పురుషుడు
కృశించెననీ నిలచి చూడుము ఆ దృశ్యము
అదియో నీకు నిత్యము నిలుచును ॥గనుమా॥

**18**

ప॥: అల్ఫాఓమెగయైన మహిమాన్వితుడా
అద్వితీయ సత్యవంతుడా నిరంతరం స్తోత్రార్హుడా
రాత్రిలో కాంతి కిరణమా! పగటిలో కృపానిలయమా!
ముదిమివరకు నన్నాదరించే సత్యవాక్యమా
నాతోస్నేహమై నా సౌఖ్యమై నను నడిపించే నా యేసయ్యా

1. కనికరపూర్ణుడా! నీ కృపబాహుళ్యమే
ఉన్నతముగ నిను ఆరాధించుటకు
అనుక్షణమున నీ ముఖకాంతిలో నిలిపి
నూతన వసంతములో చేర్చెను
జీవించెద నీ కొరకే – హర్షించెద నీలోనే ॥అల్ఫా॥

2. తేజోమయుడా! నీ దివ్యసంకల్పమే
ఆశ్చర్యకరమైన వెలుగులో నడుపుటకు
ఆశనిరాశల వలయాలు తప్పించి
అగ్ని జ్వాలగ నను చేసెను
నా స్తుతి కీర్తన నీవే – స్తుతి ఆరాధన నీకే ॥అల్ఫా॥

3. నిజస్నేహితుడా! నీ స్నేహమాధుర్యమే
శుభసూచనగా నను నిలుపుటకు
అంతులేని అగాధాలు దాటించి
అందని శిఖరాలు ఎక్కించెను
నా చెలిమి నీతోనే – నా కలిమి నీలోనే ॥అల్ఫా॥

**19**

ప॥: ఆకాశమందున్న ఆసీనుడా – నీ తట్టుకనులెత్తుచున్నాను
అ.ప.: కరుణించు మా యేసు కాపాడుమా నీ తట్టు కనులెత్తుచున్నాను

1. దారి తప్పిన గొర్రెను నేను... దారి కానక తిరుగుచున్నాను ॥కరు॥
2. గాయపడినా గొర్రెను నేను బాగు చేయుమా పరమ వైద్యుడా ॥క॥

3. పాప ఊబిలో పడియున్నాను లేవనెత్తుమా బాగుచేయుమ ॥క॥

## 20

పః: ఆకాశవాసులారా – యెహోవాను స్తుతియించుడి

ఉన్నతస్థలముల నివాసులారా – యెహోవాను స్తుతియించుడి ॥2॥

1. ఆయన దూతలారా మరియు ఆయన సైన్యములారా

సూర్యచంద్ర తారలారా–యెహోవాను స్తుతియించుడి ॥2॥ ॥ఆకాశ॥

2. సమస్త భూజనులారా మరియు జనములకధిపతులారా

వృద్ధులుబాలురు యౌవ్వనులారా–యెహోవాను స్తుతియించుడి ॥ఆకాశ॥

3. సమస్త నక్షత్రములారా మరియు పరమాకాశములరా

అగాధ జలములారా – యెహోవాను స్తుతియించుడి ॥2॥ ॥ఆకాశ॥

4. సమస్త పక్షులారా మరియు మృగములు పశువులారా

నేలనుప్రాకు జీవులారా–యె హోవాను స్తుతియించుడి॥2॥ ॥ఆకాశ॥

5. సమస్త వృక్షములారా మరియు ఫలవృక్షములారా

సమస్త గుట్టలారా – యెహోవాను స్తుతియించుడి ॥2॥ ॥ఆకాశ॥

## 21

పః: ఆగిపోను నేను – సాగిపోదును

విశ్వాసములో నేను – ప్రార్థనలో నేను

హల్లెలూయ హల్లెలూయ – హల్లెలూయ హల్లెలూయ

1. ఎండిన ఎడారి లోయలలో – నేను నడచినను

బండబారిన బీటులలో – నేను తిరిగినను

నా సహాయకుడు – నా కాపరియేసే ॥హల్లె॥

2. పగలెండ దెబ్బకైనను – రాత్రివేళ భయముకైన

పగవాని బాణములకైన – నేను భయపడను

నాదు ఆశ్రయము – నా ప్రాణము యేసే ॥హల్లె॥

3. పదివేలమంది పై బడిన – పదిలముగ నేనుండెదను

ప్రభుయేసు సన్నిధానమే – నాకు ఆధారము

నాదు కేడెము – నా కోటయు యేసే ॥హల్లె॥

## 22

పః: ఆత్మస్వరూపుడా – నా యేసువా
నీ ఆత్మతో – నను నింపుమా
నీ ఆత్మశక్తిని – నా కొసగుమా
పరిశుద్ధాత్మ దేవుడా – నీ ఆత్మతో నింపుమా
పరిశుద్ధాత్మ దేవుడా – నీ అగ్నిని పంపుమా
పరిశుద్ధాత్మ దేవుడా – నా పెదవుల కాల్చుమా
పరిశుద్ధాత్మ దేవుడా – పరిశుద్ధత నింపుమా ॥ఆత్మ॥

1. మండుచున్న – పొదలో అగ్నివై
భక్తుడు మోషేను – దర్శించిన దేవా
కర్మెలుగిరిపై – బలి అర్పణపై
దహించు అగ్నిగా – దిగినదేవా
మమ్మును దర్శించుమా
మాపై దిగి రమ్మయా ॥పరి॥

2. ఆది సంఘంలో – నీ శిష్యులపై
ఆత్మశక్తిని – కుమ్మరించితివి
నీ కార్యములు – గంభీరముగా
జరిగించుటకు – మము స్థిరపరచుము
ఆత్మతో వెలిగించుమా – శక్తిని దయచేయుమా ॥పరి॥

3. అంత్యకాలమున – మనుష్యులందరిపై
పరిశుద్ధాత్మను – నిశ్చయించితివి
యెరుషలేము – యూదయ సమరయ
భూదిగంతముల – సాక్షులైయుందుము
వాగ్దానము నెరవేరగా
ఆత్మశక్తితో పంపుమా ॥పరి॥

**23**

పః: ఆత్మతో నింపుమయ్యా – పరిశుద్ధాత్మతో నింపుమయ్యా (2)

పంపుమయ్యా పరిశుద్ధ అగ్నిని

దహియించు నా దోష క్రియలన్నియు (2)

నూతన పరచుము నా బ్రతుకును – ఈ నూతన సంవత్సరములో

అ.ప: ఆరాధన – ఆరాధన – ఆత్మతో ఆరాధన

హల్లెలూయ – హల్లెలూయ – ఎల్లవేళలలో (2)

1. సంవత్సరములు గతియించుచున్నవి

అవి మరల తిరిగిరావు – నా జీవితంలో (2)

తెలియదు నా జీవితం ఇంకెంత కాలమో

యేసుకే సమర్పణ – నా శేష జీవితం (2) ॥ఆరాధన॥

2. కాలాలు మారిన – తరాలు మారిన

మారని దేవా – నా యేసయ్యా (2)

నీ ప్రేమ మధురం – నీ కృప అమరం

నీకై ఫలియింతును – నా దినములన్ని (2) ॥ఆరాధన॥

3. బలహీనుడనయ్యా – నా యేసయ్యా

నీ బలముతో నన్ను నింపుమయ్యా (2)

సాతాను క్రియలను – లయపరచుచూ

నీ వార్త చాటుచూ – నే సాగెదన్ (2) ॥ఆరాధన॥

**24**

పః: ఆత్మీయ గానాలతో నిన్నే ఆరాధన చేయనా

స్తుతి స్తోత్రగీతాలతో నీ నామము పూజించనా (2)

మహిమ ఘనత ప్రభావములు నీకే చెల్లించు చున్నానయ (2)

ఆరాధించనా నీ పాద సన్నిధి – స్తుతి పాత్రుడా – స్తోత్రార్హుడ

ఆరాధించనా నీపాద సన్నిధి – స్తుతి పాత్రుడా – స్తోత్రార్హుడ

ఆరాధన నీకే ఆరాధన (2)

1. సమీపించరాని తేజస్సులో–వసియించుచున్న పరిశుద్ధుడా (2)

కెరూబులు సెరాబులు (2) దివారాత్రులు నీ సన్నిధిలో (2)

స్తోత్రము చేసెదా నా ప్రాణ నాధుడా (2)

2. అగ్ని జ్వాలల వంటి నేత్రాలు గలవాడ

అపరంజిని పోలిన పాదాలు గలవాడ (2)

విస్తార జలనదులు శబ్దము పోలిన (2) దేవా ఆ... ఆ... (2)

స్వరమును కలిగిన పరిశుద్ధడవు – ఘననీయుడా (2)

శిరము వంచెద సర్వోన్నతుడా (2) ॥స్తుతి॥

3. అందరిలోన అతిశ్రేష్టుడా – వేల్పులోన మహనీయుడా (2)

పూజార్హుడ స్తోత్రార్హుడ (2) అతి సుందరుడ మనోహరుడ (2)

చేతులెత్తనా నీ సన్నిధి కాంతిలో (2) ॥స్తుతి॥

## 25

ప॥: ఆదరణకర్తవు – అనాదునిగ విడువవు

నీ తోడు నాకుండగా – ఒంటరిని కానెన్నడు

అ.ప: యేసయ్యా... నా యేసయ్యా, యేసయ్యా.. నా యేసయ్యా

1. నీ నిత్య కృపలోనే – నాకాదరణ కలిగెనే

నీ కృపాదానమే – నను నీలోన నిలిపెనే

నీ నిత్య కృపలోనే – నన్ను స్థిరపరచు కడవరకు ॥యేసయ్యా॥

2. పరిశుద్ధ ఆత్మయే – నను అరణ్యములో నడిపెనే

పడనీయకా నన్నూ నిత్య ఆదరణ చూపెనే

ప్రాణ ప్రియుడ యేసయ్యా నాఆకాంక్ష నీవేనయ్యా ॥యేసయ్యా॥

3. అల్పుడనైయున్న నన్ను – చేరదీసితివా

అనాది నీ ప్రేమయే – నన్నెంతో బలపరచెనే

ఆనంద భరితుడనై – వేచియుందును నీ రాకకై ॥యేసయ్యా॥

## 26

ప॥: ఆదరించు దేవుడు ఆదుకోను నాధుడు నీతోడు ఉండగా

అ.ప. దిగులేల ఓ మనసా.. నీకు భయమేల ఓ మనసా ॥2॥

1. విత్తని పక్షులను చూడూ దేవుడు నిత్యము పోషించుచున్నాడు
అక్కరలన్నియు తీర్చి...వీడక నిన్ను కాపాడును ॥2॥
సింహపు పిల్లలకు కొదువ కలిగెలా ॥2॥
శ్రీమంతుడు యేసు నిన్ను మరుచున ॥దిగువేల॥

2. అపవాదికి చోటునియ్యకు నీ బ్రతుకును చీకటిచేయును
దేవునికి లోబడియుండును యేసు దీవెనలతో నిన్నునింపుము ॥2॥
అండగా నీకు యేసయ్యా ఉండగా ॥2॥
ప్రతి దినము నీకు కాదా పండుగ ॥దిగులేల॥

3. మనుష్యులు సహాయము వ్యర్థము నమ్మకస్థుడు యేసు చాలును
పిలిచిన దేవుడు విడువడు తోడుగా నీతో ఉంటాడు ॥2॥
కొండలతట్టు కన్నులెత్తకు ॥2॥
యేసుని చూచిన మేలు కలుగును ॥దిగులేల॥

## 27

ప॥: ఆనందము ప్రభు నా కొసగెను
నా జీవితమే మారెను
నా యల్లమందు యేసు వచ్చెన్
నా జీవిత రాజాయెను

1. ప్రభుని రుచించి ఎరిగితిని
ఎంతో ఎంతో ప్రేమా మూర్తి
విశ్వమంతట నేగాంచలేదు
విలువైన ప్రభు ప్రేమను ॥ఆన॥

2. నా సంతోషం – సముద్రపు అలలన్ పోలి
పైకి – ఉప్పొంగి ఎగయుచుండె
నన్ను పిలచి ఎన్నో మేలుల జేసెన్
నూతన జీవ మొసగెన్ ॥ఆన॥

3. శత్రువున్ ఎదిరించి పోరాడెదన్
విజయము పొంద బలమొందెదన్
ప్రభువుతో లోకమున్ జయించెదన్
ఆయనతో జీవించెదన్ ॥ఆన॥

**28**

ప॥: ఆనందం మహానందం – నాప్రియుని స్వరం మధురం
ముఖము మనోహరం – ప్రియుని ముఖము మనోహరం

1. నశియించిన పాపిని నాకు – శాశ్వతమైన కృపజూపి
నా యేసుడెగా రక్షించెనుగా నా – ప్రభువుననే సేవింతునుగా ॥ఆ॥

2. వేడుకతో విందుశాలకు నన్–తోడుక వెళ్ళును నా ప్రియుడు
కోరిన ఫలములు తినిపించును – కూరిమితో నాప్రియ ప్రభువు ॥ఆ॥

3. ఆనందభరితనై నేను – అతని నీడను కూర్చుందును
వాడబారను నే యేనాటికిని – వరదుని బాడుచునుండెదన్ ॥ఆ॥

4. ఎంతో ప్రేమతో ప్రేమించె – వింతగ నను ప్రభు దీవించే
అంతము వరకు యేసుని చెంతనే – నుందును ఆనందముతోను ॥ఆ॥

5. రాజగు యేసు వచ్చునుగా – రాజ్యము నాకు తెచ్చునుగా
రాజ్యమునందు నే రాణినిగాను – రమ్యముగానే నుందునుగా ॥ఆ॥

**29**

ప॥: ఆనంద యాత్ర ఇది ఆత్మీయ యాత్ర
యేసుతో నూతన యెరుషలేము యాత్ర – మన

1. యేసుని రక్తము పాపములనుండి విడిపించెను
వేయినేళ్లతో స్తుతియించినను తీర్చలేము ఆ ఋణమును ॥ఆ॥

2. రాత్రియు పగలును పాదములకు రాయి తగులకుండ
మనకు పరిచర్య చేయుట కొరకై
దేవదూతలు మనకుండగా ॥ఆ॥

3. కృతజ్ఞత లేనివారు వేలకొలదిగకూలినను
కృపావాక్యమునకు సాక్షులమై కృప వెంబడి కృప పొందెదము ॥ఆ॥
4. ఆనందం ఆనందం యేసుని చూచే క్షణం ఆసన్నం
ఆత్మానంద భరితులమై – ఆగమన కాంక్షతో సాగెదం ॥ఆ॥

**30**

పు: ఆపదకాలములో నా యెహోవా – తన పర్ణశాలలో దాచు నన్ను
నేను దాగుచోటు నా యేసు
1. తుఫానులోన్నో రేగినను – నిమ్మళించును యేసు నిబ్బర మిచ్చును
అపాయములు నన్ను చుట్టినను – ఆదరించును యేసు
సేద తీర్చును – కృపావరమును కురిపించున్ – కాపాడున్ స్తుతింతున్
॥ఆ॥
2. తల్లిదండ్రులు నన్ను విడిచినను – చేరతీయును
యేసు చెంత నుండును – పలవురు నన్ను వెలివేసినను
కనికరించును యేసు బలపరచున్
కలకాలం నన్ను కాచును – చూచును – స్తుతియింతున్ ॥ఆ॥
3. కష్టము నష్టములొచ్చినను – సాయం చేయును
యేసు సహకరించును – వ్యాధులు బాధలు కలిగినను
నెమ్మది నిచ్చును యేసు నిలబెట్టును
శోధన వేదన లొచ్చినను – జయమిచ్చును స్తుతియింతును ॥ఆ॥
4. నా యేసేనాకానందం – నా ప్రాణము నా నిత్యగానము
నా యేసేనా కేడేము – నా శైలము – నా రక్షణశృంగము
నా యేసేనా దుర్గము – నా కోట స్తుతియింతున్ ॥ఆ॥
5. నా ప్రభువు వస్తానన్నాడు – తప్పక వచ్చును
యేసు నాకై వచ్చును
నా ప్రభు ఇస్తానన్నాడు – నిత్య మహిమను నాకు నిత్య జీవము
నా ప్రభుతోనే నుండెదను – నిత్యము హల్లెలూయ ॥ఆ॥

**31**

పః: ఆయనే నా సహాయము

బలమైన కోటయునూ

జీవాధిపతి ఆయనే

జీవితకాలమెల్ల స్తుతించెదను

1. స్తుతుల మధ్యలోన వాసం చేసే

దూతలెల్ల పొగడే దేవుడాయనే

వేడుచుండు భక్తుల స్వరము వినే

దిక్కులేని పిల్లలకు దేవుడాయనే ॥ఆ॥

2. ఇద్దరు ముగ్గురు నీ నామమున

ఏకీభవించిన వారి మధ్యలోన

ఉండెదననిన మనదేవుని

కరములు తట్టి నిత్యము స్తుతించెదను ॥ఆ॥

3. సృష్టికర్త క్రీస్తు యేసు నామమున

జీవిత కాలమెల్ల కీర్తించెదను

రాకడలో ప్రభుతో నిత్యముందును

మ్రొక్కెదన్ కీర్తించెదన్ పొగడెదను ॥ఆ॥

**32**

పః: ఆరాధనా ఆరాధనా ఆరాధనా ఆరాధనా

ఆత్మతోను సత్యముతోను ఆరాధింతును నా యేసుని

1. ఆశ్చర్యకరునికి ఆరాధనా

ఆరాధ్య దైవమునకు ఆరాధనా ॥ఆరాధనా॥

2. పాపుల రక్షకునికి ఆరాధనా

పరిశుద్ధ దేవునికి ఆరాధనా ॥ఆరాధనా॥

3. పరలోక తండ్రికి ఆరాధనా

పరిశుద్ధాత్మకు ఆరాధనా ॥ఆరాధనా॥

4. ప్రభుయేసు క్రీస్తుకు ఆరాధనా
నా ప్రాణ ప్రియునికి ఆరాధనా ॥ఆరాధనా॥

5. రాజుల రాజుకు ఆరాధనా
ప్రభువుల ప్రభువుకు ఆరాధనా ॥ఆరాధనా॥

## 33

ప॥: ఆరాధనా ఆరాధనా ఆరాధనా ॥2॥
నా మనస్సుతో ఆరాధనా – నాయేసుకే ఆరాధనా ॥2॥

1. సూర్యచంద్రులనాపే ఆరాధనా
సంకెళ్లను విడిపించే ఈ ప్రార్థనా ॥2॥ ॥నా మనస్సు॥

2. కన్నీరు తుడిచే ఆరాధనా
కష్టాలను ఎదిరించే ఈ ప్రార్థనా ॥2॥ ॥నా మనస్సు॥

3. శోధనలను జయించే ఆరాధనా
జీవశాంతినిచ్చే ఈ ప్రార్థన ॥2॥ ॥నా మనస్సు॥

4. విశ్వాస జీవితమే ఆరాధనా
యుద్ధములో విజయమే ఈ ప్రార్థనా ॥2॥ ॥నా మనస్సు॥

5. పరిశుద్ధ జీవితమే ఆరాధనా
పరలోకం చేర్చే ఈ ప్రార్థనా ॥2॥ ॥నా మనస్సు॥

## 34

ప॥: ఆరాధనా .... ఆరాధనా
ఆరాధనా .... ఆరాధనా

1. దేవాదిదేవా రాజాధిరాజా నీకే స్తోత్రమయా
ప్రభువుల ప్రభువా సర్వోన్నతుడా నీకే స్తోత్రమయా
ధవళ వర్ణుడా రత్నవర్ణుడా నీకే స్తోత్రమయా
పదివేల మందిలో పూజ్యుడా నీకే స్తోత్రమయా
హల్లెలూయా ఆరాధనా ॥4॥

2. మంచి కాపరి గొప్ప కాపరి నీకే స్తోత్రమయా
ప్రధాన కాపరి గొఱ్ఱెల కాపరి నీకే స్తోత్రమయా
ప్రియాతి ప్రియుడా ప్రాణ ప్రియుడా నీకే స్తోత్రమయా
ప్రధాన శిల్పి పరమపితా నీకే స్తోత్రమయా
హల్లెలూయా ఆరాధనా ॥4॥

3. సత్యస్వరూపి సర్వేశ్వరుడా నీకే స్తోత్రమయా
స్తుతిపాత్రుడా స్తోత్రార్హుడా నీకే స్తోత్రమయా
నీతి సూర్యుడా నిత్యరాజ్యుడా నీకే స్తోత్రమయా
నిత్య జీవమా నిత్యనివాసి నీకే స్తోత్రమయా
హల్లెలూయా ఆరాధనా ॥4॥

4. శాంతి ప్రధాత శాంతి దూత నీకే స్తోత్రమయా
శాంతికరుడా శాశ్వత జీవమా నీకే స్తోత్రమయా
శ్రీయేసు దేవా శ్రీమంతుడా నీకే స్తోత్రమయా
స్వర్ణకాంతుడా శక్తిమంతుడా నీకే స్తోత్రమయా
హల్లెలూయా ఆరాధనా ॥4॥

5. యెహోవా యీరే యెహోవా రాఫా నీకే స్తోత్రమయా
యెహోవా షాలేం యెహోవా నిస్సీ నీకే స్తోత్రమయా
యోహోవా షమ్మా యెహోవా రోహి నీకే స్తోత్రమయా
యోహోవా సిదికేన్ యెహోవా సబియోన్ నీకే స్తోత్రమయా
హల్లెలూయా ఆరాధనా ॥4॥

6. యాకోబు దేవా – యెహోవా దేవా నీకే స్తోత్రమయా
యుగముల బండ – యూదుల రాజా నీకే స్తోత్రమయా
యదార్ధవంతుడా – యుద్ధశూరుడా నీకే స్తోత్రమయా
ఎలోహిమ్ – యెహోవా ఓసిమ్ నీకే స్తోత్రమయా
హల్లెలూయా ఆరాధనా ॥4॥

## 35

ప॥:	ఆరాధించెదను నిను – నా యేసయ్య – ఆత్మతో సత్యముతో
ఆనంద గానముతో – ఆర్భాట నాదముతో ॥ఆరా॥

1.	నీ సిలువ రక్తముతో – ఈ గొప్ప రక్షణను
నా కిచ్చినందులకై – నా యేసయ్య – నీకై బ్రతికెదను ॥ఆరా॥

2.	నీ జీవ వాక్యము – నాలో జీవము కలిగించె
జీవిత కాలమంత – నా యేసయ్య నీకై ఫలియింతు ॥ఆరా॥

3.	ఆపద కాలమైన – ఆకలి గడియలైన
ఆఖరు వరకు నేను – నా యేసయ్య – నిన్నే వెంబడింతును ॥ఆరా॥

4.	నిందలెన్ని కలిగినను – చింతలెన్ని నన్ను చుట్టినా
సంతోషముతో నేను–నా యేసయ్య – నిన్నే సేవింతును ॥ఆరా॥

5.	హల్లెలూయ పాటలతో – సంగీత స్వరములతో
అన్నీ వేళలలో – నా యేసయ్య – నిన్నే కీర్తింతును ॥ఆరా॥

## 36

ప॥:	ఆశైతే వుంది నాలో అందు కోలేకున్నాను
నా చేయిపట్టుకో నా రక్షకా – నా చేయిపట్టుకో నా యేసయ్యా

1.	నీలోనే నేను నిలవాలనీ – నీ ఆత్మలో నేను నడవాలనీ
నీ రూపునే పొందుకోవాలనీ – నీ మనసు నాకిల రావాలనీ ॥ఆ॥

2.	నీ ప్రేమనే కలిగి యుండాలనీ – నీ ఫలము
నాలో పండాలనీ నీ కృపతో నా మది నిండాలనీ
ఆత్మాగ్ని నాలో మండాలనీ ॥ఆ॥

3.	ఆనాటి పౌలులా బ్రతకాలనీ – ఆశ్చర్య కార్యాలు
వెదకాలనీ ఆత్మీయ శిఖరాల నెక్కాలనీ
అపవాదిని చితుక త్రొక్కాలనీ ॥ఆ॥

**37**

పః: ఆశలన్నీ నీ మీదనే తీర్చువా ప్రభూ
నా ఆశలన్నీ నీ మీదనే తీర్చువా ప్రభూ
నిరీక్షణ కలిగి ఎదురు చూచుచుంటిని
చెదరిన మనసు నలిగిన హృదయం
ఎండిన ఎముకనై నేనుంటిని

1. పక్షిరాజు యౌవనము వలె – నూతన పరచుము
అలయకా సొలయకా పరిగెత్తెద నీ సేవలో
నీ కొరకై ఆశ కలిగినట్టి వారు ధన్యులు
గుప్పిలి విప్పి నా కోరిక తీర్చుమా ॥ఆ॥

2. వెలుగు నిచ్చు జ్యోతినై ఉండాలని
లోకానికి ఉప్పునై బ్రతకాలని
రోగులకే ఔషధం అవ్వాలని
జీవ జలపు నదిగ నేను ప్రవాహించాలని ॥ఆ॥

3. మండుచున్న సంఘములను ప్రభుకొరకై కట్టెద
కోట్లాది ఆత్మలను సిలువ చెంత చేర్చెద
దిక్కులేని వారికి ఆదరణగ ఉండెద
కడవరకు నీ ప్రేమను లోకమంత చాటెదా ॥ఆ॥

**38**

పః: ఆశ్రయదుర్గమా నా యేసయ్యా
నవజీవన మార్గమున నన్ను నడిపించుమా!
ఊహించలేనే – నీ కృపలేని క్షణమును
కోపించుచునే వాత్సల్యము నాపై చూపినావే ॥ఆశ్రయ॥

1. లోకమర్యాదలు మమకారాలు గతించిపోవునే
ఆత్మీయులతో అక్షయఅనుబంధం అనుగ్రహించితివే
అందుకే ఈ స్తుతి ఘన మహిమల స్తోత్రాంజలి ॥ఆశ్రయ॥

2. నాతో నీవు చేసిన నిబంధనలన్నియు నెరవేర్చుచుంటివే
నీతో చేసిన తీర్మానములు స్థిరపరచితివే
అందుకే ఈ స్తుతి ఘన మహిమల స్తోత్రాంజలి ॥ఆశ్రయ॥

3. పరవాసినైతిని వాగ్ధానములకు వారసత్వమున్నను
నీ శిక్షణలో అణుకువతోనే నీ కృపపొందెద
అందుకే ఈ స్తుతి ఘన మహిమల స్తోత్రాంజలి ॥ఆశ్రయ॥

4. నిత్యనివాసినై నీ ముఖము చూచుచు పరవసించెదనే
ఈ నిరీక్షణయే ఉత్తేజము నాలో కలిగించుచున్నది
స్తుతిఘన మహిమలు నీకే చెల్లును నా యేసయ్యా
హల్లేలూయా – హల్లేలూయా – హల్లేలూయా! ॥ఆశ్రయ॥

## 39

ప॥: ఆశ్రయ స్థలము – అదుపు చేయబడి
భద్రముగా నున్నదీ – ఆ హద్దు లోపల
తొంబది తొమ్మిది – క్షేమముగా నున్నవి
ఆ ప్రభువే దాని కాపరి – యేసు ప్రభువే దాని కాపరి

1. ఎక్కడో – పాపమునెడి నిర్జన స్థలములో
చిక్కుకొనెను – త్రోవ తప్పిన ఒక గొఱ్ఱె
అలసి సొలసి అలమటించెను – ఆశ్రయము లేక ॥ఆ ప్రభువే॥

2. కలతతో దిగులు చెందెను – హృదయమూ
కారు చీకటి క్రమ్ముకొనగా – భయముచే
కరుణ చూపగ కేక లేసెను కాపుకై ॥ఆ ప్రభువే॥

3. వెదకుచూ వెంబడించెను రాత్రిలో
వెలను ఇచ్చి వెలికి తెచ్చెను కాపరీ
వేడు కలరగ చేర్చి కూర్చెను మందలో ॥ఆ ప్రభువే॥

4. వందనం – ప్రభువా అనియెను హృదయము
వింత ప్రేమతో వెదకి తెచ్చిన కరుణకై

ఎందుకనగా నేనే గదా ఆ గొఱ్ఱెను

ఆ ప్రభువే నాకు కాపరి - యేసు ప్రభువే నాకు కాపరీ ॥ఆ ప్రభువే॥

**40**

ఆశ్చర్యమైన ప్రేమ - కల్వరిలోని ప్రేమ

మరణము కంటె - బలమైన ప్రేమది

నన్ను జయించె నీ ప్రేమ

1. పరమును వీడిన ప్రేమ - ధరలో

పాపిని వెదికిన ప్రేమ

నన్ను కరుణించి - ఆదరించి

సేదదీర్చి - నిత్యజీవమిచ్చె ॥ఆ॥

2. పావన యేసుని ప్రేమ - సిలువలో

పాపిని మోసిన ప్రేమ

నాకై మరణించి - జీవమిచ్చి

జయమిచ్చి - తన మహిమనిచ్చే ॥ఆ॥

3. శ్రమలు సహించిన ప్రేమ - నాకై

శాపము నోర్చిన ప్రేమ

విడనాడని ప్రేమది - ఎన్నడూ ఎడబాయదు ॥ఆ॥

4. నా స్థితి జూచిన ప్రేమ - నాకై

జాలిని చూపిన ప్రేమ

నాకై పరిగెత్తి కౌగలించి - ముద్దాడి

కన్నీటిని తుడిచే ॥ఆ॥

**41**

ప॥: ఇదిగో దేవా నా జీవితం ఆపాద మస్తకం నీ

కంకితం శరణం.... నీ చరణం ...... 2

1. పలుమార్లు వైదొలగినాను - పరలోక దర్శనము నుండి

విలువైన నీ దివ్య పిలుపుకునే తగినట్లు జీవించనైతి

అయినా నీ ప్రేమతో నన్ను దరిజేర్చి నావు
అందుకే గైకొనుము దేవా ఈ నా శేష జీవితము ॥ఇదిగో॥

2. నీ పాదముల చెంత చేరి నీ చిత్తంబు నేనెరుగ నేర్పు
నీ హృదయ భారంబు నొసగి ప్రార్థించ పనిచేయ నిమ్ము
ఆగిపోక సాగిపోక ప్రియసుతునిగా పనిచేయనిమ్ము
ప్రతిచోటా నీ సాక్షిగా ప్రభువా నన్నుండనిమ్ము ॥ఇదిగో॥

3. విస్తార పంట పొలము నుండి కష్టించి పనిచేయ నేర్పు
కన్నీటితో చివిత్తు మనస్సు కలకాలం మరి నాకు నొసగు
క్షేమ క్షామ కాలమైన నిన్ను గనపరచ బ్రతుకునిమ్మయ్య
నశియించు ఆత్మలనే నీ దరిచేర్చ కృపనిమ్మయ్య

## 42

పః: ఇదిగో నీ రాజు వచ్చుచుండె – సీయోను కుమారి సంతోషించు
యెరూషలేం కుమారి ఉల్లసించు

1. నీదు రాజు నీతితో – దోషమేమియు లేకయే
పాపరహితుడు ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥

2. రక్షణ గలవాడుగా – అక్షయుండగు యేసుదు
దీక్షతోడ యెరూషలేం – వచ్చుచుండె ॥ఇదిగో॥

3. సాత్వీకుండు యీ భువిన్ – అత్యంతమగు ప్రేమతో
నిత్యరాజు నరులకై – వచ్చుచుండె ॥ఇదిగో॥

4. దీనపరుడు నీ ప్రభు – ఘనత కలిగిన దేవుడు
ప్రాణమీయ పాపులకై – వచ్చుచుండె ॥ఇదిగో॥

5. ఇలను గాడిద నెక్కియే – బాలుర స్తోత్రములతో
బలుడగు నీ ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥

6. దావీదు కుమారుడు – దేవుడు పాపులకు
జయ గీతములతో – వచ్చుచుండె ॥ఇదిగో॥

7. యేసుని ప్రేమించుచు – హోసన్నా పాడెదము

యేసు డిల వచ్చుచుండె – హల్లెలూయా ॥ఇదిగో॥

## 43

పః: ఇదే నీకు అనుకూల సమయము –
ఇదిగో ఇదే రక్షణ దినము
ఈ దినమే నీకు రక్షణ దినము –
ఈ క్షణమే నీకు అనుకూల సమయము

1. భూదిగంతముల నివాసులారా – నావైపు చూచి రక్షణ
పొందండి మార్గము నేనే జీవము నేనే ॥2॥
సత్యము నేనే అని పిలిచే ఆయేసుని
చేరుకో కోరుకో వేడుకో రక్షణ పొందుకో
రారే అన్నల్లారా రారే తమ్ముళ్ళారా రారే రారే
అక్కల్లారా రారే చెల్లెళ్ళారా ॥2॥

2. దారి తప్పి తిరిగిన తమ్ముళ్ళారా – శాంతి మార్గము
ఎరుగని అన్నల్లారా మార్గము నేనే – ద్వారము నేనే –
తీరమునేనే అని పిలిచే ఆయేసునీ చేరుకో కోరుకో మేలుకో
మనస్సును మార్చుకో ॥రారే॥

3. సాతాను చెరలోను చిక్కనేల – ప్రయాసపడి భారము
మోయనేల దేవుడను నేనే సజీవుడను నేనే
వెలుగును నేనే అని పిలచే ఆయేసునీ
చేరుకో కోరుకో వేడుకో విడుదల పొందుకో ॥రారే॥

4. లోకపాపము మోసిన గొర్రెపిల్ల – కలువరిలో యాగమైన
గొర్రెపిల్ల దోషినీ నేనే పాపినీ నేనే నేరము నాదేయని భారము
నీవేయని చెప్పుకో ఒప్పుకో ఈక్షణమే రక్షణ పొందుకో ॥రారే॥

5. ఇంత గొప్ప రక్షణా నిర్లక్ష్యము చేయనేలా అంత గొప్ప
శిక్షనూ తప్పించుకొనేలా అనుకూల ఈ దినమే నీకు
రక్షణ దినమూ – ఈ క్షణమే నీకు అనుకూల సమయము ॥రారే॥

## 44

పః: ఇంతగ నన్ను – ప్రేమించినది
నీరూపము నాలో – రూపించుటకా
ఇదియే – నాయెడ నీ కున్న నిత్య సంకల్పమా

1. శ్రమలలో సిలువలో – నీ రూపు నలిగినదా
శిలనైనా నన్ను – నీ వలె మార్చుటకా
శిల్పకారుడా – నా యేసయ్యా
మలుచుచుంటివా – నీ పోలికగా ॥ఇదియే॥

2. తీగలు సడలి – అపస్వరములమయమై
మూగబోయెనే – నా స్వర మండలము
అమరజీవ – స్వరకల్పనలు
నా అణువణువునా – పలికించితివా ॥ఇదియే॥

## 45

పః: ఇంతకాలం నీదుకృపలో కాచిన దేవా
ఇకను కూడా మాకు తోడు నీడ నీవేకదా ॥ఇంత॥

1. ఎన్ని ఏళ్ళు గడచిన ఎన్నితరాలు మారిన
మారని వీడని ప్రేమే నీదయ్యా
మార్చిన నా జీవితం నీకే యేసయ్యా ॥ఇంత॥

2. నీవు చేసిన మేలులు తలంచు కొందును అనుదినం (2)
నా స్తుతిస్తోత్రము నీకే యేసయ్యా
వేరుగా ఏమియు చెల్లించలేనయ్యా ॥ఇంత॥

3. దూరమైతిరి ఆప్తులు – విడచిపోయిరి నాహితులు (2)
శోధన వేదన – తీర్చిన యేసయ్యా
తల్లిలా తండ్రిలా కాచిన యేసయ్యా ॥ఇంత॥

**46**

ప॥: ఇకనైనగాని ఎప్పుడైనగాని – దర్శింప రావా ప్రభో
అభిషేకం లేక దర్శనము రాక – నశియించుచున్నానయా
నేనశియించుచున్నానయా

1. కావాలి వారు ఉదయం కోసం మెలకువ కలిగి చూస్తూవున్నట్లు
నీ కోసం చూస్తానయా నా యేసయ్యా నా ధ్యానం నీ వేనయ్యా ॥ఇక॥

2. ఎండిన నేల వర్షం కోసం నెరలే విడిచి చూస్తున్నట్లు
నీ కోసం చూస్తానయా నాయేసయ్యా నా జీవం
నీవేనయ్యా (2) ॥ఇక॥

3. దుప్పి నీటి వాగుల కోసం ఆశతో ఎదురు చూస్తూన్నట్లు
నీ కోసం చూస్తానయా నాయేసయ్యా నా ప్రాణం నీవేనయ్యా ॥ఇక॥

**47**

ప॥: ఇశ్రాయేలు సైన్యమునకు ముందు నడిచిన దైవమా!
నేడు మాతో కూడనుండి మమ్ము నడిపించుము

1. సోలోమోను దేవాలయములో మేఘము రాగానే
యాజకులు నీ తేజో మహిమకు నిలువలేక పోయిరి ॥ఇశ్రా॥

2. పూర్వపు ప్రవక్తలతో – నరులరక్షణ ప్రకటించి
నన్ను వెదకెడు వారికి – దొరికెద నంటివి ॥ఇశ్రా॥

3. నరులయందు నీదు ప్రేమ – క్రీస్తు ద్వారా బయలుపరచి
సిల్వరక్తము చేత మమ్ము – రక్షించియుంటివి ॥ఇశ్రా॥

4. ఆది యపోస్తలపై – నీ యాత్మ వర్షము క్రుమ్మరించి
నట్లు మాపై క్రుమ్మరించి మమ్ము నడిపించుము ॥ఇశ్రా॥

**48**

ప॥: ఈ స్థితిలో ఉన్నానంటే ఇంకా బ్రతికి ఉన్నానంటే ॥2॥
నీ కృపా... నీ కృపా... నీకృపా.. ఇది నీకృపా ॥2॥ ఈ స్థితిలో॥

1) కష్టకాలమందు నాచెంతచేరి

కన్నీళ్ళు తుడచి నన్నాదరించినది ॥2॥ నీకృపా॥

2) మూర్ఖులగు ఈ తరముకు నన్ను వేరుచేసి

పరలోక పౌరత్వం నాకు ఇచ్చినది ॥2॥ ॥నీకృపా॥

3) దేవదూతలే చేయని ఈ దివ్యసేవను

అల్పుడనైనా నాకు అప్పగించినది ॥2॥ ॥నీకృపా॥

**49**

ప॥: ఉత్సాహగానము చేసెదము

ఘనపరచెదము మన యేసయ్య నామమును

హల్లెలూయా యెహోవా రఫా – హల్లెలూయా యెహోవా షమ్మా

హల్లెలూయా యెహోవా యీరే – హల్లెలూయా యెహోవా షాలోమ్

1. అమూల్యములైన వాగ్ధానములు

అత్యధికముగా ఉన్నవి

వాటిని మనము నమ్మిన యెడల

దేవుని మహిమను అనుభవించెదము ॥ఉత్సాహ॥

2. ఆత్మీయ ఆరాధనలు జరుగుచున్నవి

ఇవన్ని వాగ్ధాన ఫలములేగా

ఆత్మాభిషేకము సమృద్ధిగా పొంది

ఆత్మీయ వరములు అనుభవించెదము ॥ఉత్సాహ॥

3. వాగ్ధాన దేశము పితరులకిచ్చిన

నమ్మదగిన దేవుడాయన

జయించినవారమై అర్హతపొంది

నూతన యెరుషలేం అనుభవించెదము ॥ఉత్సాహ॥

**50**

ప॥: ఉన్నత స్థలములపై – నెక్కించి చూపించు ప్రభు

ఎన్నతగిన మహారక్షణ శిఖరము – సుందర మొందు సదా

1. మరణము మ్రింగబడె – ఘన విజయము ప్రాప్తమాయె

మరణపు ముల్లును విరచి జయంబును – యేసు అనుగ్రహించెన్॥ఉ॥

2. ఎవరు మనస్సు ప్రభుపై – నిశ్చలముగ నిల్పెదరో

దైవ శాంతినొంది క్రీస్తుతో నిలిచి – సంతస మొందెదరు ॥ఉ॥

3. ఆశ్చర్యకరుడాయనే – ఆలోచన కర్తయును

నిశ్చయముగా బహుబుద్ధి వివేకము – లిచ్చి నడుపు సదా ॥ఉ॥

4. చంచల హృదయులను – ముష్కరులగు పాపులును

వంచనలేక వాక్యమునకు తల – వంచి విధేయులౌదురు ॥ఉ॥

5. కుడికి తిరిగినను – మరి యెడమకు తిరిగినను

నడుపుడి త్రోవయిదేయను శబ్దము – చెవులకు వినబడును ॥ఉ॥

6. పక్షిరాజు తనదు – పిల్లల కాచెడు రీతి

రక్షణ కర్త యెహోవా నిన్ను – కాచి రక్షించు సదా ॥ఉ॥

7. సుందరమగు రాజున్ – నీ కనులతో చూచెదవు

అందమైన యా పరలోక రాజ్యము – ప్రబలుట చూచెదవు ॥ఉ॥

**51**

ప॥: ఉల్లసించే హృదయములు – ముఖములు వికసించున్ ॥2॥

ఉల్లసించుటే ఔషధము – ఉల్లసించుటే ఆరోగ్యము ॥ఉల్లా॥

1. మన్నించి హత్తుకొని – మరల చేర్చుకొని ॥2॥

ముద్దాడి కనికరించి – మరుజన్మ నిచ్చితివి ॥2॥

కోటి స్తోత్రముల్ పాడి కొనియాడెదమ్ ॥2॥ ॥ఉల్లా॥

2. ఆయన పిల్లలము – ఆయన గొఱ్ఱెలము ॥2॥

తరతరముల వరకు – నమ్మదగినవాడు ॥2॥ ॥ఉల్లా॥

కోటి స్తోత్రముల్ పాడి కొనియాడెదమ్ ॥2॥ ॥ఉల్లా॥

3. తల్లియు మరచినను – మరవుని తండ్రివయ్యా ॥2॥

అరచేతిలో నన్ను – చెక్కియున్నావయ్యా (మమ్ము) ॥2॥

కోటి స్తోత్రముల్ పాడి కొనియాడెదమ్ ॥2॥ ॥ఉల్లా॥

4. శిక్షను తొలగించి – సాతాను నోడించి ॥2॥
మా మధ్యనున్నావు – అపాయమిక రాదు
కోటి స్తోత్రముల్ పాడి కొనియాడెదమ్ ॥2॥ ॥ఉల్లా॥

## 52

ప॥: ఊహించలేని మేలులతో నింపిన
నా యేసయ్య – నీకు నా వందనం (2)
వర్ణింపగలనా నీ కార్యముల్
వివరింపగలనా – నీ మేలులన్ (2)

1. మేలుతో నా హృదయం తృప్తిపరచినావు
రక్షణ పాత్రనిచ్చి – నిన్ను స్తుతియింతును (2)
ఇశ్రాయేలు దేవుడా – నా రక్షకా
స్తుతియింతును – నీ నామమున్ (2) ॥ఊహి॥

2. నా దీనస్థితిని నీవు మార్చినావు
నా జీవితానికి – విలువ నిచ్చినావు (2)
నీ కృపతో నన్ను ఆవరించినావు
నీ సన్నిధి నాకు – తోడునిచ్చినావు (2) ॥ఊహి॥

3. నా ప్రాణమా నా అంతరంగమా
యెహోవా నామమును సన్నుతించుమా (2)
యేసయ్య చేసిన ఉపకారములలో
దేనిని నీవు మరవకుమా (2) ॥ఊహి॥

4. అరణ్యయాత్రలో – కానాను పయనంలో
కరుణలో మమ్మును కాపాడినావే (2)
ఐగుప్తుయందును – అద్భుతాలు చేసితివే
నా యేసయ్యా నీకు నా వందనం (2) ॥ఊహి॥

**53**

పు: ఎగురుచున్నది విజయపతాకం
యేసురక్తమే మా జీవిత విజయం
రోగ దుఃఖ వ్యసనములను తీర్చివేయును
సుఖజీవనం చేయుటకు శక్తినిచ్చును

అ.ప: రక్తమే – రక్తమే – రక్తమే – యేసు రక్తమే
రక్తమే జయం యేసురక్తమే జయం

1. యేసుని నామం నుచ్చరింపగనే
సాతాను సైన్యము వణుకుచున్నది
వ్యాధులబలము నిర్మూలమైనది
జయం పొందెడి నామము నమ్మినప్పుడే ॥రక్తమే॥

2. దయ్యపు కార్యాలను గెలిచిన రక్తం
ఎడతెగకుండ మనము స్మరణ చేయుదం
పాపపు క్రియలన్నిటిని చెదరగొట్టిన
క్రీస్తుని సిలువను మనము అనుసరించెదం ॥రక్తము॥

3. మా ప్రేమ వైద్యుడా ప్రాణనాధుడా
ప్రీతితోను నీ హస్తము చాపుముదేవా
నీ పాద పద్మముపై చేరియున్న ప్రజలను
స్వస్థపరచుము తండ్రి ఈ క్షణమందే ॥రక్తమే॥

**54**

పు: ఎదగలేవు ఎదగలేవుగా ఆత్మీయముగ ఎదగలేవుగా (2) నీవు

1. మందిరమునకు వెళ్ళకుండ ఎదగలేవు ఎదగలేవు
ప్రార్థన చేయకుండా ఎదగలేవు ఎదగలేవు
విశ్వాసం లేకుండా ఏ మాత్రం ఎదగలేవు
క్రీస్తు యేసు నందు నీవు ॥ఎదగలేవు॥

2. కోపం నీలో ఉన్నా ఎదగలేవు ఎదగలేవు (2)
గర్వం నీలో ఉన్నా ఎదగలేవు ఎదగలేవు (2)
పాపం నీలో ఉన్నా ఏ మాత్రం ఎదగలేవు!
క్రీస్తు యేసు నందు నీవు (2) ॥ఎదగలేవు॥

3. దేవుని స్తుతించకుండా ఎదగలేవు ఎదగలేవు (2)
బైబిల్ పాటించకుండా ఎదగలేవు ఎదగలేవు (2)
సహవాసం లేకుండా ఏమాత్రం ఎదగలేవు!
క్రీస్తు యేసు నందు నీవు ॥ఎదగలేవు॥

## 55

ప॥: ఎన్ని తలచినా – ఏది అడిగినా
జరిగేది నీచిత్తమే – ప్రభువా
నీవాక్కుకై వేచియుంటిని
నా ప్రార్థన ఆలకించుమా – ప్రభువా

1. నీతోడు లేక – నీ ప్రేమ లేక
యిలలోన ఏ ప్రాణి – నిలువలేదు
అడవి పువ్వులే – నీప్రేమ పొందగా
నా ప్రార్థన ఆలకించుమా – ప్రభువా ॥ఎన్ని॥

2. నాయింటి దీపం – నీవేయని తలచి
నా హృదయం – నీకొరకు పదిలపరచితీ
ఆరిపోయినా – నా వెలుగు దీపము
వెలుగించుము – నీ ప్రేమలో ప్రభువా ॥ఎన్ని॥

3. ఆపదలునన్ను – వెన్నంటి యున్నా
నాకాపరినీవై – నన్నాదుకొంటివి
లోకమంతయూ – నన్ను విడిచినా
నీనుండి వేరుచేయవూ – ప్రభువా ॥ఎన్ని॥

**56**

పు: ఎడబాయని నీ కృపలో – నడిపించిన నా దేవా
దయగల్గిన నీ ప్రేమలో – నను నిలిపిన నా ప్రభువా
నీకేమి చెల్లింతు – నా ప్రాణమర్పింతు

1. నశించిపోయే నన్ను నీవు ఎంతో ప్రేమతో ఆదరించి
నిత్యములో నను నీ స్వాస్థ్యముగా
రక్షణ భాగ్యము నొసగితివి

2. నా భారమును నీవె భరించి నా నీడగ నాకు తోడైయుండి
చెదరిన నా హృది బాధలన్నిటిని
నాట్యముగానే మార్చితివి

3. అనుదినము నీ ఆత్మలోనే ఆనందమొసగిన నాదేవా
ఆహా రక్షక! నిన్ను స్తుతించెద
ఆనంద గీతము నే పాడి

**57**

పు: ఎడబాయని నీదు కృప విడనాడని నీప్రేమా ॥2॥
నన్నెంతగానో బలపరచెను
నన్నెంతగానో స్థిరపచెను ॥2॥ ॥ఎడమ॥

1. కన్నీటిలోయలలో నుండి నన్ను దాటించిన దేవా
సింహాల బోనులలో నుండి
నన్ను విడిపించిన నాప్రభువా ॥2॥ ॥నన్ను॥

2. నేనున్నతమైన స్థితిలో ఉండాలని ఆశించితివా
ఏ అర్హతనాకు లేకున్నా – నా కృప
నీకు చాలునంటివే ॥2॥ ॥నన్ను॥

3. నేనెదుర్కొనలేని పరిస్థితులు నా ఎదుట ఉన్నవి దేవా
నీ శక్తిని నేను కోరెదను – నన్ను
విడిపించు నా దేవా ॥2॥ ॥నన్ను॥

**58**

ప॥: ఎల్లవేళలందు – కష్టకాలమందు వల్లభుండా
యేసు స్తుతింతున్ – ఎల్లనునీవే నాకెల్లడల వల్లపడదేవివరింపన్

1. విమోచకుడా – విమోచననీ వే
రక్షకుడవు – నా రక్షణ నీవే ॥ఎల్ల॥

2. సృష్టికర్తవు – సహాయము నీవే
ఇష్టుడనీవు – త్రిత్వమునీవే ॥ఎల్ల॥

3. జ్ఞానమునీవే నా ప్రాణము నీవే
ధ్యానము నీవే – నా గానము నీవే ॥ఎల్ల॥

4. జ్యోతియునీవే – నా నీతియునీవే
ఆదియునీవే – నా అంతమునీవే ॥ఎల్ల॥

5. నిత్యుడవునీవే – నా సత్యుండనీవే
స్తోత్రమునీవే – నా నేత్రమునీవే ॥ఎల్ల॥

6. జీవము నీవే – నా దేవుడవునీవే
పావనమీవే – నాకావలినీవే ॥ఎల్ల॥

7. కాంతియునీవే – నా శాంతియునీవే
సంతసమీవే – నాకంతయునీవే ॥ఎల్ల॥

**59**

ప॥: ఎవరు నన్ను చేయి విడిచిన – యేసు చేయి విడువడు – 2 ॥ఎవరు॥

1. తల్లి ఆయనే తండ్రి ఆయనే – లాలించును పాలించును – 2 ॥ఎ॥
2. వేదన శ్రమలు వున్నపుడెల్ల – వేడుకొందునే కాపాడునే – 2 ॥ఎ॥
3. రక్తముతోనే కడిగివేసాడే – రక్షణ సంతోషం నాకు ఇచ్చాడే – 2 ॥ఎ॥
4. ఆత్మ చేత అభిషేకించి – వాక్యముచే నడుపుచున్నాడు – 2 ॥ఎ॥
5. ఎవరు నన్ను చేయి విడిచిన – యేసు చేయి విడువడు – 2 ॥ఎ॥
చేయి విడువడు చేయి విడువడు, యేసు చేయి విడువడు ॥ఎ॥

**60**

పు: ఎవరు సమీపించలేని – తేజస్సులో – నివసించు నా యేసయ్యా
నీ మహిమను ధరించిన పరిశుద్ధులు – నా కంటబడగానే
ఏమౌదునో నేనేమౌదునో

1. ఇహలోక బంధాలు మరచి – నీ యెదుటే నేను నిలిచి
నీవిచ్చు బహుమతులు నే స్వీకరించి–నిత్యానందముతో పరవశించు వేళ
ఏమౌదునో – నేనేమౌదునో ॥ఎవరు॥

2. పరలోక మహిమను తలచి – నీపాద పద్మములపై ఒరిగి
పరలోక సైన్యసమూహాలతో కలిసి – నిత్యారాధన నే చేయు ప్రశాతంవేళ
ఏమౌదునో – నేనేమౌదునో ॥ఎవరు॥

3. జయించిన వారితో కలిసి – నీ సింహాసనము నే చేరగా
ఎవరికి తెలియని ఓ క్రొత్తపేరుతో–నిత్యమహిమలో నను పిలిచే ఆ శుభవేళ
ఏమౌదునో – నేనేమౌదునో ॥ఎవరు॥

**61**

ఎండిన ఎడారి బ్రతుకులో
నిండైన ఆశ నీవెగా యేసు
నిండైన ఆశ నీవెగా
తడబడెడు నా పాదములకు
తోడు నీవెగదా యేసు – తోడు నీవెసదా

1. ఎండమావులు చూచి నేను
అలసి వేసారితి
జీవ జలముల ఊట నీవై
సేద దీర్చితివే – నా
బలము నీవౌతివే – యేసు

2. నిత్య మహిమకు నిలయుడా – ని
దివ్య కాంతిలోనా

నీదు ఆత్మతో నన్ను నింపి
ఫలింప జేసితివే – నా
సారథి నీవైతివే – యేసు
సారథి నీవైతివే – నా

3. అంధకార లోయలెన్నో
ఎదురు నిలచినను గాయపడిన నీ, హస్తమే నను
గమ్యము చేర్చునూ ... నా
శరణు నీవేగదా – యేసు
శరణు నీవేగదా

**62**

ప॥: ఎంతకాలమో – నా ఈ జీవితం
ఎంతున్నా అది – నీకే అంకితము (2)
ఎవరున్నా – ఏమున్నా – ఏదిలేకున్నా (2)
నీవుంటే చాలు – నాకు యేసన్నా (2)

1. అబ్రహాము – ఇస్సాకు – యాకోబుల దేవా
నోవాహు – యోబు – దానియేలు దైవమా (2)
నేడు నాకు దేవుడవై – నన్ను నడిపించు (2)
నిత్యము – నిరతము – నీ దివ్య సేవలో (2) ॥ఎంత॥

2. నత్తివాడు మోషేను – నడిపించినావు (2)
లక్షలాది ప్రజలనూ – రక్షించినావు (2)
నేడు నాకు దేవుడవై – నన్ను నడిపించూ (2)
కోట్లాది జనులను నీవు రక్షించు (2) ॥ఎంత॥

3. విద్యలేని పామరులు – పేతురు యోహానులు
లోకమును తలక్రిందులు – చేసిరి ఆ యోదులు (2)
నేడు నాకు దేవుడవై – నన్ను నడిపించు (2)
సాతానను రాజ్యమును – నేను ఛేధింతూ (2) ॥ఎంత॥

**63**

ఎంతదూరమైన అది ఎంత భారమైన ఏసువైపు చూడు
నీ భారమంత తీరు – తీరానికి చేరు

1. నడచి నడచి అలసిపోయినావా
నడువలేక సొమ్మసిల్లి నిలిచిపోయినావా ॥2॥
కలువరిగిరి దనుక సిలువమోసిన
నజరేయేడేసు నీ ముందు నడువగా ॥ఏసువైపు॥

2. తెలిసి తెలిసి జారిపోయినావా
తెలియరాని చీకటిలో చిక్కుబడినావా ॥2॥
నిశీధిలో ప్రకాశించు చిరంజీవుడే
పరంజ్యోతి ఏసు నీ ముందు నడువగా ॥ఏసువైపు॥

**64**

ప॥: ఎంత మంచి దేవుడవయ్యా యేసయ్యా
చింతలన్ని తీరేనయ్య నిన్ను చేరినా

1. సంతోషం ఎక్కడ వుందనీ
సమాధానం ఎచ్చట నాకు దొరికేననీ
జగమంత వెదికాను జనులందరి నడిగాను
చివరికది నీలోనే కనుగొన్నాను
నా దేవుడవని నిన్నే నమ్ముకున్నాను

2. ప్రేమనేది ఎక్కడ వుందనీ
క్షేమమనేది ఎచట నాకు దొరికేనని
బంధువులలో వెదికాను స్నేహితులను అడిగాను
చివరికది నీలోనే కనుగొన్నాను
చివరికది నీలోనే కనుగొన్నాను
నా దేవుడవని నిన్నే నమ్ముకున్నాను

3. సత్యమనేది ఎక్కడ వుందనీ

నిత్య జీవమనేది ఎచ్చట నాకు దొరికేనని
ఎందరికో మ్రొక్కాను ఏమేమో చేసాను
చివరికది నీలోనే కనుగొన్నాను
చివరికది నీలోనే కనుగొన్నాను
నా దేవుడవని నిన్నే నమ్ముకున్నాను

**65**

ప॥: ఎంత రమ్యములు – యెహోవా నీ నివాసములు!
ఎంత సుందరము – యెహోవా నీ గుడారము!

1. నీ మందిరావరణం – నే కోరుకొన్న వరం!
నీ దివ్య బలిపీఠం – పిచ్చుకలకు ఆవాసం!
కోవెలకు గూటి స్థలం – నీ దాసుల ఆశ్రమం ॥ఎంత॥

2. నీ పాదసేవకులు – ఇలలో నిరాశ్రయులు!
నీ పేద పిచ్చుకలు – నీ ఆలయ నివాసులు!
నీ ప్రజలను కనిపించే – కోవెలెలు కాపరులు! ॥ఎంత॥

3. మరణానికి సంకేతం – బలిపీఠమే కదా!
ఆ స్థలమే పక్షులను – కాపాడే గూడు కదా!
శరణార్థుల కదినిరతం – స్థావరమై వెలిసె కదా! ॥ఎంత॥

4. నీ మందిర నివాసులు – నీ బలమొందే ప్రజలు!
నిను నమ్ముకొనే జనులు – నిజముగ బహుధన్యులు!
నీ గుడారమే శ్రేష్టం – నీ ప్రసన్నతే క్షేమం! ॥ఎంత॥

5. నీ దర్శనం సౌభాగ్యం – నీ సన్నిధి సంతోషం!
నా ప్రాణము ఆశించె – నా హృదయము కాంక్షించె!
నీ భుక్తుని దృష్టించుమా – అభిషిక్తుని రక్షించుమా! ॥ఎంత॥

6. నీ మందిర ద్వారమున – ఒక రోజు గడిపిన చాలు!
అవినీతి గుడారమున – వేయి దినాలకన్న మేలు!
జీవము గల దేవుడు – నాకేడెము, సూర్యుడు! ॥ఎంత॥

**66**

ప॥: ఎందుకో నన్నింతగా నీవు – ప్రేమించితివోదేవా
అందుకో నా దీనస్తుతి పాత్ర – హల్లెలూయ యేసయ్యా

1. నా పాపము బాప– నరరూపివైనావూ
నా శాపము బాప నలిగి వ్రేలాడితివీ
నాకు చాలిన దేవుడవు నీవే – నా స్థానములో నీవే ॥ఎందుకో॥

2. నా శ్రమలు సహించి – నా ఆశ్రయమైనావు
నా వ్యదలు భరించి నన్నాదుకొన్నావూ
నన్ను నీలో చేర్చుకున్నావు – నను దాచియున్నావు ॥ఎందుకో॥

3. నీ రూపమునాలో – నిర్మించియున్నావు – నీ పోలికలోనే
నివసించమన్నావు నీవు నన్ను ఎన్నుకున్నావు
నీ కొరకై నీ కృపలో ॥ఎందుకో॥

4. నీసన్నిధి నాలో – నా సంతోషము నీలో – నీ సంపదనాలో
నా సర్వమును నీలో – నీవు నేను యేకమగు వరకు
నను విడువనంటివే ॥ఎందుకో॥

5. నా మనవులు ముందే – నీ మనసులో నెరవేరే
నామనుగడ ముందే – నీ గ్రంథములో నుండే
ఏమి అద్భుతప్రేమ – సంకల్పం – నేనేమి చెల్లింతు ॥ఎందుకో॥

**67**

ప॥: ఎందుకమ్మా దిగులు ఎందుకయ్యా భయము
పిలిచిన యేసు వదిలివెళతాడా ॥2॥
ఆలోచనలే చెబుతాడు నిన్ను గొప్ప చేస్తాడు ॥2॥
పిలిచిన యేసు వదిలివెళతాడా ॥2॥

1. అబ్రహామును పిలిచావు తండ్రిగా నియమించావు ॥2॥
యాకోబును పిలిచాడు ఇశ్రాయేలుగా మార్చాడు ॥2॥ ॥పిలి॥

2. మోషేను నీవు పిలిచావు దాస్యము నుండి విడిపింప ॥2॥

యెహోషువాను పిలిచాడు సూర్యచంద్రులను ఆపాడు॥2॥ ॥పిలి॥ ॥ఎ॥

3. పేతురును యేసు పిలిచాడు ఆత్మతో నింపి నడిపాడు

పౌలును క్రీస్తు పిలిచాడు ఆత్మలభారం ఇచ్చాడు ॥2॥ ॥పిలి॥ ॥ఎ॥

**68**

ప॥: ఎందుకయా ఇంత బాధ – ఏల భరియించితివయ్యా

నాలో నీవు ఏమి చూసి నన్ను కరుణించితివయ్యా

1. నీతిమంతుడ ననుకున్నావా – కానే కాక పోతిని

నిష్కళంకుడ ననుకున్నావా – అసలే కాకపోతని

వ్యసనక్రాంతుడుగాను నీవు వ్యాధి ననుభవించినావు ॥ఎందు॥

2. నాదు దోషము కప్పుటకు నీవు దోషిగా నిలబడ్డావు

నాకు స్వస్థత నిచ్చుటకు నీవు దెబ్బలకోర్చినావు

దౌర్జన్యము నొందగ నీవు నోరు తెరువకున్నావు ॥ఎందు॥

3. నాకు రక్షణ నిచ్చుటకు నీదు రక్తము కార్చినావు

నాదు శిక్షను భరించి నీవు నిత్యజీవమునిచ్చినావు

తిరుగుబాటు చేసిన నన్ను మరల తిరిగి ప్రేమించితివి ॥ఎందు॥

**69**

ప॥: ఏ కొండవాగులో – ఏ బండ రూపులో

ఏ పొదల మాపులో – ఎటు జూచినా

అది నీ నేర్పే – మరి నీ తలపే ప్రభూ

దేవా! సృష్టికర్తవూ – నీవు శిల్పకారివీ

నా సృష్టి కర్తవూ – సజీవ శిల్పకారివీ ॥దేవా॥

1. నీ రూపమునే వదలీ నీ భారమునే విడచీ

నేకురూపినై – నిర్జీవినైతిని

నీ రూపము నా కొసగి – నీ భావమునే పొసగీ

నీ జీవము నా కీయుము – నా యేసువా ॥దేవా॥

2. ఆత్మరూపునే – వదలీ దేహవాంఛలోలుడనై

అంధకార లోకమందు – అణగియుంటినీ..
దేహ వాంఛనే విడచీ – ఆత్మరూపునే కలిగీ
ఆత్మ ఫలము ఫలియింపగ – ఆనతీయుమా ॥దేవా॥

3. ఆత్మయందు సోమరినై – సాక్ష్య జీవితమును తరలి
సాతానుకు బందీనై సంతసించితీ
ఉజ్జీవపు ఆత్మనిచ్చి – వెలగెడి జ్యోతిగజేసి
ననుమలుచుము నీ కోసము – నా యేసువా ॥దేవా॥

4. నా దోషము నే నెంచక – ఇతరుల దోషము లెంచుచు
గర్వముతో నేను – వేషధారినైతినీ
నా గర్వముచే కృంగి – నా పాపమూచే అణగీ
దిక్కులేనివాడనై – నీ దరిని జేరితి ॥దేవా॥

5. ప్రార్థన కాంక్షను వదలీ – పాపపు భ్రమతకు మరలీ
పరిశుద్ధుని వలెను నేను – పలుకుచుంటినీ
నీ రక్త ప్రోక్షణలో – నీ హస్త బంధములో
నను మలచీ – నను కాల్చి – కరగించుమా ॥దేవా॥

## 70

ప॥: ఏ గుంపులో నున్నావో యెరిగి తెలుసుకో – గుర్తెరిగి
తెలుసుకో – జాగుచేయక వేగమేలుకో ॥ఏగుంపు॥

1. మరణమనెడు మొదటి గుంపు మారని గుంపు నిర్జీవపు గుంపు
దురాత్మబలముతో తిరిగెడు గుంపు ॥ఏగుంపు॥

2. మెచ్చుకొనుట కిచ్చకంబులాడెడె గుంపు – నులివెచ్చని గుంపు
చచ్చియుండిన సమాధుల గుంపు ॥ఏగుంపు॥

3. కరుణలేక కఠినమైన కరుగనిగుంపు – గర్రైరుగని గుంపు
కరకుగల్గిన కఠోరపు గుంపు ॥ఏగుంపు॥

4. యేసు వాక్యమనగనేమో ఎరుగనిగుంపు – విననియ్యని గుంపు
ముద్రవైచిన – మూర్ఖులగుంపు ॥ఏగుంపు॥

5. ధరణి నరుల తరిమికొట్టు దయ్యపు గుంపు అదే కయ్యపు
గుంపు – పరమ తండ్రిని ఎదిరించెడు గుంపు ॥ఏగుంపు॥

6. పరమ తండ్రి కడకు జేర పరుగులెత్తడి – నిరపరాధ
జనులకు – కావలికాయు కఠినాత్ములగుంపు ॥ఏగుంపు॥

7. సర్వలోక మోసగాడు ఆదిసర్పము – అదే ఘటసర్పము
సర్వభక్తుల బరిమార్చెడు గుంపు ॥ఏగుంపు॥

8. వధువు మందమేయు మర్మమనగ గమనిక – గమనించి
తెలుసుకో – గదిలో చేరుకో పదిలపర్చుకో ॥ఏగుంపు॥

**71**

ప॥: ఏ ఘడియా కానీ నీవు లేకుండా ఈలోకమందు నేనుండలేను
నా ప్రాణ ప్రియుడా యేసు – నా సర్వస్వం నీవేనయా

1. నా లోన ప్రతిరూపమా – నీ ప్రతిబింబము నేనేనయ్యా
నీ కొరకు నిలిచి ప్రకాశించునట్లు – నాలోన వసియించుమా

2. ధన ధాన్య రాసులైనా – ఈ ధరణిలో మేడలైనా
తులతూగునట్టి సంపదలెన్నున్నా – నీకు సమము రావయా

3. నేనెంత కాలమున్నా – నీ కొరకే బ్రతికెదెను
నీ సాక్షిగానే జీవించునట్లు – అభిషేకము నాకియ్యుమా

4. నా కన్నులలో దీపమా – నా గొంతులో రాగమా
నా నిదురలోన ఓ చిరుస్వప్నమా – మనసంతా నీవేనయా

5. ఎవరిని నమ్మాలయ్యా – నమ్మదగినవారు లేరయ్య
కల్వరి నాథా సిలువ ప్రేమతో – నన్ను నీవు కొనినావయ్యా

**72**

ప॥: ఏ తెగులూ నీ – గుడారమున్ సమీపించదయ్యా
అపాయమేమియూ – రానేరాదు – రానేరాదయ్యా

1. ఉన్నతమైన దేవుని నీవు – నివాసముగా గొని
ఆశ్రయమైన దేవుని నీవు – ఆధారం చేసుకొంటివి ॥ఏ తెగులూ॥

2. గొ(రెపిల్ల రక్తముతో – సాతానున్ జయించితిమి
ఆత్మతోను వాక్యముతో – అనుదినం జయించెదము ॥ఏ తెగులూ॥

3. దేవుని కొరకై మనప్రయాసము – వ్యర్థము కానేకావు
కదలకుండా – స్థిరముగా ప్రయాసపడెదము ॥ఏ తెగులూ॥

4. మన యొక్క నివాసము – పరలోకముందున్నదీ
రానైయున్న – రక్షకుని ఎదుర్కొన – కనిపెట్టెదం ॥ఏ తెగులూ॥

**73**

పః: ఏ పాపమెరుగని యోపావనమూర్తి – పాప విమోచకుండ
నాపాలి దైవమా నా పాపములకొర – కీ పాట్లు నొందినావా

1. ముళ్ళతో కిరీటమల్లి నీ శిరముపై – జల్లాటమున మొత్తిరా
ముళ్ళపోట్లకు శిరము – తల్లడిల్లగ సొమ్మసిల్లిపోతివ రక్షకా ॥ఏపాప॥

2. కలువరిగిరి దనుక సిలువ మోయలేక – కలవరము నొందినావా
సిలువ నీతో మోయ – తులువలు వేరొకని – తోడుగ నిచ్చినారా॥ఏపాప॥

3. చెడుగు యూదులుబెట్టు – పడరాని పాట్లకు – సుడివడి నడచినావా
కడకు కల్వరిగిరి – కడకేడి సిల్వను – గ్రక్కున దించినావా ॥ఏపాప॥

4. ఆ కాలకర్ముల భీకరంబుగ నిన్ను – ఆ కొయ్యపై నుంచిరా
నీ కాలు చేతుల – నాకొయ్యకే సూది – మేకులతో గ్రుచ్చినారా ॥ఏపాప॥

5. పలు విధంబుల శ్రమలు చెలరేగ దండ్రికి – ఎలుగెత్తి మొరలిడితివా
సిలువపై బలుమారు కలుగుచుండెడి బాధ వలన దాహము నాయెనా

6. బల్లి దుండగుబంటు బల్లెమున నీ ప్రక్క చిల్లిబడ బొడిచినాడా
యుల్లోలమువలె–నల్లనీరుబుకంగ – జల్లారెగద కోపము ॥ఏ పాప॥

7. కటకటా పాప సంకటము బావుట కింత పలు బాద నొందినావా
ఎటువంటి దీ ప్రేమ – ఎటువంటిదీశాంత – మెటుల వర్ణింతు స్వామి

**74**

పః: ఏమున్నా లేకున్నా – నీకృప నాకు చాలు
ఎవరున్నా లేకున్నా – నీవుంటే నాకు మేలు (2)

నా యేసునాధుడా – నా ప్రాణప్రియుడా (2)
నీకే నా స్తుతి స్తోత్రము–నా యేసయ్యా – నీకే నా ఆరాధన (2) ॥ఏ॥

1. సుఖభోగములు – ధనసంపదలు – ఎన్నడు నే కోరలేదు (2)
నాలోని ఆశ నీవే యేసయ్యా (2)
నా శ్వాస నీవేనయ్యా – నా ఆస్తి నీవేనయ్యా (2)
నీ కృపనాకు చాలు – నీవుంటే నాకు మేలు (2) ॥ఏమున్నా॥

2. ఎవ్వరు నాతో లేకుండినను – అందరు నన్ను వెలివేసినను (2)
నా తోడు నీవే – నా యేసు రాజా (2)
నీవే నా కాపరి యేసయ్యా – నీవే నా ఊపిరి (2)
నీ కృపనాకు చాలు – నీవుంటే నాకు మేలు (2) ॥ఏమున్నా॥

3. శాశ్వతం కాదు – ఇలలో ఏది – నీ రాజ్యమేగా – నా స్వాస్థ్యము (2)
అక్కడ నీతో నేనుండెదను (2)
నిత్యం నిరతం పరిశుద్ధులతో – నిత్య స్తోత్రం నీకర్పించెద (2)
నీ కృపనాకు చాలు – నీవుంటే నాకు మేలు (2) ॥ఏమున్నా॥

**75**

ప॥: ఏముంది నాలో నీ పరిశుద్ధత లేదే
అయినా నను ప్రేమించితివి ఎందుకో ఈ ఘోరపాపిని
చేరదీశావప్రభువా – అయినను నన్ను కరుణించావు
ప్రేమించావు నన్ను విడిపించావు

1. అన్యాయపు తీర్పు పొందావా నాకై – అపహస్యం భరియించావా
ఆదరణ కరువై బాధింపబడియు – నీ నోరు తెరువలేదే

అ.ప: నీ ప్రేమ మధురం – నీ ప్రేమ అమరం
నీ త్యాగమే నన్ను – మురిపించింది ॥ఏముంది॥

2. ఉమ్మిరి నీదు మోముపైన – నాకోసం భరియించావా
గుచ్చిరి శిరమున్ ముండ్ల మకుటాన్ని – నా కోసం
భరియించావా ॥నీ ప్రేమ॥

3. ఏ యోగ్యత లేని నన్ను నీవు నీ ప్రియునిగ చేకొన్నావా
నీ పాత్రగ చేసి పరిశుద్ధ పరచి నీ నీతిని కనుపరచవా ॥నీ ప్రేమ॥

**76**

ప॥: ఏమని నేపాడెదన్
ఎట్లునిన్ను స్తుతియింతును

1. రక్తము కార్చిన రక్షకుడ
కనికర సంపన్నుడ ॥అయ్యా॥

2. అభిషేకించి ఆదరించిన
ఆదరణ నాయకుడ ॥అయ్యా॥

3. నీ పాదాల దరిచేరి
తనివితీర ముద్దాడెదన్ ॥అయ్యా॥

4. నిన్ను విడిచి వేరెవ్వరు
ఉత్తముడ నీవేనయ్యా ॥అయ్యా॥

5. రాకడతో కొనిపోవుదు
నీతో నేనుందును ॥అయ్యా॥

**77**

ప॥: ఏమని నే పాడను యేసయ్యా
ఎమని నిన్ను కీర్తింతును
ఎమని నిన్ను ఘనపరతును
ఎమని నిన్ను ఆరాధింతును
ఆరాధనా... ఆరాధనా..... ॥2॥
ఆరాధనా...... ఆరాధనా....
ఆరాధన ఆరాధన ఆరాధనా.. ॥2॥ ॥ఎమని॥

1) పూజార్హుడవు స్తోత్రార్హుడవు ॥2॥
వేనోళ్ళతో నిన్ను కోనియాడినా... ॥3॥
రుణము తీరదే నా యేసయ్యా... ॥2॥ ॥ఆరాధనా॥

2) కృతాజ్ఞతార్పణలు స్తోత్రబలులు ॥2॥
నిత్యము నీకు అర్పించినా.. ॥3॥
రుణము తీరదే నా యేసయ్యా.. ॥2॥ ॥ఆరాధనా॥

3) హృదయము తెరచి నిండు మనస్సుతో ॥2॥
నిత్యము నిన్ను సేవించినా... ॥3॥
రుణము తీరదే నా యేసయ్యా... ॥2॥ ॥ఆరాధనా॥

4) ధవళవర్ణుడవు రత్నవర్ణుడవు
నిత్యము నిన్ను స్తుతియించినా
రుణము తీరదే నా యేసయ్యా ॥2॥ ॥ఆరాధనా॥

**78**

ప॥: ఏలోయి – ఏలోయి లామాసబక్తానీ
నన్నెందుకు విడచితివి అన్నావుగానీ

అ.ప: నీ తండ్రి చిత్తము నీవు నెరవేర్చావు
నీ చిత్తం నెరవేర్చే వరమీవయ్యా

1. ముళ్ళ కిరీటము ఉంచిన గానీ
రెల్లుతో తలపై కొట్టిన గానీ
నీ మీదనే ఉమ్మి వేసిన గానీ
తండ్రీ క్షమియించు అన్నావుగా ॥నీతండ్రి॥

2. కాళ్ళలో మేకులు కొట్టిన గానీ
చేతులలో సీలలు నాటిన గానీ
ప్రక్కలో బళ్లెము గ్రుచ్చిన గానీ
తండ్రీ క్షమియించు అన్నావుగా ॥నీతండ్రి॥

3. నీదేహము, దున్నబడిన గానీ
రక్తపు ముద్దవలె మారిన గానీ
రక్తపు టేరులే పారిన గానీ
తండ్రీ క్షమియించు అన్నావుగా ॥నీతండ్రి॥

**79**

పు: ఏసమయమందైనా – ఏ స్థలమందైనా
ఏ స్థితిలో నేనున్నా – స్తుతి పాడెదన్
ఆరాధనా ఆరాధనా నా ప్రియుడేసుక్రీస్తు కే ఆరాధన
ఆరాధనా ఆరాధనా గొఱ్ఱెపిల్ల క్రీస్తుకె ఆరాధనా

1. చెరసాలలో నేను బందీగ ఉన్నా
సింహాల బోనులో పడవేసినా
యేసు నామమె ఆధారము కాగా
యేసు రక్తమె నా విజయమూ
పగటి ఎండలో – రాత్రి వెన్నెలలో
కునుక కాపాడు యేసు దేవునికె ॥ఆరాధనా॥

2. తన చేతులతో నన్ను నిర్మించెగా
నా సృష్టి కర్తను కొనియాడెదన్
యెహోవా రాఫా – నను స్వస్థపరచున్
యెహోవా షమ్మా – నాకు తోడుగా
యెహోవా నిస్సీ – నా ధ్వజముగా
అల్ఫఓమేగా – ఆది దేవునికె ॥ఆరాధనా॥

**80**

పు: ఏ క్షణమైన – ఏదినమైన
ప్రభువా నీ కోసమే – నేను జీవింతును (నా)

1. నాలోని రాగాలు – నీవేకదా
నా హృదయ ధ్యానాలు నీవే కదా – నీ నామం – స్మరియించి
నిత్యమునిన్ను – పాడెదనయ్య
నీ నామగానాలలో – నాబ్రతుకంత సాగాలయ్య

2. వేసేటి ప్రతి అడుగు – నీతోనేగా
నీ అడుగుజాడలలో – నడిచెదనయ్య

నీ వాక్యము – ధ్యానించి – నిన్ను వెంబడించెదనయ్య
నీ రాజమార్గములోన – ప్రభువా నన్ను నడిపించుమా

3. నా కన్నులు చూసేది – నిన్నేకదా
నా కనులలో నిండినది – నీవేకదా
నిన్ను చూసి – నన్ను మరిచి – నీవలెనే – మారిపోదును
నా శేషజీవితమంత – నీ కొరకే బ్రతికెదనయ్య

**81**

పు॥: ఐక్యతను ఇవ్వవా ప్రభూ
సమైక్యతను – మాసంఘములలో ఉంచవా ప్రభూ

1. పెట్టినాడయా సాతాను కలహంబులనే
చెదరగొట్టినాడయా విశ్వాసులను
గద్దింపవా తండ్రి అపవాదిని
ఆత్మ బలమును మాకియ్యవా ప్రభూ ॥ఐక్యత॥

2. సడలిన మా చేతులను బలపరచయ్యా
కృంగిన మోకాళ్లను దృడపరచయ్యా
తత్తరిల్లు హృదయాలను ధైర్యపరచయా
విశ్వాసములో మమ్ము స్థిరపరచయ్యా ॥ఐక్యత॥

3. ఆత్మీయ పోరాటం మాకు నేర్పయా
యుద్ధములో జయమును మాకు సమకూర్చయ్యా
జీవింపచేయుమా నీ ఆత్మలో
ఆత్మల భారం మాకీయవా ప్రభు ॥ఐక్యత॥

4. కాచినావు సంఘమును – నీ దయవలనే
నిలిపినావు బండపై నీ కృప వలనే
చిరకాలం ఐక్యతనే – బంధకములతో
సిద్ధపరచయా – నీ రాకడ కొరకు ॥ఐక్యత॥

5. శారీరక రుగ్మతలను తొలగించుమయా

మనో దుర్బలతను ఖండించుమయా
చెడిన హృదయాలను బాగుపరచయా
మా దృక్పథములనూ విశాలపరచయా ॥ఐక్యత॥

**82**

పః: ఐక్యపరుచుమయ్యా ఈ వధూవరులను
సౌఖ్యమిచ్చికాయుము నవ దంపతులను
మధుర ప్రేమతో మనసులు కలువ
హృదయ సీమలో ఒకటిగ నిలువ నీ దీవెనలే పంపుమా

1. ఆనందముతోడ దు:ఖమునే గెల్వ
చిరునవ్వుతోడ కష్టములనోర్వ
సంసారనావను సరిగా నడిపించ
నీవే సహాయమీయుమా

2. ప్రార్థనా జీవితము సమాధానము
భక్తి విశ్వాసము నీతి న్యాయము
నీవే చూపిన కనికరం – నీవు నేర్పిన సాత్వికం
అనుగ్రహించి నడిపించుమా

3. ఇహలోకభోగముపై మనసుంచక
పరలోక భాగ్యముపై లక్ష్యముంచగ
నీకెంతో ఇష్టులై ధరలో నీ సాక్షులై
సాగే కృప దయచేయుమా

**83**

పః: ఓ కరుణానిధీ, మహా ప్రభుయేసు – నీవే సింహాసనాసీనుడవైతివి

1. సత్యస్వరూపివి పరిశుద్ధుడవు – దావీదు తాళము కల్గియున్నావు
నీవు తెరచినది మూయగలేరు
బంధించినది తెరువగలేరెవ్వరు – నీ మహాత్మ్యమదే ॥ఓ కరుణా॥

2. ఏడు నక్షత్రములు నీచేత కలవు – దీప స్తంభముల మధ్య

సంచరించెదవు – జీవించువాడు ఆది అంతములు – రెండంచుల
ఖడ్గం కలిగిన ప్రభువా – అదియే నీ ఘనత ॥ఓ కరుణా॥

3. అగ్నివంటి నేత్రములు కల్గి – అపరంజివంటి పాదములు కలిగి
దేవుని ఏడు ఆత్మలు కలిగి – గ్రంథము తెరచే యోగ్యుడవీవే
ధన్యుడవు నీవే ॥ఓ కరుణా॥

4. నమ్మకమైన సత్యసాక్షియు – సర్వసృష్టికి కర్తయైయుండి
నీతిమంతుడు బహుజ్వాలామయుడు దీర్ఘశాంతుడు
శక్తిమంతుడు – ఆమెన్ అనువాడు ॥ఓ కరుణా॥

5. ఎల్లరు ప్రభుని స్తుతించెదరు – సాగిల పడెదరు కృతజ్ఞులై
ఆశ్చర్యక్రియలు చేసితివంచు – ప్రభువా నీవే అగమ్యుడవంచు
నినుకొనియాడెదము ॥ఓ కరుణా॥

**84**

ప॥: ఓ తల్లికన్నను... ఓ తండ్రికన్నను...
ప్రేమించు దేవుడు క్షమించు దేవుడు
ప్రేయసికన్నా ప్రేమించు దేవుడు
ప్రాణాన్ని త్యాగమిచ్చిన నిజ స్నేహితుడు ॥ఓ తల్లి॥

1. కాలాలు మారినా కరిగిపోని ప్రేమ –
కలువరిలో చూపిన క్రిస్తేసు ప్రేమ
ముదిమి వచ్చు వరకు నిన్నెత్తుకోనే ప్రేమ –
తల్లియైన నిన్ను మరువని ప్రేమ
ప్రేమ ప్రేమ ఏ లోపం లేనిది క్రీస్తు ప్రేమ
ప్రేమ ప్రేమ ఏ బదులాశించనిది యేసు ప్రేమ ॥ఓ తల్లి॥

2. పర్వతాలు తొలగినా తొలగిపోని ప్రేమ
పాపులని త్రోయక దరి చేర్చు ప్రేమ
ప్రాణ స్నేహితుడై ప్రాణమిచ్చిన ప్రేమ
పరలోకమునకు నిను చేర్చు ప్రేమ ॥ప్రేమ ప్రేమ॥ ॥ఓ తల్లి॥

**85**

పు: ఓ నా హృదయమా పాడుమా క్రొత్త గీతం ప్రభునకే
యెంతో ఆనందం వర్ణింపజాల యెంతో ప్రభువు ప్రేమ
హృదయమా పాడుమా

1. క్రీస్తునందు స్వాస్థ్యము చేసె – తన సంకల్పం అద్భుతమది
భూమి పునాది వేయక మునుపే – ఏర్పరచుకొనెను
హృదయమా పాడుమా ॥ఓ॥

2. క్రీస్తునందు నన్ను క్షమించి – రక్తము కార్చి కడిగెను నన్ను
విడిపించి నన్ను నీతిగా తీర్చి – పవిత్ర పరచెను
హృదయమా పాడుమా ॥ఓ॥

3. క్రీస్తులో నన్ను దరికి పిల్చి – చేర్చి క్రొత్త వ్యక్తిగ జేయ
కూల్చెను ప్రభు ఆ మధ్యపు గోడ – కోరి చేరియుండెను
హృదయమా పాడుమా ॥ఓ॥

4. క్రీస్తులోయున్న యే శిక్షలేదు – స్వాతంత్ర్యము క్రీస్తునందే
క్రీస్తే పరమున కూర్చుండబెట్టి – క్రొత్త సృష్టిగ జేసె
హృదయమా పాడుమా ॥ఓ॥

5. క్రీస్తులో దొరికే ఆశీర్వాదం – శాంతి ఆనందం దొరికెను మనకు
క్రీస్తు మహిమ జయమునకై పిలిచె – హల్లెలూయ పాటను
హృదయమా పాడుమా ॥ఓ॥

**86**

పు: ఓ ప్రభువా ఉజ్జీవము నిమ్ము – విరిగిన మనస్సుతో నే వేడెదను

1. కోల్పోయితిని మొదటి ప్రేమను – చల్లారిపోయె నీ ప్రేమ నాలో
నాలో నిలుపుము నీదు ప్రేమ ॥ఓ॥

2. పడినవారి యాశ్రయమా – విడువ బడిన వారి సహాయుండా
గాయపు చేతితో లేపుమా ॥ఓ॥

3. శత్రుని యురిలో చిక్కియున్నాను – నాదు బంధకమును తెంపుము నీవు

ఆనందము నిమ్ము మరల నాకు ॥ఓ॥

4. దోషిని నేను నీకు సఖులకు – అడుగుచుంటిని మన్నన మిమ్ము
కడుగుము నీదు రక్తములోన ॥ఓ॥

5. ఐక్యతయే నా యభిలాష – నాదు చేదును తొలగించుము
శత్రుని శక్తిని ఓడించుము ॥ఓ॥

6. పడిన సాక్ష్యము లేపెడి ప్రభువా – వడిగా నీదు ఉజ్జీవము నిమ్ము
బూడిద చేయుము నాలోని మష్టన్ ॥ఓ॥

7. ఆత్మ ఉజ్జీవ జ్వాలలు జగమున – కదలింపగ వ్యాపింప జేయుము
హృదయమును ఫలియింప చేయుము ॥ఓ॥

**87**

ప॥: ఓ ప్రభువా ఓ ప్రభువా
నీవే మంచి కాపరివి
నీవే నా మంచి కాపరివి

1. దారి తప్పిన నన్నును నీవు వెదకి వచ్చి రక్షించితివి
నిత్యజీవము ఇచ్చిన దేవా
నీవే నామంచి కాపరివి ॥ఓ ప్రభువా॥

2. నీవు ప్రేమించిన గొర్రెలన్నిటిని ఎల్లప్పుడు
చెయ్యి విడువక అంతము వరకు కాపాడుదేవా
నీవే నామంచి కాపరివి ॥ఓ ప్రభువా॥

3. ప్రధానకాపరిగా నీవు నాకై ప్రత్యక్షమగు
ఆ ఘడియలో నన్ను నీవు మరువని దేవా
నీవే నామంచి కాపరివి ॥ఓ ప్రభువా॥

**88**

ప॥: ఓ పెండ్లి కుమారా...!
నేను నీ దాననయ్యా
నీ విందులో చేర్చుమయ్యా

నీ పొందున చేర్చుమయ్యా
నీ అంత:పురములలో నిలుపుమయ ॥2॥

1. నేను నల్లని దానను
నను ఒంటరి దానను
నన్ను చిన్న చూపు చూడకయ్యా ॥2॥
నేను అందవికారిని
నా సుందరమైనవాడా
నీ ప్రేమకు ఇష్టురాలను ॥2॥

2. నీవు నా ప్రాణ ప్రియుడవు
నేను నీ ప్రాణేశ్వరిని
నీ మీద నాకున్న ప్రేమ మధురము ॥2॥
పదివేలలో అతిప్రియుడా
నా దవళ వర్ణుడా
నేను గంతులు వేయుచు స్తుతియింతును ॥2॥

**89**

ప॥: ఓ యేసు నీప్రేమ – యెంతో మహానీయము
ఆకాశ తార పర్వత సముద్రములకన్న గొప్పది

1. అగమ్య ఆనందమే – హృదయము నిండెను
ప్రభుని కార్యములు – గంభీరమైనవి
ప్రతి ఉదయ సాయంత్రములు – స్తుతికి యోగ్యములు ॥ఓ॥

2. సంకట సమయములో – సాగలేకున్నాను
దయచూపు నామీద – అని నేను మొరపెట్టగా
వింటినంటివి నా మొరకు ముందే – తోడనుందునంటివి ॥ఓ॥

3. మరణాంధకారపు – లోయనే సంచరించిన
నిరంతరము యేసు – నాదు కాపరియై
కరమునిచ్చి నన్ను గాయుచు నడుపు కరుణగల ప్రభువు ॥ఓ॥

4. దేవుని గృహములో – సధా స్తుతించెదను
సంపూర్ణ హృదయముతో – సదా భజించెదను
స్తుతి ప్రశంసలకు యోగ్యుడేసు – హల్లెలూయ ఆమెన్ ॥ఓ॥

**90**

పః: ఓ విశ్వాసి నీవు మెలకువగా – ఉండుమా ఉండుమా
కాలు జారి పోదువేమో – అదరిబెదరి పోదువేమో
నీ విరోధి సాతాను నీతో – యుద్ధము చేయసాగే (2) ॥ఓ॥

1. లోక జనులలో అపవాది – దూరి ఏమి చేయునో
ఊరి వెలుపల అడవులకు నిన్ను తరిమి వేయురేమో
నీ విశ్వాసము బలమైనచో – అడవి ఆనందమే (2) ॥ఓ॥

2. తల్లిదండ్రులు మరచినను – భార్య నిను ద్వేషించినను
కన్నబిడ్డలు కాదనినా – ఎవరు ఏమి అన్ననూ
నీ విశ్వాసము బలమైనచో – అంతయూ ఆనందమే ॥ఓ॥

**91**

పః: ఓ సంఘమా – సర్వాంగమా – పరలోకరాజ్యపు ప్రతిబింబమా
యేస్సయ్యను ఎదుర్కొనగ – నీతి నలంకరించి సిద్ధపడుమా ॥ఓ॥

1. రాణి ఓఫిరు అపరంజితో – స్వర్ణవివర్ణ వస్త్రధారణతో – వీణవాయిద్య
తరంగాలతో – ప్రాణేశ్వరుని ప్రసన్నతతో ఆనందతైల సుగంధాభిషేకము
– పొందితివే సువాసనుందా ॥ఓ॥

2. క్రీస్తే నిను ప్రేమించెనని – తన ప్రాణమర్పించెనని స్పష్టపరచె నిర్దో
షముగా – ముడత కళంకము లేనిదిగా – మహిమాయుక్తంబుగా –
నిలుపగోరె యేసుడు సహింతువా తీర్పునాడు ॥ఓ॥

3. చీకటిలో నుండి వెలుగునకు – లోకములో నుండి వెలుపలకు శ్రీకర్త
గుణాతిశయములను–ప్రకటించుటకు పిలచెనని – గుర్తించుచుంటివా
– క్రియలను గుంటివా – సజీవముగ నున్నావా ॥ఓ॥

4. చల్లగనైన వెచ్చగను – ఉండిన నీకది మేలగును నులివెచ్చని స్థితి

నీకుండిన– బయటకు ఉమ్మివేయబడుదువేమో నీ మనస్సు మార్చుకో
– తొలి ప్రేమ కూర్చుకో ఆసక్తితో రక్షణ పొందుమా ॥ఓ॥

5. కడపటి బూర మ్రోగగనే – కనురెప్పపాటున మారుదువా వడిగా మేఘా
సీనుడవై – నడియాకాశము పోగలవా గొఱ్ఱెపిల్ల సంఘమా – క్రీస్తురాజు
సంఘమా రారాజు నెదుర్కొనగలవా ॥ఓ సం॥

**92**

ప॥: ఓ సోదరా... ఓ సోదరీ.. యేసేనిన్ను నన్ను పిలుచుచున్నాడు
నిదురమాను మగతవీడు – కన్ను విప్పి కలియచూడు

1. యెరుషలేము గుమ్మములు కాలిపోతున్నవి
ప్రాకారపు గోడలు కూలిపోతున్నవి
ప్రార్థనాయుధముతో పునరుత్థాన శక్తితో
పునర్నిర్మాణము చేతము రండి

2. నిరాశ నిస్పృహలు ఎదురు నిలిచినా
నిందలెన్ని మబ్బులుగ మనలక్రమ్మినా
నిలిచెదం యేసులో నడిచెదం దీక్షతో
నిరీక్షణ బలముతో సాగిపోదము

3. అపవాది బాణములు ఎన్ని విసిరినా
అగ్ని గంధకముల వాన చుట్టు ముసిరినా
అదరము బెదరము అరికి మనము వెరువము
అన్న యేసు సన్నిధిలో లేదిక భయము

4. సంఘమనగ క్రీస్తు యేసు దేహమే కదా
చావు నోడించినది ఈ దేహమే కదా
సిలువ తేజస్సులో కరుణమూర్తి మనసుతో
సిరులు విరియు జీవితాలు నిర్మిద్దాము

5. యేసే ఈ సంఘమునకు అసలు పునాది
యేసే ఈ జగుత్తుకు ఆశాజ్యోతి

యేసే ఆరంభము ఆయనే అంతము
యేసు మన జీవితాల నవవసంతము

6. సాక్ష్యమిచ్చు సంఘమే జీవించే సంఘము
జీవించే సంఘమే సాక్ష్యమిచ్చు సంఘము
సాక్ష్యము విశ్వాసము సఖ్యము సహవాసము
సిలువ చలువ పందిరిలో వర్ధిల్లాలి

7. విజయమంత నిజముగా యేసు ప్రభునిదే
కుజనుడైన సాతాను ఓడిపోవులే
సృజనాత్మక శక్తితో సిలువ త్యాగ స్ఫూర్తితో
స్వార్థరహిత సేవలను సాగిద్దాము

8. శాంతి ధ్వజము మనముందు నడుచుచుండగా
సిలువ జ్యోతి మార్గమును చూపుచుండగా
సాగు నీ ఉద్యమం ఆగదు ఈ రథం
స్వామియేసు సామ్రాజ్యం నిలుచునిరతం

## 93

ప॥: కన్నతల్లి చేర్చునట్లు నన్ను చేర్చు నా ప్రియుడు (2)
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ

1. కౌగిటిలో హత్తుకొనున్ నాచింతలన్ బాపును (2)
2. చేయిపట్టి నడుపును శిఖరముపై నిలుపును (2)
3. నాకొరకై మరణించే నా పాపమున్ భరియించే (2)
4. చేయి విడువడు ఎన్నడు విడనాడడు ఎప్పుడు (2)

## 94

ప॥: కన్నీటితో నిను అభిషేకింతును
నా ప్రభువా – నా దేవా – దేవా
నా దేవా – నా దేవా – నా దేవా

1. నా కోసమే – నీ జీవితం – శ్రమలతోనే – గడిచిందీ

యేసూ నీ – గొప్ప త్యాగం – వేరెవరూ చేయనిదీ – అందుకే.. ॥క॥

2. మరువ లేను నీ ప్రేమను – మరణము గెల్చిన నా ప్రభువా
మరువని వాడనీ – నను విడువని వాడవని – అందుకే.. ॥క॥

**95**

ప॥: కన్నీటి చుక్కలలోన – నీ పాద సన్నిధిలోన ॥2॥
దినమెల్ల ద్యానింతునయ్యా నా యేసయ్యా – నిన్ను నేను
ఆరాధింతునయ్యా ॥2॥ ॥కన్నీటి॥

1. లోకమనే సంద్రములోన – ఎకాకినైతిని తండ్రి
ఆదరించే వారు లేరయ్యా నా యేసయ్యా
ఆదుకునే వారే లేరయ్యా ॥2॥ ॥కన్నీటి॥

2. ఎన్నికలేని నన్ను ఏర్పరచుకున్నావు
ఆదరించి లాలించావయ్యా నా యేసయ్యా
ఆదుకొని పాలించావయ్యా ॥2॥ ॥కన్నీటి॥

3. సిలువను మోసిన తండ్రి మరణాన్ని గెలిచిన తండ్రి
నా కొరకై రానైవున్నావా నా యేసయ్యా
నీ రాజ్యం ఇస్తానన్నావు ॥2॥ ॥కన్నీటి॥

**96**

ప॥: కన్నీరు తుడుచువాడా! నా కన్నీరుతుడచువాడా!
అ.ప: కానెన్నడు అనాధను నేను కానెన్నడూ అనాధను!
కన్నీరు తుడుచువాడా! నా కన్నీరు తుడుచువాడా!

1. వెక్కివెక్కి ఏడ్పొచ్చీనా వెక్కిరింతల పాలైనా (2)
నా పక్షమున నిలబడువాడా (2)
నన్నూ ఓదార్చువాడు (అయ్యా) (2)
"కానెన్నడూ అనాధను"

2. అమ్మా నాన్న దూరమైనా! ఆప్తులు వెలివేసినా (2)
నా అమ్మనాన్నవు నీవే యేసయ్యా (2)

తోడువు నీవెనయ్యా (నాకు) (2)

"కానెన్నడూ అనాధను"

3. వ్యాధి బాధ లెన్నివచ్చినా రోగముతో కుమిలిపోయినా (2)

నావైద్యుడవు నీవేయేసయ్యా (2)

స్వస్థపరచువాడు (నన్ను) (2)

"కానెన్నడూ అనాధను"

4. లోకమంతా ద్వేషించినా ఈ లోకమంతా వెలివేసినా (2)

నేనున్నాను భయపడకంటివే (2)

నెమ్మదినిచ్చువాడా (నాకు) (2)

"కానెన్నడూ అనాధను"

## 97

పు: కన్నీళ్ళు విడిచి నీ పాదాలనే కడుగునా

నా ప్రాణప్రియుడా నిన్నే ఆరాధనా చేయనా

నా సర్వమా నా యేసయ్యా – ఆరాధన చేయనా నిన్ను

1. ప్రతి ఉదయము నీ పాదములే దర్శించనా యేసయ్యా

నా హృదయము నా ఆత్మను కుమ్మరించనా దేవా

ఎలుగెత్తి ప్రార్థన చేసి నీ కృపను పొందెదా దేవా

నా కళ్లలో నీ రూపమే నిండెనే

2. నా తలవంచి నీ సన్నిధిలో గోజాడి ప్రార్థించనా

బహు వినయముతో నీ చెంత బ్రతుకంత నేనుండనా

నీ నామ స్మరణలోనే ప్రతి ఫలము పొందెదనయ్యా

బ్రతుకంతయు అర్పించి ప్రార్థించెదా

3. నా సర్వం నీ కర్పించి నీతోనే నే సాగెదా

ప్రియమైన నీ సన్నిధిలో ఆరాధనా చేయనా

ఘనమైన నీదు ప్రేమనే చాటెద లోకములోన

నీ సాక్షిగా జీవించెరా యేసయ్యా

## 98

పు: కన్నీళ్ళతో విత్తనము – వెదజల్లుమా
సంతోష గానాలతో – పంటను కోయుమా
పనలను – మోయుమా (కీర్తనలు 126:6)

1. పిడికెడు విత్తనములు – పట్టుకొని
వెదజల్లుతు వెళ్ళువారు – ధన్యులు
వారి పాదములు పర్వతములపై సుందరములు
సీయోను పురమును – చేరెదరు (కీర్తనలు 10:12)

2. దున్నని బీడు – భూములు ఎన్నుకొని
కన్నీళ్ళతో తడుపువారు – ధన్యులు (హోసెయ 10:12)
వారి కన్నీరు ఎన్నడైన – వృధా కాదు ఇది నిజము
సీయోను దేవునిని – చూచెదరు

3. ప్రజల భారమును – తీసుకొని
విలాపము చేయువారు ధన్యులు
వారి ప్రార్థనలు – ఈలలోన నెరవేరును ఇది నిజము
ఆనంద గీతములు – పాడెదరు

## 99

పు: కన్నీరేలమ్మా కరుణించు యేసు నిన్ను
విడువబోడమ్మా.. – కలవరపడకమ్మా కరుణించు
యేసు నిన్ను విడువబోడమ్మా...
కరుణచూపి కలత మాన్పి.. ॥2॥యేసే తోడమ్మా... ॥కన్నీ॥

చ–1) నీకేమి లేదని ... ఏమి తెలీదని...
అన్నారా నిన్ను అవమాన పరిచారా...
తలరాత ఇంతేనని తరువాత ఏమౌనోనని
రేపటినిగూర్చి చింతించుచున్నావా...
చింతించకన్నా యేసు మాటను మరిచావా...

మారాను మధురంగా మార్చేను చూశావా... ॥కన్నీ॥

చ-2) నీకేవరు లేరని ఏం చేయలేవని...
అన్నారా నిన్ను నిరాశపరిచారా...
పురుగంటి వాడనని ఎప్పటికి ఇంతేనని...
నా బ్రతుకు మారదని అనుకుంటున్నావా...
నేనున్నానన్నా యేసు మాటలు మరిచావా..
కన్నీరు నాట్యంగా మార్చును చుస్తావా.. ॥2॥

**100**

పః: కరుణించి తిరిగి – సమకూర్చు ప్రభువా
క్షమాపణ నిన్ను – వేడుచున్నాను

1. ధావీదురాజు – దీనుడై వేడ
అవనిలో బొందిన – నష్టము లన్నియు
దేవా నీవు సమకూర్చితివే ॥కరు॥

2. శత్రు సమూహపు – కుతంత్రములతో
బొత్తిగా నేను – నష్టపడితిని
మిత్రుడేసులో – సమకూర్చుము తండ్రి ॥కరు॥

3. పసరు గొంగళి – చీడ పురుగులు
నాశనము చేసిన – పంటను కూర్చుము
ఏసూ ప్రభూ – నిన్ను వేడుచున్నాను ॥కరు॥

4. ప్రేమ సంతోషా – నందములను
ప్రధాన యాజక – పోగొట్టుకొంటిని
ప్రేమతో నీవు – సమకూర్చుమా ॥కరు॥

5. పాపపు విషముతో – నా పాత్ర నిండెను
ప్రభు ఏసుండను – పిండిని కలుపుము
పాప మరణమును – తొలగించుమా ॥కరు॥

6. ఆత్మీయ సోమిర – తనములో నుండి

ఆత్మ నష్టము - నెన్నియో బొందితి
ఆత్మ దేవ నీవు - సమకూర్చుమా ॥కరు॥

7. పాపము చేసి - పడియున్న చోటన్
ప్రావుగ నీవు - జూడుమో ప్రభువా
కోపగించక నాపై - కృపజూపుమా ॥కరు॥

8. చేసిన పాపము - కప్పుకొనక
విశ్వాసముతో - ఒప్పుకొందున్
శిలువ రక్తముతో - శుద్ధిచేయుమా ॥కరు॥

## 101

ప॥: కలువరిగిరిలో సిలువధారియై
వ్రేలాడితివా నాయేసయ్యా

1. అన్యాయపు తీర్పునొంది ఘోరమైన శిక్షను
ద్వేషాగ్ని జ్వాలలో - దోషివై నిలిచావా?
నా దోష క్రియలకై సిలువలో బలియైతివా?
నీ ప్రాణ క్రయధనముతో రక్షించితివా ॥కలువ॥

2. దారి తప్పిపోయిన గొర్రెనై తిరిగాను
ఏ దారి కానరాక సిలువదరికి చేరాను
ఆఖరి రక్తపుబొట్టును నా కొరకై ధారవోసి
నీ ప్రాణత్యాగములో విడిపించితివా ॥కలువ॥

## 102

1. కాపాడు కరములలో నన్ను
కాపాడును కృపతో యేసు

ప॥: హల్లెలూయా పాట పాడి - అలలను దాటెదను నేను
నమ్మిరా యేసుని - నమ్మి రా యేసుని ॥2 సార్లు॥

2. నిందలు పోరాటములలో - నిత్యము నన్నాదుకొనెను
ప్రేమ ధ్వజము ఎగురు చుండగా-ప్రియుని కొరకు జీవించెదను ॥న॥

3. పర్వతములు తొలగినట్లు – ప్రభువు నిన్ను పట్టుకొనెను
పక్షి రాజువలె బలమునొంది – కనిపెట్టుకుని ఎగిరెదవు ॥న॥
4. అంజూరపు చెట్లు పూయకున్నను – పశువులు లేకుండినను
ప్రభువు కొరకు కనిపెట్టు వారు అవమానముల నొందరూ ॥న॥

**103**

ప॥: కాలం సమయం నాదేనంటు అనుకుంటున్నావా
రోజులన్ని నావేనంటు జీవిస్తున్నావా ॥2॥
అ.ప. దేవుని ముందు నిలిచేరోజుంది – దేవునికి బదులిచ్చేరోజుంది
నీ తప్పులు లెక్క చెప్పేరోజుంది –
నీ తక్కెడ తూకం వేసేరోజుంది ॥2॥ ॥కాలం॥
1. జరుగుచున్న రోజులు కావు నీవి కావు–
దానంగా దేవుడు నీకు ఇచ్చినట్టివి ॥2॥ ॥కాలం॥
వడివడిగా రోజులు పరిగెడుచున్నాయి –
నీ తరుణాలు జారిపోవుచున్నాయి ॥2॥
ఆగవేమమ్మా క్రీస్తు మాట వినవమ్మా –
నీ హృదయ తలుపులు తెరచి యేసుని పిలువమ్మా
ఆగవేమయ్యా క్రీస్తు మాట వినవయ్యా –
నీ హృదయ తలుపులు తెరచి యేసుని పిలువయ్యా ॥2॥ కాలం॥
2. నీ అందచందాలు క్షణభంగురాలు –
నీ కున్న మేడమిద్దెలు కావు శాశ్వతాలు ॥2॥
నిత్యానందపు లోకం వైపు చూడాలి –
క్రీస్తుతోడ మనమందరము ఉండాలి ॥2॥ ॥ఆగవేమమ్మా॥
3. చూశావా భూకంపాలు వరదలు విపరీతాలు –
పరిశుద్ధ గ్రంథంలో కడవరికాలపు సూచనలు ॥2॥
నిన్నటివరకు కొరతే లేదని అన్నారు –
ఒక్కగడియలో ఎందరో భికారులయ్యారు ॥2॥ ॥ఆగవేమమ్మా॥

**104**

ప॥: కావాలి కావాలి పరిశుద్ధాత్మ కావాలి
పొందాలి పొందాలి మరల మరల పోందాలి ॥2॥
ఆత్మదేవా..... పరిశుద్ధాత్మ దేవా ॥2॥
ఆత్మతోడుగా ఉండాలి – పరిశుద్ధాత్మతో నిండాలి
నీకు సాక్షులై ఉండాలి నీవార్తనే చాటాలి ॥2॥
రావాలి రావాలి పరిశుద్ధాత్మ రావాలి
నిండాలి నిండాలి ఆత్మతో మేము నిండాలి ॥2॥

1) దావీదులో ఉండిన ఆత్మ సంపోనులో నిండిన ఆత్మ
సౌలునే విడిచిన ఆత్మ మాలోకి రావాలి
మోషేను పిలిచిన ఆత్మ యోసేపుతో ఉండిన ఆత్మ
పై నుండి వచ్చిన ఆత్మ మాలోకి రావాలి ॥2॥ రావాలి॥

2) ఏలియాలో ఉండిన ఆత్మ ఎలీష మీదికి వచ్చిన ఆత్మ
గుడారములో నిలిచిన ఆత్మ మాలోన నిలవాలి
అపోస్టులలో నిండిన ఆత్మ ఆదియందు ఉండిన ఆత్మ
అంతము వరకు ఉండే ఆత్మ మాలోన ఉండాలి ॥2॥కావాలి॥

3) సౌలునే పౌలుగా మార్చి రాతిగుండెనే మార్చివేసి
నూతన హృదయం ఇచ్చిన ఆత్మ మాలో క్రియ చేయాలి
యోహానుకు దర్శనమిచ్చి పరలోకమర్మము తెలిపి
పద్మాసులో ఉండిన ఆత్మ మాలో క్రియ చేయాలి ॥2॥ కా॥

**105**

ప॥: కీర్తినీయుడా క్రీస్తేసునాథుడా – స్తుతి స్తుతి స్తోత్రము ఆరాధనా
ఆద్వితీయుడా ఆరాధ్యదైవమా – ఆరాధనా స్తుతి ఆరాధనా ॥2॥

అ.ప. ఆరాధనా....స్తుతి ఆరాధనా – ఆరాధనా నీకే
హల్లేలూయా... హల్లేలూయా.... హల్లేలూయా స్తోత్రం ॥2॥

1. సమీపించరాని తేజస్సులో – పసియించుచున్న దైవమా ॥2॥

సర్వాధికారి సత్యస్వరూపి – నీకే నా స్తుతి స్తోత్రం ॥2॥కీర్త॥

2. ధవళవర్ణుడా రత్నవర్ణుడా – పదివేలలో అతికాంక్షనీయుడా ॥2॥
నీకు సాటి ఎవరు లేరు యేసయ్యా – నీకే నా స్తుతి స్తోత్రం॥2॥ కీర్త॥

3. ఆశ్చర్యకరుడా ఆలోచనకర్త – బలమైన దేవా నిత్యుడవగు తండ్రి ॥2॥
సమాదాన కర్తా షాలేము రాజా – నీకే నా స్తుతి స్తోత్రం ॥2॥కీర్త॥

4. అత్యున్నతమైన సింహాసనముపై – అసీనుడవైన దేవా ॥2॥
అల్ఫా ఓమేగా ఆది సంభూతుడా – నీకే నాస్తుతి స్తోత్రం ॥2॥

5. మంచికాపరి ప్రధానకాపరి – గొప్పకాపరి గొర్రేలకాపరి ॥2॥
ప్రియాతి ప్రియుడా నా ప్రాణప్రియుడా –నీకే నా స్తుతి స్తోత్రం॥2॥కీర్త॥

6. మహోన్నతుడా మహిమాన్వితుడా–మహిమగలతండ్రి మనోహరుడా
మహిమా స్వరూపి మనుజావతారా – నీకే నా స్తుతి స్తోత్రం ॥2॥కీర్త॥

7. స్తుతిపాత్రుడా స్తోతార్హుడా – సర్వేశ్వరుడా నీతి సూర్యుడా ॥2॥
సర్వోన్నతుడా సర్వాదిపతి – నీకే నా స్తుతి స్తోత్రం ॥2॥కీర్త॥

## 106

ప॥: క్రీస్తుని స్వరము విందును ప్రభువే పలికినపుడు
మధుర స్వరమేయది మెల్లని స్వరమే యది

1. యెహోవా నీ స్వరము జలములపై వినబడెను
మహిమగల దేవుడు ఉరుమువలె గర్జించెను ॥క్రీస్తు॥

2. బలమైన నీ స్వరము బహుప్రభావము గలది
దేవదారుల విరచును ప్రజ్వలింప చేయుగన్నిని ॥క్రీస్తు॥

3. అద్భుత ప్రభుస్వరము అరణ్యము కదిలించును
ఆకుల రాలజేయును లేళ్ళ నీనజేయును ॥క్రీస్తు॥

4. ఆలయమందన్నియు ఆయననే ఘనపరచున్
ఆశీర్వాదము శాంతి నొసగు నాయన స్వరమే ॥క్రీస్తు॥

5. నీ మధుర స్వరము నీ వాక్యమున విందున్
ప్రార్థనల యందున ప్రతిదినము పల్కెదవు ॥క్రీస్తు॥

6. నీ మధురస్వరము నీ చిత్తము తెల్పును
అనుదిన జీవితములో అనుసరించెదనిన్ను ॥క్రీస్తు॥

7. నీ మధుర స్వరము నీ మార్గము జూపును
కుడియెడమల తిరిగిన నీ స్వరమే వినబడును ॥క్రీస్తు॥

8. తుఫానులు కలిగి భయభీతులలో నుండ
భయపడకు మనిపలికె ప్రేమగల నీ స్వరము ॥క్రీస్తు॥

9. మరణాంధకార లోయలో నేనుండ
నీకు తోడైయుంటి ననెడి స్వరమును వింటిన్ ॥క్రీస్తు॥

10. ప్రభువా సెలవిమ్ము నీదాసు డాలించున్
దీనుడనై నీ మాట అంగీకరించెదను ॥క్రీస్తు॥

## 107

ప॥: క్రీస్తు సాక్షిగా నీవు ఉంటావా...
నీదు సాక్ష్యము నిలుపుకుంటావా..?

అ.ప: అన్య జనుల మధ్యను
క్రీస్తు మధుర నామము
నీ వలన దూషింపబడుచున్నదా
నీ క్రియల వలన అవమానం పొందుచున్నదా ॥క్రీస్తు॥

1. యౌవ్వనుడు యోసేపు ఐగుప్తు దేశమందు
యెహోవాను ఘనపరిచాడు ॥2॥
పోతి ఫరు భార్య యొక్క కామక్రోధ చేష్ఠలకు
లొంగక తప్పించుకున్నాడు
తన సాక్ష్యము నిలుపుకున్నాడు ॥2॥ ॥క్రీస్తు॥

2. చెరగొన్న చిన్నది సిరియా అను దేశమందు
యెహోవాను ఘనపరిచింది ॥2॥
కుష్ఠిరోగి నయమానును షోమ్రోనుకు వెళ్ళమంది
ఎలీషా ప్రవక్త యొద్దకు తన సాక్ష్యము నిలుపుకున్నది ॥2॥

3. దైవజనుడు దానియేలు బబులోను దేశమందు
యెహోవాను ఘనపరిచాడు ॥2॥
తన దేవునికే తప్ప అన్యమైన ప్రతిమలకు ఏ మాత్రం మ్రొక్కనన్నాడు
తన సాక్ష్యము నిలుపుకున్నాడు ॥2॥ ॥క్రీస్తు॥

4. సత్య సాక్షి సైఫను యెరూషలేము నగరమందు
యేసయ్యను ఘనపరిచాడు ॥2॥
ప్రభువా ఈ పాపము వీరిమీద మోపకని క్రీస్తు ప్రేమ కనబరిచాడు ।2।
తన సాక్ష్యము నిలుపుకున్నాడు ॥2॥ ॥క్రీస్తు॥

**108**

ప॥: క్రీస్తేసు ప్రభువు తనరక్తమిచ్చి కొన్నట్టి సంఘమున
యెవరు చేరెదరో వారే ధన్యులు పరలోకమే వారిది

1. అపొస్తలుల బోధను నమ్మి – స్థిరపరచబడిన వారే
ఆత్మశక్తితో వారు యెల్లపుడు – సంఘములో నిలచెదరు

2. పరిశుద్ధులతో సహవాసమును – ఎవరు కలిగియుందురో
వారే పొందెదరు క్షేమాభివృద్ధి – క్రీస్తేసు ప్రభువునందు ॥క్రీస్తేసు॥

3. ప్రభుదేహరక్తమును తినిత్రాగువారే – తనయందు నిలిచెదరు
ప్రకటించెదరు ఆయన మరణ – పునరుత్థానమును వారు ॥క్రీస్తేసు॥

4. పట్టువదలక సంఘముతో కూడి – ఎవరు ప్రార్థించెదరో
ప్రార్థన ద్వారా సాతాను క్రియలు – బంధించెదరు వారే ॥క్రీస్తేసు॥

5. క్రీస్తేసు ప్రభుని రాకడ కొరకు – ఎవరెదురు చూచెదరో
నిత్యానందముతో సాక్ష్యమిచ్చెదరు – సర్వలోకమునందు ॥క్రీస్తేసు॥

**109**

ప॥: క్రీస్తేసువా నా ప్రియ నాయ
కూడా – నీ రాక ఏ క్షణమో
నా కన్నీరు తుడుచుటకు – నన్నాదరించుటకు
నా యేసువా మేఘములపైనా – వేవగ రారమ్మ

1. మధ్యాకాశములో పరలోక దూతలతో
వచ్చే వేళ – నా కొరకు గాయపడిన ఆమోమును
ముద్దాడుటకు
నీటి కొరకై వేచిన గూడ బాతులా వాంచించెదన్ ॥క్రీస్తే॥

2. ధవళ వస్త్రం ధరియించిన – పరిశుద్ధుల సంఘమది
నీదరికి చేరినేనే హల్లెలూయ పాడుటకు
బుద్ధిగల నిర్మల కన్యను పోలి సిద్ధపడెదన్ ॥క్రీస్తే॥

3. సూర్యచంద్ర తారలనే – దాటి పరదైసులో
ఆ స్పటిక నదీతీరానా – జీవ వృక్ష నీడలో
నిత్యమైన నివాసం చేరుటకు వేచియుంటిన్ ॥క్రీస్తే॥

**110**

ప॥: కుతూహల మార్భటమే – నా యేసుని సన్నిధిలో
ఆనంద మానందమే – నా యేసుని సన్నిధిలో

1. పాపమంత పోయెను రోగమంత తొలగెను ఏసుని రక్తములో
క్రీస్తునందు జీవితం–కృపద్వారా రక్షణ పరిశుద్ధ ఆత్మలో ॥కు॥

2. దేవాది దేవుడు ప్రతిరోజు – నివసించే దేవాలయం నేనే
ఆత్మయైన దేవుడు గుర్తించె నన్ను అద్భుత మద్భుతమే ॥కు॥

3. శక్తినిచ్చు యేసుజీవమిచ్చు – యేసు జయంపై జయమిచ్చును
ఏకముగా కూడి – హోసన్నా పాడి ఊరంతా చాటెదము

4. బూరధ్వనితో పరిశుద్ధులతో – ఏసురానైయుండే
ఒక్కక్షణంలోనే – రూపాంతర మొంది – మహిలో ప్రవేశిద్దాం ॥కు॥

**111**

ప॥: కుమ్మరి ఓ కుమ్మరి – జగదుత్పత్తి దారి
జగిటమన్నైనా నావంక – చల్లగ చూడుమయా

1. పనికిరాని పాత్రనని – పారవేయకుమా
పొంగి పొరలు పాత్రగా – నన్ను నింపుమా

సువార్తలోని పాత్రలన్ని- శ్రీ యేసున్ పొగడుచుండ
సాక్షిగనుండు పాత్రగ జేసి – సత్యముతో నింపుము తండ్రి ॥కుమ్మరి॥

2. విలువలేని పాత్రన్ నేను – కొనువారు లేరెవ్వరూ
వెలలేని పాత్రన్ రక్తంబుతో – వెలుగొందు పాత్రగ జేసి
ఆటంకముల నుండి తప్పించినన్ను – ఎల్లప్పుడు కావుమయ్యా
పగిలియున్న పాత్రన్ నేను – సరిచేసివాడుమయ్య ॥కుమ్మరి॥

3. లోకాశతో నిండి ఉప్పొంగుచు – మార్గము నే దప్పితిన్
మనుష్యేచ్ఛలన్నియున్ – స్థిరమనుచునే – మనశ్శాంతి కోల్పోతిని
పోగొట్టుకొన్న పాత్రయనుచు – పరుగెత్తి నిను పట్టితి
ప్రాణంబు నాలో నున్నప్పుడే – నీ పాదములే నే బట్టితి ॥కుమ్మరి॥

**112**

పః: కృప కనికరముల – మా దేవా – కృతజ్ఞతనర్పింతు

1. యెహోవా చేసిన – ఉపకారములకై ఆయన కేమి చెల్లింతును?
యెహోవా నామమున – ప్రార్థన జేసెదను రక్షణ పాత్రచేబూని॥కృప॥

2. యెహోవాకు నా – మ్రొక్కుబడి చెల్లింతు యెహోవా దాసుడను నేను
యెహోవా ప్రజలలో – యెరూషలేములో ఎల్లప్పుడు స్తుతింతు ॥కృప॥

3. తల్లి గర్భమున – రూపింపబడక మునుపే నన్ను – ఎరిగితివి
తల్లి గర్భము నుండి – బయలుపడకముందే ప్రతిష్ఠించితివి ॥కృప॥

4. పూర్ణ మనస్సుతో – నన్ను వెదకిన నిన్ను కనుగొందురంటివి
కరుణతో నీవే – నన్ను వెదకి రక్షించితివి ప్రభువా ॥కృప॥

5. దూషకుడను – హింసకుడను హానికరుడనై యుంటిని
దాసునిగా నన్ను – జేసికొంటివి దోషముల బాపి ॥కృప॥

6. ఇది నీకొరకై – విరువబడిన నా శరీరమనియంటివి
ఇది నీ పాప – క్షమకొరకై చిందిన రక్తమంటివి ॥కృప॥

7. నీదు కృపతో – నాదు యేసు నన్ను నీవు – రక్షించితివి
కాదునాదు – క్రియలవలన ఇది దేవుని వరమే ॥కృప॥

8. చెప్పనశక్యము – మహిమా యుక్తము నీవొసంగిన – సంతోషము
తప్పకుండ హల్లెలూయ పాటపాడెదన్ ॥కృప॥

**113**

ప॥: కృపగల దేవా కృపను చూపవా
కరుణామయుడా కరుణించవా (2)
నీకే నీకే ఆరాధన నీకే నీకే నా ప్రార్థన (2)
హల్లెలూయ హల్లెలూయ హోసన్న హోసన్న హల్లెలూయ (2)

1. అలనాడు నీవు ఇశ్రాయేలునకు ఎడారులలో జలములను ఇచ్చావు (2)
ఆనాడు నిన్ను విసిగించిన దోషులకు అరణ్యములో మన్నాను ఇచ్చావు(2)
ఘనత మహిమ నీకే నారాఫా
స్తుతి స్తోత్రములు నీకే నా ప్రభువా – హల్లెలూయా...

2. అద్వితీయ కుమారా ఓ యెస్సయ్యా
మా పాపభారములను నీవు మోసితివా
ఆశ్చర్యకరమైన నీ ప్రేమకై
మా కొరకై సిలువలో మరణించితివా
ఘనత మహిమా నీకే నా రాఫా
స్తుతి స్తోత్రములు నీకే నా ప్రభువా ॥హల్లె॥

**114**

ప॥: కృపాక్షేమము కలుగ జేయును కాపరి
కృపాక్షేమము కలుగ జేయు నా కాపరి
సేవింతును సదాకాలము
ప్రకటింతును జీవితాంతము

1. గాడంధకారపులోయలో –
సంచరించినా... భయములేదులే ॥2॥
నీ దుడ్డు కర్ర నాకు తోడై – నీ దండమే నన్ను..
ఆదరించులే ॥2॥

2. నీ చేతి నీడలో నన్నూ.. దాచుకొంటివా సదాకాలము
నీ అడుగు జాడలలో నన్నూ..
నడుపుచుంటివా అంత:పురముకు ॥కృపా॥
3. జయించువానిని నీతో..
కూర్చుండ నిత్తువా సింహాసనమందు
దాచబడిన స్వాస్థ్యముకై నేనూ...
పరుగెత్తుచుంటిని పందెమందు ॥కృపా॥

**115**

పు: కృపామయుడా – నీలోనా
నివసింపజేసినందునా
ఇదుగో నాస్తుతుల సింహాసనం నీలో

1. ఏ అపాయము నా గుడారము – సమీపించనియ్యక
నా మార్గములన్నిటిలో నీవే నా ఆశ్రయమైనందున ॥కృపా॥
2. చీకటినుండి వెలుగులోనికి
నన్ను పిలచిన తేజోమయా
రాజవంశములో – యాజకత్వము చేసెదను ॥కృపా॥
3. నీలో నిలచి ఆత్మఫలము
ఫలించుట కొరకు
నాపైన నిండుగా ఆత్మ వర్షము కుమ్మరించు ॥కృపా॥
4. ఏయోగ్యత లేని నాకు
జీవ కిరీట మిచ్చుటకూ
నీకృపనను వీడక – శాశ్వతాకృపగా మారెను

**116**

పు: కృపా సత్య సంపూర్ణుడా
సర్వలోకానికే చక్రవర్తివి నీవే యేసయ్యా
నా సన్మానానికే మహానీయుడవు నీవేనయ్యా

1. ఎఱ్ఱ సముద్రము నీ ఆజ్ఞ మేరకు రహదారిగా మారగా
దాటిరే నీ జనులు బహు క్షేమముగా
ఆ జలములలోనే శత్రు సైన్యము మునిగిపోయెనే ॥కృపా॥

2. నూతన క్రియను చేయుచున్నానని నీవు సెలవియ్యగా
నా ఎడారి జీవితమే సుఖ సౌఖ్యము కాగా
నా అరణ్య రోదన ఉల్లాసముగా మారిపోయెనే ॥కృపా॥

3. నైవేద్యములు, దహన బలులు నీవు కోరవుగా
నా ప్రాణాత్మ శరీరము బలి అర్పణ కాగా
నా జిహ్వా బలులు, స్తోత్ర బలులుగా మారి పోయెనే ॥కృపా॥

**117**

ప॥: కృపా క్షేమము – నీ శాశ్వత జీవము
నా జీవితకాలమంతయు నీవు దయచేయువాడవు
మహోన్నతమైన నీ ఉపకారములు
తలంచుచు అనుక్షణము పరవశించనా – నీకృపలోనే పరవశించనా!

1. నా ప్రతిప్రార్థనకు – నీవిచ్చిన ఈవులే
లెక్కకు మించిన దీవెనలైనాయి
అడుగులు తడబడక – నడిపినది నీ దివ్య వాక్యమే
కడలిని మించిన విశ్వాసమునిచ్చి – విజయము చేకూర్చెను
నీ వాక్యమే మకరందమై – బలపరచెను నన్నూ
నా యేసయ్యా – స్తుతిపాత్రుడా – ఆరాధననీకే – ఆరాధననీకే ॥కృ॥

2. నీ సత్య మార్గములో – నేర్చుకొన్న అనుభవమే
పరిమళింపచేసి – సాక్షిగా నిలిపాయి
కలత చెందక – నిలిపినది నీ దివ్య దర్శనమే
గమ్యము చేరే శక్తితో నను నింపి – నూతన కృపనిచ్చెను
ఆరాధ్యుడా అభిషిక్తుడా ఆరాధననీకే
నా యేసయ్యా – స్తుతి పాత్రుడా ఆరాధననీకే – ఆరాధననీకే ॥కృ॥

3. నా ప్రాణప్రియుడా – నన్నేలు మహారాజ
నా హృది నీ కొరు – పదిలపరచితిని
బూర శబ్దము వినగా – నా బ్రతుకులో కలలు పండగా
అవధులు లేని ఆనందముతో – నీ కౌగిలి నే చేరనా
ఆరాధ్యుడా అభిషిక్తుడా ఆరాధననీకే
ప్రాణేశ్వరా – నా యేసయ్యా ఆరాధన నీకే – ఆరాధన నీకే ॥కృ॥

**118**

పః: క్రైస్తవ జీవితం – సౌభాగ్య జీవితం
ప్రభు పిల్లలకు ఎంతో ఆనందం (2) ॥సౌ॥ ॥క్రైస్తవ॥
కష్టములు వచ్చిన – నష్టములు వచ్చిన
యేసు ప్రభువే నా సహకారి (2) ॥సౌ॥ ॥క్రైస్తవ॥

1. ఈ లోకఘనత – నన్ను విడిచినన్
లోకస్థులెల్లరు – నన్ను విడిచినన్
నా సహోదరులు – నన్ను విడిచినన్
యేసేపు దేవుడే – నా సహకారి (2) ॥సౌ॥ ॥క్రైస్తవ॥

2. అంధకారంబు భువి – నావరించిన
రాజులు ఘనులు – శత్రువులైనను (2)
అగ్నిగుండములో – సింహపు గుహలో
దానియేల్ దేవుడే – నాసహకారి ॥క్రైస్తవ॥

3. నా మంచి కాపరి – శ్రేష్ట స్నేహితుడు
శాశ్వత రాజు – నా సహాయకుడు
భారం నాకెందుకు – వ్యాకులమెందుకు
ప్రభుప్రజలతో – నే కీర్తించెదను ॥క్రైస్తవ॥

4. బూర శబ్దంబు – మ్రోగిడివేళ
శ్రమలొందిన నా – ప్రభుని చూచెదన్
ఏనాడో ఎపుడో – నీవు వచ్చెదవో

అనాటి వరకు – నే కనిపెట్టెదన్ ॥క్రైస్తవ॥

**119**

ప॥: కొంతసమయమే మిగిలినది – క్రీస్తేసు ప్రభువు తిరిగి వచ్చున్
లేశమైనను జాగుచేయడు

1. ప్రభు వచ్చువరకు కనిపెట్టము–నిశ్చయముగా ఆయన వచ్చును
ప్రభురాక నెవరు ప్రేమింతురో–వారిని ప్రభువు కొనిపోవును ॥కొంత॥

2. ఆయన రాకడ సమీపము – సహవాసములో నిలచియుండి
ప్రభు వాక్యమునకు లోబడియు – ఆయన కొరకై కనిపెట్టెదం॥కొంత॥

3. అడుగంటుచున్నది ఆత్మీయత – అందరి ప్రేమలు చల్లారెగా
కన్నులు తెరచి మేల్కొనుడి – విడువబడిన మీగతి యేమగున్ ॥కొ॥

4. తమ స్వంత పనులలో విశ్వాసులు – కొందరు నిద్రించుచున్నారుగా
మేల్కొను వారెత్తబడెదరు – విడువబడిన వారిగతి యేమగున్ ॥కొ॥

5. నోవహు కాలమున్ స్మరియింతము – సమస్తమును దిద్దుకొని
విడుదల దిన మాసన్నమాయె – విమోచనా విశ్రాంతి నిచ్చు ॥కొ॥

**120**

ప॥: కోకొల్లలుగా ఉన్నారు కోట్లాది జనులు యేసయ్యా
వేధనతో రోధనతో దు:ఖముతో బాధలతో ॥2॥

1. అపవాది చేతిలో ఎందరో చిక్కారు
త్రాగుడికి వ్యభిచారానికి బానిసలయ్యారు ॥2॥
చేతులెత్తి మ్రొక్కుచూ... నీకే మొర పెడుతున్నాను ॥2॥
వారిని విడిపించే దేవాది దేవుడు నీవయ్యా ॥2॥

2. కాపరిలేని గొఱ్ఱెలవలె ఎందరో ఉన్నారు
కాలుజారే స్థలముల్లో లక్షలకొలదిగ ఉన్నారు ॥2॥
ఎవరికి మ్రొక్కిన వ్యర్థమే... నీకే మొరపెడుచున్నాను ॥2॥
వారిని కాపాడే కరుణామయుడవు నీవయ్యా ॥2॥

3. ఎవరికి వారే వచ్చిన దేశం మరచిపోయి

ఒకరికి ఒకరు తెలియకుండ నరకంలో పడుచున్నారు ॥2॥
ఎలుగెత్తి నేను ఏడ్చుచూ... నీకే మొరపెడుచున్నాను ॥2॥
వారిని రక్షించే కృపామయుడవు నీవయ్యా ॥2॥

## 121

పః: క్షమియించుము ఓ ప్రభువా – పడిపోతిని నినువీడి
నా హృదయమును కడిగి – పవిత్రుని చేయు ప్రభూ

1. నీ సన్నిధినే వదలి – అపవాదికి లోనై తీ
తెగిపోయిన పటమువలె – పయనించితి శూన్యములో ॥క్షమి॥
2. నినువీడిన నా మనసు – వేసారెను వేదనతో
చిగురించని మోడువలె – వాడెను నా జీవితము ॥క్షమి॥
3. ఆ కల్వరి రక్తములో – నను శుద్ధుని చేయుమయా
కలుషములను ఎడబాసి – నిలుపుము నీ మార్గములో ॥క్షమి॥
4. నశించిన నా ఆత్మన్ – రక్షింపుము ఓ దేవా
శుద్ధాత్ముని నా కొసగి – నడుపుము నీ సత్యములో ॥క్షమి॥
5. నను దీక్షతో ప్రేమించి – నా కొరకై మరణించి
నా పాపము హరియించు – నా భారము తొలగించు ॥క్షమి॥
6. నేనున్నది ప్రభులోనే – నా ప్రాణము ప్రభుకొరకే
నా కాపరి యేసేలే – నాకే కొదువను లేదు ॥క్షమి॥

## 122

పః: గతకాలమంత నిన్ను కాచిన దేవుడు
ఈ రోజు నిన్ను ఎంతో దీవించును ॥2॥
ఈయ్యి నీ మనసియ్యి చెయ్యి స్తోత్రము చెయ్యి
ఈయ్యి హృదయమియ్యి చెయ్యి ప్రార్థన చెయ్యి
యేసయ్యా స్తోత్రముల్ యేసయ్యా స్తోత్రముల్

1. మట్టికుండల పుట్టించినాడు – కంటిపాపల కాపాడువాడు
అందనాలెన్నెన్నో ఎక్కించినాడు–అందరిలో నిన్ను హెచ్చించినాడు ॥2॥

2. కష్టములో నిన్ను కాపాడువాడు–వ్యాదులలో నిన్ను స్వస్థపరచువాడు ॥2॥
నీవు నమ్ముకుంటే నిన్ను వదలలేడు – నిన్ను ఏ క్షణము ఎడబాసిపోడు ॥2॥

3. యేసుని నమ్ముకో ఈలోకమందు – ఓపిక తెచ్చుకో యేసేరాకముందు ॥2॥
నీతల నెత్తుకొని పైపైకి చూడు – మరల యేసు ప్రభు రానైయున్నాడు ॥2॥

**123**

ప॥: గడిచిన కాలం కృపలో మమ్ము
దాచిన దేవా నీకే స్తోత్రము
పగలు రేయి కనుపాపవలే
కాచిన దేవా నీకే స్తోత్రము ॥2॥
మమ్ము దాచిన దేవా నీకే స్తోత్రము ॥2॥

1. కలత చెందినా కష్టకాలమున –
కన్న తండ్రివై నన్నాదరించినా ॥2॥
కలుషము నాలో కానవచ్చినా –
కాదనక నన్ను కరుణించినా ॥2॥
కరుణించిన దేవా నీకే స్తోత్రము –
కాపాడిన దేవా నీకే స్తోత్రము ॥2॥ ॥గడచిన॥

2. లోపములెన్నో దాగివున్నను –
దాతృత్వముతో నను నడిపించిన
అవిధేయతలే కాన వచ్చిన –
దీవెనలెన్నో దయచేసిన ॥2॥
దీవించిన దేవా నీకే స్తోత్రము –
దయ చూపిన తండ్రి నీకే స్తోత్రము ॥2॥

## 124

పః: గాలి సముద్రపు అలలకు నేను
కొట్టబడి నెట్టబడి యుండినప్పుడు
ఆదరించెనే నీ వాక్యము లేవనెత్తెనే నీహస్తము

1. శ్రమలలో నేను నీకు తోడంటివి మొర్రపెట్టగా నా మొఱ్ఱవింటివి
ఆదుకొంటివి నన్నాదుకొంటివి నీ కృపతో నను బ్రోచితివి

2. వ్యాధులలో నిన్ను వేడుకొనగా బాధలలో నిన్ను ఆశ్రయించగా
చూపితివి నీ మహిమను మాకు కొనియాడెదము ప్రియ యేసు

3. నీ తట్టు రమ్మని పిలచితివి నేను నీకు తోడుగా ఉన్నానంటిని
నిన్ను నేను ఆత్మలో కలుసుకొంటిని నీవే నా సర్వమి ఎరిగితి

## 125

పః: గీతం గీతం జయ జయ గీతం – చేయితట్టిపాడెదము
యేసురాజు లేచెను హల్లెలూయ – జయమార్భటించెదము
॥ఆహా గీతం॥

2. చూడు సమాధిని మూసినరాయి – దొరలుచుపరులిడెను
అందువేసిన ముద్రకావలి నిలచును – దైవసుతుని ముందు
॥ఆహా గీతం॥

3. వలదు వలదు ఏడువవలదు – పరుగిడి ప్రచురించుడి
తాను చెప్పిన విధమున తిరిగిలేచెను – వెళ్ళుడిగలిలయకు
॥ఆహా గీతం॥

4. అన్న – కయప – వారలసభయును అదరుచు పరుగిడిరి
అందుదూతగణముల ధ్వనిని వినుచు విణకుచు భయపడిరి
॥ఆహా గీతం॥

5. గుమ్మను తెరచి – చక్కగా నడువుడి జయవీరుడు రాగా
మీ వీణతాళవాయిద్యములను యెత్తి ధ్వనియించుడి ॥ఆహా గీతం॥

**126**

పః: గురి యొద్దకే పరుగిడుచుంటిని – క్రీస్తుని పిలుపుతో
బహుమానము పొందు రీతిని – అలయిక వెనుతిరగక
యేసులో కొనసాగెదన్ యేసుతో కొనసాగెదన్
కొండలైన లోయలైన – యేసుతో కొనసాగెదన్ ॥2॥

1. నాగటిపైన చేయి నిలిపి – వెనుక చూడక కొనసాగెదన్
కన్నీరు కార్చి దేవుని వాక్యం – మనుష్య హృదయములో నాటెదన్
ఎన్నడూ దున్నబడని – భూమిని నేదన్నెదన్
కొండలైన లోయనైన – యేసుతో కొనసాగెదన్ ॥2॥

2. శిలువను మోయుచు క్రీస్తు ప్రేమను ఊరువాడలనే చాటెదున్
శిరమును వంచి కరములు జోడించి ప్రార్ధనాత్మతోనే వేడెదన్
శిలువ ప్రేమ నాలో ప్రజలకు చూపింతును
కొండలైన లోయలైన – యేసుతో కొనసాగెదన్ ॥2॥

3. నాశనమునకు జోగువారిని క్రీస్తు ప్రేమతో రక్షింతును
నరకము నుండి మోక్షమునకు మార్గమేనని ప్రకటింతును
నేనూ వెళ్ళెదన్ – వెళ్ళువారిని నే పంపెదన్
కొండలైన లోయనైన – యేసుతో కొనసాగెదన్ ॥2॥

**127**

పః: గొఱ్ఱెల గొప్ప కాపరీ నా యేసూ
మంద కొరకూ ప్రాణం పెట్టెను నా యేసూ

అ.ప: మంచి కాపరీ ప్రధాన కాపరీ, ప్రేమ కాపరీ, నిత్య కాపరీ

1. తప్పిపోయిన నన్నూ వెదకుట కొరకూ
దారి తప్పినా నన్నూ రక్షించుటకు కొండలు కోనలూ
దాటాడు లోయల లోతులు వెదికాడూ ॥మంచి॥

2. జబ్బుపడి నేనున్నపుడు అక్కున జేర్చాడూ
మబ్బుపట్టి వున్నపుడు గొఱ్ఱెల బాటకు నడిపాడూ

పచ్చిక బయలులో మేపాడు, శాంతి జలములకు నడిపాడూ ॥మంచి॥

3. ఎండ వేళలో నన్నూ నీడకు నడిపాడూ
చీకటి వేళల్లో వెలుగుకు నడిపాడూ
ఎన్నడూ నన్నూ వీడడూ ఎప్పుడు నాతో ఉంటాడు ॥మంచి॥

**128**

ప॥: గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చెను రండి

1. సర్వాధి కారియు – సర్వోన్నతుండైన
మన తండ్రిని ఘనపరచి – మన ముత్సహించెదము ॥గొర్రె॥

2. సిద్ధపడెను వధువు – సుప్రకాశము గల
నిర్మల వస్త్రములతో – నలంకరించు కొనెన్ ॥గొర్రె॥

3. పరిశుద్ధుల నీతి – క్రియలే యా వస్త్రములు
గొర్రెపిల్ల రక్తములో శుద్ధి నొందిన వారు ॥గొర్రె॥

4. తెల్లని గుర్రముపై కూర్చుండినవాడు
నమ్మకమైన యున్నట్టి – పెండ్లి కుమారుండు ॥గొర్రె॥

5. దేవుని వాక్యమను – నామము గలవాడు
రక్తములో ముంచిన – వస్త్రమున్ ధరియించె ॥గొర్రె॥

6. ప్రేమించి సంఘముకై – ప్రాణంబునిడె ప్రభువు
పరిశుద్ధపరచుట కొరకై – తానప్పగించుకొనెన్ ॥గొర్రె॥

7. శ్రీయేసుక్రీస్తుండే – సంఘంబునకు శిరస్సు
వాక్య ఉదకముతోడ – శుద్ధిపరచుచుండె ॥గొర్రె॥

**129**

ప॥: చాలునయ్యా చాలునయ్యా
నీకృప నాకు చాలునయ్యా (2)
ప్రేమామయుడివై ప్రేమించావు
కరుణామయుడివై కరుణించావు (2)
తల్లిగా లాలించి తండ్రిగా ప్రేమించి (2)

ప్రేమ కరుణ నీకృప చాలు (2)

1. జిగట గల ఊబిలో పడియుండగా
నా అడుగులు స్థిరపరచి నిలిపితివయ్యా (2)
హిస్సోపుతో నన్ను కడుగుము యేసయ్యా
హిమము కంటెను తెల్లగ మార్చయ్యా
నీకేమి చెల్లింతు నా మంచి యేసయ్యా
నా జీవితమంత అర్పింతు నీకయ్యా
ప్రేమ కరుణ నీ కృప చాలు (2) ॥చాలు॥

2. బంధువులు స్నేహితులు త్రోసేసినా
తల్లిదండ్రులే నన్ను వెలివేసినా (2)
నన్ను నీవు విడువనె లేదయ్యా
మిన్నగ ప్రేమించి రక్షించి నావయ్యా
నీకేమి చెల్లింతు నా మంచి మెస్సియ్యా
నీసాక్షిగా నేను ఇల జీవింతునయ్యా
ప్రేమ కరుణ నీ కృప చాలు (2) ॥చాలు॥

**130**

ప॥: చాలును దేవా నీకృప
చాలునయా నీ దయ

అ.ప: నీకృపయే నా ఆధారము
నీకృపయే నాపరవశము

1. పాపిని నన్ను పిలచిన నీకృప
పడియున్న నన్ను లేపిన నీ కృప
పరిశుద్ధునిగా మలచిన నీ కృప
నీ సాక్షిగా ఇల నిలిపిన నీ కృప ॥నీకృప॥

2. శ్రమలో నన్ను ఓదార్చిన నీకృప
నలిగిన నన్ను బలపరిచె నీకృప

మరణము నుండి విడిపించిన నీ కృప
మహిమలో నన్ను నిలిపిన నీ కృప ॥నీకృప॥

3. జీవము కంటే ఉత్తము నీకృప
ఆకాశము కంటే ఎత్తైన నీకృప
ఆలోచన నిచ్చి నడిపించే నీకృప
అత్యధిక మహిమకు నను నడుపు నీకృప ॥నీకృప॥

**131**

ప॥: చిన్ని మనస్సుతో నిన్ను ఆరాధింతును
చిన్ని బిడ్డనేసయ్యా స్వీకరించుము ॥2॥

అ.ప. నీవే నా ప్రాణము నీవే నా ధాన్యము ॥2॥
నీవే నా ధ్యానము ॥2॥ ॥చిన్ని॥

1. తండ్రి మాటను ధిక్కరించక తలవంచిన ఇస్సాకువలే ॥2॥
విధేయతను నేర్పించుము వినయముగల మనసివ్వుము ॥2॥
వినయముగల మనసివ్వుము ॥చిన్ని॥

2. తల్లి మాటను ధిక్కరించక తలవంచిన సమూయేలు వలే ॥2॥
పరిచర్యను చేయుటకు నీ స్వరమును వినుటకు ॥2॥
నీ స్వరమును నే వినుటకు ॥చిన్ని॥

3. తల్లి ప్రేమకున్నా తండ్రి ప్రేమకన్నా నీ ప్రేమ శ్రేష్టమైనది ॥2॥
నీ ప్రేమలో నిలిచెదను నీ ప్రేమలో సాగెదము॥2॥ సాక్షిగ్రబతికేదను॥2॥

**132**

ప॥: చిరకాల స్నేహితుడా – నా హృదయాన సన్నిహితుడ
నా తోడు నీవయ్యా – నీ స్నేహం చాలయ్యా
నా నీడ నీవయ్యా – ప్రియ ప్రభువా యేసయ్యా

అ.ప: చిరకాల స్నేహం – ఇది నా యేసు స్నేహం

1. బంధువులు వెలివేసినా వెలివేయ నీ స్నేహం
లోకాన లేనట్టి ఓ దివ్య స్నేహం నా యేసు నీ స్నేహం ॥2॥ ॥చిర॥

2. కష్టాలలో కన్నీళ్ళలో నన్ను మోయు నీ స్నేహం
నను ధైర్యపరచి ఆదరణ కలిగించు నా యేసు నీ స్నేహం ॥2॥ ॥చిర॥
3. నిజమైనది విడువనిది ప్రేమించు నీ స్నేహం
కలువరిలో చూపిన ఆ సిలువ స్నేహం నా యేసు నీ స్నేహం ।2। ॥చిర॥

## 133

ప॥: చింతలేదిక యేసు పుట్టెను – వింతగను బెత్లెహేమందున
చెంతజేరను రండి సర్వజనాంగమా – సంతసమొందుమా ॥చింత॥
1. దూత దెల్పెను గొల్లలకు శుభ– వార్తనా దివసంబు వింతగా
ఖ్యాతి మీరగ వారు యేసుని గాంచిరి – స్తుతులొనరించిరి ॥చింత॥
2. చుక్కగనుగొని జ్ఞానులెంతో – మక్కువతో నా ప్రభుని
కనుగొన – చక్కగా బెత్లేహపురమున జొచ్చిరి కానుక లిచ్చిరి ॥చింత॥
3. కన్య గర్భమునందు బుట్టెను – కరుణగల రక్షకుడు క్రీస్తుడు
ధన్యులగుటకు రండి వేగమె దీనులై – సర్వమాన్యులై ॥చింత॥
4. పాపమెల్లను పరిహరింపను – పరమ రక్షకుడవతరించెను
దాపుజేరిన వారికిడుగడు భాగ్యము – మోక్ష రాజ్యము ॥చింత॥

## 134

ప॥: చూడాలని లేదా ఆ దేవుని పట్టణము
నీకు పాడాలని లేదా దేవదూతల గీతములు
నడవాలని లేదా బంగారు వీధులలో
కొలవాలని లేదా శ్రీ యేసుని పాదములు
ఏ కన్నులు చూడనివి ఏ భాషకు అందనివి
వివరింపగ లేనిది ఆ దేవుని రాజ్యము ॥చూ॥
1. బంగరు వీధులలో బహుసుందరమైనదట
రతనాల కాంతులతో దగదగ మెరయునట – 2
పరిశుద్ధ నగరంలో ఆనందం పొంగునట
అందాల ఆ పురిలో ఆకలి వుండదట – 2

దేవుని మహిమయే వెలుగును చెందునట

సర్వాధికారియే దీపమైయుండునట – 2 ॥చూ॥

2. కరువులు వుండవులే కాలము తెలియదులే

వేదనలుండవులే వ్యాధులు పారవులే – 2

యేసుని రక్తంతో – కడుగ బడినవారే

జీవ గ్రంథమందు – వ్రాయబడినవారే – 2

ఆ పట్టణమందు నివాసము యుందురట

యుగయుగముల వరకు రాజ్యము చేతురట – 2 ॥చూ॥

## 135

ప॥: చూడుము ఈ క్షణమే కల్వరిని ప్రేమా ప్రభువు నీకై నిలుచుండెను

గొప్ప రక్షణనివ్వ శ్రీయేసుడు – సిలువలో వ్రేలాడు చున్నాడుగా

1. మానవు లెంతో చెడిపోయిరి – మరణించెదమని తలపోయక

ఎరుగరు మరణము నిక్కమని నరకమున్నదని వారెరుగరు

2. ఇహమందు నీకు కలవన్నియు చనిపోవు సమయాన వెంటరావు

చనిపోయినను నీవు లేచెదవు–తీర్పున్నదని ఎరుగు ఒక దినమున

3. మనలను ధనవంతులుగా చేయను

దరిద్రుడాయెను మన ప్రభువు

రక్తము కార్చెను పాపులకై అంగీకరించుము శ్రీ యేసుని

4. సిలువపై చూడుము ఆ ప్రియుని

ఆ ప్రేమకై నీవు యేమిత్తువు

అర్పించుకో నీదు జీవితము – ఆయన కొరకై జీవించుము

## 136

ప॥: చెప్పన సత్యము మహిమ యుక్తము

యేసయ్య నా జీవితాన చూపిన, ఈ ప్రేమను ॥2॥

వర్ణింపనెంతవాడను నా జీవితాన యేసు ప్రభుని ప్రేమను ॥2॥

1. తల్లిగర్భమున నన్ను రూపించింది ఈ ప్రేమ

తండ్రి ఇంటినుండి నన్ను ఎర్పరచింది ఈప్రేమ ॥2॥
తల్లి నన్ను మరచిననను మరువనన్నది ఈ ప్రేమ ॥2॥
తండ్రి నన్ను విడచినను విడువనన్నది ఈప్రేమ
తోడుగున్నది ఈ ప్రేమ ॥వర్ణి॥

2. మరణపు అంచునున్న నన్ను చూసే నీప్రేమ
మరువక కరుణచూపి జీవమిచ్చే నీప్రేమ ॥2॥
మనుష్యులెంత దూరమైన చేరదిసే నీప్రేమ ॥2॥
నిత్యమహిమ కాంతిచేత నన్ను నింపే నీప్రేమ –
నన్ను పంపే నీప్రేమ ॥వర్ణింప॥

3. కన్నీటి నాబ్రతుకును ఆదరించే నీప్రేమ
కష్టాల సుడిగాలిలో సేదదిర్చే నీప్రేమ ॥2॥
కన్నవాళ్ళకన్నేక్కువ కనికరించే నీప్రేమ ॥2॥
కన్ను చెమ్మగిల్లకుండా కదలివచ్చే నీప్రేమ –
శాంతినిచ్చే నీప్రేమ “వర్ణింప॥

4. తల్లికన్నెక్కువ నను ప్రేమించింది ఈప్రేమ
తండ్రికన్న నమ్మకంగా నడిపించింది ఈ ప్రేమ ॥2॥
కాలుజారే చోట నన్ను పట్టుకున్నది ఈ ప్రేమ ॥2॥
వెక్కి వెక్కి ఎడపోస్తే ఎత్తుకున్నది ఈ ప్రేమ –
పట్టుకున్నది ఈ ప్రేమ ॥వర్ణింప॥

5. పాపినైన నా కోరకె ప్రాణమిచ్చే నీ ప్రేమ
ఎ రీతిగా తీర్చగలదు నీరుణమును నాప్రేమ ॥2॥
ప్రాణముకన్నేక్కువ ప్రేమిస్తది నా ప్రేమ ॥2॥
సృష్టంత నీప్రేమను ప్రకటిస్తది నా ప్రేమ –
ప్రేమించే నా ప్రేమ
వర్ణింప నేను నీకుమారుడను – లోకమంత
చాటెదా (చూపేదా) నీప్రేమను ॥2॥ చెప్పన॥

**137**

ప॥: జయజయ యేసు జయయేసు
జయజయ క్రీస్తు జయక్రీస్తు
జయజయరాజా జయరాజా
జయ జయ స్తోత్రం జయస్తోత్రం

1. మరణము గెల్చిన జయయేసు
మరణము ఓడెను జయయేసు
పరమ బలమొసగు జయయేసు
శరణము నీవె జయయేసు ॥జయ॥

2. సమాధిగెల్చిన జయయేసు
సమాధిఓడెను – జయయేసు
సమరము గెల్చిన – జయయేసు
అమరమూర్తిని – జయయేసు ॥జయ॥

3. బండను గెల్చిన – జయయేసు
బండయు ఓడెను – జయయేసు
బండలు దీయుము – జయయేసు
అండకుజేర్చుము – జయయేసు ॥జయ॥

4. ముద్రను గెల్చిన – జయయేసు
ముద్రయు ఓడెను – జయయేసు
ముద్రను దీయుము – జయయేసు
ముద్రించుము నను జయయేసు ॥జయ॥

5. కావలిగెల్చిన – జయయేసు
కావలిఓడెను – జయయేసు
సేవలో బలము – జయయేసు
జీవమునీవె – జయయేసు ॥జయ॥

6. సాతాను గెల్చిన – జయయేసు

సాతాను ఓడెను – జయయేసు
పాతవి గతియించె – జయయేసు
దాతవు నీవె – జయయేసు

**138**

పు: జయా జయంబులు పాడుడి – జయమును పొంది లేచెను
మరణపుమల్లు విరచెను – మన యేసుని స్తుతియించుడి

1. లోక పాపము మోసెనూ – పాపిని విడుదల చేసెను
త్వరపడుమా పరుగిడుమా – ప్రభుని సన్నిధి చేరుమా ॥జయా॥
2. యేసే మాకు మార్గమూ – యేసే నిత్య జీవము
స్తుతియించుమా కీర్తించుమా –
ఘనమైన ఆ ప్రభు నామమున్ ॥జయా॥
3. తండ్రి కుమార శుద్ధాత్ముడు – ఆత్మను కుమ్మరించెను
నడిపించుమా నీసేవలో – అక్షయ కిరీట మొందను ॥జయా॥

**139**

పు: జీవనదిని నా హృదయములో ప్రవహింపచేయుమయా

1. శరీర క్రియలన్నియు నాలో నశింపచేయుమయా ॥జీవ॥
2. బలహీన సమయములో నీ బలము ప్రసాదించుమూ ॥జీవ॥
3. శోధన కాలమున – నీ శక్తిని మాకొసగుమూ ॥జీవ॥
4. ఎండిన ఎముకలన్నియు తిరిగి జీవింపచేయుమయా ॥జీవ॥
5. ఆత్మీయ వరములతో నన్ను అభిషేకం చేయుమయా ॥జీవ॥
6. హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా – ఆమెన్ ॥జీవ॥

**140**

పు: జీవమునిచ్చిన పరమపిత – నీకేస్తుతి ఆరాధన
రక్తం చిందించి రక్షించిన – యేసుక్రీస్తు ఆరాధన
బలపరచు నను దృఢపరచు – పరిశుద్ధాత్మ ఆరాధన
ఆరాధన.. ఆరాధన.. ఆరాధన.. ఆరాధన

1. నాలో ఉన్న ఊపిరి – నీవు ఇచ్చిన కానుక
నేను పొందిన రక్షణ – నీవు చేసిన త్యాగము
మరువను నిన్ను యేసయ్యా – మరువను నీదు త్యాగము
జీవించిన మరణించినా – ఇక నీ కోసమే యేసయ్యా
హల్లెలూయా హల్లెలూయా ॥4॥ ॥జీవము॥

2. జీవమొసగు ఆత్మచే – అనుదినము నను పోషించు
నీదు బాటలో పయనింప దారిని నాకు చూపించు
చాలును నాకు నీ కృప – నిత్యం నేను జీవించెద
జీవించిన మరణించినా – ఇక నీ కోసమే యేసయ్యా
హల్లెలూయా హల్లెలూయా ॥4॥ ॥జీవము॥

**141**

ప॥: జీవిత మెవ్వరికి, నీ జీవిత మెవ్వరికి?
ఈ లోకములో జీవించు జీవితమంత
జీవితమెవ్వరికి, నీ జీవితమెవ్వరికి?

1. శరీరేచ్ఛలపై ఆశలుండు – ఈ ధరణియందు
సుఖభోగులుగా జీవింతురు – ఈ ధరణియందు
వారి యూహలు దినమెల్ల చెడియున్నవి
వారి పాప జీవిత మంత శాపమెగ ॥నీ జీవిత॥

2. ధనాపేక్షకులెందరో గలరు – ఈ ధరణియందు
ధనముపై మనస్సు నిల్పెదరు – ఈ ధరణియందు
వారి కలవరమంత ధనము ధనమే
వారు బ్రతికెడు బ్రతుకంత క్షీణతయే ॥నీ జీవిత॥

3. స్వంత బోధలకై బ్రతికెదరు – ఈ ధరణియందు
గర్వమునకు అమ్మబడి యుందురు – ఈ ధరణియందు
వారి మనసులు సంకుచితములై యుండు
వారి జీవిత ప్రయాసము – పతనమేగా ॥నీ జీవిత॥

4. విరిగిన హృదయములు కలరెందరో – ఈ ధరణియందు
కరిగెడు ఉప్పుగ నుండెదరు – ఈ ధరణియందు
వారు ప్రభుకై దాగియే నిలచెదరు
దైవ వాక్కుగ దినమెల్ల సేవింతురు ॥నీ జీవిత॥

**142**

ప॥: జుంటి తేనె ధారలకన్న యేసునామమే మధురం
యేసయ్య సన్నిధి నే మరువజాలను
జీవితకాలమంతా ఆనందించెద – యేసయ్యనే ఆరాధించెద

1. యేసయ్య నామమే బహు పూజనీయము
నాపై దృష్టి నిలిపి సంతుష్ఠిగ నను ఉంచి
నన్నెంతగానో దీవించి–జీవజలపు ఊటలతో ఉజ్జీవింపజేసినే ॥జుంటి॥

2. యేసయ్య నామమే బలమైన దుర్గము
నాతోడై నిలిచి క్షేమముగా నను దాచి
నన్నెంతగానో కరుణించి – పవిత్ర లేఖనాలతో ఉత్తేజింపజేసినే ॥జు॥

3. యేసయ్య నామమే పరిమళతైలము
నాలో నివసించె సువాసనగా నను మార్చి
నన్నెంతగానో ప్రేమించి – విజయోత్సవాలలో ఊరేగింపజేసినే ॥జు॥

**143**

ప॥: జైజై యేసురాజా జైజై రాజాధిరాజా నీకై జై

1. పాపకూపములో బడియున్న – నన్ను జూచి చేయిజూచి
చక్కగ దరికి జేర్చితివి ॥జై॥

2. సిలువరక్తములో నను కడిగి – పాపమంత పరిహరించిన
పావనుడగు నా ప్రభు యేసు ॥జై॥

3. నీతిహీనుడనైన నాకు – నీతిరక్షణ వస్త్రములను
ప్రీతితో నొసగిన నీతిరాజా ॥జై॥

4. మంటిపురుగునైన నన్ను – మంటినుండి మింటజేర్చిన

మహాప్రభుండ నీకై జైజై ॥జై॥

5. పాప శాపగ్రస్తుడనైన నన్ను గూడ నీ
స్వకీయ – సంపాద్యముగా జేసితివి ॥జై॥

6. రాజులైన యాజక గుంపులో – నన్ను గూడ నీ సొత్తైన
పరిశుద్ధ జనములో జేర్చితివి ॥జై॥

7. తల్లియైన మరచిన మరుచును – నేను నిన్ను మరువనవనిన
నమ్మకమైన నా ప్రభువా ॥జై॥

**144**

ప॥: జ్యోతిర్మయుడా – నా ప్రాణ ప్రియుడా
స్తుతి మహిమలు నీకే
నా ఆత్మలో అనుక్షణం – నా అతిశయము నీవే
నా ఆనందము నీవే – నా ఆరధన నీవే

1. నా పరలోకపు తండ్రి వ్యవసాయకుడా
నీ తోటలోని – ద్రాక్షా పళ్ళతో
నను అంటుకట్టి స్థిరపరచావా ॥జ్యోతి॥

2. నా పరలోకపు తండ్రి – నా మంచి కుమ్మరి
నీ కిష్టమైన పాత్రను చేయ
నను విసిరేయక – సారెపై ఉంచావా ॥జ్యోతి॥

3. నా తండ్రి కుమార – పరిశుద్ధాత్ముడా
త్రియేక దేవా – ఆది సంభూతుడా
నిను నేనేమని – ఆరాధించెద ॥జ్యోతి॥

**145**

ప॥: తల్లి ఒడిలో పవళించె బిడ్డవలెనే
తండ్రి నీ ఒడిలో నే ఒదిగితినయ్యా

1. వేదనలేదు శోధన లేదు – నీ హస్తం, విడువనయ్యా
భయమన్నది లేనేలేదు – ప్రేమతో నడిపితివి – నను ॥తల్లి॥

2. నీ ఉపకారం స్మరియించి – స్తుతి స్తోత్రము తెలిపెదను (నే)
చేయి విడువని నా యేసయ్యా
కల్వరి నాయకుడు – నా ॥తల్లి॥

3. మంచి కాపరి – జీవకాపరి హృదయ పాలకుడా (నా)
ఆహారమై వచ్చితివా – ఆత్మతో కలిసితివా – నా ॥తల్లి॥

4. నిన్ను నేను పట్టుకొంటిని – భుజముపైన సోలెదను (నీ)
నీ రెక్కల నీడలో నుండి – లోకాన్ని మరచితిని – ఈ

5. రేయింపగలు వెతికానయ్యా – నీకై వేచితిని (నే)
నా జీవిత కాలమంతా – నీ నామము చాటెదను – నే ॥తల్లి॥

**146**

ప॥: తల్లిలా లాలించునూ తండ్రిలా ప్రేమించునూ
ముదిమి వచ్చువరకు ఎత్తుకొని ముద్దాడునూ చంక
పెట్టుకొనీ కాపాడును – యేసయ్యా

1. తల్లి మరచునేమో కాని నేను నిన్ను మరువను చూడుము
నా అరచేతులలో నిన్ను చెక్కియున్నాను నీ పాదము
తొట్రిల్లనియ్యను నేను నిన్ను కాపాడువాడు కునుకడూ
నిదురపోడు అని చెప్పి వాగ్ధానం చేసినయేసయ్య ॥తల్లి॥

2. పర్వతాలు తొలగవచ్చు తత్తరిల్లు మెట్టలన్నీ వీడిపోదు
నా కృప నిన్ను నా నిబంధనా తొలగదూ దిగులుపడకు
భయపడకూ నిన్ను విమోచించెద నీదు భారమంత
మోసినాదు శాంతి నొసగెద అని చెప్పి
వాగ్ధానం చేసిన యేసయ్య ॥తల్లి॥

**147**

ప॥: తండ్రి నిన్నే చూడాలనీ.. ప్రియుడా నీతో ఉండాలని ॥2॥
తపించుచున్నది నా అ.... హృదయం ॥2॥ ॥తండ్రి॥

1. నీటివాగుల కొరకు దుప్పి ఆశించునట్లు ॥2॥

నీ కొరకే నా ప్రాణము తృష్ణగొనుచున్నది ॥2॥ ॥తండ్రి॥

2. రమ్యమైన నీ దేశము కన్నులారా చూడాలని ॥2॥

జీవజలములు త్రాగాలనీ-జీవ ఫలము భుజించాలని ॥2॥ తండ్రి॥

3. ఎప్పుడయ్యా నీ రాకడ – వేచియున్న నీ కొరకే ॥2॥

నీ రాకడలోన నాయేసయ్యా నన్ను మరువకు నాతండ్రి ॥2॥ తండ్రి॥

**148**

పః: దయగల హృదయుడవు నీ స్వాస్థ్యమును ఎన్నడు ఎడబాయవు

ఎడారిలో ఊటలను జలరాసులలో త్రోవను ఏర్పరచువాడవు

సర్వలోకము నీకు నమస్కరించి నిన్ను కొనియాడును

1. సత్యస్వరూపి నీ దివ్య వాక్యమే నాకు జీవమార్గము

సారము వెదజల్లు నీ జాడలే నాకు జీవన గమనము

శ్రేష్ఠమైన ఉపదేశముతో – జీవముగలిగిన సంఘములో

నింపుచున్నావు దీవెనలతో నను – నడుపుచున్నావు సమృద్ధితో॥దయ॥

2. పరిశుద్ధుడా నీ దివ్య యోచనలే నాకు ఎంతో ఉత్తమము

పరిశుద్ధుల సహవాసమే నాకు క్షేమాధారము

విశ్వాసమందు నిలకడగా – నీ రాకడ వరకు మెలకువగా

విసుగక నిత్యము ప్రార్థింతును – నిను నిశ్చలమైన నిరీక్షణతో॥దయ॥

3. పరిపూర్ణుడా నీ దివ్య చిత్తమే నాకు జీవాహారము

పరవాసిగా జీవించుటే నాకు నిత్య సంతోషము

ఆశ్రయమైనది నీ నామమే – సజీవమైనది నీ త్యాగమే

ఆరాధింతును నా యేసయ్యా-నినునిత్యము కీర్తించి ఘనపరతును ॥దయ॥

**149**

పః: దిగిరమ్మ..... ॥8॥

పరిశుద్ధాత్మ పావురం వలె దిగిరమ్మ ॥4॥

1. వేగముగా వీచుచూ బలమైన గాలిలా

ధ్వనించుచు వచ్చిన పరిశుద్ధాత్ముడా ॥2॥

సుడిగాలిగ చుట్టి ఏలియాను లేపి
ఆరోహనుని చేసి నా పరిశుద్ధాత్ముడా ॥దిగిరమ్ము॥

2. అగ్ని నాలుకలెవలె విభాగింపబడుచు
అందరిపై వ్రాలినా పరిశుద్ధాత్ముడా ॥2॥
పగలు మేఘ స్థంభమై రాత్రి అగ్ని స్తంభమై
ఇశ్రాయేలున్ నడిపిన పరిశుద్ధాత్ముడా ॥దిగిరమ్ము॥

3. వాక్‌శక్తి నిచ్చుచూ – అన్య భాషల్‌నింపుచు
మాట్లాడించినా – పరిశుద్ధాత్ముడా ॥2॥
గొప్ప కార్యాల్ వివరించి దేవుని ఘరపరిచి
విభ్రాంతి పరచినా – పరిశుద్ధాత్ముడా ॥2॥ దిగిరమ్ము॥

## 150

ప॥: దినములు గడుచుచున్నవి – క్షణములు పొర్లుచున్నవి
ఆయుష్షు తరుగుచున్నది – అంతము పిలుచుచున్నది
యేసు లేని నీ జీవితము – పొందలేవు మోక్షరాజ్యము ॥దిన॥

1. ఆవిరెగిరి పోతున్నట్లు ఎగిరిపోతున్నది – ఆకాశము కదులునట్లు కదులుచున్నది
అంతమనే దాపుకు చేరనున్నది – భూమి విడుచు ఘడియకు రానున్నది ॥యేసు॥

2. కనులు వుండి చూడనైతి నా పాపమే – హృదయము నుండి ఎరుగనైతి నా శాపమే
మృత్యుబాట నుండి ఎవరు రక్షించెదరు – నా కొరకు బలియైన యేసయ్యే గదా ॥యేసు॥

3. పెరుగుతోంది వయసని అనుకొన్నావు – తరుగుతోంది ఆయువని తెలియకున్నదా
పరమార్థమిది మనుష్యులకు తెలియకున్నది – ప్రభు యేసుని సన్నిధికి రాకున్నది ॥యేసు॥

**151**

పు: దినమెల్లనే పాడిన కీర్తించిన
నీరుణమునే తీర్చగలనా
కొని యాడిపాడి నీ సాక్షిగానే
ఇలలో జీవించనా ॥2॥

1. గాయ పడిన సమయాన మంచి సమరయునిలా
నా గాయాలు కడిగిన దేవా ఆకలి అయిన
వేళలో ఆహారమిచ్చి నన్ను పోషించినావు దేవా
నిన్ను విడువను ఎడబాయనని నాయేసయ్యా ॥2॥

2. నా బలహీనత యందు నా సిలువను మోస్తు
నిన్ను పోలి నేను నడచెదన్
వెను కున్నవి మరచి ముందున్న వాటికై
సహనముతో పరుగెత్తెదన్
ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము
నేను పొందాలని ॥దినమెల్ల॥

**152**

పు: దేవ నడిపించుమా అనుదినము
పరిశుద్ధాత్మతో నడిపించుమా ॥2॥

అ.ప: యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా ॥2॥
హల్లెలూయా హల్లెలూయా
హల్లెలూయా హల్లెలూయా ॥2॥

1. పాటలతో నడిపించుమా,
ప్రార్థనతో నడిపించుమా ॥2॥
వాక్యముతో నడిపించుమా
సాక్ష్యముతో నడిపించుమా ॥2॥ ॥యే॥ ॥హల్లె॥

2. కాపరి నీవై నడిపించుమా ఊపిరి

నీవై నడిపించుమా ॥2॥

యాజకుడావై నడిపించుమా

భోదకుడావై బోధించుమా ॥2॥ ॥యే॥ ॥హల్లె॥ ॥దేవ॥

3. మార్గము నీవే నడిపించుమా

సత్యము నీవై నడిపించుమా ॥2॥

జీవము నీవై నడిపించుమా

నిత్యత్వములో నడిపించుమా ॥2॥ ॥యే॥ ॥హల్లె॥ ॥దేవ॥

**153**

ప॥: దేవరనీ దీవెనలు – ధారాళముగను వీరలపై బాగుగ

వేగమే దిగనిమ్ము – పావన యేసుని ద్వారగను

1. దంపతులు దండిగ – నీ ధాత్రిలో వెలయుచు సంపదలన్

సొంపుగ నింపుగ పెంపగుచు – సహింపున వీరు సుఖించుటకై ॥దేవ॥

2. ఈ కవను నీ కరుణన్ – ఆఖరు వరకును లోకములో

శోకము లేకయే యేకముగా – ప్రాకటముగను జేకొనుము ॥దేవ॥

3. ఇప్పగిది నెప్పుడును – గొప్పగు ప్రేమతో నొప్పుచుదా

మొప్పిన చొప్పున దప్పకను – మెప్పుగ బ్రతుకగటంపు కృపన్ ॥దేవ॥

4. తాపములు పాపములు – మోపుగ వీరిపై రాకుండగా

గాపుగ బ్రాపుగ దాపు నుండి – యాపదలన్నియు బాపుచును ॥దేవ॥

5. సాధులగన్ జేయుటకై – శోధనలచే నీవు శోధించగా

కదలక, వదలక ముదమున నీ–పాదము దాపున బాదుకొనన్ ॥దేవ॥

6. మెండుగ భూ మండలపు – గండములలో వీరుండగను దండ్రిగ

దండిగ నండనుండి – వెండియు వానిని ఖండింపవే ॥దేవ॥

7. ఇద్దరు వీరిద్దరును – శుద్ధులై నిన్ను సేవించుటకై శ్రద్ధతో

బుద్ధిగా – సిద్ధపడన్ – దిద్దుము నీ ప్రియ బిడ్డలుగన్ ॥దేవ॥

8. వాసిన నీ దాసులము – చేసిన ఈ మొరల్ దీసికొని

మా సకలేశ్వర నీ సుతుడా – యేసుని పేరిట బ్రోవుమామేన్ ॥దేవ॥

**154**

పు: దేవా నా దేవా యెహోవా

నా యేసు దేవా... నా రక్షణ నావా.. నా ప్రభువా

1. నేనెందు పోయినా నన్ను వెంటాడే ఈ లోకము

నేనెంత నడిచినా నన్ను ఎదిరించే శరీరము

నేనెంత ఎదిగినా బెదిరించు – గర్జించు సింహము

దేవా.. నా ధ్వజమా.. నా విజయమా

నా జీవమా.. నా ధైర్యమా.. నా సర్వమా ॥దేవా॥

2. నీ సన్నిధిలో – నెమ్మది ఆనందము సమృద్ధిగా

నీ వాక్యమే నన్ను – స్థిరపరచి బలపరచుదండిగా

నీ సంఘమే నన్ను క్రమపరచి సిద్ధపరచు రంగము

దేవా... నా శైలమా.. రక్షణ శృంగమా..

నా ప్రాణమా.. నా కేడెమా... నా దుర్గమా.. ॥దేవా॥

**155**

పు: దేవా నా ఆర్తధ్వని వినవా

నేనేల దూరమైతిని – కృపచూపవా నీ దరికి చేర్చుకొనవా

1. గాలివాన హోరులో – గమ్యమెటో కానరాక

గురియైన నినుచేర – పరితపించుచున్నాను

ఆదరణయైనను – ఆరోగ్యమైనను – ఆనందమైనను నీవేగదా ॥దేవా॥

2. అంతరంగ సమరములో – ఆశలెన్నో విఫలము కాగ

శరణుకోర నిను చేర – తల్లడిల్లుచున్నాను

ఆధారమైనను – ఆశ్రయమైనను – ఆరాధనైనను నీవేగదా ॥దేవా॥

**156**

పు: దేవా నిన్నే నేకొనియాడెదన్

దేవా నీకే నే స్తుతి పాడెదన్

1. నన్ను పుట్టించావు బ్రతికించావు పోషిస్తున్నావు

కన్నతల్లి కన్న మిన్నగా లాలిస్తున్నావు
చిన్న ప్రాయం నుండి నన్ను రక్షిస్తున్నావు
అ.ప: మహోన్నతుడా నీకే స్తోత్రముల్
మహా ఘనుడా నీకే వందనం ॥దేవా॥

2. ఆపత్కాలమందు నీవు నాకు ఉత్తరమిచ్చావు
అన్ని కాలాలందు చేయి పట్టి నడిపిస్తున్నావు
అంతులేని ప్రేమ నాపై చూపిస్తున్నావు ॥మహో॥
కృంగియున్న వేళలందు నన్ను బలపరచావు
భంగపడిన వేళలందు నన్ను ఆదరించావు
దుఃఖబాదల్ నాకు నీవు దూరం చేశావు ॥మహో॥

**157**

పః: దేవా నీ తలంపులు అమూల్యమైనవి నా యెడ
నా యెడల నీ కరుణ సర్వసదా నిలచుచున్నది

1. సుతులర్పింతు ప్రభు నీకు నేడే – స్తుతి పాడెద హృదయముతో
స్తుతించి వర్ణించి ఘనపరతున్ – నీవే నా రక్షకుడవని ॥దేవా॥
2. మొదట నిన్ను యెరుగనైతిని – మొదటే నన్ను యెరిగితివి
వెదుకలేదు ప్రభువా నేను – వెదకితివి యీ పాపిని ॥దేవా॥
3. మరణమగు ఊబిలో నుంటిని – కరుణ నిలచె నన్ను రక్షింప
మరణము నుండి రక్షింపనన్ – నా ప్రభు బలియాయెను ॥దేవా॥
4. పాపలోకమలో మునిగి యుంటిని – పాప శిక్షకు పాత్రుడను
యేసు ప్రభు సిలువ సహించెను – నాకు నూతన జీవ మొసగ॥దేవా॥
5. అద్భుతమైనది సిలువ దృశ్యం – ప్రభువును కొట్టి ఉమ్మివేసిరి
ప్రభును వర్ణింప నశక్యము – ప్రభువే సహించె దుఖము ॥దేవా॥
6. యెట్లు మౌనముగా నుందు ప్రభూ – చెల్లింపక స్తోత్ర గీతము
కాలమంతా పాడుచుండెద – నీ ప్రేమ అపారమైనది ॥దేవా॥

**158**

పు: దేవుని స్తుతించుడి – ఎల్లప్పుడు
దేవుని స్తుతించండి ఆ ఆ

1. ఆయన పరిశుద్ధ – ఆలయమందు
ఆయన సన్నిధిలో – ఆ ఆ ॥దే॥

2. ఆయన బలమును – ప్రసిద్ధి చేయు
ఆకాశ విశాలమందు – ఆ ఆ ॥దే॥

3. ఆయన పరాక్రమ – కార్యమును బట్టి
ఆయన ప్రభావమున – ఆ ఆ ॥దే॥

4. బూరధ్వనితో – ఆయనన్ స్తుతించుడి
స్వరమండలముతో – ఆ ఆ ॥దే॥

5. సన్నతంతుల – సితారతోను
చక్కని సర్వరములతో – ఆ ఆ ॥దే॥

6. తంబురతోను – నాట్యముతోను
తంతి వాద్యములతో – ఆ ఆ ॥దే॥

7. పిల్లన గ్రోవులు –చల్లగనూది
ఎల్లప్రజలు జేరి – ఆ ఆ ॥దే॥

8. మ్రోగు తాళములతో – ఆయనను స్తుతించుడి
గంభీర తాళముతో – ఆ ఆ ॥దే॥

9. సకల ప్రాణులు – యెహోవాను స్తుతించుడి
హల్లెలూయా ఆమెన్ – ఆ ఆ
హల్లెలూయా ఆమేన్ – ఎల్లప్పుడు ॥దే॥

**159**

పు: దేవునికి స్తోత్రము గానము – చేయుటయే మంచిది
మన మందరము స్తుతిగానము చేయుటయే మంచిది

1. యెరుషలేము యెహోవాయో కట్టుచున్నవాడని (2 సార్లు)

ఇశ్రాయేలీయులను – పోగుచేయువాని ॥దేవుని॥

2. గుండెచెదిరిన వారిని – బాగుచేయువాడని
వారిగాయములన్నియు – కట్టుచున్నవాడని ॥దేవుని॥

3. నక్షత్రముల సంఖ్యను – ఆయనే నియమించెను
వాటికన్నియు పేరులు – పెట్టుచున్నవాడని ॥దేవుని॥

4. ప్రభువు గొప్పవాడును – అధిక శక్తిసంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే – మితియులేనివాడని ॥దేవుని॥

5. దీనులకు అండాయనే – భక్తిహీనుల కూల్చున
సితారాతో దేవుని – స్తుతులతో కీర్తించుడి ॥దేవుని॥

6. ఆయన ఆకాశమున్ – మేఘములతో కప్పును
భూమికొరకు వర్షము – సిద్ధపర్చువాడని ॥దేవుని॥

7. పర్వతములలో గడ్డిని – పశువులకు మొలిపించెను
అరచు పిల్లకాకులకును – ఆహారము తానీయును ॥దేవుని॥

8. గుర్రముల నురులందలి – బలము నానందించడు
కృపకు వేడు వారిలో – సంతసించువాడని ॥దేవుని॥

9. యెరుషలేమూ యెహోవాను – సీయోనూ నీదేవుని
కీర్తించుము కొనియాడుము – ఆనందించువాడని ॥దేవుని॥

10. పిల్లల నాశీర్వదించియు – బలపరిచే నీగుమ్మముల్
మంచి గోధుమపంటతో – నిన్ను తృప్తిగనుంచును ॥దేవుని॥

11. భూమికి తనయాజ్ఞను – ఇచ్చువాడు ఆయనే
వేగముగను దేవుని వాక్యము పరుగెత్తును ॥దేవుని॥

12. వాక్యమును యాకోబుకు – తెలియజేసినవాడని
ఏజనము కీలాగున – చేసియుండలేదని ॥దేవుని॥

**160**

ప॥: దేవుని స్వరూపము కలిగినవాడా
మనుష్యుని పోలికగా పుట్టినావు

దాసుని స్వరూపము ధరియించుకున్నావు
నిన్ను నీవే రిక్తునిగా చేసుకున్నావూ...

1. ఆదియందు నీవు వాక్కైయున్నావు
ఆ వాక్యముచే శరీరము దాల్చావు
కృపా సత్య సంపూర్ణుడిగా మా మధ్యనున్నావు
మాలో జీవించు దేవా.. ॥దేవుని॥

2. ధనవంతుడవై యుండియు మా కొరకు
దరిద్రునిగా మారినావు
నను ధనవంతునిగా చేసినావు
దయామయా యేసురాజా ॥దేవుని॥

3. చీకటిలో నున్న మా బ్రతుకులను
వెలుగుతో నింపిన దేవా
నిజమైన వెలుగువ నీవేదేవా
ప్రతి మనుష్యుని వెలిగించుమయా ॥దేవుని॥

4. మొదటి వాడవు కడపటి వాడవు
మృత్యుంజయుడవు నీవే
నీ రాకడకై ఆశతో నేను వేచియుంటని దేవా ॥దేవుని॥

**161**

ప॥: దేవుడే యేసు దేవుడే – నజరేయుడైన యేసు నా దేవుడే ॥2॥
దేవుడే నాకు ఆనందం నే వెదికే సంతోషం
నా కాళ్ళు లేడి కాళ్ళై గంతులేసి పాడెదను ॥2॥ ॥దేవుడే॥

1. ద్రాక్షచెట్టు ఫలించకున్న – అంజూరము పూయకున్న
ఓలివకాపు కాయకున్న – పైరు పంటకు రాకున్న
గొఱ్ఱెలు దొడ్డిలో లేకున్నా – శాలలో పశువులు లేకున్నా
ప్రియుడే నాకు ఆనందం – నే వెదికే సంతోషం ॥2॥ ॥దేవుడే॥
నా ప్రియుడే యేసు నా ప్రియుడే–నజరేయుడైనయేసు నా ప్రియుడే

ప్రియుడే నాకు ఆనందం – నే వెదికే సంతోషం
నా కాళ్ళు లేడి కాళ్ళై గంతులేసి పాడెదను ॥2॥ ॥దేవుడే॥

2. సంపదలేన్ని పెరిగినా – సంతానం వృద్ధియైనా
సామ్రాజ్యాలే పొందినా – సమృద్ధి విస్తరించిన
రథములు రవుతులు నాకున్నా – విస్తార సేవకులున్నా
ప్రియుడే నాకు ఆనందం – నే వెదికే సంతోషం ॥2॥
నాప్రియుడే యేసు నాప్రియుడే–నజరేయుడైనయేసు నా ప్రియుడే
ప్రియుడే నాకు ఆనందం – నే వెదికే సంతోషం
నా కాళ్ళు లేడి కాళ్ళై గంతులేసి పాడెదరు ॥2॥ ॥దేవుడే॥

## 162

ప॥: దేవుడు మంచి చెడ్డలను – నీ ముందు ఉంచాడు సోదరా
దేవుడు మంచి చెడ్డలను – నీ ముందు ఉంచాడు సోదరీ ॥2॥
కోరుకో ఏది కావాలో – ఎంచుకో ఏది కావాలో ॥2॥ ॥దేవుడు॥

1. జీవమును మరణమును – నీ ముందు ఉంచాడు సోదరా
జీవమును మరణమును – నీ ముందు ఉంచాడు సోదరీ ॥కోరుకో॥

2. ఆశీర్వాదము శాపమును – నీ ముందు ఉంచాడు సోదరా
ఆశీర్వాదము శాపమును – నీ ముందు ఉంచాడు సోదరీ ॥కోరుకో॥

3. పరలోకము పాతాళము – నీ ముందు ఉంచాడు సోదరా
పరలోకము పాతాళము – నీ ముందు ఉంచాడు సోదరీ ॥కోరుకో॥

## 163

ప॥: దేవుడు దేనికి శిల్పియును నిర్మాణకుడై యున్నాడో
ఆపట్టణమే నాగురి – నాజీవితకాలమంతా ॥2॥
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ॥2॥
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ॥2॥

1. నాప్రభు నన్ను ప్రేమించెన్ – నాకై సిలువలో మరణించెన్
తన రక్తములో నన్ను కడిగెన్ – నాపాపమును తొలగించెన్

॥హల్లెలూయా॥

2. ప్రతిక్షణము ప్రభుకృపనిచ్చున్ – ప్రతిదినము ప్రభునడిపించున్
ప్రతివరము ప్రభు మనకిచ్చున్ – అతిఫలముప్రభుదయచేయున్
॥2॥హల్లెలూయా॥

3. జలము లు నాపై లేచినను–జలము లపై నే వెళ్ళెదను
జనములు నన్నెదిరించినను – జయించి ప్రభుజయమిచ్చున్
॥2॥హల్లెలూయా॥

4. ప్రభు నాకిచ్చిన కార్యమును – ప్రభు శక్తితో నేజేసెదను
ప్రభు నాకిచ్చిన కాలమును – ప్రభు కొరకై నేగడిపెదను
॥2॥ హల్లెలూయా॥

5. నిశ్చలమైనది పట్టణము – నీతితో నిండిన పట్టణము
నిత్యము జీవించెదనచట – నిత్యుండగు ప్రభు సన్నిదిలో
॥2॥హల్లెలూయ॥

**164**

ప॥: దైవ జనమా – ధ్యానము చేయుమా
దేవుని దివ్య వాక్యమును
దివారాత్రులు – ధ్యానించినచో
ఆ... ఆ... ఆ... ధన్యమవును – నీ జీవితం

1. వెండికంటె – బంగారమూ కంటె – కోరతగినది దేవుని వాక్యము
జుంటి తేనె ధారలకంటే ఆ... ఆ... ఆ
మధురమైనది – ఆ వాక్యము ॥దైవ॥

2. బాధలలో బహునెమ్మది నిచ్చును
శ్రమలలో ఓదార్చునూ వాక్యము
నీ పాదములకు – దీపమై ఆ... ఆ... ఆ...
నీ త్రోవను అది వెలిగించును ॥దైవ॥

3. దొరికిన వారికి జీవము నిచ్చును

సర్వశరీరముకు ఆరోగ్యమునూ
దయచేయునది - దేవుని వాక్యము ఆ... ఆ... ఆ...
మరువక మదిలో ధ్యానము చేయుమా ॥దైవ॥

**165**

పః: దైవ జనులు కావాలి - దైవ జనులు లేవాలి
ప్రభు సేవకు పరుగులెత్తువారు - ప్రభు కోసం ప్రాణమిచ్చెవారు

1. నశియించు పోవు లోకము కొరకు - కన్నీరు కార్చెడి వారు - 2
పడిపోయిన ప్రాకారము కట్టగోరు నెహెమ్యాలు
తన ప్రజల పాపాలకై విలపించు సమూయేలు - 2 ॥దైవ॥

2. విశ్వాసుల సంపూర్ణతకై ప్రార్థనలో పోరాడె వారు
ఎఫఫ్రా వంటి యోధులు కావాలి లేవాలి
ఆత్మల భారం కలవారు కావాలి లేవాలి - 2 ॥దైవ॥

3. కోతెంతో విస్తారము కోసెడి పనివారు కొదువుగా
పొలములో పనిచేయుటకు వస్తావా నీవు వస్తావా
నీ పనికి జీతమున్నది బహుమాన మున్నది - కిరీటమున్నది ॥దైవ॥

4. ప్రభు పిలుపును వినిన వెంటనే - వలలు విడిచి వెంబడించిన - 2
పేతురు వంటి శిష్యులు కావాలి లేవాలి
ఎలీషా వంటి వారు కావాలి లేవాలి - 2 ॥దైవ॥

**166**

పః: ధన్యము ఎంతో ధన్యము - యేసయ్యను కలిగిన జీవితము
ఇహమందున పరమందున నూరురెట్లు ఫలముండును
వారె ధన్యులు - వారెంతో ధన్యులు

1. ఎవరి అతిక్రమములు - పరిహరింపబడెనో
ఎవరి పాపములు –మన్నించబడెనో ॥వారె॥

2. క్రీస్తు యేసుకు సమర్పించు - కరములె కరములు
క్రీస్తు యేసు స్వరము విను వీనులే వీనులు ॥వారె॥

3. ప్రభుయేసుని సేవ చేయు – పాదములె సుందరములు

ప్రభుని గూర్చి పాట పాడు – పెదవులే పెదవులు ॥వారె॥

4. ఆత్మలో నిత్యము – ఎదుగుచున్న వారును

అపవాది తంత్రములు – గుర్తించువారును ॥వారె॥

5. శ్రమలయందు నిలచి – సాగుచున్న వారును

శత్రు బాణములెల్ల – చెదరగొట్టు వారును ॥వారె॥

**167**

పః: నజరేయుడా నా యేసయ్యా – ఎన్ని యుగాలకైనా

ఆరాధ్య దైవము నీవేనని – గళమెత్తి నీ కీర్తినే చాటెద

1. ఆకాశ గగనాలను నీ జేనతో – కొలచితివి

శూన్యములో ఈ భూమిని – వ్రేలాడ దీసిన నా యేసయ్యా

నీకే వందనం... నీకే వందనం... ॥నజ॥

2. అగాధసముద్రాలకు – నీవే ఎల్లలు వేసితివి

జలములలోబడి నే వెళ్ళినా – నన్నేమి చేయవు నా యేసయ్య

నీకే వందనం... నీకే వందనం... ॥నజ॥

3. సీయోను శిఖరాగ్రము – నీ సింహాసనమాయెనా

సీయోనులో నిన్ను చూడాలని ఆశతో ఉన్నాను నా యేసయ్య ॥నజ॥

**168**

పః: నడిపించు నా నావ – నడిసంద్రమున దేవా

నవజీవన మార్గమున – నా జన్మ తరియింప

1. నా జీవిత తీరమున – నా అపజయ భారమున

నలిగిన నా హృదయమును – నడిపించుము లోతునకు

నా ఆత్మ విరబూయ – నా దీక్ష ఫలియింప

నా నావలో కాలిడుము – నా సేవ జేకొనుము ॥నడిపి॥

2. రాత్రంతయు శ్రమపడినా – రాలేదు ప్రభూ జయము

రహదారులు వెదకినమా – రాదాయెను ప్రతిఫలము

రక్షించు నీ సిలువ – రమణీయ లోతులలో
రతనాలను వెదకుటలో – రాజిల్లు నా పడవ ॥నడిపి॥

3. ఆత్మార్పణ చేయకయే – ఆశించితి నీ చెలిమి
అహమును ప్రేమించుచునే – అరసితి ప్రభు నీ కలిమి
ఆశా నిరాశాయే – ఆవేదనెదురాయే
ఆధ్యాత్మిక లేమిగని – అల్లాడె నా వలలు ॥నడిపి॥

4. ప్రభు మార్గము విడచితిని – ప్రార్థించుట మానితిని
ప్రభు వాక్యము వదలితిని – పరమార్థము మరచితిని
ప్రపంచ నటనలలో – ప్రావీణ్యమును బొంది
ఫలహీనుడనై ఇపుడు – పాటింతు నీ మాట ॥నడిపి॥

5. లోతైన జలములలో – లోతున వినబడు స్వరమా
లోబడులను నేర్పించి – లోపంబులు సవరించి
లోన్ను ఈవులతో – లోటైన నా బ్రతుకున్
లోపించని యర్పణగా – లోకేశ చేయుమయా ॥నడిపి॥

## 169

ప॥: నన్ను దాటిపోకయ్యా దావీదుకుమారా–బర్తిమయి నేనేసయ్యా
యేసయ్యా బర్తిమయి నేనేసయ్యా ॥2॥

అ.ప. నా వారే నన్ను మరచిరి నను మరచిపోకయ్యా
కన్నవారే నన్ను వదలిరి నన్ను విడచిపోకయ్యా ॥2॥ ॥నన్ను॥

1. నా తల్లి గర్భమందు నా జన్మే పాపమాయే
నా కులము వెలివేసిరి – నా మతమే త్రోసివేసి ॥2॥
ఆదరించు వారే లేరాయే.. నన్ను దాటిపోబోకయ్యా యేసయ్యా
నన్ను దాటి పోబోకయ్యా ॥నా వారే॥

2. దినముల తరబడి నీ కోరకే ఎదురు చూచితిని
కేకలేసి కేకలేసి అలసి అలసి పోతిని
అడ్డుకొనే వారే ఉన్నారే... నన్ను దాటిపోబోకయ్యా యేసయ్యా

నన్ను దాటి పోబోకయ్యా ॥నా వారే॥

3. ఎవరో వస్తారని నాకు మేలు చేస్తారని

మేలు చేసేవారే నాకు కీడు చేయ చూచితిరి ॥2॥

నాకు దిక్కు నీవే యేసయ్యా... నన్ను దాటిపోబోకయ్యా యేసయ్యా

నన్ను దాటి పోబోకయ్యా ॥నా వారే॥ ॥నన్ను॥

**170**

ప॥: నన్నెంతగానో – ప్రేమించెనూ

నన్నెంతగానో – కరుణించెనూ

నా ఏసుడూ నా పాపము నా శాపమూ తొలగించెనూ

నన్ను కరుణించెనూ ॥నన్నెంత॥

1. సాతాను బంధాలలో – జీవపుండభాలలో

పడనీయక – దరిచేరనీయక

తన కృపలో – నిరతంబునను నిల్పెనూ ॥నన్నెంత॥

2. సత్యంబు – జీవంబునూ

ఈ బ్రతుకు – సాఫల్యమూ

నేర్పించెనూ – నాకు చూపించెనూ

వర్ణింపగలేనూ – ఆ ప్రభువునూ ॥నన్నెంత॥

3. కల్వరిగిరి పైననూ – ఆసిల్వ మరణంబునూ

నా కోసమే – శ్రమ నొందెనూ

నాపాప మంతటిని – క్షమించెను ॥నన్నెంత॥

4. ఘనమైన – ఆ ప్రేమకు

వెలలేని – త్యాగంబుకు

ఏమిత్తునూ – నేనేమిత్తునూ

నను నేను ఆ ప్రభుకు – సమర్పింతును ॥నన్నెంత॥

**171**

పు: నమ్మదగిన వాడవు సహాయుడవు యేసయ్యా
ఆపత్కాలములో ఆశ్రయమైనది నీవేనయ్యా
చెరనుండి విడిపించి చెలిమితో బంధించీ
నడిపించినావే మందవలె నీ స్వాస్థ్యమును

1. నీ జనులకు నీవు న్యాయాధిపతివైతివే
శత్రువుల కోటలన్ని కూలిపోయెను
సంకెళ్ళ సంబరాలు మూగబోయెను
నిరీక్షణ కర్తవైన నిన్నే నమ్మిన ప్రజలు
నిత్యానందభరితులై సీయోనుకు తిరిగివచ్చెను ॥నమ్మ॥

2. నీ ప్రియులను నీవు కాపాడే మంచి కాపరి
జఠిలమైన త్రోవలన్ని దాటించితివి
సమృద్ధి జీవముతో పోషించితివి
ఆలోచన కర్తవైన నీ స్వరమే వినగా
నిత్యాఆదరణను పొంది నీ క్రియలను వివరించెను ॥నమ్మ॥

**172**

పు: నమ్మి నమ్మి – మనుష్యులను నీవు నమ్మి నమ్మి
పలుమార్లు మోసపోయావు
ఇలా ఎంతకాలము – నీవు – సాగిపోదువు

1. రాజులను నమ్మి – బహుమతిని ప్రేమించిన
బిలాము ఏమాయెను? – దైవదర్శనం కోల్పోయెను
నా యేసయ్యను నమ్మిన యెడల
ఉన్నత బహుమానము నీకు నిశ్చయమే ॥నమ్మి॥

2. ఐశ్వర్యము నమ్మి – వెండి బంగారము ఆశించిన
ఆకాను ఏమాయెను? – అగ్నికి ఆహుతి ఆయెను
నా యేసయ్యను నమ్మిన యెడల

మహిమైశ్వర్యము నీకు నిశ్చయమే ||నమ్మి||

3. సుఖ భోగము నమ్మి – ధనాపేక్షతో పరుగెత్తిన
గెహజీ ఏమాయెను? – రోగమును సంపాదించెను
నా యేసయ్యను – నమ్మినయెడల
శాశ్వతమైన ఘనత నీకు నిశ్చయమే ||నమ్మి||

**నమ్ముట నీ వలన అయితే**

**నా యేసయ్య మహిమను నీవు చూచెదవు**

## 173

పః: నమ్ముమురా – దేవుని బలమున్
నమ్మకురా – నీ ధనబలమున్
దేవుడులేనీ – జ్ఞానము వ్యర్థము
దైవము లేనీ – ఈవియు వ్యర్థము
నమ్ముమురా – నమ్ముమురా నమ్ముమురా

1. వ్రేలితో జేసెను – ఈజగతినిరా – తన
చేతితో నొసగెను – రక్షణరా
చేయలేదురా మానవ జ్ఞానము
లేని దాని సృజయింపలేదురా ||నమ్ము||

2. సంద్రము చీలెరా చరితములో
కోటలు కూలెరా ఈ ధరలో
పాతాళము సహితము – భయపడేరా
పరముకు మార్గము ఏర్పడెరా ||నమ్ము||

3. వ్యాధులు తొలగుట – అల్పమురా
బాధలు తీరుట – క్షణీకమురా
నిత్యమైనది – ఆత్మరక్షణరా
శాశ్వతమైనది – వెదకుమురా ||నమ్ము||

4. నమ్మిన రక్షణ – నొసగునురా

నమ్మనిచో నరకము నీదగురా
పాపము లేనిది – ఏసు రక్తమురా
దోషము కడుగగ – శక్తిగలదిరా ॥నమ్మ॥

**174**

ప॥: నా అర్పణలు నీవు పరిశుద్ధపరచుచున్నావని
యేసయ్యా నీ పాదాల చెంత నా శిరము వంచెద
నీవే నాకని – నేనే నీకని – నాకై విజ్ఞాపన చేయుచున్నావని

1. ఆదరణలేని ఈ లోకములో
అనుకొంటినే యెదుటే నిలిచే నీపైనే
అనురాగసీమలో అనుబంధము పెంచిన నీతో
అరణ్యవాసమే నాకు మేలాయెను ॥నా॥

2. గమ్యమెరుగని వ్యామోహాలలో
గురి నిలిపితినే మార్గము చూపిన నీపైనే
గాలిని గద్దించి గాలిమేడలు కూల్చిన నీతో
షాలేము నీడయే నాకు మేలాయెను ॥నా॥

3. మందకాపరుల గుడారాలలో
మైమరిచితినే మమతను చూపిన నీపైనే
మహిమాన్వితమైన నీ మందలో నను దాచిన నీతో
సీయోనుధ్యానమే నాకు మేలాయెను ॥నా॥

**175**

ప॥: నా కన్నుల కన్నీరు తుడచిన యేసయ్యకే
యేసయ్యకే.. ఆరాధనా ఆరాధనా ॥2॥
ఆరాధనా ఆరాధనా ॥2॥

1) నా హృదయపు వాకిట నిలిచిన యేసయ్యకే
యేసయ్యకే... ఆరాధనా ఆరాధనా ॥2॥
ఆరాధనా ఆ.. ఆరాధనా ఆ.. ॥2॥

2) తన రక్తముతో నన్ను కడిగిన యేసయ్యకే యేసయ్యకే
ఆరాధన ఆరాధనా ఆరాధనా ఆరాధనా ॥2॥

3) తన వాక్యముతో నన్ను కాచిన యేసయ్యకే
యేసయ్యకే ఆరాధనా ఆరాధనా ఆరాధనా ఆరాధనా ॥2॥

4) తన ఆత్మతో నన్ను నింపిన యేసయ్యకే యేసయ్యకే
ఆరాధనా ఆరాధనా ఆరాధనా ఆరాధనా ॥2॥

5) తన మరణముతో నను లేపిన యేసయ్యకే
యేసయ్యకే ఆరాధనా ఆరాధనా ఆరాధనా ఆరాధనా ॥2॥

**176**

ప॥: నా కొండకోట నీవే నా దాగు చోటు నీవే
నా ఉన్నత దుర్గము నీవే యేసయ్యా
నా తోడు నీడా నీవే - నా రక్షణ శృంగము నీవే
నా ఆశ్రయదుర్గము నీవే యేసయ్యా ॥2॥
యేసయ్యా - యేసయ్యా- యేసయ్యా- నా యేసయ్యా ॥2॥

1. తండ్రికుమార పరిశుద్ధాత్మ దేవుడవు నీవే
అబ్రహాము ఇస్సాకు యాకోబుల దేవుడవు నీవే ॥2॥

2. ఆపత్కాలమందు నా దేవుడవు నీవే
నా కష్టనష్టముల యందు నా దేవుడవు నీవే ॥2॥

3. నా సుఖ దు:ఖముల యందు నా దేవుడవు నీవే
నా వ్యాధి బాధలయందు నా దేవుడవు నీవే ॥2॥

4. సింహపు బోనులో దానియేలు దేవుడవు నీవే
సింహపు నోళ్ళను మూసిన దేవుడవు నీవే ॥2॥

5. నా శోధన కాలముయందు నా దేవుడవు నీవే
నే కృంగిన వేళలయందు నా దేవుడవు నీవే ॥2॥

6. నా బలహీనతలయందు నా దేవుడవు నీవే
నే భయపడిన వేళలయందు నా దేవుడవు నీవే ॥2॥

**177**

ప॥: నాకు ఆశ్రయపురమైన యేసురాజా నిన్నే సన్నుతించెదను
నాకు రక్షణ శృంగమైన యేసు రాజా నిన్నే శ్రయించెదను
ప్రభు నీవే నా బలము అయ్యా నీవే నా శైలము
ఆ... ఆ... హల్లెలుయా... ఆ.. ఆ... హల్లెలుయా

1. నలుదిశల శత్రువులు నా పైకి వచ్చినను
నీ ఉన్నత శిఖరముపై – పదిలముగా నిలిపెదవే
నీ పర్ణశాలలో నన్ను దాచి నెమ్మది నిచ్చావే
నీకే వందనము నీకే స్తోత్రము

2. అపవాది బాణములు నాపై ఎన్ని విసరినను
విశ్వాసముతో నేను ఎదిరించి నిలిచెదను
సర్వాంగకవచమా నాకున్న బలమా దాగుచోటు నీవే
నీకే వందనము నీకే స్తోత్రము

3. నా ఆపత్కాలములో నీ గుడారములోనికి
నీ ప్రేమా ధ్వజములెత్తి నన్ను తోడుకొని వచ్చినావే
నీ మంచితనము నన్నింత వరకు కాచికాపాడెనే
నీకే వందనము నీకే స్తోత్రము

4. ఎర్ర సముద్రము చీల్చెదను యెరికో గోడలు కూల్చెదను
యోర్దానును మల్లించి – సహనముతో సాగెదను
సీయోను పురమే నా గమ్యస్థానము అందులో ప్రవేశించెద
నీకే వందనము నీకే స్తోత్రము

**178**

ప॥: నాకెన్నో మేలులు చేసితివే – నీకేమి అర్పింతును
దేవా నీకేమి చెల్లింతును

అ.ప: హల్లెలూయా యేసునాధా
కృతజ్ఞతా – స్తుతినీకే

1. కృపచేతనను రక్షించినావే
కృప వెంబడి కృపతో – నను బలపరచితివి.
నన్నెంతగానో ప్రేమించినావే
నా పాపములు కడిగి పరిశుద్ధ పరచితివే ॥నాకెన్నో॥

2. నాకిక ఆశలు లేవనుకొనగా
నా ఆశ నీవైతివే – ఆశలు తీర్చితివే
నలుదిశల నన్ను భయమావరింప
నా పక్షమందుంటివి – నాకభయమిచ్చితివే ॥నాకెన్నో॥

3. నీకాడి మోసి – నాతోడు నీవే
నీ చేతి నీడలో నను దాచియున్నావే
ఏ కీడు రాకుండా చేసి
నీ జాడలో నన్ను – నడిపించుచున్నావే ॥నాకెన్నో॥

4. నీ రాజ్యమందు నను చేర్చుకున్నావు
రానున్న రారాజువు – నా రాజువు నీవే
నీ వధువు సంఘమున – నన్ను చేర్చుకున్నావు
నన్ను కొన్నవాడవు – నా వరుడవు నీవు ॥నాకెన్నో॥

## 179

ప॥: నాతో..నీవు.. మాట్లాడినచో నే బ్రతికెదను ప్రభో... నా
ప్రియుడా... నా హితుడా.. నా ప్రాణనాధుడా.. నా రక్షకా ॥నాతో॥

1. తప్పిపోయినాను – తరలి తిరిగినానూ
దొడ్డి నుండి వేరై – హద్దు మీరినానూ
లేదు నీదు స్వరమూ – నిన్ను అనుకరింపన్
ఎరుగనైతి మార్గం – లేదు నాకు గమ్యం
ఒక్క మాట చాలు – ఒక్క మాట చాలు...
ఒక్క మాట చాలు ప్రభో ॥నాతో॥

2. చచ్చియుంటి నేనూ – చుట్టబడితినేనూ

ప్రేత వస్త్రములతో – బండరాతి మాటున్
కానలేను నిన్నూ – కానరాదు గమ్యం
లేదు నీదు పలుకూ – నాకు బ్రతుకు నీయన్
ఒక్క మాట చాలు ॥3 సార్లు॥ ॥నాతో॥

3. యుద్ధమందు నేనూ – మిద్దె మీద నుంటే
చూడరాని దృశ్యం – కనుల గాంచినానూ
బుద్ధి వీడినానూ – హద్దు మీరినానూ
లేదు నాలో జీవం – ఎరుగనైతి మార్గం
ఒక్క మాట చాలు ॥3 సార్లు॥ ॥నాతో॥

4. కట్టబడితి నేనూ – గట్టి త్రాళ్ళతోనూ
వీడె నీదు ఆత్మ – వీడె నీదు వ్రతము
గ్రుడ్డివాడనైతీ – గాను గీడ్చుచుంటీ
దిక్కు లేకనే నీ దయను కోరుచుంటి
ఒక్క మాట చాలు ॥3 సార్లు॥ ॥నాతో॥

**180**

ప॥: నా తోడుగా – వున్న వాడవే
నా చెయ్యి పట్టి – నడుపువాడవే
నా పక్షమున నిలుచువాడవే – నా ధైర్యము నీవే యేసయ్య
యేసయ్యా... యేసయ్యా... కృతజ్ఞతస్తుతులు

1. నా అనువారు – నాకు దూరమైన
నా తల్లిదండ్రులే – నా చెయ్యి విడిచిన
ఏ క్షణమైన నన్ను – మరువకుండా
నీ ప్రేమతో నన్ను – హత్తుకొంటివే

2. నా పాదములు – జారినవేళ – నీ కృపతో నన్ను – ఆదుకొంటివే
నీ యెడమ చెయ్యి – నా తల క్రింద వుంచి
నీ కుడి చేతిలో – నన్ను హత్తుకొంటివే

4. హృదయము పగిలే – వేదనలోన –కన్నీరు పొంగే – పరిస్థితులలో
ఒడిలో చేర్చి–ఓదార్చువాడా–నా కన్నీరు తుడిచిన – కన్న తండ్రివే

**181**

ప॥: నాతో మాట్లాడు ప్రభువా –
నీవేమాట్లాడు మయ్యా ॥2॥
నీవు పలికితే నాకు చాలయ్యా
నీదర్శనమే నాకు చాలయ్యా ॥నాతో॥

1. నీ వాక్యమేనన్ను బ్రతికించేది
నాబాధలలో నెమ్మది నిచ్చేది ॥2॥ ॥నీవు॥

2. నీ వాక్యమేస్వస్థత కలిగించేది
నా వేదనలో ఆదరణ యిచ్చేది ॥2॥ ॥నీవు॥

3. నీ వాక్యమే నన్ను నడిపించేది
నా మార్గములో వెలుతురు నిచ్చేది ॥2॥ ॥నీవు॥

4. నీ వాక్యమే నన్ను రక్షించేది
నా పాపము నుండి విడిపించేది ॥2॥ ॥నీవు॥

**182**

ప॥: నా దీపము – యేసయ్యా నీవు వెలిగించినావు
సుడిగాలిలోనైనా జడివానలోనైనా
ఆరిపోదులే నీవు వెలిగించిన దీపము
నీవు వెలిగించిన దీపము – నీవు వెలిగించిన దీపము

1. ఆరని దీపమై దేదీప్యమానమై
నా హృదయ కోవెలపై దీపాల తోరణమై
చేశావు పండుగ – వెలిగావు నిండుగా ॥నా దీపము॥

2. మారని నీ కృపా నను వీడనన్నది
మర్మాల బడిలోనా సేద దీర్చుచున్నది
మ్రోగించుచున్నది – ప్రతిచోట సాక్షిగా ॥నా దీపము॥

3. ఆగని హోరులో ఆరిన నేలపై
నా ముందు వెలసితివే సైన్యములకధిపతివై
పరాక్రమశాలివై – నడిచావు కాపరిగా ॥నా దీపము॥

**183**

పః: నా దేశమును నా భారత దేశమును
రక్షింపవా నా యేసయ్యా

1. విగ్రహారాధనతో నిండియున్నది
పాపపు వ్యభిచారముతో మునిగియున్నది
తాగుడు జూదాలతో తహ తహ మంటున్నది
ఎక్కడ చూచిన గాని మోసమే వున్నది

2. మనిషిని మనిషి కాల్చి చంపుతున్నారు ॥నా॥
మానవత్వమునే మంట కలుపుచున్నారు
మరణాయుధాలతో మరణించుచున్నారు
మరణాంధకారములో పడిపోవుచున్నారు ॥నా॥

3. రాజకీయాలని రంకె వేయుచున్నారు
రంగులు పూసుకుని రాజ్యమేలుతున్నారు
బీద ప్రజల గుండెల్లో మంట రేపుచున్నారు
నా ప్రజల నోళ్లల్లో మట్టికొట్టుచున్నారు ॥నా॥

4. దైవ జనులలోన ఐక్యత లేక
సంఘములలో సమాధానము లేక
విభేదాలతో విడిపోవుచున్నారు
సాతాను వలలో పడిపోవుచున్నారు ॥నా॥

**184**

పః: నా ప్రాణ ప్రియుడా – యేసురాజా
అర్పింతును నా – హృదయార్పణ
విరిగి నలిగిన – ఆత్మతోను

హృదయపూర్వక – ఆరాధనతో – సత్యముగా

1. అద్భుత కరుడా – ఆలోచన
ఆశ్చర్య సమాధాన ప్రభువా
బలవంతుడా – బహు ప్రియుడా
మనోహరుడా – మహిమ రాజా – స్తుతించెదన్ ॥నా ప్రాణ॥

2. విమోచన – గానములతో
సౌందర్య ప్రేమ – స్తుతులతో
నమస్కరించి – ఆరాధింతున్
హర్షింతును – నే పాడెదను – నా ప్రభువా ॥నా ప్రాణ॥

3. గర్భమున – పుట్టిన బిడ్డను
కరుణింపక తల్లి – మరచునా
మరచినగాని – నీ వెన్నడు
మరువవు విడువవు – యెడబాయవు కరుణరాజా ॥నా ప్రాణ॥

4. రక్షణాలంకా – రములను
అక్షయమగు – నీయాహారమున్
రక్షకుడా నా – కొసగితివి
దీక్షతో నిన్ను – వీక్షించుచు స్తుతింతును ॥నా ప్రాణ॥

**185**

ప॥: నా ప్రాణమా – నా అంతరంగమా
నాలో ఉన్న – నా సమస్తమా
యెహోవా చేసిన ఉపకారములలో
దేనిని మరువక కొనియాడుమా ॥నా ప్రాణమా॥

1. సమాధిలో నుండి నా ప్రాణమును
విమోచించుచున్నాడు శ్రీ యేసుడు
కరుణా కటాక్షములను నీకు కిరీటముగా
ధరియింప జేయును ఆ యేసుడే ॥నా ప్రాణమా॥

2. మేలులతో నా హృదయం తృప్తిపరచినావు
కృపలతో నన్నూ దీవించినావు
మనసారా నిన్నే స్తుతియింతును
బ్రతుకంత నీ సేవ నే చేతునే ॥నా ప్రాణమా॥

**186**

పః: నా ప్రాణమా – నా జీవమా నా సమస్తమా – నా ఆధారమా
నా అభిషేకమా నన్నుమరువకుమా దేవా నన్ను విడువకుమా
ప్రభువా... దేవా...

1. రక్షింపుము నే రక్షణ పొందెదను స్వస్థపరచుము
నే స్వస్థత నొందెదను అధైర్యములో నా ధైర్యము
నీవే ఆపదలో నా ఆశ్రయం నీవే పడనీయక
సిగ్గు పడనీయక బలపరచి నడిపించుము
నన్ను స్థిరపరచి నడిపించుమూ ప్రభువా... దేవా... ॥నా ప్రాణమా॥

2. ఉత్సాహ ధ్వనితో నీ నామము పాడెదను
జీవితమంతా నీ వార్తను చాటెదను నీ రెక్కల నీడలో
దాగెదను నీ అడుగుల జాడలో సాగెదను పడనీయక
సిగ్గు పడనీయక బలపరచి నడిపించుమూనను
స్థిరపరచి – నడిపించుమూ ప్రభువా... దేవా.. ॥నా ప్రాణమా॥

**187**

పః: నా ప్రియుడా – యేసయ్యా
నీ కృపలేనిదే నే బ్రతుకలేను
క్షణమైనా – నే బ్రతుకలేను ॥నా ప్రియుడా॥

1. నీ చేతితోనే నను లేపినావు
నీ చేతిలోనే నను చెక్కుకొంటివి
నీ చేతి నీడలో నను దాచుకొంటివి ॥నా ప్రియుడా॥

2. నీ వాక్కులన్ని – వాగ్దానములై

నీ వాక్కు పంపి స్వస్థత నిచ్చితివి
నీ వాగ్దానములు – మార్పులేనివి ||నా ప్రియుడా||

3. ముందెన్నడూ – నేను వెళ్లనీ
నూతనమైన మార్గములన్నిటిలో
నా తోడు నీవై – నన్ను నడిపినావు ||నా ప్రియుడా||

4. సర్వోన్నతుడా – సర్వకృపానిధి
సర్వసంపదలు – నీలోనే యున్నవి
నీవు నా పక్షమై – నిలిచి యున్నావు ||నా ప్రియుడా||

**188**

ప||: నా ప్రియుడా నా ప్రియ యేసు
నా వరుడా పెండ్లి కుమారుడా ||2||
ఎప్పుడయ్యా లోక కళ్యాణము –
ఎక్కడయ్యా ఆ మహోత్సవం ||2||
మధ్య ఆకాశమా మహిమ లోకాననా ||2|| ||నా ప్రియుడా||

1. నరులలో నీవంటివాడు ఎక్కడయ్యా నాకు కానరారు ||2||
నీ ప్రేమ మధురం నీ ప్రేమ అమరం ||2||
పరలోక సౌందర్య తేజోమయుడా – పదివేలలో
అతిసుందరుడా ||2|| ||ఎప్పు|| ||నా ప్రియుడా||

2. సర్వాన్ని విడిచి నీకొరకు రాగా
నా ప్రాణప్రియుడా నాకు ఎదురొచ్చినావా ||2||
నే విడిపోక నిన్ను హత్తుకుంటా ||2||
పరలోక సౌందర్య తేజోమయుడా – పదివేలలో
అతిసుందరుడా ||2|| ||ఎప్పు|| ||నా ప్రియుడా||

**189**

ప||: నా ప్రియమైన యేసుప్రభు – వేలాది స్తోత్రములు
నీ విచ్చిన రక్షణకై దేవా – స్తోత్రము స్తోత్రములు ||నా||

1. ఆపద దినములలో - నా ప్రభుని తలచితిని
దేవా నీ దయతోడనే - నాథా - ఆశ్రయం పొందితిని ॥నా॥
2. ఒక క్షణ సమయములో - నశించు నా జీవితం
నా హృదయం మార్చితివి - దేవా - కృపతోనే జీవించుటకై ॥నా॥
3. లోకపు పాపములో - నే పాపిగా జీవించితిని
శుద్ధ హృదయ మిచ్చావు - దేవా - నిన్ననే దర్శించుటకై ॥నా॥
4. ఈ దినమునే పాడుట - నీ వలనే యేసుప్రభు
ఎల్లప్పుడు నే పాడెదన్ - దేవా - నాయందు వసియించుము ॥నా॥
5. మందిర సమృద్ధిని - నీ ప్రజల సహవాసమును
నీ సన్నిధి ఆనందమును - దేవా - కృపతోనే నొసగితివి ॥నా॥

**190**

ప॥: నా ప్రియ యేసురాజా - ఆదుకో నన్నెపుడూ
శోధనలో వేదనలో నిన్ను వీడిపోనియ్యకు
1. కలుషితమగు ఈ లోకం - కదిలెను నా కన్నులలో
మరణ శరీరపు మరులే - మెదిలెను నా హృదయంలో
కల్వరిలో ఆదరించూ - ఆదరించు ॥3॥ ॥నా ప్రియ॥
2. మరచితి నీ వాగ్దానం - సడలెను నా విశ్వాసం
శ్రమల ప్రవాహపు సుడులు - వడిగా నను పెనుగొనగా
కల్వరిలో ఆదరించూ - ఆదరించు - ఆదరించు ॥నా ప్రియ॥
3. నేరములెన్నో నాపై - మోపెను ఆ అపవాది
తీరని పోరాటముతో - దూరముగ పరుగిడితి
కల్వరిలో ఆదరించూ - ఆదరించు - ఆదరించు ॥నా ప్రియ॥
4. చాలని నిన్ను విడచి - కోరితి దీవెనలెన్నో
భావములెన్నో అరసి - వదలితి వాక్యాధారం
కల్వరిలో ఆదరించూ - ఆదరించు - ఆదరించు ॥నా ప్రియ॥

**191**

ప॥:	నా మార్గమునకు దీపమైన
నా యేసునితో సదా సాగెద

1.	గాఢాంధకారపు లోయలో – మరణ భయము
నన్ను క్రమ్మినను ఆత్మయందు నే కృంగిపోవక
అనుదినం ఆనందింపజేయునట్టి
ఆత్మనాధునితో సాగెదను	॥నా మార్గము॥

2.	నా యొక్క ప్రయత్నములన్నియును –నిష్ఫలముగ
అవి మారినను నా యొక్క ఆశలు అన్నియును
నిరాశలుగ మారిపోయినను
నిరీక్షణతో నే సాగెదను	॥నా మార్గము॥

3.	సమస్తమైన నా భారములు – సంపూర్ణముగా
ప్రభు తీర్చునుగా నా సన్నిధి నీకు తోడుగా
వచ్చునని సెలవిచ్చిన
నా దేవునితో సాగెదను	॥నా మార్గము॥

4.	ప్రతిఫలము నేను పొందుటకు – నిరీక్షణతో
నున్న ధైర్యమును పలుశ్రమలందును విడువకుండ
ప్రాణాత్మ దేహము సమర్పించి
ప్రియుని ముఖం చూచి సాగెదను.	॥నా మార్గము॥

**192**

ప॥:	నా మార్గము – నా గమ్యము
నా యేసుకే తెలిసియున్నది
శోధనలు వేదనలు వెన్నంటినా ఏమి చేయవు
ఓ యువతీ ఓ యువకా చాటుదాము శుభవార్తను

1.	శత్రువులే నన్ను చుట్టుముట్టినా
అంధకారమే ఆవరించినా

యేసురాజు చెంత నుండగా

భయము లేదు ఓ క్రైస్తవా మనకు తిరుగులేదు ఓ క్రైస్తవా ॥నా॥

2. అన్యులే నన్ను అడ్డగించిఆ

అలలన్నీ నా పైకి ఎగిసినా

యేసురాజు చెంతనుండగా ఎదురులేదు

ఓ క్రైస్తవా మనకు తిరుగు లేదు ఓ క్రైస్తవా ॥నా॥

## 193

ప॥: నాలోన నీవు – నీలోన నేను

కలిసిఉంటే – అంతే చాలయ్య

ఎవరేమి అనుకున్న – ఏమున్నా లేకున్నా

నీవుంటే అంతే చాలయా – నా బ్రతుకులో ఎంతో మేలయా

1. నే కోరలేదు ఈ లోక స్నేహము

ఆశించలేదు – ఏ ఘనతలైనా

నీవుంటే చాలని – నిన్ను చేరినానే

నా సర్వము నీవే యేసయ్యా – సమస్తము నీలో యేసయ్యా

2. అమ్మయైన నాన్నయైన – తోడైన నీడైన

నీవే అనుకున్న – నీ సన్నిధి చేరియున్న

ఈ లోకమందు – నా దిక్కు నీవే

నిన్ను చేరినాను యేసయ్యా – ఆశ్రయము నీవే యేసయ్యా

3. శ్రమలైన నిందలైన – శోధనలు వేదనలైన

అవమానములెన్నైనా – కృంగదీసినాగాని

సహనముతో నీ కొరకై – భరియించెద యేసయ్యా

నా బలము నీవే యేసయ్య – నా ధైర్యము నీవే యేసయ్యా

4. నన్ను కన్న వారు – నన్ను విడిచిన గాని

నమ్మిన వారు – నాకు దూరమైన

ఏనాడు విడువని – నా బంధము నీవే

నా తల్లివి నీవే యేసయ్య - నా తండ్రివి నీవే యేసయ్య

**194**

పః: నాలో యేసు ఉన్నాడు, నాకు భయమే లేదు
ఎప్పుడూ సంతోషమే ॥2॥

1. నింపబడితిని, నింపబడితిని
పరిశుద్ధ ఆత్మతో నింపబడితిని 2॥నాలో॥

2. శుద్ధీకరించున్, శుద్ధీకరించున్
యేసయ్య రక్తముతో శుద్ధీకరించున్ 2॥నాలో॥

3. స్వస్థపడితిని, స్వస్థపడితిని
యేసుని గాయంతో స్వస్థపడితిని 2॥నాలో॥

4. జయించితిని జయించితిని
శోధనలెన్నో జయించితిని 2॥నాలో॥

5. చేర్చుకున్నాడు చేర్చుకున్నాడు
తన బిడ్డగా నన్ను చేర్చుకున్నాడు 2॥నాలో॥

6. ఆనందించెదన్ ఆనందించెదన్
యేసయ్య సన్నిధిలో ఆనందిచెదన్ 2॥నాలో॥

**195**

పః: నా విమోచకుడా యేసయ్యా
నీ జీవన రాగాలలో - నీ నామమే ప్రతి ధ్వనించెనే

1. నీతిమంతునిగా నన్ను తీర్చి
నీదు ఆత్మతో నను నింపినందున
నీవు చూపిన నీ కృప నేమరువలేను ॥నా విమో॥

2. జీవ వాక్యము నాలోన నిలిపి,
జీవ మార్గములో నను నడిపించి నందున
జీవాధిపతి నిన్ను నే విడువలేను ॥నా విమో॥

3. మమత లూరించె వారెవరు లేరని

నిరాశల చెర నుండి విడిపించినందున

నిన్ను స్తుతియించకుండా నేనుండలేను ॥నా విమో॥

**196**

ప॥: నా స్తుతులపైన నివసించువాడా – నా అంతరంగికుడా యేసయ్యా

నీవు నా పక్షమై యున్నావు గనుకే – జయమే జయమే ఎల్లవేళల జయమే

1. నన్ను నిర్మించిన రీతి తలచగ ఎంతో ఆశ్చర్యమే

అవి నా ఊహకే వింతైనది

ఎరుపెక్కిన శత్రువుల చూపు నుండి తప్పించి ఎనలేని

ప్రేమను నాపై కురిపించావు ॥నా॥

2. ద్రాక్షవల్లి అయిన నీలోనే – బహుగా వేరుపారగా

నీతో మధురమైన ఫలములియ్యనా

ఉన్నతస్థలముపై నాకు స్థానమిచ్చితివి

విజయుడా నీ కృపచాలును నా జీవితాన ॥నా॥

3. నీతో యాత్రచేయు మార్గములు – ఎంతో రమ్యమైనవి

అవి నాకెంతో ప్రియమైనవి

నీ మహిమను కొనియాడు పరిశుద్ధులతో నిలిచి

పదితంతుల సితారతో నిన్నే కీర్తించెద ॥నా॥

**197**

ప॥: నా సంకటములన్నియు తీరిపోయె – సంహార దూత నన్ను దాటిపోయె

1. గొఱ్ఱెపిల్ల విలువైన రక్తములో – కడుగబడి నేను రక్షణ పొందితిన్ ॥నా॥

2. ఫరోకు నేనింక దాసుడన్ కాను–పరమ కానానునకు హక్కుదారుడన్ ॥నా॥

3. మారాను మధురముగా మార్చినాడు – బండను పగులగొట్టి దాహం తీర్చెను ॥నా॥

4. మనోహరముగా నున్న కానాన్ రాజ్యము – అదే నాకు స్థిరమైన యవకాశము ॥నా॥

5. ఆనందమే పరమానందమే – కానాన్ జీవితము నాకు ఆనందమే ॥నా॥

6. అరణ్య జీవితమున యేసునాధుడు - ప్రతిదినము నూతన మన్నా
నాకు యిచ్చును ॥నా॥
7. నా బలము - నా ఆశ్రయము - నా రక్షణ యేసయ్యా హల్లెలూయా ॥నా॥

**198**

ప॥: న్యాయాధిపతియైన దేవుడు నిను తీర్పు తీర్చేటి వేళలో
ఏ గుంపులో నీ ఉందువో యోచించుకో ఓ క్రైస్తవా
1. ఆకలితో వేదనొందగా దాహముతో పడియుండగా
రోగముతో కృశియించగా నను చేర్చుకొనలేదు
నీ వెందుకో అని యేసు నిన్నడిగిన ఏమందువు ॥న్యాయా॥
2. గొర్రెలనే నీతిమంతులు మేకలనే పాపాత్ములు
మందలుగా విభాగించగా ఆ రెంటిలో నీది ఏ స్థానమో
అని యేసు నిన్నడిగిన ఏమందువు ॥న్యాయా॥
3. గొర్రెలకు నిత్యజీవము మేకలకు నిత్య నరకము
ప్రతి ఫలమును ఒసంగేనుగా ఏ వైపునా నీవు నిలుచుందువో
యోచించుకో ఓమానవా యోచించుకో ఓ క్రైస్తవా ॥న్యాయా॥
4. గ్రహించుకో నీదు గమ్యము విడనాడు పాప గతమును
లేదింక నీకు తరుణము ప్రభు నాశ్రయించు బహు క్షేమం
ప్రభుని జేర్చుకో ఓ మానవా సరిదిద్దుకో ఓ క్రైస్తవా ॥న్యాయా॥

**199**

ప॥: నిబంధన జనులం - నిరీక్షణ ధనులం
ఘనుడగు యేసుని సిలువ రక్తపు సంబంధులం
ప॥: మేము నిబంధనా జనులం
యేసు రాజు వచ్చును - ఇంకా కొంత కాలమే
మోక్షమందు చేరెదము (2) ॥నిబం॥
1. అబ్రహాము నీతికి వారసులం - ఐగుప్తు దాటిన అనేకులం
మోషే బడిలో బాలురము - యేసయ్యవడిలో కృతార్థులం

ప్రియ పుత్రులం - మేము నిబంధనా జనులం
యేసు రాజు వచ్చును-ఇంకా కొంత కాలమేమోక్షమందు చేరెదము (2)

2. విశ్వాసమే మా వేదాంతం - నిరీక్షణే మా సిద్ధాంతం
వాక్యమే మా కాహారం - ప్రార్థనే మా వ్యాయామం
అనుదినము - మేము నిబంధనా జనులం
యేసు రాజు వచ్చును - ఇంకా కొంత కాలమేమోక్షమందు చేరెదము
(2) ॥నిబం॥

## ౨౦౦

ప॥: నిన్న నేడు నిరంతరం మారనేమారవు
నా జ్ఞాపకాలలో చెరగనివాడవు
నీవే నీవే నమ్మదగిన దేవుడవు
నీవు నా పక్షమై నిలిచేయున్నావు

1. యేసయ్యా నీ ప్రత్యక్షతలో
బయలుపడెనే శాశ్వతకృప నాకై
విడువదే నన్నెల్లప్పుడు - కృప
విజయపథమున నడిపించెనే - కృప
విస్తరించెనే నిన్ను స్తుతించినపుడు ॥నిన్న॥

2. యేసయ్యా నీ కృపాతిశయము
ఆదరించెనే శాశ్వతజీవముకై
మరువదే నన్నెల్లప్పుడు - కృప
మాణిక్యమణులను మరిపించెనే - కృప
మైమరచితినే - నీకృప తలంచినపుడు ॥నిన్న॥

3. యేసయ్యా నీ మహిమైశ్వర్యము
చూపెనే నీ దీర్ఘశాంతము నాపై
ఆదుకొనె నన్నెల్లప్పుడు - కృప
శాంతి సమరము చేసెనే - కృప

మహిమోన్నతము పొందితి ప్రశాంతతలోనే ॥నిన్న॥

**201**

పః: నిను చూచు కనులు – నిను చూచు మనసు

యేసయ్య మా కీయవయ్యా – ఏమైన మాకంతె చాలు

1. లోకాశ ఎదనిండుకొనగా – లోకంబుమమ్మేలుకొనగా

లోలోనమేమిమ్ముమరచి – లోకాన దిగజారిపోగా ॥నిను॥

2. గర్వాన పొరలేసి కనులు – కనలేని అంధత్వమాయె

చీకట్లు ఎదురేగి రాగా – దురితనమే కానరాదె ఆ. ఆ. ॥నిను॥

3. నీ నామమున రక్షణ నొంది – నీ స్మరణలో మోక్షమొంది

నీ కల్వరి వైపు చూడ – నడిపించు తొట్రిల్లకుండ ఆ. ఆ. ॥నిను॥

4. జక్కయ్య నిను చూడగానే – తడవేలననిపిలచినావే

ప్రియమార తన ఇంట చేరి–ముదమార బసచేసినావే ఆ. ఆ. ॥నిను॥

5. సీమోను నిను చేర్చుకొనగా – నీ కాళ్ళు కడుగలేదె

పాపాత్మురాలైన ఆ స్త్రీ కన్నీళ్లతో కాళ్ళుకడిగె ఆ. ఆ. ॥నిను॥

**202**

పః: నిన్నే ప్రేమింతును నిన్నే ప్రేమింతును

నే వెనుతిరుగ నీ సన్నిధిలో మోకరించి

నీ మార్గములో సాగెద.

నీరసింపక సాగెద... నే వెనుతిరుగ...

1. నిన్నే ఆరాధింతును ... నిన్నే ఆరాధింతును

2. నిన్నే సేవింతును... నిన్నే సేవింతును

3. నిన్నే కీర్తింతును... నిన్నే కీర్తింతును

4. నిన్న ప్రార్థింతును... నిన్నే ప్రార్థింతును

హల్లేలూయా హల్లేలూయా హల్లేలూయా హల్లేలూయా

**203**

పః: నిలువెల్ల నను కడుగుము నీ సాక్షిగ నను నిలుపుము

జారితినీ ఓడితిని నీ చెంతకు నే చేరితిని నీ శరణమునే కోరితిని

అ.ప: యేసయ్యా.. యేసయ్యా నా తండ్రివి నీవే నీవేనయ్యా

నీ రక్తముతో నన్ను కొన్నావయ్యా నీరక్తముతో నన్ను కన్నావయ్యా

1. ఎన్నెన్నో శ్రమలు నాకై భరియించావు

ఎన్నో నిందలు నాకై నీవు మోసావు

నడిపించెనయ్యా నన్నూ నీ త్యాగము

బంధించెనయ్యా నీ ప్రేమ బంధం ॥యేసయ్యా॥

2. నడిచితివా దేవా గొల్గోతపైకి

ఒరిగితివా ప్రభువా ఈ పాపి కొరకై

ఆ కల్వరి సిలువలో రక్తము కార్చావు

అయోగ్యుడనైన నన్ను యోగ్యుని చేశావు ॥యేసయ్యా॥

3. నీ కోసమే నా జీవిత యాత్ర

నీతోనె ఉండాలని నా బ్రతుకంతా

నడిపించుము దేవా నీవే నాతోడుగా

నను కాయుమయ్యా చివరి శ్వాసదాకా ॥యేసయ్యా॥

## 204

ప॥: నిషేదించబడినది రాయి ఇది మూలకు తలరాయి

1. సర్వ భూతలమంతా మహాపర్వతంబైన రాయి

తలగడగా వాడబడి నూనె పోసి ప్రతిష్టించి – నిలబెట్టిన రాయి ॥ని॥

2. ఆరు లక్షల మంది నీరులేక నోరు ఎండి

అలమంటిచగా నిలచిన రాయి – కొట్టబడి

చీల్చబడి జీవజలమునిచ్చి సేదదీర్చినది రాయి ॥ని॥

3. సంఘు పునాదిరాయి – సూర్యకాంతపురాయి

నీలము యమునారాయి – అపొస్తలు ప్రవక్తలు ప్రకటించి

శ్రమయించి నిలబెట్టిన రాయి ॥ని॥

4. ఇనుము వెండి, బంగారము ఇత్తడి పిండిగా చేసి

గాలిలోన కలిపినది రాయి అద్భుతము ఆశ్చర్యము దానిపై
పడినవాడు తునాతునకలైపోవుట తథ్యము ॥ని॥

## 205

పు॥: నీ ఆనంద తైలముతో – నన్ను అభిషేకించుమయ్యా
తడిచెదను నీ జీవ నదిలో
తడచి తడచి – ఆనందించెదా

1. నన్ను విడిపోయెను – నా పాప సంకెళ్ళు
తొలిగిపోయెను – నా శాపపు కట్లు
దైవమా నీవే – ఇచ్చావు రక్షణ
నే మరువ గలనా నా హృదయములో

2. నీ ఆత్మ నాకు – తోడుండగా
కానెన్నడు కాను – ఒంటరిని
ప్రేమా ప్రవాహం – ఉంచావే నాలోన
నే మరువగలనా – నీ మంచి ప్రేమా

3. యెహూషవను – అభిషేకించావు
నాయకునిగా – ప్రతిష్ఠించినావయ్యా
యెరికో గోడులు – కూల్చావే శక్తితో
నీ శక్తినిమ్మయ్యా – నీ బలము నిమ్మయ్యా

4. కనుగొన్నావు ఎలీషాను
పిలుచుకొన్నావు – నీ దివ్య సేవకై
ఆత్మతో నింపావే – అభిషేకము చేశావే
అగ్ని వలననే నన్ను – మండించుమయ్యా

5. నే దాటి పోదును దేశ సరిహద్దులు
ప్రకాశించెదా – చీకటి లోకములో
జీవితము అంకితము – చేస్తున్న యేసయ్యా
నన్ను వాడుకొనుమా – నా దివ్య సేవలో

## 206

పు: నీకేనయ్యా – నా ఆరాధన
నీవేనయ్యా – నా ఆలాపన
నీకేనయ్యా – నా స్తుతి స్తోత్రము
నీవేనయ్యా – నా అతిశయము

అ.ప: ఆరాధన – ఆలాపనా – నీకేనయ్యా నా యేసయ్యా (2)

1. నా గొప్ప కాపరి నీవేనయ్యా
నాకు లేమి కలుగలేదయ్యా (2)
పచ్చిక గల చోట్ల – పరుండజేశావు
శాంతి జలాల యొద్ద – నన్ను నడిపావు (2) ॥ఆరాధన॥

2. అంధకారలోయలో నాతో ఉన్నావు
ఆశ్యర్యకరమైన వెలుగు నిచ్చావు (2)
నా శత్రువుల యెదుట – నన్ను నిలిపావు
శ్రేష్టమైన భోజనంతో – తృప్తిపరచావు (2) ॥ఆరాధన॥

3. నూనెతో నా తల అంటియున్నావు
నా గిన్నె నిండి పొర్లుచున్నది (2)
చిరకాలము నేను – నీ మందిరములో
నివసింతునయ్యా బహుక్షేమముగా (2) ॥ఆరాధన॥

4. నీ ఆత్మతో నన్ను – ఆదరించావు
నా ప్రాణమునకు – సేద దీర్చావు
నిత్యము నిన్నే – స్తుతియించుచూ
నీ సాక్షిగానే – జీవింతును (2) ॥ఆరాధన॥

## 207

పు: నీ కృప గొప్పది నా యేసయ్యా
ఆ కృపయే నన్ను బ్రతికించెనయ్యా (2)
నీ కృపలేనిదే నే బ్రతుకలేను

ఆ కృపతో నన్ను నడిపించుమయ్యా (2)
నీ కృపతో నన్ను దరిచేర్చుమయ్యా
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - నా యేసయ్యా (2)

1. ప్రభువా అని నిను - పిలచుటకైనను - యోగ్యత లేని పాపినయ్యా (2)
నీ కృపయేనను–నీ దరిచేర్చి– ప్రభువా అని - ప్రార్థించుట నేర్పెను (2)
నీలో నిలచి ఫలించుటకు ॥యేసయ్యా॥ ॥నీకృప॥

2. అపవాది మోసము - నను పడద్రోయగా
పలుమార్లు నేనూ - నిను విసిగించితి (2)
నీ దండన నాపై కలుగకుండా - నీ కృపయే నను కాపాడినది (2)
ఆ కృపయే నను రక్షించినది ॥యేసయ్యా॥ ॥నీకృప॥

3. నీ కృపయే నాకు - ఆశ్రయము - ఆ కృపయే నాకు - ఆధారము (2)
నీ కృపయే నాకు జీవము - ఆ కృపయే నాకు మార్గము (2)
నీ కృపయే నాకు దుర్గము ॥యేసయ్యా॥ ॥నీకృప॥

## 208

ప॥: నీకృపయే నన్ను బ్రతికించింది
ఇంతకాలము సజీవముగ ఉంచినది
నాదుర్గమా నాశైలమా - నాకెడెమా నాసర్వమా ॥నీకృపయే॥

1) మేడ మిద్దలెన్ని ఉన్నా ఆస్థిపాస్తులెన్ని ఉన్నా
నీవు చూపు ప్రేమకన్న ఏది కాదు మిన్న ॥2॥
నా కన్నీటిలో ఓదార్పు నీవయ్యా
నాకన్ని నీవే నా మంచి యేసయ్యా ॥2॥ ॥నీకృప॥

2) బందు మిత్రులెందరున్న అయిన వారు దగ్గరున్నా
నీ సహవాసము కన్నా నాకు ఏది కాదు మిన్న ॥2॥
నీ ఇంటిలో నన్ను నివసింప నీవయ్యా
నాకన్ని నీవే నా మంచి యేసయ్యా ॥2॥ నీకృపయే॥

3) లోకమంత ఏకమైనా శోదనలధికమైనా

నీ సిలువ చూస్తు సాగెదను యేసయ్యా ॥2॥
నా ఆశవు నీవే నా శ్వాసనీవయ్యా
నాకన్ని నీవే నా మంచి యేసయ్యా ॥2॥ నీకృప॥

## 209

పః: నీ కృప నిత్యముండును – నీ కృప నిత్యజీవము
నీ కృప వివరింప నా తరమా యేసయ్యా?
నీతిమంతుల గుడారాలలో
వినబడుచున్నది రక్షణ సంగీత సునాదము

1. శ్రుతివున్న పాటలకు విలువలువున్నట్లె
కృతజ్ఞతనిచ్చావు కృపలోనిలిపేవు
కృంగిన వేళలో ననులేవనెత్తిన చిరునామ నీవేగా ॥నీకృప॥

2. ప్రతిచరణము వెంట పల్లవివున్నట్లె
ప్రతిక్షణముననీవు పలుకరించావు
ప్రతికూలమైన పరిస్థితులన్నియు కనుమరుగైపోయెనే ॥నీకృప॥

3. అనుభవ అనురాగం కలకాలమున్నట్లె
నీ రాజ్యనియమాలలో నిలువనిచ్చావు
రాజమార్గములో ననునడుపుచున్న రారాజువు నీవేగా ॥నీకృప॥

## 210

పః: నీటి వాగుల కొరకు దుప్పి ఆశించునట్లు
నీ కొరకు నా ప్రాణము దప్పిగొనుచున్నది
నా ప్రాణమా నా సమస్తమా – ప్రభుని స్తుతియించుమా
నా యేసు చేసిన మేళ్ళను నీవు మరువకుమా

1. పనికిరాని నన్ను నీవు పైకి లేపితివి
క్రీస్తనే బండపైన నన్ను నిలిపితివి
నా అడుగులు స్థిరపరచి బలము నిచ్చితివి
నీదు అడుగు జాడలనే వెంబడింతు ప్రభు

నే వెంబడింతు ప్రభు ॥నా ప్రాణమా॥

2. అంధకారపు లోయలలో నేను నడిచితిని
ఏ అపాయము రాకుండా నన్ను నడిపితివి
కంటి పాపగ నీవు నన్ను కాచితివి
కన్నతండ్రివి నీవని నిన్ను కొలిచెదను
ఇలలో నిన్ను కొలిచెదను ॥నా ప్రాణమా॥

3. నీదు ఆత్మతో నిండుగా నన్ను నింపు ప్రభు
ఆత్మ ఫలములు దండిగా నీకై ఫలియింతును
నీవు చేసిన మేళ్ళను నేనెట్లు మరతు ప్రభు
నీ కొరకు నే సాక్షిగ ఇలలో జీవింతును
నే ఇలలో జీవింతును ॥నా ప్రాణమా॥

## 211

ప॥: నీ చల్లని నీడలో నీ చక్కని సేవలో
నా బ్రతుకు సాగనిమ్మయా
యేసయ్యా నా బ్రతుకు సాగనిమ్మయా ॥నీ చల్లని॥

1. కష్టాలు ఎన్ని వచ్చినా - శోధనలు ఎదురైనా
నీ కృపా నాకు చాలు నీకాపుదలమేలు
నీ పరిశుద్ధాత్మతో ... నన్నాదరించవా ॥నీ చల్లని॥

2. ఏర్పరచబడిన వంశమై - రాజులైన యాజకులుగ జేసితివి
పరిశుద్ధ జనముగా సొత్తైన ప్రజలుగా
నీకొరకే జీవించుట నాకు భాగ్యము ॥నీ చల్లని॥

## 212

ప॥: నీ చల్లనైన నీడలో - నన్ను నివసించనీ ప్రభు
నీ పరిశుద్ధ పాదములే - నన్ను తాకనీ ప్రభు
నీ ప్రేమ.. నా లోన ప్రతిక్షణం అనుభవించనీ

1. మట్టి వంటిది - నా జీవితం

గాలి పొట్టు వంటిది నా ఆయుష్షు
పదిలముగా నన్ను – పట్టుకొని
మార్చుకుంటివా – నీ పోలికలో
మరణ భయమిక – లేదంటివే

2. మారా వంటిది – నా జీవితం
ఎంతో మధురమైనది నీ వాక్యము
హృదయములో – నీ ప్రేమ
కుమ్మరించుమా – జుంటి తేనెలా
మధురం మధురం నా జీవితం

3. అల్పమైనది – నా జీవితం
ఎంతో ఘనమైనది – నీ పిలుపు
నీ సేవలో – నే సాగుటకు
నన్ను నింపుమా – నీ ఆత్మ శక్తితో
ఆగక సాగెద – నీ సేవలో (నే)

**213**

ప॥: నీ చేతితో నన్ను పట్టుకో
నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పి చేతిలో శిలను నేను
అనుక్షణము నన్ను చెక్కుము

1. అంధకార లోయలోన సంచరించినా భయము లేదు
నీ వాక్యము శక్తిగలది – నా త్రోవకు నిత్యవెలుగు

2. ఘోరపాపిని నేను తండ్రి పాప ఊబిలో పడియుంటిని
లేవనెత్తుము శుద్ధిచేయుము – పొందనిమ్ము నీదు ఆత్మ

3. ఈ భువిలో రాజు నీవె నాహృదిలో – కాంతి నీవె
క్రుమ్మరించుము – నీదు ఆత్మను జీవితమంతా సేవచేతును

**214**

ప॥: నీ చేతిలో రొట్టెను నేనయ్యా విరువు యేసయ్యా
విరువు యేసయ్యా ఆశీర్వదించు యేసయ్యా

1. తండ్రి ఇంటినుండి పిలచితివి అబ్రామును
ఆశీర్వదించితివి అబ్రాహాముగా మార్చితివి ॥నీచేతిలో॥

2. అల యాకోబును నీవు పిలచితివి ఆనాడు
ఆశీర్వదించితివి ఇశ్రాయేలుగా మార్చితివి ॥నీచేతిలో॥

3. హింసకుడు దూషకుడు హానికరుడైన సౌలును
విరచితివి పౌలుగ మార్చితివి ॥నీచేతిలో॥

**215**

ప॥: నీ జల్దరు వృక్షపు నీడలలో – నే నానంద భరితుడనైతిని
బలురక్కసి వృక్షపుగాయములు – ప్రేమాహస్తములతో తాకు ప్రభు ॥నీ॥

1. నా హృదయపు వాకిలి తీయుమని – పలు దినములు మంచులో నిలచితివి
నీ శిరము వానకు తడిసినను –నను రక్షించుటకు వేచితివి ॥నీ॥

2. ఓ ప్రియుడా నా అతిసుందరుడా – ధవళ వర్ణుడా నా కతి ప్రియుడా
వ్యసనా క్రాంతుడుగా మార్చబడి–నీ సొగసును నాకు నొసగితివి ॥నీ॥

3. నీ పరిమళ పుష్ప సుగంధములు – నా రోత హృదయమును నింపినవి
ద్రాక్షారస ధారలకన్న మరి – నీ ప్రేమే ఎంతో అతిమధురం ॥నీ॥

4. ఉన్నత శిఖరములుదాటుచును – ఇదిగో అతడొచ్చుచున్నాడు
నా హృదయపు తలుపులు తెరచుకొని–నా ప్రియుని కొరకు కనిపెట్టెదను ॥నీ॥

5. నీ విందుశాలకు నడిపించి – రాజులు యాజకులతో జేర్చితివి
జీవాహారము నా కందించి – పరమా గీతములను నేర్పితివి ॥నీ॥

**216**

ప॥: నీ జీవితములో – గమ్యంబుయేదో–ఒకసారి యో చించవా
ఈనాడే నీవు ప్రభుయేసు కొరకు–నీ హృదయమర్పింపవా

1. నీ తల్లి గర్భమున నుండినపుడే – నిను చూచె ప్రభు కన్నులు (2)

యోచించినావా ఏ రీతినిన్ను-నిర్మించె తన చేతులు

2. నీ లోన తాను నివసింపగోరి - దినమెల్ల చేజాచె (2)

హృదయపు తలుపు - తెరువంగ లేవా యేసు ప్రవేశింపను

3. తన చేతులందు రుధిరంపుధారల్ - స్రవియించె నీ కోసమే (2)

భరియించె శిక్ష నీ కోసమేగా - ఒకసారి గమనించవా

4. ప్రభుయేసు నిన్ను సంధించినట్టి సమయంబు ఈ నాడేగా (2)

ఈ చోట నుండి ప్రభుయేసు లేక - పోబోకుమో సోదరా !

## 217

పః: నీతి నివశించె - లోకములో

క్రీస్తు పాలించె - రాజ్యములో

నీవు వుందువా! ఆ.... ఆ.... నీవు ఉందువా? ॥2 సార్లు॥

1. మానివేయగనీదు మోసము - పాప జీవితము

మారు మనస్సును పొంద నీవిల - సిద్ధముగ నుంటివా? ॥నీతి॥

2. నీదు రక్షణ భారమును - ప్రభు యేసుపై నుంచి

దేవునాజ్ఞల నాచరించగ సిద్ధముగ నుంటివా ॥నీతి॥

3. నీదు తనువును నీదు మనసును - నీదు ప్రాణమును

అర్పణముగను చేయ నీవిల - సిద్ధముగ నుంటివా? ॥నీతి॥

4. యేసు వచ్చును భూమి మీదికి - రాజ్యమేలగను

ఆ సుదినమును చూడ నీవిల - సిద్ధముగ నుంటినా ॥నీతి॥

## 218

పః: నీతినీ భక్తినీ నెమరు వేయుమా

నియమమూ నిబంధనలతో నిలచిసాగునా

యేసురాజు అడుగుజాడలో - క్రీస్తు యేసు సిలువ

బాటలో - దుప్పిలా జింకలా ఎగసి ఉబుకుమా

లేడిలా నెమలిలా నాట్యమాడుమా ॥నీతినీ॥

1. యేసురాజు జీవము - కూల్చెసాప నియమమూ

క్రీస్తు వెలుగు నీవు జూపనొసగె కరుణను
శాపమూ నరకమూ – పారద్రోలెనూ – జీవమూ
ప్రేమనూ నొసగి కాచెను ॥యేసు॥

2. కలుగబోవు మహిమకూ – కారు సాటి అనుచును
కదలే మోహి కనులు తెరచి – కార్యశీలుడై
దేవుని దీవెన పొంది తరలేను – దైవశక్తిచే
తన ప్రజల నడిపెను ॥యేసు॥

3. క్రీస్తు ప్రేమావాహినీ – కదలే కడలిరూపమై
కాలచక్ర మంత నింపె – కరుణవార్తతో
కడలలే అలలతో కలిసి ఉబుకుమా
శ్రమలలో – సుఖములో చెదరిపోకుమా ॥యేసు॥

4. వేశ్యకేల తొగరు దారమెల రక్షనీ – విఱవీగిపాప శాపమందు నిలచిరీ
కోటలూ కూలగా కనులు తెరచిరీ–రక్షిరక్షి అనుచు అగ్నియందు కూలిరీ ॥యేసు॥

5. కలుగు నీకు విజయమూ – కలదు నీకు అభయము
కరిగిపోకు – కాంక్షచేత కలుష కడలలో
కలువరీ సిలువనూ – కలిగి భుజమునా
కదలునూ అధరగా – ధరణీ చీకటి ॥యేసు రాజు॥

## 219

ప॥: నీతిమంతుల గుడారములో
రక్షణను గూర్చి సునాదము వినబడును
సోదరా నీ హృదయములో మ్రోగిన జయగీతం
సోదరి నీ హృదయములో మ్రోగిన జయగీతం

1. అడవి ఉల్లసించునట్లుగా – పువ్వు పరిమళించుచున్నది
సృష్టి స్తుతి చేయుచుండగా – నీ బలిపీఠము మండుచున్నది
ఆలయమే నీ హృదయం – మందసమే ప్రభువు సన్నిధి
స్తుతి గీతము నైవేద్యము – బలియార్పణ నీ ప్రార్థన

ప్రభు ఆత్మయే దీపస్థంబము

2. ప్రభు నందు నీ జీవితం – పరవశమై పొంగుచుండగా
క్రీస్తు మహిమ నీ హృదయంలో – జీవమిస్తు ప్రవేశింపగా
సమాధానం నీ అధికారం – నీతిని విచారణ కర్తవుగా
ప్రభువే మన ప్రకాశము – ఆయనే మన భూషణము
విశ్వాసమే జయ జీవితం

3. శాశ్వత శోభాతిశయముగా – నీ జీవితమే వెలుగుచుండగా
బహు తరములకు సంతోషముగా – ప్రభువు నిన్ను తీర్చిదిద్దగా
పొంగిన నీ కన్నీరే – ప్రభువు పాదములను తడుపగా
రక్షణ నీ ప్రాకారము – ప్రఖ్యాతియే నీ గుమ్మము
ఈ రక్షణ నీ సాక్ష్యముగా

## 220

ప॥: నీతో సమమెవరు – నీలా ప్రేమించేదెవరు
నీలా క్షమియించేదెవరు – యేసయ్యా
నీలా పాపికై ప్రాణం పెట్టిన వారెవరు?

1. లోక బంగారము – ధనధాన్యాధులు
ఒక పోగేసిన – నీతో సరితూగునా
జీవ నదులన్నియు – సర్వ సంద్రములు
ఒక్కటై ఎగసిన – నిను తాకగలవా
నీలా పరిశుద్ధ దేవుడెవరున్నారయా
నీవేగా మంచి దేవుడవు

2. పలు వేదాలలో – మత గ్రంధాలలో
పాపమే సోకని పరిశుద్ధుడేడి
పాప పరిహారార్ధం – సిలువ మరణమొంది
తిరిగి లేచినట్టి దైవనరుడెవ్వరు
నీలా జాలిగల ప్రేమ గల దేవుడేడి

నీవేగా విమోచకుడు

3. నేను వెదకకున్నా - నాకు దొరికితివి
ప్రేమించకున్నా - నను ప్రేమించితివి
నీదు గాయాలను - తరచు రేపితిని
నన్నెంతో సహించి - క్షమియించితివి
లోక సౌఖ్యాలన్ని ఒక చోట కుమ్మరించిన
నీవేగా చాలిన దేవుడవు ॥నీతో॥

## 221

పః: నీ దేవుని సన్నిదిని - కనబడను నీవు సిద్ధపడుమా

1. నీ యౌవనములో - నీ హృదయమును - సంతృప్తిగా - నుండనిమ్ము
అయితే వీటిని బట్టి దేవుడు - తీర్పులోనికి - తెచ్చు నిన్ను ॥నీ దే॥
2. దుర్దినంబులు రాకముందే - వాటిలో సంతోషము లేదని
చెప్పుసమయము రాకమునుపే - సృష్టికర్తను స్మరియించుమా ॥నీ దే॥
3. నీ యౌవన జీవితమును బట్టి - తృణీకారము నొందకుమా
ప్రభువును బోలి నడచుకొనుమా - మాదిరి కరముగా జీవించుమా
॥నీ దే॥
4. వినయ విధేయత కలిగి యుండి - ఒకిర నౌకరు యోగ్యులుగా
మన్నన చేయుచు పరుల కార్యముల - స్వకార్యముల వలె భావించుమా
॥నీ దేవుని॥
5. ప్రేమ సంతోష సమాధానము దీర్ఘశాంత దయాళుత్వము
మంచితనము సాత్వీక విశ్వాసము - కలిగి యుండి జీవించుమా
॥నీ దే॥
6. మేలు చేయుటయందు నీవు - విసుగక యుండుము యెల్లప్పుడు
సహనముతో ప్రభు సేవ చేసిన - ఫలము ననుభవించెదవు ॥నీ దే॥
7. హల్లెలూయ పాటలు పాడుచు - ఎల్లప్పుడు ప్రభు రాకడకై
ఉల్లమునందు సంతసించుచు - పాడుము ప్రభునకు హల్లెలూయ

॥నీ దే॥

## 222

ప॥: నీ ధనము నీ ఘనము ప్రభుయేసుదే – నీ దశమభాగ
మునీయ వెనుథువా... వెనుథువా...

1. ధరయందు ధనధాన్యములు నీయగా – కరుణించి కాపాడి
రక్షింపగా – పరలోక నాథుండు నీకీయెగా
మరి యేసు కొరక వెనుథువా ॥నీ ధనము॥

2. పాడిపంటలు ప్రభువు నీకియగా
కూడు గుడ్డలు నీకు దయచేయగా
పాడంగ ప్రభుయేసు నామంబును
గడువేల ప్రభుకీయ ఓ క్రైస్తవా ॥నీ ధనము॥

3. వెలుగు నీడలు – గాలి వర్షంబులు
కలిగించె ప్రభు నీకు ఉచితంబుగా
వెలిగించ ధర పైని ప్రభు నామము
కలిమి కొలది ప్రభుకు అర్పింపనా ॥నీ ధనము॥

4. కలిగించె – సకలంబు సమృద్ధిగా
తొలగించె పలుబాధ భరితంబులు
బలియయో నీ పాపముల కేసుడు
చెలువంగా ప్రభుకీయ చింతింతువా ॥నీ ధనము॥

5. ఘన సేవ జయమొంద – పనిబూనుడీ
వినయంబుతో మదిని – ధ్యానించుడీ
ప్రార్థింపదలవంచి – ప్రభుభాగమున్
దేదీప్యముగనుండ – సమకూర్చుడీ ॥నీ ధనము॥

6. ప్రథమ ఫలంబులు దేవునివి
ప్రథమంబుగా నీయ మది నెంచుడీ
ప్రథమ భాగములెల్ల – విడదీయుడీ

ముదమున దేవుని – కర్పించండి ॥నీ ధనము॥

7. పరిశుద్ధ దేవుని మందిరమున్
పరిపూర్ణతముగాను – యోచించుడీ
పరిశుద్ధ భాగంబు – విడదీయుడీ
పరమాత్మ దీవెనలను బొందుడీ ॥నీ ధనము॥

## 223

పః: నీ నామము స్తుతియింతును – ఓ విజయశీలుడా
నీ వాక్యము ధ్యానింతును – ఉన్నంతకాలము
నీ ప్రేమను ప్రకటింతునయ్యా జీవితాంతము

అ.ప: నా బలమా నా యేసు నాకున్న దైవమా..!

1. కష్టసాగరం నన్ను చుట్టు ముట్టినా
కటిక చీకటి నన్ను ఆవరించినా
నా కంటి నీరు తుడిచి నన్ను ఆదరించుమా ॥నా॥

2. ఎంత సహనము నీకు సహనశీలుడా
మాకు నేర్పుము నీ దివ్య గుణములు
మా జీవితాలు మార్చి నిన్ను పోలినడువగా ॥నా॥

3. శాంతి నిచ్చినావు శాంతిరూపుడా
బారమంత మోయుచున్న మంచి దేవుడా
నీ కెంత ప్రేమ నాపైన మంచి దేవుడా ॥నా॥

## 224

పః: నీ పాదం – మ్రొక్కెదన్
నిత్యము – స్తుతించి
నిన్ను పాడి కీర్తించెదను – యేసయ్య
నీ ప్రేమ – పొంగుచున్నది

1. పరిశుద్ధమైన – పరవశమే
పరమయేసు – కృపావరమే

వెదకి నన్ను – కనుగొంటివి
పాడుటకు – పాట నిచ్చితివి ॥నీ॥

2. నూతన నూనె – ప్రభావముతో
నూతన కవిత్వము – కృపతోను
నింపి నిత్యము – నడిపితివి
నూతన షాలేము – చేర్చెదవు ॥నీ॥

3. ఇరుకునందు – పిలిచితివి
నాకు సహాయము – చేసితివి
చెడి ఎక్కడ – తిరగకుండ
చేరవచ్చి నన్ను – ఆదుకొంటివి ॥నీ॥

4. నిత్యముగ – నీ సన్నిధి
నాకు యిచ్చును విశ్రాంతిని
దుడ్డుకర్ర – నీ దండమును
నిజముగ – నన్ను ఆదరించును ॥నీ॥

5. ఫలించు చెట్టు – నీవు నిలుచు
తీగగ నేను – వ్యాపించుటకై
కొమ్మ – నరికి – కలుపు తీసి
కాపాడి – శుద్ధీకరించితివి ॥నీ॥

6. నా హృదయ – దైవం నీవు
నాదు రక్షకా – నా ప్రాణమా
ప్రేమించెదన్ – యేసునాథా
ప్రేమ ముఖము దర్శించెదన్ ॥నీ॥

7. పరిశుద్ధమైన కీర్తితోను
ప్రకాశమైన – శిఖరముపై
శీఘ్రముగ – చేర్చెదవు
సీయోనులో – నిన్ను కీర్తించెదన్ ॥నీ॥

**225**

పః: నీ ప్రేమ ఎంతో ఎంతో మధురం
యేసు నీ ప్రేమ ఎంతో ఎంతో మధురం
యేసయ్యా అతి మధురం
యేసయ్యా అది అతి మధురం

1. తల్లికుండునా నీప్రేమ
సొంత చెల్లికుండునా నీ ప్రేమ
అన్నకుండునా నీ ప్రేమ
కన్న తండ్రి కుండునా నీ ప్రేమ ॥నీ ప్రేమ॥

2. మరచిపోనిది నీ ప్రేమ – నన్ను మార్చుకున్నది నీ ప్రేమ
మరణించెను నీ ప్రేమ
నాకై తిరిగి లేచెను నీ ప్రేమ ॥నీ ప్రేమ॥

3. సిలువ కెక్కెను నీ ప్రేమ
నాకై ప్రాణం పెట్టెను నీ ప్రేమ
బలమున్నది నీ ప్రేమలో
గొప్ప భాగ్యమున్నది నీ ప్రేమలో ॥నీ ప్రేమ॥

**226**

పః: నీ ప్రేమ మాధుర్యము నేనేమని వర్ణింతును ॥2॥
నా ఊహ చాలదు ఊపిరి చాలదు
ఎంతో ఎంతో మధురం – నీప్రేమ ఎంతో మధురం
ప్రభుయేసు ప్రేమ మధురం

అ.ప: నా పూర్ణహృదయముతో నా పూర్ణఆత్మతో,
నా పూర్ణమనస్సుతో – నిన్ను పూజింతు నా ప్రభువా ॥2॥

1. దేవదూతలు రేయింబవళ్ళు కొనియాడుచుందురు నీ ప్రేమను ॥2॥
కృపామయుడా, కరుణించువాడా, ప్రేమ స్వరూప
ప్రణుతింతుమయా ॥2॥ ॥నా పూర్ణ॥

2. సృష్టికర్తవు సర్వలోకమును కాపాడువాడవు

పాలించువాడు ॥2॥

సర్వమానవులను పరమున చేర్చెడి, అద్వితీయుడా,

ఆరాధ్య దైవమా ॥2॥ ॥నా పూర్ణ॥

**227**

ప॥: నీ ప్రేమా... నీ కరుణా.. చాలునయా నా జీవితానా

మరిదేనినీ ఆశించనూ నే కోరను ఈ జగానా ॥నీ ప్రేమా॥

అ.ప: చాలయ్యా చాలీ దీవెనలు చాలు

మేలయ్యా మేలు నీ సన్నిధి మేలు ॥2॥

1. గురిలేని నన్ను గుర్తించినావే –

ఎనలేని ప్రేమను చూపించినావే

వెలలేని నాకు విలువిచ్చినావే

విలువైన పాత్రగా నను మార్చినావా ॥నీ ప్రేమా॥

2. చేజారిన నాకై చేజాచినావే

చెదరిన నా బ్రతుకును చేరదీసినావే

చెర నుండి నన్ను విడిపించినావే

చెరగని నీ ప్రేమకు సాక్షిగా మార్చావే ॥నీ ప్రేమా॥

3. నరకపు పొలిమేరలో నను కనుగొన్నావే

కల్వరిలో ప్రాణమిచ్చి ననుకొన్నావే

నీ ప్రేమను ప్రకటింప నను ఎన్నుకొన్నావే

నీ కుమారునిగా నను మార్చినావే ॥నీ ప్రేమా॥

**228**

ప॥: నీ ప్రేమే నన్ను ఆదరించేను

సమయోచితమైన నీ కృపయే – నన్ను దాచి కాపాడెను

1. చీకటి కెరటాలలో కృంగిన వేళలో

ఉదయించెను నీ కృప నా యెదలో

చెదరిన మనసే నూతనమాయెనా
మనుగడయే మరోమలుపు తిరిగేనా ॥నీ ప్రేమే॥

2. బలసూచకమైనా మందసమా నీకై
సజీవ యాగమై యుక్తమైన సేవకై
ఆత్మాభిషేకముతో నను నింపితివా
సంఘక్షేమమే నా ప్రాణమాయెనా ॥నీ ప్రేమే॥

## 229

ప॥: నీబాహుబలము ఎన్నడైన దూరమాయెనా?
నిత్యజీవమిచ్చు నీదువాక్కు ఎప్పుడైనా మూగబోయెనా?
నిర్మలహృదయుడా నాదీపము వెలిగించితివి
యేసయ్యా అపారమైనది నాపైనీకున్న అత్యున్నతప్రేమ

1. ఇంతగొప్ప రక్షణ కోటలోనను నిలిపితివి
దహించు అగ్నిగా నిలిచి విరోధిబాణములను తప్పించితివి
అవమానించేవారే అభిమానమును పంచగా
ఆనందసంకేతమే ఈరక్షణ గీతం ॥నీబాహు॥

2. సారవంతమైన తోటలో ననునాటితివి
సర్వాధికారిగతోడై రోగ మరణభీతినే తొలగించితివి
చీకటికమ్మిన మబ్బులే కురిసెను దీవెనవర్షమై
ఇంతగొప్ప కృపను గూర్చి ఏమని వివరింతును ॥నీబాహు॥

3. విశ్వాసవీరుల జాడలో నను నడిపించుమా
పుటమువేసియున్నావు సంపూర్ణ పరిశుద్ధత నేపొందుటకు
శ్రమనొందిన యేండ్లకొలది సమృద్ధిని నాకిచ్చెదవు
గొప్ప సాక్షి సంఘమై శిలువను ప్రకటింతును ॥నీబాహు॥

## 230

ప॥: నీ మందిర ఆవరణములో నిన్ను నేను ఆరాధించెదన్
నీ ఉపకారముల కొరకై నిన్ను నేను స్తుతియించెదన్ (2)

నా దేహమును నీకు అనుకూలపరచెదన్
నా సమయములో నీవు ఇచ్చిన పని చేసెదన్

1. నీ సన్నిధిలో కనిపించకున్నను (2)
నీ కనికరములు నాకు చూపుచుంటివే (2)
నీ చిత్తమును నాకు చూపించి
నా బ్రతుకు – నీదు జీవితముగ మారెను (2) ॥నీ మందిర॥

2. నీపై ఆశ భక్షించుచున్నది
నీ స్వరము వినునట్లుగా చేయుచున్నది.
నీ మేలులచే తృప్తిని పొంది
నీ కొరకై గొప్ప కార్యములను చేసెదన్ (2) ॥నీ మందిర॥

**231**

ప॥: నీ మందిరమునందు – నివసించువారు ధన్యులు, ధన్యులు
నీ... వలన బలమొందువారు – ధన్యులు ధన్యులు (2) ॥నీ॥

1. యెహోవా, నీ యందు – నమ్మికగలవారే ధన్యులు
నీ ధర్మశాస్త్రమునందానందం – గలవారే ధన్యులు (2) ॥నీ॥

2. నీతి కొరకు ఆకలి దప్పుల్ – కలిగివారే ధన్యులు
ఆత్మ విషయంబై దీనులుగా నున్న – వారే ధన్యులు ॥నీ॥

3. హృదయశుద్ధి, కనికరము – కలిగియున్నవారే ధన్యులు
సాత్వీకులు, సమాధానపరచు – వారే ధన్యులు ॥నీ॥

4. క్రీస్తు కొరకు శ్రమనొందుచు – నిందింపబడువారే ధన్యులు
మీ మీద, చెడు మాటలు – పలుకునప్పుడే ధన్యులు ॥నీ॥

5. క్రీస్తు నిమిత్తం, దరిద్రులై – ఆకలిగొనువారే ధన్యులు
సంతోషించి, స్తుతించినచో – పరలోకంలో ధన్యులు ॥నీ॥

6. సత్యం కలిగి వాక్యంచదివి – ధ్యానించేవారే ధన్యులు
వ్రాయబడిన వాక్యంవిని – గైకొనువారే ధన్యులు ॥నీ॥

7. పరలోకంలో చేరుటకు – రక్షణగలవారే ధన్యులు

ప్రభుయేసుక్రీస్తు నందు మృతినొందు – వారందరును ధన్యులు ॥నీ॥
8. చూచి నమ్మువారికంటె – చూడక నమ్మువారే ధన్యులు
ప్రియ సోదర, ప్రియ సోదరి – నిరీక్షణ నుంచుము ॥నీ॥

**232**

ప॥: నీ మనస్సులోన ఏమి తలచి
కలవర పడుచున్నావు ॥2॥
ప్రాణమా ఓ ప్రాణమా
ప్రాణమా నా ప్రాణమా ॥నీ మనస్సు॥
1. చిన్నవాడవని నీవు చింతపడకుమా
తండ్రీ నీ చిత్తమని సిలువ వైపు చూడుమా ॥2॥
నీ కోసమే కదా ఆసిల్వ త్యాగమూ
ప్రవహించుచున్న విరు ధిరధారలు ॥2॥
2. నీ జీవితాన ఒంటరివని కుమిలి పోకుమా
బ్రతుకుపైన విరక్తి కలగి కలత పడకుమా ॥2॥
బలవంతుని చేతిలో వున్నావు నీవు
బాణపు పుల్లవని గురుతు తెచ్చుకో ॥2॥ ॥ప్రాణమా॥

**233**

ప॥: నీ ముఖము మనోహరము – నీ స్వరము మాధుర్యము
నీ పాదాలు అపరంజిమయము
అ.ప: యేసయ్యా నా ప్రాణ ప్రియుడా
మనగలనా నిను వీడి క్షణమైన
1. నీవే నాతోడువై నీవే నా జీవమై
నా హృదిలోన నిలచిన జ్ఞాపికవై
అణువణువున నీ కృప నిక్షిప్తమై
నను ఎన్నడు వీడని అనుబంధమై ॥యేసయ్యా॥
2. నీవే నా శైలమై నీవే నా శృంగమై

నా విజయానికే నీవు భుజబలమై
అనుక్షణమున శత్రువుకు ప్రత్యక్షమై
నను వెనుదీయనీయక వెన్నుతట్టినావు ॥యేసయ్యా॥

3. నీవే వెలుగువై నీవే ఆలయమై
నా నిత్యత్వమునకు ఆద్యంతమై
అమరలోకాన శుద్ధులతో పరిచయమై
నను మైమరచి నేనేమి చేసెదను ॥యేసయ్యా॥

## 234

ప॥: నీ రక్తమే నీ రక్తమే – నన్ శుద్ధీకరించున్ నీ రక్తమే నా బలము
నీ రక్తధారలే యిల – పాపికాశ్రయంబిచ్చును
పరిశుద్ధ తండ్రి పాపిని – కడిగి పవిత్రపరచుము

1. నశించు వారికి నీ సిలువ – వెర్రితనముగా నున్నది
రక్షింపబడుచున్న పాపికి – దేవునిశక్తియై యున్నది ॥నీ॥

2. నీ సిలువలో కార్చినట్టి – విలువైన రక్తములోన
పరమ పావన కడుగుము – పవిత్ర పరుచుము పాపిని ॥నీ॥

3. పందివలె పొర్లిన నన్ను – కుక్కవలె తిరిగిన నన్ను
ప్రేమతో జేర్చుకొంటివి – ప్రేమార్హుడా నీకే స్తోత్రము ॥నీ॥

4. నన్ వెంబడించు సాతానున్ – నన్ బెదరించు సాతానున్
దునుమాడేది నీ రక్తమే – దహించేది నీ రక్తమే ॥నీ॥

5. స్తుతిమహిమ ఘనతయు – యుగయుగంబులకును
స్తుతిపాత్ర నీకే చెల్లును – స్తోత్రార్హుడ నీకే తగును ॥నీ॥

## 235

ప॥: నీ రాక నిజమయ్య దేవా
హృదయంబు నర్పింతునయ్యా

1. పలుమార్లు నేను పడిపోతినయ్యా
పరిహాసమాయే నా జీవితం

పరమాత్ముడా నన్ను పరికించవా ||నీ||

2. నిను వీడి నేను మనలేను స్వామీ
బలహీనుడను నేను దేవా
బలవంతుడా నన్ను బ్రతికించవా ||నీ||

**236**

పు: నీలాంటి దైవం ఇహలోకములలో ఎవరైన ఉన్నారా..
ఎవరూ లేరు ప్రభూ – నా కెవరూ లేరు ప్రభూ
ప్రభువా.. దేవా.. దేవా.. నా దేవా..

1. తల్లీ నన్ను మరచిననూ, తండ్రి నన్ను విడచిననూ
తల్లి వలె ఓదార్చావూ నా తండ్రి వలె ఆదరించావూ
నా తల్లితండ్రి నీవయ్యావూ... ||నీ||

2. బలహీన వేళలలో భయమే కలిగిన సమయాలలో
లేవనెత్తి బలపరచావూ నీ రెక్కల చాపి కాపాడావు
నీ బిడ్డగా చేర్చుకున్నావూ.... ||నీ||

3. అందరు నన్ను వెలివేసినా అవమానపరచి దూషించినా
నీవు వచ్చి ఆదరించావూ దేవా హస్తాన్ని చాపావు
నా స్నేహితునిగా మారావూ... ||నీ||

**237**

పు: నీ వాక్యము నాకెంతో మధురము దేవా
నీ సన్నిధిలో దొరికెను జీవము ప్రభువా
ఆదరించును ఆదుకొనును
నిత్యము నన్నూ నడిపించునూ ||నీ వాక్య||

1. మధురమైన నీవాక్యము మార్చెను నన్ను
మరణమును దూరపరచి కాసెను నన్ను
పాపమైననూ మలినమైననూ
నా లోనులేకుండా కడగి వేసెను ||నీ వాక్య||

2. నీ వాక్యమే దీపమై వెలిగించెను నన్ను
నా త్రోవకు వెలుగై నడిపించును నిత్యము
శాపమైననూ శ్రమ అయిననూ
నా వద్దకు రాకుండా దూరపరచునూ ॥ నీ వాక్య॥

**238**

పః: నీ వాక్యమే నన్ను బ్రతికించెను
బాధలలో నెమ్మది నిచ్చెను
కృపాశక్తి దయా సత్య సంపూర్ణుడా
వాక్యమైయున్న యేసు వందనమయ్యా

1. జిగట గల ఊబి నుండి లేవనెత్తెను
సమతలమగు భూమిపై నన్ను నిలిపెను
నా పాదములకు దీపమాయెను
సత్యమైన మార్గములో నడుపుచుండెను ॥నీ వాక్యమే॥

2. వాడిగల రెండంచుల ఖడ్గము వలెను
నాలోని సర్వమును విభజించి శోధించి
పాపమాలిన్యము తొలగించి వేయుచు
అనుక్షణము క్రొత్తశక్తి నిచ్చుచున్నది ॥నీ వాక్యమే॥

3. శత్రువును ఎదుర్కొనే సర్వాంగ కవచమై
యుద్ధమునకు సిద్ధమనస్సు నిచ్చుచున్నది
అపవాది వేయుచున్న అగ్ని బాణములను
ఖడ్గమువలె అడ్డుకొని ఆర్పివేయుచున్నది ॥నీ వాక్యమే॥

4. పాలవంటిది జుంటె తేనెవంటిది
నా జివ్వకు మహామధురమైనది
మేలిమి బంగారు కన్న మిన్న అయినది
రత్నరాసుల కన్న కోరతగినది (2)

## 239

పః: నీవుండగా నాకేది అక్కరలేదు
నీవుంటే నాకు చాలును యేసు

అ.ప: హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా
హోసన్నా - హోసన్నా - హోసన్నాహోసన్నా

1. బంధుమిత్రులు ఎందరున్ననూ
భార్యబిడ్డలు - నాతో ఉన్ననూ
నీకు సాటి ఎవరూ లేరు (రారు) కదయ్యా
నీవేగా - నాకు ఆశ్రయము ॥హల్లెలూయా॥

2. వెండి బంగారము - ఎంత వున్నను
మేడ మిద్దెలు - నాకెన్ని ఉన్నను
నీకు సాటి ఏది - రాదు కదయ్యా
నీవేగా - నాకు స్వాస్థ్యము ॥హల్లెలూయా॥

3. అన్నదమ్ములు - అక్కచెల్లెలు
ఆత్మీయులు -నాకెందరున్నను
నీవు లేక నేను - బ్రతుకలేనయ్యా
నీ కృపయే నాకు - ఆధారము ॥హల్లెలూయా॥

## 240

పః: నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును
ఏడాది దూడలనా వేలాది పొట్టేళ్ళనా (2)

1. వేలాది నదులంత విస్తార తైలము నీ కిచ్చినా చాలునా
గర్భఫలమైన నా జ్యేష్ట పుత్రుని - నీకిచ్చిన చాలునా ॥నీవు॥

2. మరణపాత్రుడనై యున్న నాకై - మరణించితివ సిల్వలో
కరుణ చూపి నీ జీవమార్గమున - నడిపించుమో యేసయ్య ॥నీవు॥

3. విరిగి నలిగిన బలియాగముగను - నా హృదయ మర్పింతును
రక్షణ పాత్రను చేబూని నిరతంబు - నిను వెంబడించెదను ॥నీవు॥

**241**

ప॥: నీవుంటే నాకుచాలు యేసయ్యా
నీ వెంటె నేను ఉంటానేసయ్యా

అ.ప: నీమాట చాలయ్య నీ చూపు చాలయ్య
నీ నీడ చాలయ్య నీతోడు చాలయ్య

1. ఎన్ని బాధలు ఉన్నను ఇబ్బందులైనను ఆ... ఆ...
ఎంత కష్టము వచ్చిని నిష్ఠురమైనను ॥నీ మాట॥

2. బ్రతుకు నావ పగిలిన కడలి పాలైనను ఆ.. ఆ..
అలలు ముంచి వేసిన ఆశలు అణగారిన ॥నీ మాట॥

3. ఆస్థులన్నీ పోయినా అనాథగా మిగిలినా.. ఆ.. ఆ..
ఆప్తులే విడనాడినా ఆరోగ్యం క్షీణించినా ॥నీ మాట॥

4. నీకు ఇలలో ఏదియు లేదు అసాధ్యము
నీదు కృపతో కాదేదియు నాకిల సమానము ॥నీ మాట॥

**242**

ప॥: నీవు నన్ను పరిశోధించి తెలుసుకున్నావు దేవా
నా నడకను నా పడకను పరిశీలించావు ప్రభువా
నాకు తలంపు పుట్టక మునుపే నీవు గ్రహించావు నా మనస్సు

1. నీదు ఆత్మ యొద్ద నుండి ఎక్కడికి పారిపోదున్
నీ సన్నిధిని విడిచి నేను ఎక్కడికి పరుగెత్తెదను
ఆ.. ఆ. పాతాళములో పండుకొనిన అక్కడ వున్నావు దేవా
ఆకాశమునకు నేనెక్కిన అక్కడ వున్నావు ప్రభువా ॥నీవు॥

2. నే పిండముగా తల్లిగర్భములో ఉండగ నను చూసినావు
నాకు కలిగిన ఎముకలన్ని మరుగై నీకుండ లేదు
ఆ.. ఆ.. నా బ్రతుకంత నీ గ్రంథములో ముద్రించబడినది దేవా
నీ తలంపులు నాకెంతో ప్రియములైనావి ప్రభువా ॥నీవు॥

**243**

పః: నీవు గాక నా కిలలో – ఎవరు లేరయ్య
జీవిత యాత్రలో – ఒంటరివై సాగివెళ్ళుచున్న
నీవే నాకున్న – ఆధారము.

1. అరణ్య యాత్రలో – ఒంటరిగా వెళ్ళుచున్న
మార్గము తెలియక – విలపించి ఏడుస్తున్నా
మార్గము నీవే – వెలుగు నీవే
నే ఉన్నానని అన్నావు – మార్గము నాకు చూపావు
నీవే...... వెలుగైన – నా మార్గము

2. నమ్మినవారు – నన్ను విడిచినారు
నా అనువారు – ఒక్కరైనా లేరే
స్నేహము నీవే బంధము నీవే
నిత్యము నాతో వున్నావు వీడని బంధమా యేసయ్యా
నీవే........ నాకున్న అతిశయము

3. కన్నీళ్లే నాకు అన్నపానములాయే
వేదనలే నాకు బంధుమిత్రులాయే
ఆదరణ నీవే ఓదార్పు నీవే
నా యెదుటే నీవు నిలిచావు నాకన్నీళ్ళన్ని తుడిచావు
నీవే............ నాకున్న నిరీక్షణ

4. భుజముపైన సిలువను ఎత్తుకొని
నాదు యాత్రలో సాగుచున్న యేసయ్య
నాతోడు నీవై బలపరిచినావు
భయములేదని అన్నావు గమ్యము నాకు చూపావు
నీవే......... పరమున చేర్చే నా మార్గము.

## 244

పు: నీవు చూడకుంటే – నన్నెవరు చూస్తారు
నీవు పిలువకుంటే – నన్నెవరు పిలుస్తారు
నన్ను చూచువాడవు – నన్ను పిలుచువాడవు
నీవే నా యేసయ్యా – నీవైపే చూస్తున్న

1. దోషములను లక్ష్యము చేస్తే – ఎవరు నిలువగలరయ్యా
నా దోషములన్నియు – నీకు తెలుసు యేసయ్య
క్షమించే వాడవైనా – శిక్షించే వాడవైనా
నీవే నా యేసయ్యా – నీ సన్నిధి చేరియున్న

2. ఎవరు నన్ను చూడరయ్య – ఎవరికి నేను ఇష్టము లేను
ఎవరు నన్ను పిలువరయ్య – ఎవరు నా పక్షము లేరు
నన్ను పిలుచు వాడవు ఇష్టపడువాడవు
నీ ప్రేమతో నన్ను – సహించే దేవుడవు

3. అందరు నా వారని – అందరిని నమ్మాను
గొప్పవారు పిలుస్తారని – వారివైపు చూశాను
ఎవరిని నమ్మాలి – ఎవరు లేరు యేసయ్య
నిన్నే నమ్మినానయ్య – నన్ను మరువకు యేసయ్య

4. ప్రేమించే వారు దూరాన నిలిచారు
చేరదీసే వారే – ద్వేషించుచున్నారు
ఎన్నినాళ్ళు ఉన్నను నన్ను మరువని దేవా
నాచేయి విడువని స్నేహితుడవు నీవయ్యా

5. నీదృష్టి లేనిదే క్షణం బ్రతుకులేను
నీ పలుకు లేనిదే నాబ్రతుకు లేదయ్యా
శాశ్వత ప్రేమతో ప్రేమించుచున్నావే
ఆశతో నీవైపే చూస్తున్నా యేసయ్య

**245**

పః: నీవెళ్లు స్థలములకు నీతోనే వచ్చెదను
జడియకుము – బెదరకుము ॥2॥

అ.ప: నీవు నాదాసుడవు – నేనిన్ను నిర్మించితిని ॥2॥
నీవెళ్ళు స్థలములకు నీతోనే వచ్చెదను
జడియకుము – బెదరకుము ॥2॥

1. జలములలో దాటివెళినపుడు – అగ్నిలో నడిచి వెళ్ళునపుడు
మునగక కాల్చక కాపాడి – నడిపించెదన్ నిన్ను సదాకాలము
నీవు నా దాసుడవు నేనిన్ను నిర్మించితిని

2. చెట్లులేని మెట్టలయందున్ – ఎండిన ఎడారుల యందున్
లోయలో – మధ్యలో నదులను – ప్రవహింపచేయు దేవుడను
నీవు నాదాసుడవు – నేనిన్ను నిర్మించితిని ॥2॥ ॥నీ॥

**246**

పః: నీవే చాలయ్యా – యేసు – నీవే చాలయ్యా (2)
నా జీవితానికి – నీవే మేలయ్యా
ప్రేమించువాడవు – పాలించువాడవు
క్షమియించు వాడవు – నీవే యేసయ్యా (2)
నా కన్నీటి లోయలో నను – లేవదీసిన

అ.ప: నీవే చాలయ్యా – యేసు నీవే మేలయ్యా (2)

1. ప్రేమించువారు లేక పక్షినైతిని
దరిచేర్చేవారు లేక దూరమైతిని
క్షమించేవారు లేక దోషినైతిని
పాప పరిహారము కోరి నిన్ను చేరితి
నా పాపాన్ని నీ ఓర్చి నను మనిషి చేసిన ॥నీవే॥

2. నేను పుట్టకముందే నీవు – నన్ను చూచితివి
రూపించ బడకముందే – నన్ను ఎరిగితివి

పిండముగా ఉన్నప్పుడే – నన్ను ఏర్పరచితివి
ఏ అర్హత లేకున్నా – నన్ను ప్రేమించితివి
నీ కల్వరి ప్రేమతో – నన్ను గెలుచుకొన్నట్టి ॥నీవే॥

**247**

పః: నీవే చాలయ్యా – నీవుంటే మేలయ్యా (2) యేసయ్యా
నీవెంటే నేనుంటా – నాకంతా నీవేగా (2)

అ.ప: యేసయ్యా – నా యేసయ్యా – హల్లెలూయ హల్లేలూయ (2)

1. పాపుల రక్షకుడా – పరిశుద్ధ దేవుడా (2)
ప్రార్థన విన్నవాడా – పరలోకమిచ్చు దైవమా (2) ॥యే॥

2. మహిమ స్వరూపుడా – మమ్మేలే దేవుడా (2)
మోడైన నా బ్రతుకు – చిగురింపజేసిన దైవమా (2) ॥యే॥

3. పునరుత్థానుడా – ప్రభుయేసు దేవుడా (2)
పూజ్యనీయుడా – మా పూజలందుకో (2) ॥యే॥

**248**

పః: నీవైపే చూస్తున్నా నీవు నన్ను చూడాలని
నీ ధ్యానము చేస్తున్న – నీ వలనే మారాలని
నీ చిత్తము నా యెడల – జరిగించాలని
నీ ప్రేమ నాలోన – ప్రవహించాలని

1. వీచే గాలులలో – నీ మాటలు విన్నానే
కురిసే జల్లులలో – నీ ప్రేమను పొందానే
నీ ప్రేమా నా హృదిలోన – కురిసే యేసయ్య
మోడైన నా జీవితము – ఫలియించేనయ్య
అనురాగము ఆనందము – నాలోనే వుండాలని

2. ఎవరిని చూడను – నాకు ఎవరు లేరయ్య
ఎవరిని చూచిన నిరాశే కలదయ్య
నిన్ను చూచే భాగ్యము – నాకు కావాలి

నీ వలనే మారుటకు – సహనము కావాలి
నాలోన నీవుంటే – నీ వలనే నే మారానా

3. ఎవరు లేనిది ఈ ఒంటరి జీవితము
(మరి) ఎవరికి కానిది – ఈ దీన జీవితము
నాలోన నీవుంటే – నా కంతే చాలయ్యా
నా బ్రతుకంత – నీతోనే వుంటాయేసయ్యా
ఏనాడు విడిపోని – నా బంధము నీవేనని

4. గానము నీవని – నా ప్రాణము నీవని
నా మదిలో మెదిలే – స్వరాగము నీవని
నిన్ను తలచే ప్రతిక్షణము – పల్లవి ఆయెనే
నా హృదయము స్పందించగా – పాటగా మారెనే
నా చరణము నీవని – నిరతంబు నిన్ను పాడనా

5. అమ్మవు నీవని – నే నిన్నే చేరితిని
మా నాన్నవు నీవని – నీ ప్రేమను కోరితిని
మా అమ్మ నాన్నవు – నీవే యేసయ్యా
ప్రతిక్షణము నన్ను – చూచే కాపరి నివయ్యా
నా బ్రతుకు నీతోనే – తుది వరకు సాగాలని

## 249

ప॥: నీ స్వరము వినిపించు ప్రభువా – నీ దాసుడాలకించున్
నీ వాక్యమును నేర్పించు – దాని యందు నడచునట్లు నీతో

1. ఉదయమునే లేచి నీ స్వరము వినుట – నాకు ఎంతో మధురము
దినమంతటి కొరకు నను సిద్ధపరచు – రక్షించు ఆపదల నుండి ॥నీ॥

2. నీ వాక్యము చదివి నీ స్వరము వినుచు – నేను సరిజేసికొందు
నీమార్గములో నడచునట్లుగా – నేర్పించుము ఎల్లప్పుడు ॥నీ॥

3. భయ భీతులలో తుఫానులలో – నీ స్వరము వినిపించుము
అభయము నిమ్ము ఓ గొప్ప దేవా – ధైర్యపరచుము నన్ను ॥నీ॥

4. నాతో మాట్లాడు స్పష్టముగా ప్రభువా – నీ స్వరము నా కొరకే
నీతో మనుష్యులతో సరిజేసికొందు – నీ దివ్య వాక్యము ద్వారా ॥నీ॥
5. నీ వాక్యము అగ్ని సుత్తె వంటిది – అది రెండంచులు గల ఖడ్గం
నీ వాక్యమేగా అద్భుత అద్దం – నిజ స్వరూపమును చూపించున్ ॥నీ॥
6. నేర్చుకొన్నాను నా శ్రమల ద్వారా – నీ వాక్యమును ఎంతో
నన్నుంచుము ప్రభువా నీ విశ్వాస్యతలో – నీ యందు నిలచునట్లుగా ॥నీ॥
7. నా హృదయములోని చెడు తలంపులను – ఛేదించు నీ వాక్యము
నీ రూపమునకు మార్చును నన్ను – నీదు మహిమ కొరకేగా ॥నీ॥

**250**

ప॥: నూతన యెరూషలేము – పట్టణము
పెండ్లికై – అలంకరింపబడుచున్నది.
1. దైవ నివాసము మనుషులతో – కూడ ఉన్నది
వారాయనకు – ప్రజలై యుందురు
ఆనంద – ఆనంద – ఆనందమే ॥నూతన॥
2. ఆదియు నేనే – అంతయు నేనై యున్నాను
దుఃఖము లేదు – మరణము లేదు
ఆనంద – ఆనంద – ఆనందమే ॥నూతన॥
3. అసహ్యమైనది – నిషిద్ధమైనది చేయువారు
ఎవ్వరు దానిలో – లేనే లేరు
ఆనంద – ఆనంద – ఆనందమే ॥నూతన॥
4. దేవుని దాసులు – ఆయనను సేవించుచు
ముఖ దర్శనము – చేయుచునుందురు
ఆనంద – ఆనంద – ఆనందమే ॥నూతన॥
5. సీయోనులో – గొఱ్ఱెపిల్లయే మూలరాయి
సీయోన్ పర్వతం – మీదయు ఆయనే

ఆనంద - ఆనంద - ఆనందమే ॥నూతన॥

**251**

పు॥: నేను పాడుచు స్తుతి గానమే చేసెద
నా ఆత్మలో ప్రహర్షించి
నా ప్రభువా నిన్ను నేను ఆరాధించెదా ॥2॥

1. శ్రమల గల ఆకోరు లోయను
నిరిక్షణా ద్వారముగా మార్చి నందున ॥2॥
నా బంధకాలు అన్నిటిని తెంచినందున
రెండంతల మేలుతో నింపినందున ॥2॥ ॥నేను॥

2. కన్నీళ్ళ బాకా లోయను
దీవెనల వర్షముతో నింపినందున ॥2॥
నీ అభిషేక వర్షముతో తడిపినందున
ఫల భరితముగా నన్ను మార్చినందున ॥2॥ ॥నేను॥

3. భయపరచె ఏలాలోయను
విజయధ్వనులుగా నీవు మార్చినందున ॥2॥
నిత్యమైన వాత్సల్యము చూపినందున
కృప వెంబడి కృపతో నను నింపినందున ॥2॥ ॥నేను॥

**252**

పు॥: నేను వెళ్లే మార్గము నాయేసుకే తెలియును
శోధింపబడిన మీదట నేను సువర్ణమై మారెదను
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
ఆమేన్, హల్లెలూయ (2)

1. కడలేని కడలి తీరము - యెడమాయె కడకు నా బ్రతుకున
గురిలేని తరుణాన వెరువగా-నా దరినే నిలిచేవా నా ప్రభూ ॥నేను॥
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ఆమేన్,

2. జలములలో పడి నేను వెళ్ళినా - అవి నా మీద పారవు

అగ్నిలో నేను నడిచినా – జ్వాలలు నను కాల్చవు
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ఆమేన్, ॥నేను॥

3. విశ్వాస నావ సాగుచూ – పయనించు సమయాన నా ప్రభు
సాతాను సుడిగాలి రేపగా – నా యెదుటే నిలచేవా నా ప్రభూ
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ఆమేన్, ॥నేను॥

## 253

పః: నేను కూడ ఉన్నానయ్యా – నన్ను వాడుకో యేసయ్యా
పనికి రాని పాత్రనని – పారవేయకు యేసయ్యా

1. జ్ఞానమేమి లేదు కాని – నీ సేవ చేయ – ఆశ ఉన్నది
నీవేనా – జ్ఞానమని – నీ సేవ చేయ వచ్చినానయ్యా

2. ఘనతలొద్దు – మెప్పులొద్దు – ధనము నాకు వద్దే వద్దు
నీవే నాకు ఉంటే చాలు – నాబ్రతుకులోనా ఎంతోమేలు

3. రాళ్ళతో నన్ను కొట్టిన గాని – రక్తము కారిన మరువలేనయా
ఊపిరి నాలోన ఉన్నంత వరకు నీ సేవలో నేను – సాగెపోదునయా

4. మోషే యెహోషువను పిలిచావు ఏలియా ఎలిషాను నిలిపావు
పేతురు యోహాను యాకోబులను అభిషేకించి వాడుకున్నావు

5. జీవ జలముల ఊటవయ్యా – జీవ నదిగా నాలో ఉండయ్యా
నేను వెళ్ళు స్థలముల యందు – నా ప్రజలను రక్షించుమయ్యా

6. విద్యలేని పామరులను – అపోస్తులుగా పంపించావయ్యా
ఈ తరమున మేమున్నామయ్యా – మమ్ము ఆత్మతో నింపి వాడుకొనుమయ్యా

7. సిలువనెత్తుకొని – నేను – నీ సాక్షిగానే – సాగెదనయ్యా
బ్రతుకుటయైతే – నీ కోసమే – చావైతే ఎంతో – లాభము

## 254

పః: నేనెందుకని – నీ సొత్తుగా మారితిని?
యేసయ్యా నీ రక్తముచే – కడుగబడినందున
నీ అనాది ప్రణాళికలో – హర్షించెను నా హృదయసీమ ॥నేనె॥

1. నీ పరిచర్యను తుదముట్టించుటే – నా నియమమాయెనే
నీ సన్నిధిలో నే పొందుకోరి – నీ స్నేహితుడనైతినే
ఆహా! నాధన్యత, ఓహో! నా భాగ్యము – ఏమని వివరింతును ॥నేనె॥

2. నీ శ్రమలలో – పాలొందుటయే – నా దర్శనమాయెనే
నా తనువందున – శ్రమలుసహించి – నీ వారసుడనైతినే
ఆహా! నాధన్యత, ఓహో! నా భాగ్యము – ఏమని వివరింతును ॥నేనె॥

3. నీలో నేనుండుటే – నాలో నీవుండుటే – నా ఆత్మీయ అనుభవమే
పరిశుద్ధాత్ముని అభిషేకముతో – నే పరిపూర్ణత చెందెద
ఆహా! నాధన్యత, ఓహో! నా భాగ్యము – ఏమని వివరింతును ॥నేనె॥

## 255

ప॥: నేనేమైనా ప్రభువా – నిన్నేస్తుతిస్తాను
నాకేమున్నా ప్రభువా – నీకే అర్పిస్తాను
నేనేమైయున్నానో – నీ దయవలనేనయ్యా
నాకున్నవన్నియూ – నీ విచ్చినవేనయ్యా

1. లేక లేక వృద్ధాప్యమందు ఏకైక కుమారుని ఇచ్చినది నీవే
ఇచ్చిన నీవే బలికోరగా తెచ్చినీకు
అర్పించిన – అబ్రహాములా ॥నే॥

2. శరీరము కుళ్ళి కృశించినా – నాయన్నవారే వెలివేసిన
ఆప్తులంతా శత్రువులైనా – అంతము
వరకు సహించిన – ఆయోబులా ॥నే॥

3. నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే – చావైనా
అది నాకెంతో మేలు ఇదిగో నేను ఉన్నానయ్యా
దయతో నన్నుగైకొనుమయా ॥నే॥

## 256

ప॥: నే సాగెద ఏసుని మార్గములో
నే పాడెద హోసన్న, హోసన్నని – హోసన్న ఏసన్న ॥నే సాగెద॥

1. కష్టనష్టములు నన్ను చుట్టుముట్టినా
దుఖవ్యాధులు నన్ను బాధించిన ॥నే సాగెద॥

2. తల్లిదండ్రులు నన్ను విడిచిపెట్టిన
బంధుమిత్రులు నన్ను ద్వేషించిన ॥నే సాగెద॥

3. ఈ లోక శ్రమలో నన్నేమియును
విశ్వాసజీవితంలో సాగెదను ॥నే సాగెద॥

## 257

ప॥: నే సాగెద యేసునితో – నా జీవిత కాలమంత

1. యేసుతో నడిచెద యేసుతో గడిపెద
పరమున చేరగా నే వెళ్ళెద
హనోకు వలె సాగెద ఆ... ఆ...

2. లోకపు శ్రమలు నన్నెదిరించినను
కఠినులు రాళ్ళతో హింసించినా
స్తెఫను వలె సాగెద ఆ... ఆ...

3. వెనుక శత్రువులు వెంటాడినను
ముందు సముద్రము ఎదురొచ్చినా
మోషేవలె సాగెదా ఆ... ఆ...

4. తల్లియే మరచిన తండ్రియే విడిచిన
బంధువులే నన్ను వెలివేసినా
బలవంతునితో సాగెదా ఆ... ఆ...

5. బ్రతుకుట క్రీస్తే చావైతే మేలే
క్రీస్తుకే హతసాక్షిగా మారిన
పౌలు వలె సాగెదా ఆ... ఆ...

## 258

ప॥: పరమ కుమ్మరి యేసునాథుని కరములతో చేయబడిన
బొమ్మను నేను మట్టి బొమ్మను నేను

గళమునెత్తి పాడెద శరణమని వేడెదా

1. నా కాలు జారానని నేననుకొనగా
తన కృపను చూపి నన్ను బలపరిచెను
నా అంతరంగమే దుఃఖించగా
నెమ్మది కలుగజేసి ఆదరించెను ॥పరమ॥

2. నా ప్రాణము మట్టికి చేరువవ్వగా
తన వాక్యముతో నన్ను బ్రతికించెను
వ్యర్థమైన వాటివైపు నేను తిరుగగా
మార్గములో నిలిపి నన్ను నడిపించెను ॥పరమ॥

3. ప్రభు కార్యములను బట్టి స్తుతియింతును
ఘనత ప్రభావమును బట్టి కీర్తింతును
పరిశుద్ధ ఆలయముగా నేనుందును
ప్రతి దినము మరువక ప్రార్థింతును ॥పరమ॥

**259**

ప॥: పరమ కుమ్మరీ నాయేసయ్యా
నీచేతిలో మట్టి పాత్రను నేను
విడువకు దేవా – నన్ను మరువకు ప్రభువా
నీతోటలో నన్ను నాటుము ప్రభువా ॥ 2 ॥

1. తల్లి గర్భమున పాపిని దేవా
నాపాప భారమును క్షమియించరావా
ఎంత వెతికినా ధరన లేదయ్యా
నీ వుండగా నాకు దిగులేలనయ్యా ॥పరమ॥

2. నిజమైన ద్రాక్ష తీగవు నీవే
నీకు అంటు కట్టబడి నేనుండెదను
నీకు వేరుగా త్రోసివేయకు దేవా
నీటికాలువ యోరున నాటుము ప్రభువా ॥పరమ॥

3. నీ నీతిరక్తమే నా(బతుకు బాటగా
నీవు చాపిన రెక్కలే నాపాప త్యాగమా
మరువలేము దేవా నీజ్ఞాపకాలు
విడువలేము (ప్రభువా నీ అడుగు జాడలు ॥పరమ॥

**260**

1. పరమ జీవము నాకు నివ్వ – తిరిగి లేచెను నాతో నుండ
నిరంతరము నడిపించుము – మరల వచ్చి యేసు కొనిపోవును
ప॥: యేసు చాలును యేసు చాలును – ఏ సమయమైన ఏ స్థితికైన
నా జీవితములో – యేసు చాలును
2. సాతాను శోధన అధికమైన – సొమ్మసిల్లక సాగి వెళ్ళెదను
లోకము శరీరము లాగినను – లోబడక నేను వెళ్ళెదను ॥యేసు॥
3. పచ్చిక బయలులో పరుండజేయున్ – శాంతిజలము చెంత నడిపించును
అనిశము (ప్రాణము తృప్తిపరచున్ – మరణలోయలో నన్ను కాపాడును
॥యేసు॥
4. నరులెల్లరు నన్ను విడిచినను – శరీరము (కుళ్లి కృశించినను
హరించినన్ నా అశ్వర్యము – నిరోధివలె నన్ను విడిచినను ॥యేసు॥

**261**

ప॥: పరవాసినినే జగమున (ప్రభువా నడుచుచున్నాను నీ దారిన్
నా గురి నీవే నా(ప్రభువా – నీ దరి నే చేరెదను – నేను
1. లోకమంతా నాదని యెంచి – బంధుమి(త్రులె (ప్రియులనుకొంటి
అంతయు మోసమేగా – వ్యర్థము సర్వమును ఇలలో – ఇలలో॥పర॥
2. ధన సంపదలు గౌరవములు – దహించిపోవును ఈ లోకములో
పాపము నిండె జగములో –శాపము చేకూర్చుకొనె–లోకము ॥పర॥
3. తెలుపుము నా అంతము నాకు – తెలుపుము నా ఆయువు ఎంతో
తెలుపుము యెంత అల్పుడనో – విరిగి నలిగియున్నాను–నేను ॥పర॥
4. ఆ దినము (ప్రభు గుర్తెరిగితిని – నీ రక్తముచే మార్చబడితిని

క్షమాపణా పొందితిననగా–మహదానందము కలిగే – నాలో ॥పర॥

5. యాత్రికుడనే నీ లోకములో – సిలువ మోయుచు సాగెద నిలలో
అమూల్యమైన ధనముగా – పొందితి నిను ఏసునే ॥పర॥

6. నా నేత్రములు మూయబడగా – నాదు యాత్ర ముగియునిలలో
చేరుదున్ పరలోక దేశము–నాదు గానము ఇదియె–నిత్యము ॥పర॥

## 262

ప॥: పరుగిడు పందెమందు ప్రభువు తోడనూ
చూడకూ వెనుకకూ చింతతోడనూ
బేతేలు వాసమా – ప్రభుతో వసింపుమా
ప్రభు నియమమందు నిలచి నీవు పోరుసల్పుమా ॥బేతేలు॥

1. చులకని భక్తికి నీలో చోటు నివ్వకూ – మరి క్రీస్తు సిలువ
శ్రమను నీవు దాట వేయకూ
ఉపవాసంబులతోనూ – జాగరణంబులతోనూ
రాత్రంతయు నిలచి ప్రభువు జయము నొందెను ॥బేతేలు॥

2. అటు ఇటు దొరిలిడె మనసును పారద్రోలుమా – ఆదిపందెమందు
నీదు గురిని పాడుచేయును
బహుమానము నొందుటకునూ – పరిశుద్ధత నొందుటకునూ
ప్రతి దినమూ ప్రభుని సిలువ నీవు మోయుయా ॥బేతేలు॥

3. కరవుతోడ రాజు మిగుల కలత చెందగా గోనెపట్ట కట్టి ప్రభుని
మేలు పొందెనూ
అన్న పానములను వీడి – ఉపవాసము ప్రతిష్టింప
మూడు దినములకు ఎస్తేరు మోదమొందెనూ ॥బేతేలు॥

4. కరవు చీడ కలతలకు హేతువడుగగా – ప్రతి దినమును
ప్రతిష్టించుమనుచు పలికెనూ –
విరిగిన హృదయముతోనూ – పాపపు గ్రహింపుతోనూ
మేలు చేయు దేవుని సహాయమొందుమా ॥బేతులు॥

5. భక్తి హీనులతో నీవు పొందుగోరకూ – ప్రభు నియమమందు
నిలచియున్న వారి వీడకూ
తగిన సిద్ధపాటుతోనూ – తగిన ప్రార్థనాత్మతోనూ
ప్రభు సంస్కారము నొందీ – బలము నొందుమా ॥బేతేలు॥

**263**

ప॥: పరిశుద్ధ – పరిశుద్ధ ప్రభువా –
వరదూతలైననిన్ – వర్ణింపగలరా

1. పరిశుద్ధ జనకుడ – పరమాత్మరూపుడ –
నిరుపమ బలబుద్ధి – నీతి ప్రభావా ॥పరిశు॥

2. పరిశుద్ధ తనయుడ – నరరూపధారుడ
నరులను రక్షించు కరుణాసముద్రా ॥పరిశు॥

3. పరిశుద్ధమగు నాత్మ – వరములిడు నాత్మ –
పరమానంద ప్రేమ – భక్తులకిడుమా ॥పరిశు॥

4. జనకకుమారాత్మలను – నేకదేవా –
ఘమహిమ చెల్లును – దసర నిత్యమునగా ॥పరిశు॥

**264**

ప॥: పరిశుద్ధాత్ముడా – యేసు పంపిన వాడవు నీవేగా ॥2॥
సర్వాంతర్యామి సత్యస్వరూపి – ఇపుడే దిగిరమ్మయ్యా–నీ ॥2॥

అ.ప: నాలో నీవు నీలో నేను–కలసి ఉండాలయ్యా–మనము ॥2॥

1. యేసుని చూడాలని యేసులాగా ఉండాలని–నా ఆశయ్యా ॥2॥
నన్ను యేసులాగా మార్చుటకు పంపబడినవాడా
ఇపుడే దిగిరమ్మయ్యా–నీవిప్పుడే ॥2॥ ॥నాలో॥ ॥పరి॥

2. తండ్రిని చూడాలని తండ్రిచిత్తము చేయాలని–నా ఆశయ్యా ॥2॥
నాలో తండ్రి చిత్తము చేయుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా–నీవిప్పుడే ॥2॥ ॥నాలో॥ ॥పరి॥

3. నీతోనే ఉండాలని నీతోనే సాగాలని–నా ఆశయ్యా ॥2॥

నీతో సదాకాలము ఉండుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా-నీవిప్పుడే ॥2॥ ॥నాలో॥ ॥పరి॥

4. సత్యం నాకు తెలియాలని సత్యంలోనే నడువాలని - నా ఆశయ్యా
సర్వసత్యంలోకి నడుపుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా-నీవిప్పుడే ॥2॥ ॥నాలో॥ ॥పరి॥

## 265

ప॥: పండిన ఫలములు - కోయువారు లేరు
పండిన ఫలములు - రాలుచున్నవి 2 సార్లు
కోత అధికము - మనిషే లేడు
అదిగో మనుష్యుడు - ఏడ్చుచుండెన్ 2 సార్లు

1. ప్రభువలె మాట్లాడు - నాలుకలేదు
ప్రభువలె నడుచునట్టి - కాళ్ళు లేవు
ఎంచలేనట్టి - మనుష్యస్వరము
నీయొక్క చెవిలో - ధ్వనించలేదా 2 సార్లు ॥పండిన॥

2. ఆత్మీయ రక్షణ - పొందనివారు
వేలకొలదిగా - నశించుచుండె
తెరచిన ద్వారములో నిలచి
పిలచిన స్వరమును - వినలేదా! 2 సార్లు ॥పండిన॥

3. ప్రభువాక్యం - అంగీకరించు
ఆత్మీదర్శనము - చూచెదవు
త్వరితముగా వెళ్ళి - సేవచేయుము
పండిన ఫలములు - చూచెదవు 2 సార్లు ॥పండిన॥

4. దేవుని సేవలో - బాధ్యతగలిగిన
నీవు భాగము -పొందెదవు
దేవుడు నాటిన - తోటలో
చివరి వరకు నీవు - ఫలించెదవు 2 సార్లు ॥పండిన॥

## 266

ప॥: ప్రభు ప్రేమ నీమీద ప్రసరించెనే
ప్రియా సంఘమా – కనుతెరువుమా
బలిదానమైన క్రీస్తేసు నాకు మారుగా – ప్రభు తనువైతివే ॥ప్రియా॥

1. పరలోక జనకుని సర్వాధికారము – సహవారసత్వం నాకివ్వగా
పరిపాలనా వరము పోగొట్టుకొనక – భువినేలే ప్రభు
ప్రేమచూపించగా ॥ప్రియా॥

2. నిష్కపటమైన తన ప్రేమను సంపూర్ణముగ నీయ వెనుదీసెనా
దక్కించుకొనలేక – దుఃఖించనేల
పడియున్న నీస్థితిని పరికించుమా ॥ప్రియా॥

3. పరలోక రాణిగ నిను కోరెను – ప్రియమార తన రూపు నీకొసగెను
శుద్ధాత్మ పరిశుద్ధ పరిచర్యలో – పరిపూర్ణ
సౌందర్యమును పొందుమా ॥ప్రియా॥

## 267

ప॥: ప్రభుయేసు నా రక్షకా – నొసగు కన్నులు నాకు నిరతము
నే నిను జూడ (2) అల్ఫయు నీవే ఓ మేగయునీవే ॥ప్రభు॥

1. ప్రియుడైన యెహాను – పత్మానులో, ప్రియమైన యేసుని
స్వరూపము – ప్రియమార జూచి – బహుధన్యుడయ్యె ప్రియ
ప్రభు – నిను జూడనిమ్ము ॥ప్రభు॥

2. లెక్కలేని మార్లు పడిపోతిని – దిక్కులేనివాడ నేనైతిని
చక్కజేసి – నా నేత్రాలుదెరచి – గ్రక్కున – నిన్ను జూడనిమ్ము॥ప్రభు॥

3. ఎరిగి ఎరిగి నే చెడిపోతిని – యేసునీగాయము – రేపితిని మోస
పోతిని నే దృష్టి తొలగితి – దాసుడనిను – జూడనిమ్ము ॥ప్రభు॥

4. ఎందరేసునివైపు – చూచెదరో – పొందెదరు వెల్గుముఖమున
సందియంబులేక – సంతోషించుచు – ముందుకు పరిగెత్తెదరు॥ప్రభు॥

5. విశ్వాసకర్తా – ఏ యేసుప్రభూ – కొనసాగించువాడయేసు ప్రభూ

వినయముతోనే – నీవైపు జూచుచు – విసుకక పరుగెత్తనేర్పు ॥ప్రభు॥

6. కంటికి కనబడనీ వెన్నియో – చెవికి వినదని వెన్నియో
హృదయగోచరము – కాని వెన్నియో – సిద్ధపరచితివా నీకై ॥ప్రభు॥

7. లోక భోగాలపై – నా నేత్రాలు సోకకుండునట్లు కృప
జూపుము నీమహిమ దివ్య – స్వరూపమును – నిండార నను
జూడనిమ్ము ॥ప్రభు॥

**268**

ప॥: ప్రభు యేసు మనతో నుండగా
భయమేల మన కిలలో
ప్రభు బాటలో పయనించుచు
పరలోక మేగుదమా

1. నిజమైన దేవుడవు – యుగయుగముల దేవుడవు
జీవము గల దేవుడు – సృష్టంతము నీదే ప్రభూ ॥ప్రభూ॥

2. మా దుఃఖ సమయంలో – ఓదార్పు నీవె ప్రభు
మా చీకటి బ్రతుకులలో మా వెలుగువు నీవె ప్రభూ ॥ప్రభూ॥

3. ఈ పాపలోకములో ఈ అంత్య దినములలో
నీ కాపుదల లేక – జీవించుట కష్టమిల ॥ప్రభూ॥

4. మా ప్రార్థన వినుమా – మా ఆర్తధ్వని వినుమా
మా పాపములన్నింటిని – క్షమియించుము ఓ దేవా ॥ప్రభూ॥

5. నీ స్వరము వినబడగా – మా మనసేపొంగెనుగా
మా హృది లోకిపుడే – రారమ్ము ఓ ప్రభువా ॥ప్రభూ॥

**269**

ప॥: ప్రభువా నీలో జీవించుట – కృపాబాహుళ్యమే
నా యెడ కృపాబాహుళ్యమే

1. సంగీతములాయో –పెనుతుఫాను లన్నియు
సమసిపోవునే – నీ నామస్మరణలో

సంతసమొందె – నా మది మెంతో ॥ప్రభు॥

2. పాపనియమమును – బహుదూరముగా చేసి
పావన ఆత్మతో – పరిపూర్ణమై
పాదపద్మము హత్తుకొనెదను ॥ప్రభు॥

3. నీలో దాగినది – కృప సర్వోన్నతముగా
నీలో నిలిచి – కృపలనుభవించి
నీతోనే యుగ – యుగములు నిల్చెద ॥ప్రభు॥

4. నూతన వధువైన – శుద్ధ వస్త్రములు ధరించి
నూతనమైన – శుభకాంక్షలతో
నూతన షాలేమై – సిద్ధమౌదు నీకై ॥ప్రభు॥

**270**

ప॥: ప్రభువా కాచితివి ఇంతకాలం
చావైనా బ్రతుకైనా నీ కొరకే దేవా
నీ సాక్షిగా నేను జీవింతునయ్యా

1. కోరి వలచావు నా బ్రతుకు – మలచావయ్యా
మరణ ఛాయలన్నిటిని – విరిచావయ్యా
నన్ను తలచావులే – మరి పిలిచావులే
అరచేతుల్లో నను –చెక్కుకున్నావులే ॥ప్రభువా॥

2. నిలువెల్ల ఘోరపు – విషమేనయ్యా
మనిషిగా పుట్టిన – సర్పాన్నయ్యా
పాపము కడిగావులే – విషము విరిచావులే
నను మనిషిగా ఇల నీవు – నిలిపావులే ॥ప్రభువా॥

3. బాధలు బాపితివి – నీవేనయ్యా
కన్నీరు తుడిచితివి – నీవేనయ్యా
నన్ను దీవించితివి – నన్ను పోషించితివి
నీ కౌగిలిలో నను – దాచుకున్నావులే ॥ప్రభువా॥

**271**

పః: ప్రభువా తరతరముల నుండి – మాకు నివాసస్థలము నీవే
యుగ యుగములకును నీవే మా దేవుడవు, దేవుడవు, దేవుడవు, దేవుడవు,

2. పర్వతములు పుట్టక మునుపు – భూమిని లోకమును, నీవు
పుట్టింపక మునుపే, నీవు – వున్నావు, వున్నావు, వున్నావు, వున్నావు

3. నరపుత్రుల మంటికి మార్చి – తిరిగి రండని సెలవిచ్చెదవు
వేయి సంవత్సరములు నీకు – జామువలె, జామువలె, జామువలె,
జామువలె

4. నీదు దృష్టికి వేయి ఏండ్లు – గతించిన నిన్నటివలె నున్నవి
రాత్రి యందొక జాముకు సమముగ – నున్నవి, వున్నవి, వున్నవి,
వున్నవి

5. నీవు వారిని పారగొట్టగ – వరద చేతనైన రీతి
గడ్డివలె చిగిరించి వాడి పోయెదరు, పోయెదరు, పోయెదరు, పోయెదరు

6. ప్రొద్దుట మొలిచి చిగిరించును – సాయంత్రమున కోయబడును
వాడబారును నీకోపముచే – క్షీణించున్, క్షీణించున్, క్షీణించున్, క్షీణించున్

7. నీదు కోపమువలన మేము – క్షీణించుచున్నాము దేవా
నీ యుగ్రతను బట్టి దిగులు – పొందెదము, పొందెదము, పొందెదము,
పొందెదము

**272**

పః: ప్రభువా నా ఆశ తీర్చవా – ఎక్కలేని
ఎత్తైన కొండకు నన్ను ఎక్కించవా ॥2॥

1) ఆత్మీయతలో అభివృద్ధిని పొంది
ఆ రూపాంతర కొండపై నిలవాలని ॥2॥
జనులందరు నాలో నిను చూడాలని
నీకోరిక నాలో తీరాలని ॥2॥ ॥ప్రభువా॥

2) నీపరిచర్యలో అభివృద్ధిని పొంది

కడవరకు నీకృపలో నిలవాలని ॥2॥
ప్రతిచోట నీ ప్రేమను చాటాలని
ప్రతిమనిషిని నీయెదుటే నిలపాలని ॥2॥ ప్రభువా॥

3) పరిశుద్ధతలో పరిపూర్ణత చెంది
ఆ సీయోను కొండపై నిలవాలని ॥2॥
నీ ప్రత్యక్షతలో నిను చూడాలని
నేను కూడా నీవలే మారాలని ॥2॥ ॥ప్రభువా॥

## 273

ప॥: ప్రభువా నీవే నాకు ముద్దు ఓ ప్రభువా నీవే నాకు ముద్దు
లోకములోనిది ఏది వద్దు (2)

1. నాశనకరమగు గుంటలో నుండి జిగటగల దొంగ ఊబిలో నుండి
నీవే నన్ను పైకెత్తితివి నాపాదములను బండపై నిలిపి
నా అడుగుల్ స్థిరపరచి నడుపుచున్న ఓ నా ॥ఓ ప్రభువా॥

2. కష్టానష్టము లెన్నోచ్చినను వ్యాధులు బాదలు ఏ మొచ్చినమా
వింతగ నీవే నను రక్షించి చెలికాడవై నాచెంతను నిలిచి
చింతలన్నీ తీర్చిన నా సొంత రక్షకా ॥ఓ ప్ర॥

3. అన్నలు తమ్ములు పుత్రులు మిత్రులు తల్లీతండ్రులు మరి ఎవరైనా
ఉన్నా పోయిన మరి ఏమైనా మారని మరువని ప్రేమ నాకుండగా
కదలనూ వదలనూ నీ పాదములన్ ॥ఓ ప్ర॥

4. మానవ మెప్పును మనసైన బెట్టక మదిలో గదిలో ఏమనుకున్నా
మంచి వాడని మెచ్చుకున్నా మోసగాడని నొచ్చుకున్నా
ఓర్పుతో తీర్పు వరకు కనిపెట్టి యుండెదన్ ॥ఓ ప్ర॥

## 274

ప॥: పాదాలు నే కడగనా ఏసు పాదాలు నే కడగనా
కన్నీటితో కడిగి పన్నీరు పూయనా
నన్నేలు స్వామికి నా జీవ నాధునికి ॥పాదాలు॥

1. నా పాప భారాన్ని మోసేందుకు ప్రభువు
నా కొరకు సిలువపై మరణించెను
నరకాన్ని నుండి నన్ను రక్షించెను
పరలోక సుఖములు నా కిచ్చెను ॥పాదాలు॥

2. పాపాల సుడిగాలి పాలైతిని కడకు
శాపాల సముద్రములో పడిపోతిని
నను తాను రక్షించి దరిజేర్చెను
నూతన జీవము నా కిచ్చెను ॥పాదాలు॥

**275**

ప॥: పావురమా సంఘముపై వ్రాలుమిదే జ్వాలలుగా
హల్లెలూయా - హల్లెలూయా ॥పావు॥

1. తొలకరి వానలు కురిసే - ఫలభరితంబై వెలసే
కడవరి చినుకుల పడగా పొలములో - ఫలియించెను దీవెనలే
॥2॥ ॥పావు॥

2. అభిషేకాలంకృతమై అపవాదిని కూల్చెదవే
సభకే జయము ఉబికే జీవం - ప్రబలెను ప్రతి హృదయములో ॥పావు॥

3. కనుతెరచే నీ కనులే - వినజేసే నీ చెవులే
నను తాకెను నాతనువే - వశమై నిను చూపును లోకములో ॥పావు॥

4. బలహీనతలో బలమా - బహుమానములో మహిమా
వెలిగేవరమా ఓ పావురమా - దిగిరా దిగిరా త్వరగా ॥పావు॥

**276**

ప॥: ప్రార్థన వినెడి పావనుడా - ప్రార్థన మాకు నేర్పుమయా ॥ప్రా॥

1. శ్రేష్టమైన భావముగూర్చి - శిష్యబృందమునకు నేర్పించి
పరముడ నిను - ప్రణుతించెద - ప్రియముగ పరలోక
ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

2. పరమ దేవుడవని తెలిసి - కరములెత్తి జంటగ మోడ్చి

శిరమును వంచి-సరిగను వేడిన సుంకరి ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

3. దినములోన చేసిన సేవ - దైవచిత్తమునకు పరిపోవు
దీనుడవయ్యె ఒంటిగ కొండను - చేసిన ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

4. శ్రమలు యేసువా చుట్టుకొని - శత్రుమూక నిను బట్టగను
శాంతముతో- శరణని వేడిన- గెత్సెమనె ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

## 277

ప॥: ప్రార్థన - యేసుని సందర్శన - పరమ తండ్రితో సంభాషణ

1. కరములెత్తి ప్రార్థించగా - పరమతండ్రి కౌగిలించును
స్వరములెత్తి ప్రార్థించగా - మధుర స్వరముతో మాట్లాడును ॥ప్రా॥

2. తండ్రీ - అనినే పిలువగా - తనయుడా అని తాబల్కును
ఆదుకొనును అన్ని వేళలా - కన్నీరంతయు తుడచివేయును ॥ప్రా॥

3. మోకరించి ప్రార్థించగా - సమీపముగా వేం చేయును
మనవులెల్ల మన్నించును - మహిమతో నలంకరించును ॥ప్రా॥

4. కుటుంబముతో ప్రార్థించగా - కొదువ ఏమియు లేకుండను
ఐక్యతలో నివసించును - శాశ్వత జీవము అచటుండును ॥ప్రా॥

5. సంఘముగను ప్రార్థించగా - కూడిన చోటు కంపించును
పరిశుద్ధాత్ముడు దిగివచ్చును - ఆత్మ వరములతో నింపును ॥ప్రా॥

6. ఉపవాసముతో ప్రార్థించగా - కీడులన్నియు తొలగిపోవును
కొట్లు ధాన్యముతో నింపును క్రొత్త పానము త్రాగించును ॥ప్రా॥

7. ఏకాంతముగా ప్రార్థించగా - నీతిని నాకు నేర్పించును
యేసు రూపము నాకిచ్చును - యేసు రాజ్యము ననుచేర్చును ॥ప్రా॥

## 278

ప॥: ప్రార్థనే మన ఆయుధం
ప్రభుని పాదములే శరణ్యము - 2
అంతులేని లోకాన వింత వింత శోధనలు
ప్రార్థించుము విశ్వాసి ప్రార్థనతో పోరాడు - 2 ॥ప్రార్థనే॥

1. ఎర్ర సముద్రమును ఆరిపోజేసినది
మారాని మధురముగా మార్చినది ప్రార్థనే - 2
ఎరికో గోడలను కూల్చినది ప్రార్థనే
రాహేలును తల్లిగా మార్చినది ప్రార్థనే - 2 ॥ప్రార్థనే॥
2. సౌలును పౌలుగా మార్చినది ప్రార్థనే
పేతురును కేఫాగా మార్చినది ప్రార్థనే
రూతు ఎస్తేరు లాంటి వీరవనితలెందరో
వీరులను, ధీరులుగా మార్చినది ప్రార్థనే - 2 ॥ప్రార్థనే॥
3. ప్రార్థన లేని బ్రతుకు నీరు లేని తోట
ప్రార్థన లేని వారు చేరలేరు మోక్షం - 2
ప్రార్థన ఊపిరిగా సాగిపొమ్ము ఈ భువిలో
ప్రార్థించుము యెడతెగక నా హృదయ గుడిలోన - 2 ॥ప్రార్థనే॥

**279**

ప॥: ప్రియ యేసునాథ - పనిచేయ నేర్పు
నీదు పొలములో - కూలివానిగా
కావాలి మేము - నీదు తోటకు కావలివానిగా
అంకితం మా జీవితం - నా యేసు నీ కోసమే
అంకితం మా జీవితం - నా యేసు నీ కోసమే
1. ఏకభావము - సేవ భారము
యేసు మనసుతో - సాగిపోదుము
విసుగక విడువక - కష్టించి పని చేసెదన్ ॥ప్రియ॥
2. త్యాగ భరితము - యేసు చరితము
త్యాగ సహితమే - ప్రాణాత్మ దేహముల్
అందుకే ఈ జీవితం నా యేసు కిచ్చెను ॥ప్రియ॥
3. స్వచ్ఛమైన ప్రేమను - మచ్చలేని సేవను

మెచ్చునేసు – మహిమతో వచ్చువేళ
మరువకు నా ప్రాణమా – నీ ప్రయాస వ్యర్థము కాదు ॥ప్రియ॥

4. సొంత పనులలో – సంతసించక
ఆశతో ఆత్మలన్ అవని వెదకుచూ
అలయక కృంగక – కష్టించి పనిచేసెదన్ ॥ప్రియ॥

## 280

ప॥: ప్రియ యేసు నిర్మించితివి – ప్రియమార నా హృదయం
ముదమార వసియించు – నా హృదయాంత రంగమున

1. నీ రక్త ప్రభావమున – నా రోత హృదయంబును
పవిత్ర పరచుము తండ్రి – ప్రతి పాపమును కడిగి ॥ప్రియ॥

2. అజాగ రకుడనైతి – నిజాశ్రయమును విడిచి
కరుణారసముతో నాకై – కనిపెట్టితివి తండ్రి ॥ప్రియ॥

3. వికసించె విస్వాసంబు – వాక్యంబును చదువగనె
చేరితి నీదు దారి – కోరి నడిపించుము ॥ప్రియ॥

4. ప్రతిచోట నీ సాక్షిగ – ప్రభువా నేనుండునట్లు
ఆత్మాభిషేకము నిమ్ము – ఆత్మీయ రూపుండా ॥ప్రియ॥

## 281

ప॥: ప్రియుడా నీప్రేమ పాదముల్ చేరితి–నెమ్మది నెమ్మదియే
అసక్తితో నిన్ను పాడి స్తుతించెద–ఆనందం ఆనందమే
ఆశ్చర్యమే ఆశ్చర్యమే – ఆరాధనా ఆరాధనా

1. నీ శక్తి కార్యముల్ తలంచి తలంచి – ఉల్లము పొంగెనయ్యా
మంచివాడా మంచి చేయువాడా స్తోత్రము స్తోత్రమయా
మంచివాడా మహోన్నతుడా – ఆరాధన ఆరాధనా

2. బలియైన గొర్రెగ – పాపములంతటిన్ మోసి తీర్చితివే
పరిశుద్ధ రక్తము నా కొరకేనయ్యా నాకెంతో భాగ్యమయ్యా
పరిశుద్ధుడా పరమాత్ముడా–ఆరాధనా ఆరాధనా ॥ప్రియుడా॥

3. ఎన్నెన్నో ఇక్కట్లు బ్రతుకులో వచ్చిన నిన్ను నేవిడువనయ్యా
రక్తము చిందిన సాక్షిగావుందున్ నిశ్చయం నిశ్చయమే
రక్షకుడా యేసునాథా - ఆరాధనా ఆరాధనా ॥ప్రియుడా॥

**282**

పః: ప్రేమా యేసుని ప్రేమా అది ఎవ్వరు కొలువలేనిది ॥2॥
నిజము దీనిని నమ్ము ఇదా ధర అందించలేనిది
ఎన్నడెన్నడు మారనిది నా యేసుని దివ్య ప్రేమ
ఎన్నడెన్నడు వీడనిది నా యేసుని నిత్యప్రేమ ॥ప్రేమా॥

1. తల్లిదండ్రుల ప్రేమ నీడవలె గతియించును
కన్నబిడ్డల ప్రేమ కలలా కరిగిపోవును ॥ఎన్నడెన్నడు॥

2. భార్యాభర్తల మధ్య వికసించిన ప్రేమ పుష్పము
వాడిపోయి రాలును త్వరలో మోడుగా మిగిలిపోవును ॥ఎన్నడెన్నడు॥

3. బంధుమిత్రుల మధ్య వెలుగుచున్న ప్రేమ దీపము
నూనె ఉన్నంత కాలమే వెలుగునిచ్చి ఆరిపోవును ॥ఎన్నడెన్నడు॥

4. ధరలోని ప్రేమలన్నియు స్థిరముకాదు తరిగిపోవును
క్రీస్తుయేసు కల్వరి ప్రేమ కడవరకు ఆదరించును ॥ఎన్నడెన్నడు॥

**283**

పః: ప్రేమా ప్రేమా - ప్రేమా ప్రియుడవు
నీవే ఆనంద మానందమే

1. నీ ప్రేమ రుచియించినవాడే - నన్ను నేను మరచితినయ్యా
నీ ప్రేమధికమయ్యా - నాపై - నీ ప్రేమధికమయ్యా ॥ప్రేమా॥

2. పరలోక ప్రశస్తరాజా - ప్రేమతో నేతెంచినావా
ప్రేమ తెలియగలనా - నీ ప్రేమ - లోతు నెరుగగలనా ॥ప్రేమా॥

3. ద్రోహినై ఎన్నాళ్ళో నిన్ను - గాంచకనే తిరిగితినయ్యా
ప్రేమతో నా ప్రియుడా - నన్ను కౌగలించితివే ॥ప్రేమా॥

4. ఇహలోక సకల మహిమ - పువ్వులవలె వాడిపోవున్

వాడదే అయ్యా – నీ ప్రేమ – వాడిపోదయ్యా ॥ప్రేమా॥

5. నీ ప్రేమ మాధుర్యమును వివరింప తరమౌనే నాకు
అతి సులభముగానే – పరమున – వివరించగలను ॥ప్రేమా॥

**284**

ప॥: ప్రేమించేదన్ అధికముగా – ఆరాధింతున్ అసక్తితో ॥2॥
పూర్ణ మనస్సుతో ఆరాధింతున్ – పూర్ణబలముతో ప్రేమించేదన్ ॥2॥

అ.ప. ఆరాధన....ఆరాధన......ఆరాధన....ఆరాధన..... ॥4॥

1. ఎబినేజరే ఎబినేజరే – ఇంతవరకు ఆదుకున్నావే ॥2॥
ఇంతవరకు ఆదుకున్నావే – నన్ను ॥2॥ ॥నాపూర్ణ॥

2. యెహెూవా షమ్మా యెమోవా షమ్మా –
మాతో ఉన్నావే వందనామయ్యా ॥2॥
మూతో ఉన్నావే వందనామయ్యా ॥2॥

3. యెహెూవా షాలోమ్ – యెహెూవా షాలోమ్
శాంతినిచ్చావే వందనామయ్యా ॥2॥
శాంతినిచ్చావే వందనామయ్యా ॥4॥ ॥నాపూర్ణ॥

4. ఎల్‌రోహి–నన్ను చూచావే వందనామయ్యా ॥2॥
నన్ను చూచావే వందనామయ్యా – అయ్యా ॥4॥ ॥నాపూర్ణ॥

5. యెహెూవా రాఫా – యెహెూవా రాఫా
స్వస్థపరిచావే వందనామయ్యా ॥2॥
స్వస్థపరిచావే వందనామయ్యా – అయ్యా ॥4॥ ॥నా పూర్ణ॥

6. యెహెూవా నిస్సి – యెహెూవా నిస్సి
విజయామిచ్చావే వందనామయ్యా ॥2॥
విజయామిచ్చావే వందనామయ్యా – అయ్యా ॥2॥ ॥నా పూర్ణ॥

**285**

ప॥: పునరుత్థానుడా నా యేసయ్యా ॥2॥
మరణము గెలిచి బ్రతికించితివి నన్ను ॥2॥

స్తుతి పాడుచు నిన్నే ఘనపరచుచు ఆరాధించెద
నీలో జీవించుచు ॥2॥ ॥స్తు॥

1. నీ కృప చేతనే నాకు నీ రక్షణ
భాగ్యము కలిగిందని ॥2॥
పాడనా... ఊపిరి నాలో ఉన్నంతవరకు ॥2॥
నా విమోచకుడవు నీవేనని రక్షణానందం
నీ ద్వారా కలిగిందని ॥2॥ ॥స్తు॥

2. నే ముందెన్నడూ వెళ్ళని తెలియని
మార్గము నాకు ఎదురాయనే ॥2॥
సాగిపో.. నా సన్నిధి తోడుగా వచ్చుననిన ॥2॥
నీ వాగ్ధానమే నన్ను బలపరచనే –
పరిశుద్ధాత్ముని ద్వారా నడిపించెనే ॥2॥ ॥స్తు॥

3. చెరలోనైన స్తుతి పాడుచూ
మరణము వరకు నిన్ను ప్రకటించెదా ॥2॥
ప్రాణమా... కృంగిపోకే ఇంకొంత కాలం
యేసు మేఘాలపై త్వరగా రానుండగా నిరీక్షణ
కోల్పోకే నా ప్రాణమా ॥2॥ ॥స్తు॥

**286**

ప॥: పోరాటం – ఆత్మీయ పోరాటం
చివరి శ్వాస వరకు ఈ – పోరాటం ఆగదు
సాగిపోవుచున్నాను – సిలువను మోసికొని నా గమ్య స్థానానికి

1. నా యేసుతో కలిసి పోరాడుతున్నాను
అపజయమే ఎరుగని – జయశీలుడాయన
నా యేసు కొరకే సమర్పించుకున్నాను (2)
ఆగిపోను నేను – సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

2. నా యేసు వెళ్లిన మార్గములేనని

అవమానములైనా – ఆవేదనలైనా
నా యేసు కృప నుండి దూరపరచలేవని (2)
ఆగిపోను నేను – సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

3. ఆదియు అంతము లేనివాడు నా యేసు
ఆశీనుడయ్యాడు – సింహాసనమునందు
ఆ సింహాసనం నా గమ్య స్థానం (2)
ఆగిపోను నేను – సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

## 287

పః: ఫలములనాశించిన పరలోకపు తండ్రి
తేరి చూచుచున్నాడు నీ వైపు
ప్రేమతో నిను పెంచిన ప్రియతోటమాలి
పరీక్షించుచున్నాడు నీకాపు

అ.ప: ఫలియింపకుండుట నీకు న్యాయమా
యజమాని సహనముతో చెలగాటమా

1. ఐగుప్తు నుండి పెరికి తెచ్చినాడు
సంఘ ద్రాక్ష తోటలో నిన్ను నాటినాడు
చుట్టుత్రవ్వి ఎరువు వేసి నీరు పోసినాడు
తన స్వాస్థ్యముగా నిను ప్రత్యేకపరచినాడు ॥ఫలి॥

2. వెతకినపుడు నీ యొద్ద ఫలము లేకయుంటే
ఆకులతో నిన్ను చూసి తండ్రి సంతసించునా
ఇవ్వబడిన సమయములో వర్ధిల్లకుంటే
మోడులాంటి నిన్ను ఇంక పెరికి వేయకుండునా

## 288

పః: బలపరాక్రమముగల దేవా – నీ బలము నొసగుమయ్యా
నీ శక్తి – నొసగుమయ్యా

1. బలహీనులమై మేము – బహు కృంగియున్నాము

బలముగల దేవా బలపరచుము మమ్ములను ॥బల॥

2. యెహోవా ఆత్మ యెఫ్తా మీదికి రాగా
బలము నొసగితివి – జయమును చేకూర్చితివి ॥బల॥

3. ఆదికాలమున – అపోస్తులందరు
ప్రార్థన చేయగను – శుద్ధాత్మను పంపితివి ॥బల॥

4. దీనులమై మేము – దిగజారి పోకుండ
దీనదయాళుండా – దీవించుము మమ్ములను ॥బల॥

5. ప్రార్థన ఖడ్గముబూని – ఫలితములను బొందుచు
పరిశుద్ధులమై మేము – ప్రభు ఏసుని చాటెదము ॥బల॥

6. జయవీరులుగా మేము – నిజ విశ్వాసులుగాను
నిజదేవుని చాటుచును – హల్లెలూయ పాడెదము ॥బల॥

## 289

ప॥: బండ సందున పావురమా – పేటుబీటల పావురమా
వరుడు నిన్ను కోరినాడు – కలత చెందకుమా
ప్రియుడు నిన్ను కోరినాడు – భీతి చెందకుమా
సిద్ధపడుమా – ఓ సంఘమా
క్రీస్తువచ్చు వేళాయే – వేచియుండుమా
ఏసు వచ్చువేళాయే – లేచి యుండుమా ॥బండ॥

1. ప్రియుడు నిన్ను కోరెను – తలుపుతట్టు చుండెను
నీ స్వరము వినిపింపుమా – నీ ముఖము చూపించుమా
ఏసురాజు దిగివచ్చువేళ – నీవు సంసిద్ధమా నీవు పరిశుద్ధమా ॥సిద్ధ॥

2. కొండపేటులందున – బండ బీటులందున నీగూడు
నిర్మింపుమా నీ ప్రియునికై చూడుమా
లోక ఆశలు నీకేలనమ్మ – సిద్దె వెలుగించుమా సిద్ధముగ నుండుమా
॥సిద్ధ॥

3. సాగరాలు పొంగినా – నింగి నేల కూలినా – భయమేల

ప్రియ సంఘమా – దిగులేల ఓ సంఘమా
బండ క్రీస్తు నీయండనుండ – గీతములు పాడుమా
నీ ప్రియుని వీక్షింపుమా ॥సిద్ధ॥

4. ద్రాక్ష చెట్లు పూతపట్టి – వాసనలిచ్చుచున్నవి
చలికాలమే గడిచెనమ్మ – నిదురేల నీవింకలెమ్మా
వరుడు ఏసు – దిగివచ్చు వేళ – తరుణమేతెంచెనమ్మ
నీ ప్రియుని సంధించుమా ॥సిద్ధ॥

## ౨౯౦

ప॥: భక్తులారా స్మరియించెదము – ప్రభు చేసిన మేలులన్నిటిని
అడిగి ఊహించు వాటి కన్న – మరి సర్వము చక్కగజేసే

1. శ్రీ యేసేమన శిరస్సైయుండి – మహాబలశూరుండు
సర్వము నిచ్చెను తన హస్తముతో
ఎంతో – దయగలవాడు ॥భక్తు॥

2. గాలి తుఫానులను గద్దించి – బాధలను తొలగించె
శ్రమలలో మనకు – తోడై యుండి
బయలుపరచె – తన జనమున్ ॥భక్తు॥

3. జీవనదిని ప్రవహింపజేసే – సకల స్థలంబులయందు
లెక్కకు మించిన ఆత్మల తెచ్చె
ప్రభువే – స్తోత్రార్హుండు ॥భక్తు॥

4. అపోస్తలుల ప్రవక్తలను – సువార్తికులను యిచ్చె
సంఘము – అభివృద్ధిని చెందుటకు
సేవకులందరి నిచ్చె ॥భక్తు॥

5. మన పక్షమున తానె పోరాడి – సైతానుని ఓడించి
ఇంతవరకును – ఆదుకొనెనుగా
తన మహాత్వము – జూపె ॥భక్తు॥

6. ఈ భువియందు జీవించుకాలం – బ్రతికెదము ప్రభు కొరకే

మన మాయన – కర్పించుకొనెదము

ఆయన ఆశయ – మదియే ॥భక్తు॥

7. కొంచెము కాలమె మిగిలి యున్నది – ప్రభువును సంధించుటకై

గనుక మనము – నడుచుకొనెదము

ప్రభు మార్గముల – యందు ॥భక్తు॥

**291**

ప॥: భజింపరండి ప్రభుయేసుని

ఆత్మ సత్యములతో ప్రేమామయుని పరమతండ్రిని

1. పాపక్షమాపణ మనకిచ్చెను

మనల విమోచించె రక్తముతో

జయము జయము మన ప్రభువుననే ॥భజి॥

2. ఆత్మ మందిర ప్రత్యక్షత నొసగెన్

నేత్రము తెరచెను యేసుని చూడ

ఆశ్చర్యకరుడు సదాకాలము ॥భజి॥

3. ఘనత పొంద సదారాజ్యమునిచ్చె

స్వాస్థ్యము పొంది వారసులమైతిమి

హోసన్న – హోసన్న – విజయునికే ॥భజి॥

4. జగమును జయించే జీవితమునిచ్చె

శిలువ శక్తిచే మనలను గాచెగా

స్తుతులర్పింతుము ముక్తిదాతకే ॥భజి॥

5. సంఘము ప్రభుని చేర తేరిజూచెగా

సదాకాలమాయనతో నుండునెప్పుడు

సాగిలపడెదము – సృష్టికర్తకే ॥భజి॥

**292**

ప॥: భయము చెందకు భక్తుడా ఈ మాయా

లోక ఛాయలు చూచినప్పుడు

భయము ఎందుకు నీకు – దిగులు ఎందుకు నీకు ॥2॥
జీవ మిచ్చిన యేసయ్యున్నాడు – ఓ భక్తుడా
జీవ మిచ్చిన యేసయ్యున్నాడు ॥2॥

1. ఐ గుప్తు దేశమందున – ఆయోసోపు
పాపము చేయనందున
పట్టి బంధించెరాజు – చెఱసాలలో వేసి ॥2॥
రాజు కలలు చెప్పలేదా – ఓ భక్తుడా
రాజ్యాలు ఏలలేదా ॥2॥ ॥భయము॥

2. బబులోను దేశమందున – ఆ ముగ్గురు భక్తులు
బొమ్మకు మొక్కనందున
పట్టి బంధించెరాజు – అగ్నిలో పడవేసే ॥2॥
నాల్గవ వానిని చూడలేదా ఓ భక్తుడా –
రాజురమ్మని పిలువ లేదా ॥2॥ ॥భయము॥

3. ఆస్తి అంతయుపోయినా। తన
దేహమంతా కురుపులతో నిండినా
అన్నీ యిచ్చిన తండ్రి। అన్నీ తీసుకుపోయే ॥2॥
అని యోబు పలుకలేదా ఓ భక్తుడా
అన్నీ మరలయివ్వలేదా ॥2॥ ॥భయము॥

4. చెఱసాలలో వేసిన – తమ దేహమంతా గాయాలతో నిండిన
పాడిస్తుతియించి పౌలు సీలలు కొనియాడ ॥2॥
భూకంపాలు కలుగ లేదా ఓ భక్తుడా
చెఱసాలనుండి విడుదల కాలేదా ॥2॥ ॥భయము॥

## 293

ప॥: భాసిల్లెను సిలువలో పాపక్షమా
యేసు ప్రభు నీ దివ్యక్షమ

1. కలువరిలో నా పాపము పొంచి – సిలువకు నిన్ను యాహుతిజేసె

కలుషహరా – కరుణించితివి ॥భాసి॥

2. దోషముచేసినది నేనే గదా – మోసముతో బ్రతికితి నేనే గదా
మోసితివా నా శాపభారం ॥భాసి॥

3. పాపముచేసి గడించి అమరణం – శాపమేగా నే నార్జించినది
కాపరివై – నను బ్రోచితివి ॥భాసి॥

4. నీ మరణపు వేదన వృధకాదు – నా మది వేదనలో మునిగె
క్షేమము కలిగెను – హృదయములో ॥భాసి॥

5. ఎందులకో నాపై ఈ ప్రేమ – అందదయా స్వామీనా మదికి
అందులకే భయమొందితిని ॥భాసి॥

6. నమ్మిన వారిని కాదనవనియు నెమ్మది నొసగెడి నా ప్రభుడవని
నమ్మితి నీ – పాదంబులను ॥భాసి॥

## 294

ప॥: మరచిపోగలనా – నాపై చూపినా నీ ప్రేమను
విడిచి వుండగలనా – నీవు లేకుండా ఒక్క క్షణము
ప్రాణములోను ప్రాణమునీవే – నా ఊపిరి నీవే యేసయ్యా

1. ఏమిలేని నాకు నీవే – సర్వస్వమువై ఉన్నావు ॥2॥
యెహోవా యీరే నన్ను చూచువాడా – ॥2॥
ఐశ్వర్యమిచ్చినా నీ జాలిని ॥2॥ ॥మరచి॥

2. వ్యాధుల నుండి విడిపించి – ఆరోగ్యమును ఇచ్చితివే ॥2॥
యెహోవా రాఫా – స్వస్థపరచువాడా ॥2॥
గాయము పొందిన – నీ ప్రేమను ॥2॥ ॥మరచి॥

3. ఎవరులేని నాకే నీవే – తోడై వున్న స్నేహితుడా ॥2॥
యెహోవాషమ్మా – విడువని నా దేవా ॥2॥
మరువక చూపినా నీ కరుణను ॥2॥ ॥మరచి॥

4. ఎన్నికలేని నా బ్రతుకులో – ఉన్నతుడవు నీవే ఉన్నావు
యోహోవా ఎలోరోహి – నన్ను చూచువాడా ॥2॥

కడదాక నాతో ఉన్న కరుణను ॥2॥ ॥మరచి॥

## 295

పః: మరలి రండి దైవజనమా! ప్రభుని పిలుపిదె తరలిరండి!

అ.ప: కూలిపోయిన మన బ్రతుకుల–బలిపీఠములే కూలిపోయెను (2)॥మ॥

1. బహుకాలముగ ఆకాశములు వర్షము నీయక మూయబడెను
ఎంత నలిగినను దైవజనమున ప్రార్థనదాహము పుట్టకపోయెను
సంఘమున – మన జీవితములలో బలిపీఠములే కూలిపోయెను (2) ॥మ॥

2. పశ్చాతప్తులై గత జీవితమును – విడచియు దేవుని వైపుకు మరలి
మొదటి ప్రేమను మరల రగిల్చి – దేవుని వాగ్దానము చేపట్టి
మేలుకొనుడి మనదేవుని వేడగ – పూనుకొనుడి బలిపీఠము కట్టగ ॥మ॥

3. దేవుని తోట – మిడతలపాలై పాడైపోయెను బీడుగ మారెను
మత్తులారా మేలక్కొనండి ఉజ్జీవముకై మొరలిడరండి.
పిలువనంపుడి ప్రార్థన వీరుల – బలిపీఠంకడ రోదించండి (2)

## 296

పః: మరువని దేవుడవు – నను విడువని నాథుడవు
నా కొండలా నా కోటలా – నన్నాదుకున్నావు

1. గర్భములో నేనున్నా – గాఢాంధకారమైనా
నీ దృష్టి, నా పై వుంచితివి
నీ కృపతో నను బ్రతికించితివి ॥మరువని॥

2. పాపవూబిలో నేనున్నా – పలు బాధలు నను చుట్టినా
నీ చేతితో నను లేపితివి –
నా పక్షముందు నిలచితివి ॥మరువని॥

3. నిను మరువను ఏసయ్యా – నిను విడువను ఏసయ్యా
నాపాపమును నీవు కడిగితివి –
నిత్యరాజ్యము నిచ్చితివి ॥మరువని॥

**297**

పః: మహిమగల తండ్రి – మంచి వ్యవసాయకుడు
మహి తోటలో – నర మొక్కలు నాటించాడు
తన పుత్రుని రక్త నీరు – తడి కట్టి పెంచాడు
తన పరిశుద్ధాత్మను – కాపుగా వుంచాడు
కాయవే తోట – కమ్మని కాయలు
పండవే చెట్టా – తీయని ఫలములు

1. నీతి పూత జాతికాపు – ఆత్మశుద్ధ ఫలములు
నీ తండ్రి నిల్వచేయు – నిత్య జీవనిధులు
అనంతమైన ఆత్మబంధు – అమర సుఖశాంతులు
అనుకూల సమయమిదే – పూయు పరమ పూతలు

2. అపవాది కంటబడి – కుంటుబడిపోకు
కాపుపట్టి చేదు పండ్లు – ఎదిగి విఱ్ఱవీగకు
అదిగో గొడ్డలి వేరున –పదును పెట్టియున్నది

3. కలువరి కొండలో పుట్టి – పారిన కరుణానది
కలుషమైన చీడపీడ – కడిగిన ప్రేమానది
నిజముగా నీవు – నీ సొత్తువు కావు
యజమాని వస్తాడు – ఏమి ఫలములిస్తావు

4. ముద్దుగా పెంచాడు – మొద్దుగా నుండకు
మోదములో ఉంచాడు – మోడుబారిపోకు
ముండ్లపొదలో కలసి – మూతబడిపోకు
పండ్లు కోయువాడు వచ్చి – అగ్ని వేసి పోతాడు

**298**

పః: మహిమ ఘనతకు అర్హుడవు నీవే నా దైవము
సృష్టికర్త, ముక్తిదాత మా స్తుతులకు యోగ్యుడా
ఆరాధన నీకే నా యేసయ్యా ఆరాధన నీకే

ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధన నీకే

1. మన్నాను కురిపించినావు – రాతి నుండి నీళ్ళిచ్చినావు
యెహోవా యీరే చూచుకొనును – సర్వము సమకూర్చును ॥ఆ॥

2. సంద్రమునే చీల్చినావు నీ ప్రజలన్ నడిపించినావు
యెహోవా షమ్మా మాకు తోడై నడిపించుచున్నావు ॥ఆ॥

3. సిలువలో మరణించినావు – మరణమునే గెలిచినావు
యెహోవా నిస్సీ మాకు జయము – జయమిచ్చుచున్నావు

4. రక్తమునే కార్చినావు – మాకు స్వస్థత చేకూర్చినావు
యెహోవా రఫా స్వస్థపరచును – గాయములను మాన్పును ॥ఆ॥

5. వ్యాధులను తొలగించినావు మృతులను మరిలేపినావు
యెహోవా రాఫా స్వస్థపరచును నను స్వస్థపరచును ॥ఆ॥

## 299

ప॥: మహిమ ప్రభునికే – ఘనత ప్రభునికే
స్తుతులు, వందన, స్తోత్రములు – పరిశుద్ధ ప్రభునికే
ఆరాధనా ఆరాధనా ఆరాధనా ఆరాధనా
నా ప్రియుడు యేసునికే, నా ప్రియుడు దేవునికే

1. అమూల్యమైన నీ రక్తములో విడుదలనిచ్చితివీ (2)
రాజుల వలె, యాజకులవలె నీకై పిలచితివీ (2) ॥ఆరా॥

2. వెలుగూగ త్రోవన్, తోడైయుండి నడిపించు దైవమా (2)
ప్రేమ శక్తితో అగ్నితో వెలిగించు అభిషేక నాధుడా (2) ॥ఆరా॥

3. ఏవేళ ఉన్నట్టి రాబోవు చున్నట్టి మా గొప్ప రాజువూ
నీ నామమెచ్చున్ నీ రాజ్యమొచుచన్ నీ చిత్తం నెరవేరని (2) ॥ఆరా॥

## 300

ప॥: మహిమ స్వరూపుడా – మృత్యుంజయుడా
మరణపు ముల్లును విరిచిన వాడా
నీకే స్తోత్రములు – నా యేసయ్యా – నీకే స్తోత్రములు

1. నీ రక్తమును – నా రక్షణకై
బలియాగముగా – అర్పించినావు
నీ గాయముల ద్వారా – స్వస్థత నొంది
ఆనందించెద నీలో నేను ॥మహి॥

2. విరిగిన మనస్సు – నలిగిన హృదయం
నీ కిష్టమైన – బలియాగములా
నీ చేతితోనే – విరిచిన రొట్టెనై
ఆహారమౌదును – అనేకులకు ॥మహి॥

3. పరిశుద్ధాత్మ ఫలములు పొంది
పరిపూర్ణమైన – జ్యేష్టుల సంఘమై
సీయోను రాజా – నీ ముఖము చూడ
ఆశతో నేను – వేచియున్నాను ॥మహి॥

## 301

పః: మహిమాన్వితము – మనోహరము నీ దివ్య సన్నిధానము
అ.ప. నిన్నే కోరానయ్యా – నిన్నే చేరానయ్యా
నీవే కావాలని యేసయ్యా... (2) ॥మహి॥

1. కోట్ల కొలదిగా – ధనమున్ననూ
విస్తారమైన – బంగారమున్ననూ (2)
నెమ్మది నాకు – కలిగించునా (2)
షాలేము రాజువు – నీవేనయ్యా (2) ॥నిన్నే॥

2. తేజోవాసుల – నివాసము
చేరాలనునదె – నా ఆశయ్యా
యుగయుగముల – నేనీతోనే ఉండాలి (2)
నిత్యారాధన – చేయాలని (2) ॥నిన్నే॥

3. జీవపు ఊటలు – గలచోటికి
జీవనదులు – పారేచోటికి (2)

ప్రేమతో పిలచిన నా యేసయ్య (2)
నా దాహము నీలో తీరేనయ్యా (2) ॥నిన్నే॥

4. కోరలేదు – ధనసంపద
కోరినాను – నిను మాత్రమే (2)
ఐశ్వర్యము కంటె అధికుడవు (2)
నీ ఆశ్రయమే – చాలునయ్యా (2) ॥నిన్నే॥

## 302

పః: మహోఘనుడవు, మహోన్నతుడవు
పరిశుద్ధస్థలములోనే నివసించువాడవు
కృపాసత్యసంపూర్ణమై – మా మధ్యలో నివసించుట న్యాయమా!
నను పరిశుద్ధపరచుటే నీ ధర్మమా!

1. వినయముగల వారిని తగిన సమయములో హెచ్చించువాడవని
నీవు వాడుపాత్రనై నేనుండుటకై నిలిచియుందును పవిత్రతతో
హల్లేలూయ యేసయ్యా నీకే స్తోత్రమయా ॥మహో॥

2. దీనమనస్సు గలవారికే సమృద్ధిగా కృపను దయచేయువాడవని
నీ సముఖములో సజీవసాక్షినై కాపాడుకొందును మెళకువతో
హల్లేలూయ యేసయ్యా నీకే స్తోత్రమయా ॥మహో॥

3. శోధింపబడువారికి మార్గము చూపించి – తప్పించువాడవని
నా సిలువమోయుచు నీ సిలువనీడను విశ్రమింతును అంతము వరకు
హల్లేలూయా యేసయ్యా నీకే స్తోత్రమయా ॥మహో॥

## 303

పః: మహోఘనుడు, మహోన్నతుడు, పరిశుద్ధుడు, నిత్యనివాసి
మా సామర్థ్యము పునరుత్థానము మా జీవము మా రక్షణనిధి

1. ఉన్నత పరిశుద్ధ స్థలములలో నివసించువాడు పరిశుద్ధుడు
అయినను – నలిగిన వినయంపు దీనమనస్సులో నివసించును జీవించును
॥మహో॥

2. దినమెల్ల ప్రభుకై వధియింపబడి యున్నట్టి గొర్రెలము
అయినను – ప్రేమించినవాని ప్రేమను బట్టియే పొందితిమి విజయమును
॥మహా॥

3. మోసము, విక్షయు, దుఖమును, దరిద్రత కలిగియున్నాము
అయినను – సత్యము, జీవము, సంతోషమును ఐశ్వర్యముల్ పొందితిమి
॥మహా॥

4. పడిపోయి మేముంటిమి అంధకారమందుంటిమిగా
అయినను – తిరిగి లేతుము యెహోవాయే మా వెలుగు మా రక్షణ
॥మహా॥

5. మన క్రీస్తును బట్టి యెల్లప్పుడు నిందకు పాత్రులమైతిమి
అయినను – ఎల్లప్పుడు వూరేగించును మమ్మువిజయముతో స్తోత్రములు
॥మహా॥

## 304

ప॥: మహోన్నతుడా మహోఘనుడా మనసారా నిన్నే
సేవింతును నా మనసారా నిన్నే పూజింతును

అ.ప: హల్లెలూయా హోసన్నా ॥2॥ హోసన్నా హల్లెలూయా ॥3॥

1. వేల్పులలో నీకు సముడెవ్వరు లేరు
ముజ్జగములకు దేవుడ నీవే ॥2॥
నీకు సాటి ఎవ్వరు లేరు ॥2॥
నీకే నా స్తుతి స్తోత్రం స్తోత్రం ॥2॥

2. సర్వ సృష్టికి కారణభూతుడ
సకల జనులకు ప్రభుడవు నీవే ॥2॥
సర్వ పాప క్షమాపణ నీలో ॥2॥
నీకే నా స్తుతి ఆరాధనా ఆరాధనా ॥2॥

3. మారని ప్రేమతో నను ప్రేమించి
ఉన్నతమైన నీ కృప చూపితివి ॥2॥

నను విడువను ఎడబాయనంటివి ||2||

నీకే మహిమ ప్రభావములు ప్రభావములు ||2||

**305**

పః: మహోన్నతుడా నీ కృపలో నేను నివశించుట

నా జీవిత ధన్యతైయున్నది

1. మోడుబారిన జీవితాలను

చిగురింప చేయగలవు నీవు

మారా అనుభవం మధురముగా

మార్చగలవు నీవు ||మహో||

2. ఆకు వాడక ఆత్మఫలములు

ఆనందముతో ఫలియించునా

జీవ జలముల ఊటయైనా

నీ యోరను నను నాటితివా ||మహో||

3. వాడబారని స్వాస్థ్యము నాకై

పరమందు దాచియుంచితివా

వాగ్ధాన ఫలము అనుభవింప

నీ కృపతో నన్ను పిలిచితివా ||మహో||

**306**

పః: మందలో చేరని గొర్రెలెన్నో – కోట్లకొలదిగా

కలవు ఇల ఆత్మల కొరకై వేదనతో – వెదకెదము

రమ్ము ఓ సంఘమా మందలో చేరని గొర్రెలెన్నో...

రమ్మనె యేసు – రాజునిచేర – నడిపించును

1. అడవులలో పలుస్థలములోనా ప్రజలెందుకు చావవలెన్

వారి నిమిత్తము శ్రమపడితి –

మరి వారిని వెదకెడి వారెవరు? ||మంద||

2. ప్రకటించని స్థలములుగలవు – చాటించువారు కలరిక్కడ

పిలువబడిన వారందరును – మన ప్రభువాజ్ఞకు లోబడుడి ॥మంద॥

3. నాకై పలికెడి నాలుకలు – నావలె నడిచెడి పాదములు

నన్ను ప్రేమించెడి హృదయములు

కావలె నాకివి నీ విచ్చెదవా ॥మంద॥

**307**

ప॥: మా ఆరాధనకు అర్హుడవు నీవేనయ్యా

మా స్తుతులకు పాత్రుడవు నీవేనయ్యా ॥2॥

మా ప్రార్థన విజ్ఞాపములన్నియు నీవేనయ్యా ॥2॥

అ.ప. హల్లేలుయా హోసన్న మరనాత

నీకే యేసయ్యా మా ఆరాధన ॥2॥

1) ప్రభువా నేను నీయెడల పాపము చేయకుండునట్లు ॥2॥

నా హృదయాన్ని నీ వాక్యముతో

నిత్యము నీవే నింపుమయ్యా ॥2॥ ॥హల్లేలయా॥

2) విరిగి నలిగిన నా మనస్సే నీకిష్టమైన బలియాగము ॥2॥

అర్పింతును దేవా నా జీవితాన్ని

నీపాద సేవకే అంకితము ॥2॥ ॥హల్లేలుయా॥

**308**

ప॥: మారని దేవుడవు – నీవేనయ్యా

మరుగైయుండలేదు నీకు – యేసయ్యా

సుడులైనా, సుడిగుండాలైనా, వ్యధలైన

వ్యాధి బాధలైన – మరుగై యుండలేదు

నీకు యేసయ్యా ॥మారని॥

1. చిగురాకుల కొసల నుండి – జారిపడే మంచులా

నిలకడలేని నా బ్రతుకును – మార్చితివే

మధురమైన నీ ప్రేమను – నేమరువ లేనయ్యా

మరువని దేవడవయ్యా – మారని యేసయ్యా ॥మారని॥

2. నా జీవిత యాత్రలో – మలుపులెన్నో తిరిగిన
నిత్యజీవ గమ్యానికి – నను నడిపించితివే
వేచి వుందునయ్యా – నిజదేవుడవనుచూ
నన్ను చూచినావయ్యా – నన్ను కాచి నావయ్యా ॥మారని॥

**309**

ప॥: మార్పులేని మానవుండా – తీర్పు దినము దాగలేవురా
సోదరా తీర్పు దినము దాగలేవురా!
వచ్చుచున్నది వచ్చేయున్నది లోయలోకి వచ్చేయున్నది
ఇప్పుడే పాపములను ఒప్పుకోరా క్షమించును ప్రభువు
ముందు చెప్పుకోరా ॥నీ॥

1. మారు మనస్సు పొందని నీ తీరును
జీవ గ్రంధమందు లేని పేరును
అసహ్యించుకొనుచు ద్వేషించును
ఎరుగునంచు ఏసు నిన్ను ఎంచును భాషించును ॥మార్పు॥

2. ఘోరపాపిగా ఋజువు కనబడి – నేరస్థునిగా నీవు నిలుబడి
త్రోయబడి–నరకాన–కూలబడి పోదువుకాయము హేయము ॥మా॥

3. రక్షణ యేసు వద్దనున్నది – నిర్లక్ష్యము నీ యొద్దనున్నది
ఇదే అనుకూలమైన సమయము – ఇదే రక్షణ దినము అందుము
పొందుము ॥మార్పు॥

4. సిలువ రక్తము వృధా చేయకు – చేజేతులా ఉరివేసుకు
చావకు – మార్గమైన శ్రీ యేసును మరువకూ – మన
ఘన – ధన పరలోకము మరువకు – వెరువకు ॥మార్పు॥

5. ఉన్నది క్రొత్త ఆకాశము – అందున్నదీ నీకు అవకాశము
తెరువబడుట చూచుట దీవెన–దేవుని చూచుట పావన భావన॥మా॥

6. క్షేమ కాలమున దేవుని వేడుము – ఆ మహోన్నతుని
నామము పాడుము – సౌజన్యము – నీ జన్మము ధన్యము

నీ జీవితమంతయు - దివ్యము భవ్యము ॥మార్పు॥

**310**

పః: మార్గము జూపుము యింటికి - నా తండ్రి యింటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము - చూపించు కంటికి

1. పాప మమతల చేత - పారిపోయిన నాకు ప్రాప్తించె క్షామము
పశ్చాత్తపము నొంది - తండ్రి క్షమగోరుదు - పంపుము క్షేమము
ప్రభు నీదు శిలువ-ముఖముచెల్లని నాకు - పుట్టించె ధైర్యము ॥మా॥

2. ధనమే సర్వంబనుచు - సుఖమే సర్వంబనుచు తండ్రిని వీడితి
ధరణి భోగములెల్ల - బ్రతుకు ధ్వంసము జేసె - దేవానిన్ చేరితి
దేహీయని నీ వైపు - చేతులెత్తిన నాకు - దారిని జూపుము ॥మా॥

3. దూరదేశములోన - బాగుండ ననుకొనుచు - తప్పితి మార్గము
తరలిపోయిరి నేను - నమ్మిన హితులెల్ల - తరిమె దారిద్ర్యము
దాక్షిణ్యమూర్తి నీ-దయ నాపై కురిపించు - ధన్యునిజేయుము ॥మా॥

4. అమ్ముకొంటిని నన్ను - అధము డొకనికి నాడు - ఆకలి బాధతో
అన్యాయమయిపోయె - పందులు సహ వెలివేయ - అలవడెను వేదన
అడుగంటె అవినీతి-మేల్కొనియె మానవత- ఆశ్రయము జూపుము ॥మా॥

5. కొడుకునే కాదనుచు - గృహమే చెరసాలనుచు - కోపించి వెళ్ళితి
కూలివానగనైన - నీయింట పనిచేసి - కనికరమె కోరుదు
కాదనకు నా తండ్రి - దిక్కెవరునులేరు -క్షమియించి బ్రోవుము ॥మా॥

6. నా తండ్రి నను జూచి - పరిగిడుచు యేతెంచి - నాపైబడి యేడ్చెను
నవజీవమును గూర్చి - యింటికి తోడ్కొనివెళ్లి - నన్ను దీవించెను
నా జీవితవథయంత-యేసు ప్రేమకుధరలో - సాక్షినై యుండెదన్ ॥మా॥

**311**

పః: మీరు బహుగా ఫలించినచో - మహిమ కలుగును తండ్రికి
ఈ రీతిగా ఫలించినచో శిష్యులై యుండెదరు

1. నీరు కట్టిన తోటవలె నీటి వూటవలె నుండెదరు

క్షామములో తృప్తి నిచ్చి క్షేమముగా మిమ్ము నడిపించును
బలపరచును మీ యెముకలను అధికముగా ఫలించుడి ॥మీరు॥

2. చెట్లులేని మెట్టలలో నదుల ప్రవహింపజేయు ప్రభువు
ఎండియున్న నేలనెల్ల నీటిబుగ్గలుగా జేయువాడు
మన ప్రభువైన యేసునందు అధికముగా ఫలించుడి ॥మీరు॥

3. వడిగా ప్రవహించు నదిని బోలి విస్తరింపజేయు తనశాంతిని
ఐశ్వర్యముతో నింపు మిమును – ముదిమివరకు మిమ్ము మోయువాడు
మన ప్రభువైన యేసునందు అధికముగా ఫలించుడి ॥మీరు॥

4. పాడెదరు మూగవారు గంతులు వేసెదరు కుంటివారు
పొగడెదరు ప్రజలెల్లరు ప్రభుని ఆశ్చర్య కార్యములను
మహిమ ఘనత చెల్లించుచు హల్లెలూయ పాడెదరు ॥మీరు॥

**312**

ప॥: మేలుకో... మేలుకో... మేలుకో
క్రైస్తవ యువకా – మేలుకొని
జీవితము సరిదిద్దుకో

1. పాపమనే నిద్రలో – మునిగియున్న
నీవు – రక్షణనే సిలువలో తేలకుండిన
జీవితం – వ్యర్థము – అంతము – నాశనం ॥మేలుకో॥

2. శాపమనే భారముతో – మూల్గు
చున్న నీవు – జీవమనె ముద్రతో
బ్రతుకకుండిన – మరణము.....
తప్పదు – మోక్షము – దొరకదు ॥మేలుకో॥

3. లోకమనే సముద్రమున
యీదుచున్న నీవు – సిలువయనే
నావలో చేరకుండిన – విజయము – పొందవు
పరమున చేరవు ॥మేలుకో॥

4. నీతిరాజ నీడలో – నిలిచి యుండుమా
మహిమరాజు – మహిమకైవేచి
యుండుమా – వాక్యము వీడకు – ప్రార్థనమానకు ॥మేలుకో॥

5. ఈలోకము – నీదికాదు –నీతిపౌరుడా
పరలోకం – నీ కొరకై – వేచియున్నది
అందుకో ఈవిని – హత్తుకో – యేసుని ॥మేలుకో॥

## 313

పః: మేము భయపడము – ఇక మేము భయపడము
ఏ కీడురాదని – యేసే చెప్పెను మాకు

1. దైవభ్రష్టులమైన మమ్ము దివ్యంపుగా రక్షించెను
దివారాత్రులు – దేవుడే కాయును. ॥మేము॥

2. శత్రు కోటిమమ్ము జుట్టన్ – పాతాళము మ్రింగజూడన్
నిత్యుడు యేసు – నిత్యమూ కాయును ॥మేము॥

3. అగ్ని పరీక్షలయందు – వాగ్ధానమిచ్చే మాతోనుండ
ఏ గడియైననూ – విడువకకాయును ॥మేము॥

4. బలమైన ప్రభుహస్తములు – వలయమువలె మమ్ము జుట్టి
పలువిధములుగా – కాపాడుమమ్ము ॥మేము॥

5. కునకడుమనదేవుడు – ఎన్నడు నిద్రించడు
కనుపాపగామము – కాపాడునెప్పుడూ ॥మేము॥

6. జీవిత కష్టనష్టములు – ఆవరించి దుఃఖపరచ
దేవుడొసంగిన – ఈవుల నెంచుచూ ॥మేము॥

7. ఇహమందు మనశ్రమలన్ని – మహిమకుమార్చెడు ప్రభున్
మహిమ పరచి – మ్రొక్కెదమిలలో ॥మేము॥

## 314

పః: యుగ యుగములకు – రాజువే
తరతరములకు – ప్రభువే

నీ రాజ్యమునకు – అంతమే లేదు
నీతి న్యాయం వర్ధిల్లునే
స్తోత్రము... స్తోత్రము... స్తోత్రము... స్తోత్రము...

1. రాజులెందరయిన – రాజ్యాలు ఎన్నైనా
పాలించువాడవు – నీవే కదా
నీతి న్యాయములకు – కర్తవైన దేవా
శాంతి సమాధానము – విస్తరించునే

2. చీకటి లేని – రాత్రులు లేని
దివ్యకాంతిమయమైన నీ రాజ్యములో
వేవేళ పరిశుద్ధుల – సహవాసముతో
కలిసి నిన్ను నేను – కొనియాడెదా

3. కలతలు లేని – కన్నీరు లేని
ఆకలి దప్పులు – లేనేలేని
సమాధాన రాజ్యములో – నన్ను నిలుపుటకు
నీ ఆత్మతో నన్ను – నింపితివయ్యా

## 315

ప॥: యుదా రాజసింహం తిరిగి లేచెను
తిరగి లేచెను మృతిన్ గెలిచి లేచెను

1. నరక శక్తులన్నీ ఓడిపోయెను
ఓడిపోయెను అవి వాడి పోయెను ॥యుదా॥

2. దూత సైన్యమంత స్తుతించుచుండ
స్తుతించుచుండ – యేసున్స్తుతించుచుండ ॥యుదా॥

3. మరణపు సంకెళ్ళను – త్రెంచివేసెను
త్రెంచి వేసెను – వాటిన్ వంచి వేసెను ॥యుదా॥

4. యేసు లేచెనని – మ్రోగుచున్నదా
మ్రోగుచున్నదా – భయమున్ తోలుచున్నదీ ॥యుదా॥

5. వనితల్ – దూతవార్త విశ్వసించిరి

విశ్వసించిరి – మదిన్ సంతసించిరి ॥యుదా॥

6. పునరుత్థానుడెన్నడు – మరణించడు

మరణించడు – ఎన్నడు మరణించడు ॥యుదా॥

7. యేసూ నీదు పాదం మ్రొక్కెదము

మ్రొక్కెదము మము ముద్రించుము ॥యుదా॥

**316**

ప॥: యూదా స్తుతి గోత్రపు సింహమా

యేసయ్యా నా ఆత్మీయ ప్రగతి నీ స్వాధీనమా

నీవే కదా నా ఆరాధనా

ఆరాధనా స్తుతి ఆరాధనా – ఆరాధనా స్తుతి ఆరాధనా

1. నీ ప్రజల నెమ్మదికై రాజాజ్ఞ మార్చింది నీవేనని

అహమును అణచి అధికారులను అధముల చేసిన నీకు

అసాధ్యమైనది ఏమున్నది – అసాధ్యమైనది ఏమున్నది? ॥యూదా॥

2. నీ నీతి కిరణాలకై నా దిక్కుదెసలన్ని నీవేనని

అనతి కాలాన ప్రథమ ఫలముగా పక్వపరచిన నీకు

అసాధ్యమైనది ఏమున్నది – అసాధ్యమైనది ఏమున్నది? ॥యూదా॥

3. నీ వారసత్వముకై నా జయము కోరింది నీవేనని

అత్యున్నతమైన సింహాసనమును నా కిచ్చుటలో నీకు

అసాధ్యమైనది ఏమున్నది – అసాధ్యమైనది ఏమున్నది? ॥యూదా॥

**317**

ప॥: యుద్ధము యోహోవాదే (4)

1. రాజులు మనకెవ్వరు లేరు – శూరులు మనకెవ్వర లేరు

సైన్యములకు అధిపతియైన యోహోవా మన అండ ॥యుద్ధ॥

2. వ్యాధులు మనలను పడద్రోసిన – బాధలు మనలను కృంగదీసిన

విశ్వాసమునకు కర్తయైన యేసయ్య మన అండ (2) ॥యుద్ధ॥

3. యెరికో గోడలు ముందున్న, ఎఱ్ఱ సముద్రము ఎదురైన
అద్భుత దేవుడు మనకుండగా భయమేల మనకింక (2)
4. ముడుత కళంకము లేకుండా వధువుగా మనలను సిద్ధపరచ
పరిశుద్ధాత్ముడు మనకుండగా భయమేలా మనకిలలో ॥యుద్ధ॥

## 318

పః: యెడబాయని నీ కృపలో – నడిపించిన నా దేవా
దయగల్గిన నీ ప్రేమలో – నను నిలిపిన నా ప్రభువా
నీకేమి చెల్లింతు – నా ప్రాణమర్పింతు ॥యెడ॥
1. నశించిపోయే నన్ను – నీవు – ఎంతో ప్రేమతో ఆదరించి
నిత్యములో నను నీ స్వాస్థ్యమగ – రక్షణ భాగ్యమ నొసగితివే
నీకేమి చెల్లింతు – నా ప్రాణమర్పింతు ॥యెడ॥
2. నా భారములు నీవే భరించి – నా నీడగ నాకు తోడై యుండి
చెదరిన నా హృది బాధలన్నిటిని – నాట్యముగా నీవు మార్చితివే
నీకేమి చెల్లింతు – నా ప్రాణమర్పింతు ॥యెడ॥
3. అనుదినము నీ ఆత్మలోనే – ఆనంద మొసగిన నా దేవా
ఆహా రక్షక నిన్ను స్తుతించెద – ఆనంద గీతము నేపాడి
నీకేమి చెల్లింతు – నా ప్రాణమర్పింతు ॥యెడ॥

## 319

పః: యెహోవా నా కాపరి నాకు లేమి లేదు
పచ్చికగల చోట్ల మచ్చికతో నడుపున్
1. మరణపు చీకటిలో తిరుగుచుండినను
ప్రభు యేసు నన్ను కరుణతో ఆదరించున్ ॥యె॥
2. పగవారి యెదుట ప్రేమతో నొక విందు
ప్రభు సిద్ధము చేయున్ పరవశ మొందెదను ॥యె॥
3. నూనెతో నా తలను అభిషేకము చేయున్
నా హృదయము నిండి పొర్లుచున్నది ॥యె॥

4. చిరకాలము నేను ప్రభు మందిరములో
వసియించెద నిరతం సంతసముగా నుందున్ ॥యె॥

**320**

ప॥: యెహోవా నా కాపరి
యేసయ్య నా ఊపిరి
మాకు లేనిది లేదు లేమి కలుగదు

1. వాక్యపచ్చికలో ఆకలి తీర్చెను
ఆత్మజలములో దప్పిక తీర్చెను
నా ప్రాణములో సేద తీర్చెను
నీతి మార్గమున నడిపించెను ॥యెహోవా॥

2. కారు చీకటిలో కన్నీరు తుడిచెను
మరణ పడకలో ఊపిరి పోసెను
మాతోడు నీడై నిలచి నడిచెను
శత్రుపీఠమున విందు చేసెను ॥యెహోవా॥

3. పరిశుద్ధాత్మలో ముంచివేసెను
పరమానందము పొంగిపోయెను
పరలోకములో గొఱ్ఱె పిల్లను
నిరతము మేము కీర్తింతుము ॥యెహోవా॥

**321**

ప॥: యెహోవాను గానము - చేసెదము ఏకముగా
మనకు రక్షకుడాయనే - ఆయన మహిమ పాడెదము
ఆయనను వర్ణించెదము - ఆయనే దేవుడు మనకు

1. యుద్ధశూరుడెహోవా - నా బలము నా గానము
నా పితరుల దేవుడా - ఆయన పేరు యెహోవా ॥యెహోవా॥

2. ఫరోరథముల సేనలను - తన శ్రేష్ఠాధిపతులను
ఎఱ్ఱసంద్రములోన - ముంచివేసెనెహోవా ॥యెహోవా॥

3. నీ మహిమాతిశయమున – కోపాగ్ని రగులజేసి
చెత్తవలె దంచెదము – నీపై లేచువారిని ॥యెహోవా॥

4. దోపుడు సొమ్ము పంచుకొని – ఆశ తీర్చుకొందును
నా కత్తిదూసెదను – అని శత్రువనుకొనెను ॥యెహోవా॥

5. వేల్పులలో నీ సముడెవడు – పరిశుద్ధ మహనీయుడా
అద్భుతమైన పూజ్యుడా – నీవంటివాడెవడు ॥యెహోవా॥

6. ఇశ్రాయేలీయులంతా – ఎంతో సురక్షితముగా
సముద్రము మధ్యన – ఆరిన నేలను నడిచిరి ॥యెహోవా॥

## 322

ప॥: యెహోవా నీనామము ఎంతో బలమైనది

1. మోషే ప్రార్థింపగా – మన్నాను కురిపించితివి
యెహోషువ ప్రార్థింపగా – సూర్యచంద్రులనాపితివి ॥యె॥

2. నీ ప్రజల పక్షంబుగా – యుద్ధములు చేసిన దేవా
అగ్నిలోపడవేసినా – భయమేమిలే కుండిరి ॥యె॥

3. సింహాల బోనైనను – సంతోషముగ వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే – రక్షించె నీ హస్తము ॥యె॥

4. చెరసాలలో వేసినా – సంకెళ్లు బిగియించినా
సంఘము ప్రార్థింపగా – బంధాలు విడిపోయెను ॥యె॥

5. పౌలు సీలను బంధించి – చెరసాలలో వేసినా
పాటలతో ప్రార్థింపగా – చెరసాల బ్రద్ధలాయె ॥యె॥

6. మానవుల రక్షణై – నీ ప్రియకుమారునీ
లోకమునకు పంపగా – ప్రకటించె నీ వాక్యము ॥యె॥

## 323

ప॥: యెహోవా నా బలమా – యదార్థమైనది నీ మార్గం
పరిపూర్ణమైనది నీ మార్గం

1. నా శత్రువులు నను చుట్టినను – నరక పు పాశములరికట్టినను

వరదవలె భక్తిహీనులు పొర్లిన
వదలక నను ఎడుబాయని దేవా ॥యె॥

2. మరణపుటురులలో మరువక మొరలిడి – ఉన్నత దుర్గమై రక్షణ
శృంగమై – తన ఆలయములో నా మొర వినెను
అదిరెను ధరణి భయకంపముచే ॥యె॥

3. నా దీపమును వెలిగించువాడు – నా చీకటిని వెలుగుగ జేయున్
జలరాసుల నుండి బలమైన చేతితో
వెలుపల జేర్చిన బలమైన దేవుడు ॥యె॥

4. పౌరుషముగల ప్రభు కోపింపగ – పర్వతముల పునాదులు వణికెను
తన నోటి నుండి వచ్చిన అగ్ని
దహించి వేసెను వైరుల నెల్లన్ ॥యె॥

5. మేఘములపై ఆయన వచ్చును – మేఘములను తనమాటుగ జేయును
ఉరుములు మెరుపులు మెండుగా జేసి
అపజయమిచ్చును అపవాదికిని ॥యె॥

6. దయగలవారిపై దయజూపించును – కఠినుల యెడల వికటము జూపును
గర్విష్టుల యొక్క గర్వము నణచును
సర్వము నెరిగిన సర్వాధికారి ॥యె॥

7. నా కాళ్ళను లేడికాళ్ళగా జేయును – ఎత్తయిన స్థలములో శక్తితో నిలిపి
రక్షణ కేడెము నా కందించి
అక్షయముగ తన పక్షము జేర్చిన ॥యె॥

8. యెహోవా జీవముగల దేవా – బహుగ స్తుతులకు అర్హుడ నీవు
అన్యజనులలో ధన్యత చూపుచు
హల్లెలూయ స్తుతిగానము జేసెద ॥యె॥

## 324

ప॥: యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా
నిన్నే నిన్నే నే కొలుతునయ్యా

నీవే నీవే నా రాజువయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా

1. కొండలలో లోయలలో – అడవులలో ఎడారులలో
నన్ను గమనించినావా – నన్ను నడిపించినావా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా ॥నిన్నే॥

2. ఆత్మీయులే నన్ను అవమానించగ – అన్యులే నన్ను అపహసించగ
అండనీవైతివయ్యా – నా కొండ నీవే యేసయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా ॥నిన్నే॥

3. మరణఛాయలో మెరిసిన నీ ప్రేమ
నలిగిన బ్రతుకున కురిసిన నీ కృప
నన్ను బలపరచెనయ్యా – నిన్నే ఘనపరతునయ్యా ॥యే॥

4. వంచెన వంతెన ఒరిగిన భారన
పొసగక విసిగిన విసరే కెరటాల
కలలో కడతేర్చినావా – నీవలలో నను మోసినావా ॥యే॥

## 325

ప॥: యేసయ్యా త్వరగా వస్తున్నావు! నా కొరకే వస్తున్నావు!
నీ యెదుట నిలువబడే శక్తి నిమ్మయ్యా ॥2॥

1. ద్రాక్షావల్లివి నీవుకదా! ద్రాక్షాతీగలు మేమేకదా!
నీ జీవము మాలో పోసి
మము ఫలియించు తీగగచేయుమయా ॥యేసయ్యా॥

2. పరమ కుమ్మరి నీవేకదా! జిగట మన్ను మేమే కదా!
నీ హస్తము మాపై చాపి!
మము సరియైన పాత్రగ చేయుమయ్యా ॥యేసయ్యా॥

3. గొఱ్ఱెల కాపరి నీవుకదా! గొఱ్ఱెపిల్లలు మేమే కదా!
నీవు మాకు తోడుండి
మము నిత్యమార్గములో నడుపుమయ్యా ॥యేసయ్యా॥

4. నీతిమంతుడ నీవే కదా! నీ నీతి వారసులు మేమేకదా!
నీ నీతితో మము నింపి!
నీ రూపములో మలచుమయ్యా! ॥యేసయ్యా॥

## 326

పః: యేసయ్యా నా హృదయ స్పందన నీవే గదా
విశ్వమంత నా నామము – గణనీయము

1. నీవు కనిపించని రోజు
ఒక క్షణమొక యుగముగ మారెనే (2)
నీవు నడిపించిన రోజున
యుగయుగాల తలపు మది నిండెనే (2)
యుగయుగాల తలపు మది నిండెనే (2) ॥యే॥

2. నీవు మాట్లాడని రోజున
నా కనులకు నిద్దుర కరువాయెనే (2)
నీవు పెదవిప్పిన రోజున
నీ సన్నిధి నాకు పచ్చిక బయలాయెనే (2) ॥యే॥

3. నీవు వరునిగా విచ్చేయు వేల
నా తలపుల పంట పండునే (2)
వధువనై నేను నిను చేరగా
యుగయుగాలు నన్నేలు కొందువనే (2) ॥యే॥

## 327

పః: యేసయ్యా – నిన్ను స్తుతియింతును
నీ నామము – స్తోత్రింతును
నిత్యము – నిరతము
నా ఊపిరి – ఉన్నంత వరకు

1. పాపములో నేను – పడియున్నవేళ
ప్రేమతో నన్ను – పిలిచితివి

పరిశుద్ధునిగా – జేసితివి
నీ పరిశుద్ధ – రక్తముతో ॥యేసయ్యా॥
2. ఏ యోగ్యత లేని – అల్పుడనగు నన్ను
నీ దరిచేర్చి – ఆదరించి
నీ దివ్య సేవలో – నడిపితివి
నీ ఆత్మాభిషేకముతో ॥యేసయ్యా॥
3. ఆశ్రయం నీవై – ఆధారం నీవై
ఆదుకొంటివి – అన్నివేళల
ఎవ్వరు లేని – ఒంటరిని
నాకు తోడుగా నిలచితివి ॥యేసయ్యా॥
4. నా శేష జీవితం – ఎంతో తెలియదు
అంతా నీకే – అంకితము
చాలదు దేవా – నా బలము
నీ కృప నా కివ్వు – నిత్యము ॥యేసయ్యా॥

**328**

ప॥: యేసయ్యా! నిన్ను చూడాలనీ ఆశ
మెస్సయ్యా! నిన్ను చేరాలనీ ఆశ – 2
ఎవరు ఉన్నారు నాకు ఈ లోకంలో
ఎవరు ఉంటారు తోడు నా జీవితమందు
ఇమ్మానుయేలైనా నా దైవం నీవేగా
1. అందరు ఉన్నారని – అందరు నా వారనీ
తలచితిని – భ్రమచితిని
చివరికి ఒంటరి నేనైతిని – చివరికి ఒంటరి నేనైతిని
నాగానం నీవయ్యా – నా ధ్యానం నీవయ్యా
నా ప్రాణం నీవయ్యా – నా సర్వం నీవయ్యా
2. అంధకారములో అంధుడనేనైతిని – నిను చూసే నేత్రములు

నా కొసగుమా నజరేయుడా నా కొసగుమా నజరేయుడా

నా ఆశ నీవయ్యా – నా ధ్యాస నీవయ్యా

నా శ్వాస నీవయ్యా – నా భాష నీవయ్యా

**329**

పః: యేసయ్యా నీవె నాకని – వేరెవ్వరు నాకు లేరని

వేనోళ్ల కొనియాడినా – నా ఆశలు తీరవే

అ.ప: కృప వెంబడి కృపను పొందుచూ

కృపలో జయగీతమే పాడుచూ–కృపలో జయగీతమే పాడుచూ ॥కృప॥

1. ఉన్నత ఉపదేశమందున – సత్తువగల సంఘమందున

కంచెగల తోటలోనా – నన్ను స్థిరపరచినందున ॥కృప॥

2. సృష్టికర్తవు నీవేనని – దైవిక స్వస్థత నీలోనని

నా జనులు ఇక ఎన్నడూ – సిగ్గుపడరంటివే ॥కృప॥

**330**

పః: యేసయ్యా – నీవే నా కాపరి

యేసయ్యా – నీవే నా ఊపిరి

నీవు లేక నే బ్రతుకలేను

నిను విడి నను తిరుగనియ్యకు (2)

1. మంచి కాపిర – నీవే యేసయ్యా

నా కొరకూ – నీ – ప్రాణమిచ్చావు (2)

చచ్చిన నన్ను బ్రతికించావు

నీ జనములో – నన్ను చేర్చుకున్నావు (2) ॥యేసయ్యా॥

2. దీనుడనైన – నన్ను నీవు

నీ దరిజేర్చి – ఆదరించావు

నీ కృప నాపై – చూపితివయ్యా

నాకాధారం – నీవే యేసయ్యా (2) ॥యేసయ్యా॥

3. ఇంతకాలం – కాచితివయ్యా (2)

నీదు ఆత్మతో – నడిపితివయ్యా (2)
ఇకను కూడ – నడిపించుమయ్యా
నీ రాజ్యములో – నే చేరువరకు (2) ॥యేసయ్యా॥

**331**

ప॥: యేసయ్యా కనికర పూర్ణుడా
మనోహర ప్రేమకు నిలయుడా
నీవేనా సంతోషగానము
సర్వసంపదలకు ఆదారము

1. నా వలన ఏదియు ఆశించకయే ప్రేమించితివి
నను రక్షించుటకు ఉన్నత భాగ్యము విడచితివి
సిలువ మానుపై రక్తము కార్చి రక్షించితివి
శాశ్వత కృపపొంది జీవింతును ఇల నీకొరకె ॥యేసయ్యా॥

2. నా కొరకు సర్వము ధారాళముగా దయచేయువాడవు
దాహము తీర్చుటకు బండను చీల్చిన ఉపకారివి
అలసినవారి ఆశను తృప్తిపరచితివి
అనంత కృపపొంది ఆరాదింతును అనుక్షణము ॥యేసయ్యా॥

3. నీ వలన బలమునొందిన వారే ధన్యులు
నీ సన్నిధియైన సీయోనులో వారు నిలిచెదరు
నిలువరమైన రాజ్యములో నిను చూచుటకు
నిత్యము కృపపొంది సేవించెదను తుదివరకు ॥యేసయ్యా॥

**332**

ప॥: యేసయ్యా – యేసయ్యా – నీ కృప నాకు చాలయ్యా
నీవే నాకు మేలయ్యా (2)

1. నీ కృపయే నాకు అభిషేక తైలం–ఆ కృపయే నా ఆత్మకు బలము (2)
నీ కృపయే నా జీవాధారం (2)
ఆ కృపయే నా ఈ స్థితికి కారణం (2) ॥యే॥

2. ఎందరు ఉన్నా మేలేమి లేదు – ఒంటరిగానే పోరాడుచుంటిని (2)
నాకు విజయమునిచ్చే దేవా (2)
నీవే నాకు తోడు నీడ (2) ॥యేసయ్యా॥

3. కృప వెంబడి కృప నొసగుము దేవా – నీలో నిలచి ఫలియించుటకు (2)
నీ కృపలేక మనలేను ఇలలో (2)
నీవులేక నే బ్రతుకలేను (2) ॥యేసయ్యా॥

**333**

ప॥: యేసయ్యా .... ఆ.... నా మంచి వ్యవసాయకుడా ॥2॥
కంచేగల తోటలో స్థిరపరచినావా..
ఫలియించేదా నూరంతలుగా..
వికసించేదా నీకృపలో ॥యేసయ్యా॥

చ–1) నిజమైన ద్రాక్షవల్లిని నీవే...
నీలో ఫలియించు తీగేను నేనే ॥2॥
ఆకు వాడక చిగురించేదా...
కాపుమానక ఫలియించేదా ॥2॥ ॥యేసయ్యా॥

చ–2) జీవజలముల నది ఊటపు నీవే...
నీ యోరన నాటబడిన కొమ్మను నేనే ॥2॥
యెట్టకలిగిన బయమొందును
వర్షింపకున్న చింతనోందను ॥2॥ ॥యేసయ్యా॥

చ–3) జీవాధిపతియైన దేవుడ నీవే..
నా నిత్యజీవమునకు ధాతవు నీవే ॥2॥
తరతరములు నీతో జీవింతును
యుగయుగములు నీతో ఆనందింతును ॥2॥ యేస॥

**334**

ప॥: యేసయ్యా నామములో శక్తి ఉన్నదయ్యా ॥2॥
నమ్మితే చాలు నీవు పొందుకుంటావు శక్తి ॥2॥ ॥యేస॥

1) పాపాలను క్షమియించే శక్తికలిగినది యేసయ్య నామం
పాపిని పవిత్రపరిచే శక్తికలిగినది యేసయ్య నామం ॥2॥
2) రోగికి స్వస్థతనిచ్చే శక్తికలిగినది యేసయ్య నామం
మనస్సుకు నెమ్మదినిచ్చే శక్తికలిగినది యేసయ్య నామం ॥2॥
3) దురాత్మలను పారద్రోలే శక్తికలిగినది యేసయ్య నామం
మృతులను లేవనెత్తే శక్తికలిగినది యేసయ్య నామం ॥2॥
4) ఆపదలో రక్షించే శక్తికలిగినది యేసయ్య నామం
ఆత్మలభారం తీర్చే శక్తికలిగినది యేసయ్య నామం ॥2॥
5) పరిశుద్ధతనిచ్చే శక్తికలిగినది యేసయ్య నామం
పరలోకానికి చేర్చే శక్తికలిగినది యేసయ్య నామం ॥2॥

**335**

ప॥: యేసు గొరియ పిల్లను నేను వధకు తేబడిన
గొరియ పిల్లను దిన దినము చనిపోవుచున్నాను
యేసు క్రీస్తులో బ్రతుకుచున్నాను
1. నా తలపై ముళ్లు గుచ్చబడినవి – నా తలంపులు ఏడుస్తున్నవి
నామోమున ఉమ్మివేయబడినది–నా చూపులు తలదించుకున్నవి॥యే॥
2. నా చేతులు సంకెళ్లు పడినవి – నా వ్రాతలు చెరిగిపోతున్నవి
నాకాళ్లకు మేకులు దిగబడినవి – నా నడకలు రక్తసిక్తమైనవి ॥యే॥

**336**

ప॥: యేసు రాజు రాజుల రాజై
త్వరగా వచ్చుచుండె త్వరగా వచ్చుచుండె
అ.ప: హోసన్నా జయమే హోసన్నా జయం మనకే
1. యొర్దాను ఎదురైనా – ఎఱ్ఱ సంద్రము పొంగిపొర్లినా
భయము లేదు జయము మనకే
విజయగీతము పాడెదము ॥హోసన్నా॥
2. శరీర రోగమైనా – అది ఆత్మీయ వ్యాధియైనా

యేసు గాయముల్ స్వస్థపరచును
రక్తమే రక్షణ నిచ్చున్ ॥హోసన్నా॥

3. హల్లెలూయ స్తుతి మహిమ – ఎల్లప్పుడు
హల్లెలూయ స్తుతి మహిమ
యేసురాజు మనకు ప్రభువై – త్వరగా వచ్చుచుండె ॥హోసన్నా॥

**337**

పః: యేసు ప్రభును స్తుతించుట – యెంతో యెంతో మంచిది

1. మహోన్నతుడా – నీ నామమును – స్తుతించుటయే బహుమంచిది
హల్లెలూయ – హల్లెలూయ – హల్లెలూయ – హల్లెలూయ ॥హ॥
2. విలువైన రక్తము – సిలువలో కార్చి – కలుషాత్ముల మమ్ము
ప్రభు కడిగెను ॥హ॥
3. ఎంతో గొప్ప–రక్షణనిచ్చి–వింతైన జనముగా –మము జేసెను ॥హ॥
4. మా శైలము – మా కేడెము మా కోటము మా ప్రభువే ॥హ॥
5. ఉన్నత దుర్గము–రక్షణ శృంగము–రక్షించువాడు మన దేవుడే ॥హ॥
6. అతి సుందరుడు – అందరిలోన – అతి కాంక్షణీయుడు
అతి ప్రియుడు ॥హ॥
7. రాత్రింబవళ్ళు–వేనోళ్ళతను – స్తుతించుటయే బహు మంచిది ॥హ॥

**338**

పః: యేసుతో – ఠీవిగాను పోదమా
అడ్డుగా – వచ్చువైరి గెల్వను
యుద్ధనాదంబుతో – బోదము

1. రారాజు – సైన్యమందు జేరను
ఆ రాజు – దివ్యసేవ జేయును
యేసురాజు ముందుగా – ధ్వజముబట్టి నడువగా
యేసుతో – ఠీవిగాను వెడలను ॥యేసుతో॥
2. విశ్వాస – కవచమును ధరించుచు

ఆ రాజు – నాజ్ఞ మదిని నిల్పుచు
అనుదినంబు శక్తిని –బొందుచున్నవారమై
యేసుతో – ఠీవిగాను వెడలను ॥యేసుతో॥

3. శోధనలు – మనలచుట్టి వచ్చినా
సాతాను – అంబులెన్ని తగిలినా
భయములేదు మనకిక – ప్రభువచెంత నుండగా
యేసుతో – ఠీవిగాను వెడలును ॥యేసుతో॥

4. ఓ యువతి యువకులారా – జేరుడి
శ్రీ యేసురాజు వార్త – చాటుడి
లోకమంత ఏకమై – యేసునాధు గొల్వను
సాధనం బెవరు – నీవు నేనెగా ॥యేసుతో॥

**339**

పు॥: యేసుతో సాగిపో – యేసులో నిలిచిపో
యేసుని సిలువ విలువ – తెలియజూపుమా
యేసురాజు ముందు నడువుగా – నీతి రాజ్యం స్థాపించుమా ॥యేసు॥

1. కొండలైన లోయలైననూ – ఎండమావి మాయలైననూ
నిండు మనసుతో వెంబడించుమా – సిలువ బలము నీకు తోడుగా॥యేసు॥

2. అంధకార మావరించినా – వైరముతో కూలద్రోసినా
సిలువశక్తితో కత్తి దూయుమా – యేసు నీకు వెలుగు రక్షణ ॥యేసు॥

3. నిలువ దగిన పురము లేమియు – ఇలలో లేవు బయలు వెడలుమా
గవిని వెలుపట శ్రమను పొందిన
యేసు సిలువ మోసుకొనుయిక ॥యేసు॥

4. దేని గూర్చి చింత పడకుమా – చెంత చేరి విన్నవించుమా
కృతజ్ఞతలతో ప్రార్థించుమా – దైవశాంతి నీకు తోడుగా ॥యేసు॥

**340**

పు॥: యేసురాజుగా వచ్చుచున్నాడు

భూలోకమంత తెలుసుకుంటారు ॥2॥
రవికోటి తేజుడు – రమ్యమైన దేవుడు ॥2॥
రారాజుగా వచ్చుచున్నాడు ॥2॥ ॥యేసు॥

1. మేఘాల మీద యేసు వచ్చుచున్నాడు – పరిశుద్ధులందరిని
తీసుకుపోతాడు (2)
లోకమంతా శ్రమకాలం – విడువబడుట బహుఘోరం ॥2॥ ॥యేసు॥

2. ఏడేండ్లు పరిశుద్ధులకు – విందౌబోతుంది
ఏడేండ్లు లోకం మీదికి – శ్రమ రాబోతుంది ॥2॥
ఈ సువార్త మూయబడున్
వాక్యము కరువగును ॥2॥ ॥యేసు॥

3. వెయ్యేండ్లు యిలపై యేసు రాజ్యమేలును
ఈ లోక రాజ్యాలన్నీ – ఆయన యేలును ॥2॥
నీతి శాంతి వర్ధిల్లునూ – న్యాయమే కనబడుచుండును ॥2॥ ॥యేసు॥

4. ఈ లోక దేవతలంతా – ఆయన ముందర
సాగిలపడి నమస్కరించి – గడగడలాడును ॥2॥
వంగని మోకాళ్ళన్నీ యేసయ్య ఎదుట వంగిపోవును ॥2॥ ॥యేసు॥

5. క్రైస్తవుడా మరువవద్దు ఆయన రాకడ
కనిపెట్టి ప్రార్ధన చేసి సిద్ధముగా నుండు
రెప్పపాటున మారాలి – యేసయ్య చెంతకు చేరాలి ॥2॥ ॥యేసు॥

## 341

ప॥: యేసుని ప్రజలు బలవంతులు
వెంబడించువారు శక్తిమంతులు

1. పాపులకూ తన రక్షణ నిచ్చెను – పరలోకంలో స్థానమిచ్చెను
సమాధానంబుతో స్తుతి చెల్లించుచూ యేసు నీ ప్రేమలో సాగెదం ॥యే॥

2. కుంటివారికి నడక నిచ్చెను – గ్రుడ్డి వారికి చూపునిచ్చెను
సంతోషంబుతో గంతులు వేయుచూ యేసునీ ప్రేమలో సాగెదం॥యే॥

3. చెవిటి వారికి వినికిడి నిచ్చెను – మూగ వారికి మాట నిచ్చెను
ఉత్సాహంబుతో ఉరకలు వేయుచూ యేసునీ ప్రేమలో సాగెదం॥యే॥

4. క్రుంగిన వారిని లేవనెత్తెను – చెడిన వారిని చేరదీసెను
ఆనందముతో ఆరాధించుచూ యేసు నీ ప్రేమలో సాగెదం ॥యే॥

5. శోధనలో జయము నిచ్చెను – బలహీనులను బలపర్చెను
సంగీతముతో నాట్యము చేయుచూ యేసు నీ ప్రేమలో సాగెదం॥యే॥

**342**

ప॥: యేసు త్వరలో వచ్చుచుండె ఎరిగి
యుంటివా ప్రియుడా యేసు వచ్చు వేళ
నీవు వేచి యుందువా ॥2॥

1. కడబూర మ్రోగగనే ప్రభు యేసు దిగి వచ్చున్
నడి ఆకాశమందున ప్రభు చేరి నిన్ పిలచున్
వడిగా వడిగా ఉన్నరీతిన ప్రభుని చేరి యుందువా
ఆత్మ రూపి అయిన క్రీస్తుతో ఆనందింతువా ॥2॥

2. మన పాపంబుల కొరకు ప్రభు ప్రాణం పెట్టెను
పవిత్రుల చేయుటకు ప్రభు తిరిగి వేచెను ॥2॥
మారు మనస్సు నొందకుండా చేరవు పరలోకం
మారు మనస్సు నొందిన వారే పరమున చేరెదరు ॥2॥

3. పరలోక పట్టణము ప్రభు యేసుని మందిరము
అది సుందర నగరము పరిశుద్ధులకు నిలయము ॥2॥
ఆకలి దప్పికలు ఉండవచ్చుట చీకటికి తావేలేదు
ఆత్మరూపి అయిన క్రీస్తులో ఆనందింతువా ॥2॥

4. ప్రభు యేసుని రాకడ ఆలస్యంబని
వేచి యుంటివా యోచించి యుంటివా ॥2॥
కునికి కునికి నిద్రించెదవా ప్రార్థన చేయుట మరచెదవా
రెప్పపాటున ప్రభు వస్తే నీ గతి ఏమౌనో ॥2॥ ॥యే॥

**343**

పః: యేసు నాలో నీవు – నివసించినా ఎంతో మేలు (2)

ఆ.. ఆ.. ఆ.. ఆ.. ఆ.. (2)

1. పాపలోకం – పాడు జీవితం – పతనమైన – నాదు బ్రతుకు (2)
పరము నుండి – గాంచి నీవు (2)
పాపిని బ్రోవ – భువికేతెంచిన (2) ॥యేసు॥

2. నాదు పాప – భారం మోసి
ప్రాణమిచ్చిన – ప్రాణనాధుడా (2)
పరిశుద్ధునిగా – నన్ను జేసి (2)
పరలోకంలో – నన్ను చేర్చ (2) ॥యేసు॥

3. ఆపదలెన్నో – సంభవింపగా
ఆత్మీయులంతా – అవమానించగా (2)
ఆత్మనాలో – క్రుంగియుండగా (2)
ఆదరించి – ఉజ్జీవింప (2) ॥యేసు॥

**344**

పః: యేసు చావొందె సిలువపై నీ కొరకే నా కొరకే

ఎంత గొప్ప శ్రమనోర్చెను నీ కొరకే నా కొరకే

1. నదివలె యేసు రక్తము – సిలువలోనుండి ప్రవహించె
పాపము కడిగె మలినంబు తుడిచె – ఆ ప్రశస్త రక్తమే ॥యేసు॥

2. నేడే నీ పాపము లొప్పుకో – నీ పాపదాగులు తుడుచుకో
నీ ఆత్మతనువులశుద్ధిపరచుకో – క్రీస్తుయేసువరక్తములో ॥యేసు॥

3. పాపశిక్ష పొందతగియుంటిమి – మన శిక్ష ప్రభువే సహించెను
నలుగగొట్టబడె పొడువబడె నీకై – అంగీకరించు యేసుని ॥యేసు॥

**345**

పః: రక్షకుండుదయించినాడట మనకొరకు బరమ రక్షకుండుదయించి

నాడట – రక్షకుండదయించినాడు – రారె గొల్లబోయులారా

తక్షణమునబోయి మన ని- రీక్షణ ఫలమొందుదము ॥రక్ష॥

1. దావీదు వంశమందు - ధన్యుడు జన్మించినాడు - దేవుడగు యోహోవా
మన - దిక్కుదేరి చూచినాడు ॥రక్ష॥

2. గగనమునుండి దిగి - ఘనుడు గబ్రియేలు దూత-తగినట్టు
చెప్పె వారికి మిగుల సంతోషవార్త ॥రక్ష॥

3. వర్తమానము జెప్పి దూత-వైభవమున పోవుచున్నాడు
కర్తను జూచిన వెనుక - ఆగాంతుము విశ్రమం బప్పుడు ॥రక్ష॥

4. పశువుల తొట్టిలోన భాసిల్లు వస్త్రముల జుట్టి-శిశువును గను
గొందురని శీఘ్రముగను దూత తెల్పె ॥రక్ష॥

5. అనుచు గొల్లలొకరి కొక-రానవాలు జెపకొనుచు
అనుమతించి కడకు క్రీస్తు - నందరికిని దెల్పినారు ॥రక్ష॥

**346**

ప॥: రక్షణ ఔన్నత్యము రక్షకుడే తెలుపును
పర్వత శిఖర శ్రేణులవలెనే నిశ్చలమైనది.

1. మలిన వస్త్రము వలెనే - నిండియుంటిమి నిందలతో
తండ్రి మాదిరిగా మము వెదకివచ్చి
వింతగా మమ్ము రక్షించెన్ ॥రక్షణ॥

2. అరణ్య ప్రదేశములో - పాడైన ఎడారిలో
కనుగొనెను పరామర్శించెన్
కనుపాపవలె దాచెన్ ॥రక్షణ॥

3. యాకోబువలె నుంటిమి - ఇశ్రాయేలుగా మార్చెను
తన స్వాస్థ్యముగా, తన భాగముగా
తన జనముగానైతిమి ॥రక్షణ॥

4. పర్వతములను సృజించెన్ - శ్రేష్ఠమైనవి నిచ్చెన్
అబ్రహాం మోషే ఏలియా యేసు
ఎక్కిరి శిఖరములను ॥రక్షణ॥

5. పక్షిరాజువలె ప్రభువు – రెక్కలతో మము మోయున్
అలసట లేక, మము పట్టుకొని
ఆకసమున నడుపును ॥రక్షణ॥

6. యేసుని సత్యములు – పర్వత శిఖరములు
పరిపూర్ణమగు ప్రభు రక్షణను
పరికింపజేయును ॥రక్షణ॥

7. యెషయా ప్రవచనములు – రక్షణ వివరములు
శిఖర శ్రేణి యనుభవములు
శిఖరముపై బొందుము ॥రక్షణ॥

## 347

ప॥: రాకడ సమయములో – కడబూర శబ్ధంతో
యేసుని చేరుకొనే – విశ్వాసం నీకుందా?

ఆ. రావయ్యా యేసయ్య వేగమె రావయ్యా
రావయ్యా యేసునాధ వేగమె రావయ్యా

1. యేసయ్యా రాకడ సమయంలో – ఎదురేగే రక్షణ నీకుందా?
లోక ఆశలపై విజయం నీకుందా?

2. ఇంపైన దూపవేదికగా – యేకాంత ప్రార్థన నీకుందా
యేసు ఆశించే దీనమనసుందా?

3. దినమంతా దేవుని సన్నిధిలో – వాక్యం కొరకు ఆకలి నీకుందా?
యేసు నాధునితో – సహవాసం నీకుందా?

4. శ్రమలోన సహనం నీకుందా – స్తుతియించే నాలుక నాకుందా?
ఆత్మల కొరకైన – భారం నీకుందా?

5. నీ పాతరోత జీవితము – నీ పాప హృదయం మారిందా?
నూతన హృదయంతో – ఆరాధన నాకుందా?

6. అన్నింటికన్న మిన్నగను – కన్నీటి ప్రార్థన నీకుందా?
ఎల్లవేళలో – స్తుతియాగం నాకుందా?

## 348

పు: రాజ – జగమెరిగిన నా యేసురాజా
రాగాలలో అనురాగాలు కురిపించిన
మన బంధము – అనుబంధము
విడదీయగలరా – ఎవరైను – మరి ఏదైనను?

1. దీన స్థితియందున – సంపన్న స్థితియందున
నడచినను – ఎగిరినను – సంతృప్తి కలిగియుందునే
నిత్యము ఆరాధనకు – నా ఆధారమా
స్తోత్రబలులు నీకే – అర్పించెద యేసయ్యా ॥రాజ॥

2. బలహీనతలయందున అవమానముల యందున
పడినను కృంగినను నీ కృప కలిగియుందునే ॥నిత్య॥

3. సీయోను షాలేము – మన నిత్య నివాసము
చేరుటయే నా ధ్యానము – ఈ ఆశ కలిగియుందునే
నిత్యము ఆరాధనకు – నా ఆధారమా
స్తోత్రబలులు నీకే – అర్పించెద యేసయ్యా ॥రాజ॥

## 349

పు: రాజా నీ భవనములో రేయింబవల్ వేచియుందును – యేసు
స్తుతించి ఆనందింతును చింతలు మరచెదను – నిన్ను

1. నాబలమా నాకోట ఆరాధనా నీకే
నా దుర్గమా ఆశ్రయమా ఆరాధన నీకే

అ.ప: ఆరాధనా ఆరాధనా అబ్బా తండ్రి నీకేనయ్యా ॥రాజా॥

2. అంతట నివసించు యెహోవా ఏలోహిమ్
మాయొక్క నీతీ యెహోవా సిద్కెను ॥ఆరాధనా॥

3. పరిశుద్ధ పరచు యెహోవా మెక్కాదేసు
రూపించు దైవం యెహోవా ఓసేము ॥ఆరాధనా॥

## 350

ప॥: రాజుల రాజు యేసే – త్వరలో రానైయున్నాడు యేసు ॥రాజు॥
అహ, హహహ, ఒహో, హో హో హో
ఓహో, ఓహో, హోసన్నా – అహ అహ, హల్లెలూయ

1. న్యాయాధిపతిగా – మేఘవాహనుడై (2)
వేవేల దూతల – పరివారముతో (2)
వేవేగ ప్రభుయేసు – వచ్చుచుండే (2) ॥రాజుల॥

2. ఆర్భాటముతో – ప్రధానదూత శబ్దముతో (2)
దేవుని బూరతో – దేవ దేవుడేసయ్యా (2)
దివి నుండి – భువికి దిగివచ్చుచుండే (2) ॥రాజుల॥

3. మృతులైన – పరిశుద్ధుల లేవనెత్తుటకు (2)
బ్రతికున్న మనలను – అక్షయులుగా చేసి (2)
తన నిత్య రాజ్యముకు – కొనిపోవవచ్చును (2) ॥రాజుల॥

## 351

ప॥: రారాజు వస్తున్నాడో – జనులారా
రాజ్యము తెస్తున్నాడో
త్వరపడి వేగమేరండీ – ప్రియులారా
ప్రభుని చేరగ రండి
వస్తానన్న యేసు రాజు రాక మానునా
తెస్తానన్న బహుమానము తేక మానునా ॥2॥ ॥రారాజు॥

1. పాపానికి జీతం రెండవ మరణం
అది అగ్ని గుండము – అందులో వేదన ॥2॥
మహిమకు యేసే మార్గము జీవము ॥2॥
అందుకే నమ్ముకో యేసయ్యను
పొందుకో నీపాప పరిహారము ॥2॥ ॥వస్తా॥ ॥రారాజు॥

2. పాపం చేయొద్దు – మహా శాపము అయ్యో

ఈ పాప ఫలితము – ఈ రోగ రుగ్మతలు ॥2॥
యేసయ్య కార్యాలూ స్వస్థతకు కారణం
యేసయ్య కార్యాలూ రక్షణకు మార్గం
అందుకేనమ్ముకో యేసయ్యను
పొందుకో నీపాప పరిహారము ॥2॥ ॥వస్త్రా॥ ॥రారాజు॥

3. కనురెప్ప పాటుగా – కడబూర మ్రోగగా
పరమునా – వుందురు నమ్మినా వారందరూ ॥2॥
నమ్మని వారందరూ – శ్రమల పాలవుతారు ॥2॥
అందుకే నమ్ముకో యేసయ్యనూ
పొందుకో నీపాప పరిహారమూ ॥2॥ ॥వస్త్రా॥ ॥రారాజు॥

## 352

ప॥: రావా యేసు
నీ రాక కోసం వేచియున్నాను ॥2॥
నిన్ను చూడాలని – నిన్ను చేరాలని – నీలో ఉండాలని...
నీ రాక కోసం వేచియున్నాను ॥2॥

1. దుప్పినీటి వాగుల కొరకై – ఎదురుచూచునట్లు ॥2॥
నా ప్రాణము – నీ రాకకై వేచియున్నది ॥2॥
రావా ప్రభు – రావాయేసు ॥2॥

2. కావలి వారు ఉదయం కొరకై –
ఎదురుచూచునట్లు
నా ఆత్మయు – నీ రాకకై వేచియున్నది ॥2॥
రావా ప్రభు – రావా యేసు ॥నీ॥

3. యజమాని చేతులవైపు దాసుడు – చూచునట్లు ॥2॥
నా దేహము – నీ రాకకై వేచియున్నది ॥2॥
రావా ప్రభు – రావా యేసు ॥నీ॥

**353**

పః: రుచిచూచి ఎరిగితిని – యెహోవా ఉత్తముడనియు
రక్షకు నాశ్రయించి – నే ధన్యుడనైతిని

1. గొప్ప దేవుడవు నీవే స్తుతులకు పాత్రుడ వీవే
తప్పక ఆరాధింతు దయాళుడవు నీవే ॥రుచి॥

2. మహోన్నతుడవగు దేవా ప్రభావము గలవాడా
మనస్సార పొగడెదను నీ ఆశ్చర్య కార్యములన్ ॥రుచి॥

3. మంచి తనము గలదేవా అతి శ్రేష్ఠుడవు అందరిలో
ముదమార పాడెదనిన్ను అతి సుందరుడవనియు ॥రుచి॥

4. నా జీవితమంతయును యెహోవాను స్తుతియించెదను
నా బ్రతుకు కాలములో నా దేవుని కీర్తింతున్ ॥రుచి॥

5. సంతోషించు నెల్లప్పుడు కష్ట దుఖ బాధలలో
ఎంతో నెమ్మదినిచ్చునా రక్షకుడు యేసు ॥రుచి॥

6. ప్రార్థింతును ఎడతెగక ప్రభుసన్నిధిలో చేరి
సంపూర్ణముగా పొందెదను అడుగు వాటన్నిటిని ॥రుచి॥

7. కృతజ్ఞత చెల్లింతు ప్రతి దానికొరకు నేను
క్రీస్తుని యందే తృప్తి పొంది హర్షించెదను ॥రుచి॥

**354**

పః: రెండే రెండుదారులు – ఏదారి కావాలో మానవా: (2)
ఒకటి పరలోకం మరియెకటి పాతాళం (2)
పరలోకం కావాలో పాతాళం కావాలో (2)
తెలుసికో మానవా ! (2)

1. పరలోకం గొప్ప వెలుగులో – ఉన్నది పరిశుద్ధల కోసం
రాత్రియుండదు అచ్చట చీకటుండదు, సూర్యుడుండడు.
అచ్చట చంద్రుడుండడు (2)
దేవుడైన ప్రభువే ప్రకాశించుచున్నాడు

యుగ యుగములు పరలోక రాజ్యమేలుచుండును (2)
యేసు ప్రభుని నమ్ముకో పరలోకం చేరుతావు (2)
॥రెండే రెండూ॥

2. పాతాళం అగ్ని గుండము ఉన్నది ఘోర పాపుల కోసం
అగ్ని అరదు పురుగు చావదు – గప్పగప్పన రగులు చుండును
ధనవంతుడు అగ్నిలో బాధపడుచున్నాడు –
అబ్రహాము రొమ్మున లాజరును చూచాడు –
ధనవంతుడు చూచి దాహముని అడిగాడు ॥రెండే రెండూ॥

3. పుడతావు నీవు దిగంబరిగా – వెళతావు నీవు దిగంబరిగా
గాలి మేడలు ఎన్నో కడతావు – నా కంటే ఎవ్వరు ఉన్నారంటావూ
లోకంలో ఘోరమైన పాపాలు చేస్తావు – ఆ పాపాలే నిన్ను
అగ్ని పాలు చేస్తాయి –
అగ్ని లోన పడకుండా యేసు ప్రభుని నమ్ముకో ॥రెండే॥

**355**

ప॥: రేయిపగలు నీ పదసేవే – జీవదాయక చేయుట మేలు
సాటిలేని దేవుడనీవే – నాదుకోట కొండయునీవే ॥రేయి॥

1. పరమపురిలో వరదా నిరతం – దూతగణములు స్తుతులను సల్పి
శుద్ధుడు పరిశుద్ధుడనుచు – పూజనొందే దేవుడనీవే ॥రేయి॥

2. జిగటమన్నె మానవులంతా – పరమ కుమ్మరి ప్రభుడవునీవే
సృష్టికర్తను మరచి జనులు – సృష్టినే పూజించుట తగునా? ॥రేయి॥

3. పెంటకుప్పల నుండి దీనుల – పైకిలేపు ప్రభుడ నీవే
గర్వమడచి, గద్దెలు దింపి – ఘనులనైనా మేపవా గడ్డి ॥రేయి॥

4. నరుల నమ్ముటకంటె నిజముగ – నీదుచరణం శరణము దేవా
రాజులను ధర నమ్ముటకంటె – రాజరాజువు నాకాశ్రయము ॥రేయి॥

5. అగ్నివాసన నంటకుండా – అబెద్నగోలతో నుండిన దేవా
దానియేలును సింహపు బోనులో – ఆదుకున్న నాధుడనీవే ॥రేయి॥

6. పరమగురుడవు, ప్రభులకు ప్రభుడవు – పరముజేర్చే పథము నీవే
అడుగుజాడలలో నడచి హానోకు – పరముచేరే ప్రాణముతోడ ॥రేయి॥

7. మృతుల సహితము లేపినావు – మృతిని గెల్చి లేచినావు
మృతులనెల్లా లేపేవాడవు – మృత్యువును మృతిజేసితి నీవు ॥రేయి॥

**356**

పు॥: లెక్కించలేని – స్తోత్రముల్
దేవా ఎల్లప్పుడు – నే పాడెదన్
ఇంతవరకు – నా బ్రతుకులో
నీవు చేసిన – మేళ్లకై ॥లెక్కి॥

1. ఆకాశ – మహాకాశముల్
అందున్నట్టి – సమూహముల్
ఆకాశమున – ఎగురనవన్ని
దేవా – నిన్నే కీర్తించును ॥లెక్కి॥

2. భూమిపై – కనపడె పైరుల్
సుడిగాలియు – మంచును
అడవిలో – నివసించేవన్నీ
దేవా – నిన్నే కీర్తించును ॥లెక్కి॥

3. నీటిలో నివశించు ప్రాణుల్
ఆ మత్స్య – మహా మత్స్యముల్
జీవము – కలిగినవన్ని
దేవా – నిన్నే కీర్తించును.

**357**

1. లెమ్ము తేజరిల్లుమునీకు – వెలుగువచ్చియున్నది – యెహోవా
మహిమ నీపై – ప్రకాశముగా నుదయించె ॥లెమ్ము॥

2. జనములు నీదు వెలుగునకు – పరుగెత్తి వచ్చెదరు రాజులు
నీదు ఉదయకాంతికి వచ్చెదరు ॥లెమ్ము॥

3. సముద్రవ్యాపారము – నీవైపు త్రిప్పబడును జనముల
ఐశ్వర్యము – నీ యొద్దకు వచ్చును ॥లెమ్ము॥
4. దేవదారు సరళగొంజి – చెట్లు నా ఆలయమునకు తేబడును
నాదుపాద – స్థలము మహిమపరచెను ॥లెమ్ము॥
5. నిన్ను శాశ్వతమైన – శోభాతిశయముగ జేతున్ బహు
తరములకు సంతోష – కారణముగ జేసెదన్ ॥లెమ్ము॥
6. వారిలో ఒంటరియైన – వాడు పదివందలగును – ఎన్నిక
లేనివాడు – బలమైనట్టి జననమగును

**358**

ప॥: వ్రతనియమముతో వేడుమ వరదుని ఉపవసించి
దీక్షతో ప్రభుకొరకై ఏసుజాలు ఏమియు వద్దనుచూ
ఏసుజాలు ఏమియువద్దనుచూ ॥వ్రత॥
1. వ్యాధి బాధ వ్యాకులములయందును
కరువు కాటకము కలతలయందును
చేరి నీదు పాపముకై కుమిలీ
చేరరావ ప్రభువా పాపిననీ ॥వ్రత॥
2. మరణభీతి నిను క్రమ్మినయపుడు
శరణులేక నీవు కుమిలినయపుడూ
శ్రీకరుండు ప్రభుయేసు వదనమున
స్వీకరింప నిను గాచు అభమమును ॥వ్రత॥
3. పొలములందు మరి పశువులందురూ
ఫలితమేమి కనజాలనియపుడు
పరమ రక్షకుండగు ప్రభుపాయము
కొరకు నీవు ఆశించినయపుడు ॥వ్రత॥
4. ప్రభువు తట్టు తిరుగుము శుద్ధఆత్మతో
ప్రభువు నిన్నుగని బ్రోచును శీఘ్రమే

ప్రథమఫలము దశమాంశములందున
పరమ వంచకుడవని ప్రార్థించుచూ ||వ్రత||

5. వారమందు బుధశుక్రశని మరి
మాసమందు తొలిఐదు దినములను
నియమమందు బేతేలుకు తరలి
బలము నొందు సంస్కారమునందు ||వ్రత||

## 359

పః: వాగ్దానములిచ్చి – నడిపించినా
గొప్పదేవుని కీర్తించెదను

1. అడుగుపెట్టు ప్రతి స్థలం మీ కిచ్చెదన్
పై వాడువుగా నుందువని
నిత్య నిబంధన చేసితివి ||వాగ్దా||

2. నిబ్బరము కలిగి ధైర్యముగానుండు
దిగులు పడకుము – జడియకుము
నిను విడువను – ఎడబాయనసెను ||వాగ్దా||

3. అంధకార స్థలముల – నిధులను
రహస్య స్థలముల – ధనమును
జనముల ఐశ్వర్య మిచ్చెదను ||4|| ||వాగ్దా||

4. మీ యవమానమునకు ప్రతిగా
రెట్టింపు ఘనత నొందుదురు
నిత్యానందము మీకు కలుగున్ ||4|| ||వాగ్దా||

5. వారిలో ఒంటరి యైనవాడు
వేయి మందిగా నగును
జనములు నీ యొద్దకు వచ్చెదరు ||4|| ||వాగ్దా||

6. పర్వతములు తొలగిపోయినను
మెట్టలు తత్తరిల్లినను

నా కృప నిన్ను విడిచిపోదు ॥4॥ ॥వాగ్దా॥

7. పాడుగా నున్న స్థలములు కట్టుదురు
శిథిలమైన పురములు బాగుచేతురు
పట్టణములు నూతనముగా – స్థాపింతురు ॥4॥ ॥వాగ్దా॥

8. నీకు విరోధముగా – రూపించిన
యే ఆయుధమును – వర్ధిల్లదు
విరోధులు నీ పక్షపు వారగుదురు ॥4॥ ॥వాగ్దా॥

**360**

ప॥: విజయగీతము మనసార నేను పాడెద – నా
విజయముకై ప్రాణత్యాగము చేసావు నీవు ॥2॥
పునరుత్థానుడా! నీవే నా ఆలాపన నీకే నా ఆరాధన ॥2॥

1. ఉన్నతమైన నీ ఉపదేశము నా నిత్యజీవముకే
పుటమువేసితివే నీ రూపు చూడ నాలో
యేసయ్యా నీ తీర్మానమే
నను నిలిపినది నీ ఉత్తమమైన సంఘములో ॥విజయ॥

2. ఒకని ఆయుష్షు – ఆశీర్వాదము నీ వశమైయున్నవి
నీ సరిహద్దులలో నెమ్మది కలిగెను నాలో
యేసయ్యా నీ సంకల్పమే
మహిమైశ్వర్యము నీ పరిశుద్ధులలో చూపినది ॥విజయ॥

**361**

ప॥: వీనులకు విందులు చేసే యేసయ్య సుచరిత్ర
వేగిరమే వినుటకు రారండి ఓ సోదరులారా!

1. రండి వినరారండి
యేసయ్య ఎవరో తెలిసికొనరండి
నీ పాప భారం తొలగించేది యేసయ్యేనండి
మోక్షానికి మార్గం చూపించింది యేసయ్యేనండి ॥రండి వీనులకు॥

2. రండి వచ్చి చూడండి
యేసయ్య చేసే కార్యములు చూడండి
నీ వ్యాధి బాధలు తొలగించేది యేసయ్యేనండి
శాంతి సుఖములు కలిగించేది యేసయ్యేనండి ॥రండి వీనులకు॥

3. సృష్టికర్తను మరచావు నీవు
సృష్టిని నీవు పూజింప దగునా?
భూమ్యాకాశాలను సృష్టించింది యేసయ్యేనండి
నిను నూతన సృష్టిగ మార్చేది యేసయ్యేనండి ॥రండి వీనులకు॥

## 362

ప॥: శక్తిచేత కాదనెను – బలముతో నిది కాదనెను
నా ఆత్మద్వారా దీని చేతునని – యెహోవా సెలవిచ్చెను

1. ఓ గొప్ప పర్వతమా – జెరుబ్బాబెలు నడ్డగింపను
ఎంతమాత్రపు దానవు నీవనెను – చదునుభూమిగా మారెదవు ॥శక్తి॥

2. ఓ ఇశ్రాయేలు విను – నీ భాగ్యమెంత గొప్పది
యెహోవా రక్షించిన నిన్ను – బోలిన వారెవరు ॥శక్తి॥

## 363

ప॥: శుభవేళ – స్తోత్రబలి – తండ్రి దేవా – నీకేనయ్యా
ఆరాధన – స్తోత్రబలి – తండ్రి దేవా – నీకేనయ్యా

1. ఎల్‌షడ్డాయ్, ఎల్‌షడ్డాయ్, సర్వశక్తిమంతుడా (2)
2. ఎల్‌రోహి, ఎల్‌రోహి నను ఇల చూచువాడా (2)
3. యెహోవాషమ్మా మాతో ఉన్నవాడా (2)
4. యెహోవా షాలోమ్ శాంతి నొసగువాడా (2)
5. యెహోవా రాఫా స్వస్థ పరచువాడా (2)
6. యెహోవా యిరే నను పోషించువాడా (2)

**364**

పః: శాశ్వతమైనది నీవు నాయెడ చూపిన కృప
అనుక్షణం ననుకనుపాపవలే కాచిన కృప ॥శాశ్వ॥

1. నీకు బహుదూరమైన నన్ను – చేరదీసిన నా తండ్రివే
నిత్య సుఖశాంతియే – నాకు నీదు కౌగిలిలో ॥శాశ్వ॥

2. తల్లి తన బిడ్డలను మరచినా – నేను మరువలేనంటివే
నీదు ముఖకాంతియే – నన్ను ఆదరించేనులే ॥శాశ్వ॥

3. తట్టుడి మీకు తెరచెదను – వెదకువారికి దొరికెదను
అడుగు ప్రతి వానికి – ఆత్మను ఇచ్చెదనంటివే ॥శాశ్వ॥

4. పర్వతములు తొలగినను – మెట్టలు తత్తరిల్లిన
నా కృపానిను వీడదని – అభయమిచ్చితివే ॥శాశ్వ॥

**365**

పః: శ్రీయేసు మారాజా – ఆ ఆ షాలేము రాజా
ఈ ధరలో ధన్యులను జేయ నరులను
పావనుడవై – పరము విడిచి ధరకు వచ్చితివా!
శిల్వన్ – ప్రాణమిచ్చుటకై

1. జీవహారము – జీవజలము
జీవము – నీవె – జీవింపజేసితివి
నీవుగాక వేరెమాకు – దారిలేదయ్యా
పరమ – దారి నీవయ్యా ॥శ్రీ ఏసు॥

2. గొప్పకాపరి – మంచి కాపరి
ప్రాణమిచ్చితివి – ప్రధాన కాపరి
నీవుగాక వేరె మాకు – దారిలేదయ్యా
పరమ – దారి నీవయ్యా ॥శ్రీ ఏసు॥

3. భారమగు సిల్వను నీపై – మోపె నా పాపం
దేవా – ఓర్చితివా నాకై

నీవుగాక వేరే మాకు – దారిలేదయ్యా
పరమ – దారి నీవయ్యా ॥శ్రీ ఏసు॥

4. ఆదియంతయు – నీవెగ మా – అల్ప ఓమెగయూ
నీవె – అక్షయుండవుగా
హల్లెలూయ, హల్లెలూయా – హల్లెలూయామెన్
హల్లెలూ – యామెన్ ॥శ్రీ ఏసు॥

## 366

పll: శ్రీ యేసుండు జన్మించె రేయిలో
నేడు – పాయక బెత్లెహేమయూరిలో ॥శ్రీ యేసు॥

1. కన్నియ మరియమ్మ గర్భమందున
నిమ్మాను యేలనెడి నామమందున ॥శ్రీ యేసు॥

2. సత్రమందున బశువుల సాలయందున
దేవ – పుత్రుండు మనుజుండాయెనందున ॥శ్రీ యేసు॥

3. పట్టిపొత్తి గుడ్డలతో జుట్టబడి
పసుల తొట్టిలో బరుండబెట్టబడి ॥శ్రీ యేసు॥

4. గొల్లలెల్లరు మిగుల భీతిల్లగ
దెల్పెగొప్ప వార్త దూత చల్లగ ॥శ్రీ యేసు॥

5. మన కొఱకొక్క శిశువు పుట్టెను
ధరనుమన దోషముల బోగొట్టును ॥శ్రీ యేసు॥

6. పరలోకపు సైన్యంబు గూడెను – మింట
వర రక్షకుని గూర్చి పాడెను ॥శ్రీ యేసు॥

7. అక్షయుండగు యేసు వచ్చెను – మనకు
రక్షణంబు సిద్ధపరచెను ॥శ్రీ యేసు॥

## 367

పll: షారోను పొలములో పూచిన పుష్పమా
అగాధలోయలో దాగిన పద్మమా

ప్రియసంఘమా ప్రియ సంఘమా
ప్రియ సంఘమా ప్రియ సంఘమా

1. ఆనంద భరితము నీ హృదయం
నీ ప్రేమ ప్రాకారము
యేసు నాథుడూ నిన్ను పిలువగా
సిద్ధపడుమా ఓ సంఘమా సిద్ధపడుమా ఓ
సంఘమా ఓ సంఘమా నా సంఘమా ॥షారో॥

2. కొండలు దాటి బండలు దాటి
క్రీస్తు నాథుడు నిను చేరగా
నీదు హృదయమునా నివసింపనీయుమా
సిద్దపడుమా ఓ సంఘమా సిద్దపడుమా ఓ
సంఘమా ఓ సంఘమా నా సంఘమా ॥షారో॥

3. మేఘములపై యేసునాథుడు
నిన్ను పిలువ యేతెంచగా
రెప్పపాటునా ప్రభుని చేరుమా
సిద్దపడుమా ఓ సంఘమా సిద్దపడుమా ఓ
సంఘమా ఓ సంఘమా నా సంఘమా ॥షారో॥

**368**

ప॥: షారోను వనములో పూసిన పుష్పమై
లోయలలో పుట్టిన వల్లీపద్మమునై
నీ ప్రేమాతిశయమునే నిత్యము కీర్తించుచు
ఆనందమయమై నన్నే మరచితిని

1. సుకుమారమైన వదనము నీది
స్పటికము వలె చల్లనైన హృదయము నీది
మధురమైన నీ మాటల సవ్వడి వినగా
నిన్ను చూడ ఆశలెన్నో మనసు నిండెనే

ప్రభువా నిన్ను చేరనా ॥షారోను॥

2. సర్వోన్నతమైన రాజ్యము నీది
సొగసైన సంబరాల నగరము నీది
న్యాయమైన నీ పాలన విధులు చూడగా
నిన్ను చేర జనసంద్రము ఆశ చెందునే
ప్రభువా నిన్ను మరతునా ॥షారోను॥

3. సాత్వీకమైన పరిచర్యలు నీవి
సూర్యకాంతిమయమైన వరములు నీవి
పరిమళించు పుష్పమునై నిన్ను చూపనా
ప్రీతిపాత్రనై భువిలో నిన్నే చాటనా
ప్రభువా కృపతో నింపుమా ॥షారోను॥

**369**

ప॥: సదాకాలము నీతోనేను జీవించెదను యేసయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా

1. పాపాల ఊబిలో పడి ఉన్న నన్ను నీ ప్రేమతో నను లేపావయ్యా
ఏ తోడు లేని నాకూ నా తోడుగా
నా అండగా నీవు నిలిచావయ్యా

2. నీవాత్సల్యతను నాపై చూపించి
నీ సాక్షిగా నను నిలిపావయ్యా
ఆశ్చర్య కార్యములు ఎన్నో చేసి
నీ పాత్రగా ననుమలిచావయ్యా

**370**

ప॥: సర్వకృపానిధియగు ప్రభువా – సకల చరాచర సంతోషమా
స్తోత్రము చేసి స్తుతించెదము – సంతసమున నిన్ను పొగడెదను

అ.ప: హల్లెలూయ – హల్లెలూయ
హల్లెలూయ – అని పాడెదము

ఆనందముతో – సాగెదను ॥హల్లె॥

1. ప్రేమించి నన్ను వెదకితివి – ప్రీతితో నన్ను రక్షించితివి
పరిశుద్ధముగా జీవించుటకై – పాపిని నన్ను కరుణించితివి ॥హల్లె॥

2. అల్పకాల శ్రమలనుభవింప అనుదినము కృపనిచ్చితివి
నాధుని అడుగుజాడలలో – నడచుటకై నన్ను పిలిచితివి ॥హల్లె॥

3. మరణ శరీరము మార్పునొంది – మహిమ శరీరము పొందుటకై
మహిమాత్మతో నన్ను నింపితివి–మరణ భయమును దీర్చితివి ॥హల్లె॥

4. భువి నుండి శ్రేష్ఠఫలముగాను – దేవునికి నిత్య స్వాస్థ్యముగా
భూ జనములలో నుండి ప్రేమించి క్రమధన మిచ్చితివి ॥హల్లె॥

5. ఎవరు పాడని గీతమును – యేసుతో నేను పాడుటకై
హేతువు లేకయే ప్రేమించెన్ – యేసుకు నేనే మివ్వగలన్ ॥హల్లె॥

**371**

ప॥: సర్వాధికారి – పరమోపకారి
ప్రభువార్త – చాటెదను
జయజయనాదం – శ్రీయేసుగానం
స్వరమెత్తి పాడెదను

1. కష్టాల లోయలో – కన్నీటి దశలో
కీర్తించి పాడెదను – నష్టాల ఊబిలో
నన్నాదుకన్న నామమును స్తుతియింతును ॥2॥ ॥స॥

2. నా పాపభారం – తొలగించినాడు
నావాడు నజరేయుడు – నా ఊపిరైనా
నాకాపరైనా నాయేసు భగవానుడు ॥2॥ ॥స॥

3. ఏ మంచినాలో – లేకున్న వేళ
నన్నెంతో ప్రేమించెను ప్రేమించినాకై
మరణించి యేసు మృతినే ఓడించెను ॥2॥ ॥స॥

4. దివినుండి భువికి దిగివచ్చియేసు

నన్నెంతో దీవించెను భువినుండి దివికి
వెళ్ళిన యేసు త్వరలోనే ఏతెంచును ॥2॥ ॥స॥

**372**

పః: సర్వాధికారి సర్వజ్ఞుడవు సంపూర్ణ సత్యస్వరూపివి నీవు
దివిలో నున్న ఆనందమును ధరణిలో నేను అనుభవింప
మహిమాత్మతో నను నింపితివా

1. అతిసుందరుడా నా స్తుతి సదయుడ
కోటి సూర్యకాంతులైనా నీతో సమమగునా
ఎనలేని నీ ఘనకార్యములు తలచి
స్తుతించుచు నిను నే మహిమపరతును ॥సర్వాధి॥

2. బలశౌర్యముగల నా యేసయ్యా
శతకోటి సైన్యములైనా నీకు సాటి అగుదురా
మారవే నీ సాహసకార్యములు యెన్నడు
ధైర్యముగా నిను వెంబడింతును ॥సర్వాధి॥

3. సర్వజగద్రక్షకుడా – లోకరాజ్యపాలన
భూరాజులెవ్వరినైన నీతో పోల్చగలనా
బలమైన నీ రాజ్యస్థాపనకై నిలిచి
నిరీక్షణతోనే సాగిపోదును

**373**

పః: సర్వోన్నతుడా – నీవే నాకు – ఆశ్రయదుర్గము
ఎవ్వరులేరు – నాకు ఇలలో
ఆదరణ నీవెగా – ఆనందం నీవెగా

1. నీ దినములన్నిట ఎవ్వరు నీ యెదుట
నిలువలేరని యెహోషువాతో
వాగ్దానము చేసినావు
వాగ్దాన భూమిలో చేర్చినావు ॥సర్వో॥

2. నిందలపాలై నిత్య నిబంధన
నీతో చేసిన – దానియేలుకు
సింహాసనిమిచ్చినావు
సింహాల నోళ్లను మూసినావు ॥సర్వో॥

3. నీతి కిరీటం దర్శనముగా
దర్శించిన పరిశుద్ధ పౌలుకు
విశ్వాసము కాచినావు
జయజీవితము నిచ్చినావు ॥సర్వో॥

**374**

ప॥: సర్వయుగములలో సజీవుడవు
సరిపోల్చగలనా నీ సామర్థ్యమును
కొనియాడదగినది నీ దివ్యతేజం
నా ధ్యానం – నా ప్రాణం – నీవే యేసయ్యా

1. ప్రేమతో ప్రాణమును అర్పించినావు
శ్రమల సంకెళ్ళైన శత్రువును కరుణించువాడవు నీవే
శూరులు నీ యెదుట వీరులు కారెన్నడు
జగతిని జయించిన జయశీలుడా ॥సర్వ॥

2. స్తుతులతో దుర్గమును స్థాపించువాడవు
శృంగధ్వనులతో సైన్యము నడిపించువాడవు నీవే
నీయందు ధైర్యమును నే పొందుకొనెదను
మరణము గెలిచిన బహుధీరుడా ॥సర్వ॥

3. కృపలతో రాజ్యమును స్థిరపరచు నీవు
బహుతరములకు శోభాతిశయముగా జేసితివి నన్ను
నెమ్మది కలిగించే నీ బహుబలముతో
శత్రువునణచిన బహుశూరుడా ॥సర్వ॥

**375**

పః:	సర్వసృష్టిలోని – జీవరాసి అంత
నీదు మహిమనే ప్రస్తుతించగా
స్వరమెత్తిపాడి – నీ మహిమ కార్యములన్
ప్రతిష్ఠలమునందు – ప్రకటించెదా

అ.ప: నీవే మార్గం నీవే సత్యం నీవే జీవం
నిన్నా నేడు రేపు ఒకటిగ వున్నవాడవు
విడువవు ఎడబాయవు నా యేసయ్యా

1. ఈ పర్వత శిఖరాకాశం – నీ అద్భుత కార్యములే
ఈ పచ్చిక భూమి నదులు – నీచేతి పనులే
నీవు లేనిదే ఏమికలుగ లేదు – అది సంభూతుడా
నీవు ఉండగా నాకు భయము లేదు – పరమ జయశాలి ॥నీవే॥

2. నీ రూపములో నను చేసినా – పరమ కుమ్మరి
నీ రక్తమునిచ్చి కొన్నా – జాలి హృదయమా
నీవు లేనిదే ఏమి కలుగలేదు – అది సంభూతుడా..
నీవు వుండగా నాకు భయము లేదు – పరమ జయశాలి ॥నీవే॥

**376**

పః:	సమకూర్చువానికి ఆరాధనా – మాకు
సమకూర్చువానికి ఆరాధనా ॥2॥

అ.ప: హల్లెలూయ హల్లెలూయా నీకే ఆరాధనా
హల్లెలూయ హల్లెలూయా నీకే ఆరాధనా ॥2॥ ॥సమ॥

1. ముదిమి వయస్సులో గర్భము తెరచితివే
బహుమానం నొసగి తిరిగి బలిగా కోరితివే ॥2॥
అబ్రహాముకు సమకూర్చిన యెహోవా యీరే ॥2॥ ॥సమ॥

2. ధనముపోయినా – ఘనతపోయినా
బలముపోయినా – కన్న బిడ్డలులేకున్నా ॥2॥

యోబుకు సమకూర్చినా – యెహోవా యీరే ॥2॥ ॥సమ॥

3. రొట్టెమాంసమును – కాకోలములచే

ఉదయం సాయంత్రం నీవే పంపితివా ప్రభువా ॥2॥

ఏలీయాకు సమకూర్చినా – యెహోవా యీరే ॥2॥ ॥సమ॥

**377**

పః: సమర్పణ చేయుము ప్రభువునకు

నీ దేహము ధనము – సమయమును

1. అబ్రామును అడిగెను ప్రభువపుడు

ఇస్సాకును అర్పణ ఇమ్మనెను

నీ బిడ్డల సేవకు నిచ్చెదవా? నీవిచ్చెదవా ॥సమ॥

2. ప్రియము దేవునికి హేబెలు బలి

చేయుము కయీనుని – అర్పణము

కళంకము కల్మష – మంటనివి నీవిచ్చెదవా? ॥రాతి॥

3. అయిదు రొట్టెలు – చేపలు రెండు

అయిదు వేలకు ఆహారముగా

అర్పించెను బాలుడాకటివేళ అట్లిచ్చెదవా? ॥రాతి॥

4. ప్రభుని ప్రేమించిన పేదరాలు

కాసులు రెండిచ్చెను కానుకగా

జీవనమంతయు – దేవుని కిచ్చెన్ నీవిచ్చెదవా? ॥రాతి॥

5. నీ దేహము – దేవుని ఆలయము

నీ దేవుడు మలచిన – మందిరము

సజీవ యాగముగా – నీవిచ్చెదవా? ॥సమ॥

**378**

పః: సమర్పణ చేయుము దేహమును

సంతోషముగ – సజీవ యాగముగా

1. మీ దేహములు – దేవుని అనుగ్రహము – మీలో నున్న

ఆత్మకు నిలయము – మీరు మీ సొత్తుకానే కారు
విలువపెట్టి కొనబడినారు సిలువలో ॥సమ॥

2. ఉత్తమమును అనుకూలమును–సంపూర్ణమునైన దైవచిత్తము
తెలిసికొనుటకు మనస్సుమారి
రూపాంతరమే పొందుమా నేస్తమా ॥సమ॥

3. నిలుచున్నానని తలంచుకొనువాడు – పడకుండునట్లు చూచుకొనుడి
సాధారణముగా – మనిషికి కలిగె – శోధనగాక
సంభవింపదు సంఘమా ॥సమ॥

4. జాగ్రత్త గలవారై – విశ్వాసమునందు – సద్గుణమును జ్ఞాన నిగ్రహము
సహనమును – భక్తి ప్రేమను – దయను చూపుచూ
సాగుమా సంఘమా ॥సమ॥

5. అంధకారలోకనాధులతో – ఆకాశమందున్న దుష్టాత్మలతో
పోరాడుటకై దేవుడిచ్చిన – సర్వాంగ కవచము
ధరించుమా సంఘమా ॥సమ॥

6. కీర్తనలతో సంగీతములతో – క్రీస్తు పేరట స్తుతుల పాడుచు
ఒకరు నొకరు హెచ్చరించుచూ – ఆత్మపూర్ణులై
సాగుమా సంఘమా ॥సమ॥

## 379

ప॥: సమయమిదే సమయమిదే – సంఘమా సమయమిదే
సీయోనులో చేరుటకు – సంఘమా సమయమిదే

1. చూడుము భూమిమీద – పాప చీకటి క్రమ్మి యున్నది
జ్యోతివలె ప్రజ్వలించుము – జీవావాక్యము పట్టుకొని ॥సమ॥

2. ధూళి దులుపు కొనుము – నీ మెడకట్లు విప్పుకొనుము
సుందరమైన వస్త్రము – వేగం ధరించి సిద్ధపడుము ॥సమ॥

3. నిలువుము సత్యముకై – సువార్తకై పోరాడుము
సేవను చేసి నీవు – త్యాగము చేయుము ప్రాణమును ॥సమ॥

4. సీయోను శత్రువులు – సిగ్గు పడుదురు నిశ్చయముగా
సీయోను నీ పరుగు – తుద ముట్టించుము త్వరితముగా ॥సమ॥
5. సీయోనులో వసించు – సర్వశక్తుడు నీ ద్వారా
బోధింప ఈ దినము – మార్పు చెందుము స్ఫటికముగా ॥సమ॥
6. పిలుపుకు తగినట్లుగా – నీవు నడువుము ప్రభుయేసుతో
ప్రేమలో నిల్వుము – నిత్య జీవము చేపట్టుము ॥సమ॥
7. సీయోను రారాజు – నిన్ను చూడ యేతెంచెను
మహిమ గల కిరీటం – నీకు ఆయన ఇచ్చును ॥సమ॥

**380**

ప॥: సాగిలపడి – మ్రొక్కెదము
సత్యముతో – ఆత్మతో మన ప్రభుయేసుని ఆ – ఆ– ॥ఆ॥
1. మోషేకంటె – శ్రేష్ఠుడు
అన్ని మోసములనుండి – విడిపించున్
వేషధారులను – ద్వేషించున్
ఆశతో – మ్రొక్కెదము ॥సాగి॥
2. అహరోనుకంటె – శ్రేష్ఠుడు
మన ఆరాధనకు – పాత్రుండు
ఆయనే ప్రధాన – యాజకుడు
అందరము – మ్రొక్కెదము ॥సాగి॥
3. ఆలయముకన్న – శ్రేష్ఠుడు
నిజ ఆలయముగా – తానే యుండెన్
ఆలయము – మీరెయనెను
ఎల్లకాలము – మ్రొక్కెదము ॥సాగి॥
4. యోనకంటె – శ్రేష్ఠుడు
ప్రాణదానముగా – తను అర్పించెను
మానవులను – విమోచించున్

ఘనపరచి – మ్రొక్కెదము ॥సాగి॥

5. సాలొమోనుకన్నా – శ్రేష్ఠుడు
సర్వ జ్ఞానమునకు – ఆధారుండు
పదివేలలో – అతిప్రియుడు
పదిలముగా – మ్రొక్కెదము ॥సాగి॥

6. రాజులకంటె శ్రేష్ఠుడు
యాజకులనుగా – మనలను చేసెన్
రారాజుగ – త్వరలో వచ్చున్
రయముగను – మ్రొక్కెదము ॥సాగి॥

**381**

ప॥: సాక్ష్యమిచ్చెద – మన – స్వామి యేసు దేవుడంచు – సాక్ష్య
మనగ గనినవినిన సంగతులను దెల్పుటయే – సాక్ష్యమిచ్చు
కొరకునన్ను – స్వామి రక్షించెనంచు ॥సాక్ష్య॥

1. దిక్కుదెసయు లేనినన్ను – దేవుడెంతో కనికరించి మక్కువతో
నాకునెట్లు మనశ్శాంతి నిచ్చినాడో ॥సాక్ష్య॥

2. పల్లెటూళ్ళ జనులరక్షణ – భారము నాపైనిగలదు – పిల్లలకును
బెద్దలకును – ప్రేమతో నా స్వానుభవము ॥సాక్ష్య॥

3. భోదచేయలేను – వాద – ములకుబోను నాకదేల – నాధుడేసు
ప్రభుని గూర్చి – నాకు దెలిసినంతవరకు ॥సాక్ష్య॥

4. పాపులకును మిత్రుండంచు – ప్రాణమొసంగి లేచెనందు –
పాపముల క్షమించునంచు – ప్రభుని విశ్వసించుడంచు ॥సాక్ష్య॥

5. చోరులైన జారులనా – చారులైన నెవ్వరైన – ఘోరపాపులైన
క్రీస్తు కూర్మితో రక్షించునంచు ॥సాక్ష్య॥

6. పరమతదూషణములేల – పరిహసించి పలుకుటేల – యిరుగు
పొరుగు వారికెల్ల – యేసుక్రీస్తు దేవుడంచు ॥సాక్ష్య॥

7. ఎల్లకాలమూరకుండ – నేలయాత్మ శాంతిలేకయే – తల్లడిల్లు

వారలకు - దంౖడీకుమారాత్మ పేర ॥సాక్ష్య॥

**382**

ప॥: సాధ్యము అన్నీ సాధ్యము నీ వలన అన్నీ సాధ్యము
అసాధ్యము లేనే లేదు అసాధ్యము లేనే లేదు ॥సా॥

1. నీ నామం చెప్పిన చాలు
సాతాను పారి పోవును - 2
నీ పేర చేతులుంచగా
వ్యాధులెల్ల మాయమవును - 2 ॥సా॥

2. నీటిపైన నడిచావు - గాలిని గద్ధించావు - 2
సాతానుని ఓడించావు - సర్వశక్తిమంతుడా - 2 ॥సా॥

3. సముద్రము నిన్ను చూసి పారిపోయేనయ్యా - 2
యోర్ధాను నిన్ను చూసి వెనుకకు మళ్లేనయ్యా - 2 ॥సా॥

4. కొండలు పొట్టేళ్ళ వలే గంతులు వేయ సాగేరా - 2
గుట్టలు గొర్రెవలే గంతులు వేయ సాగెరా - 2 ॥సా॥

**383**

ప॥: సిలువచెంత - చేరినదు
కలుషములను - కడిగివేయు

అ.ప: పౌలు వలెను - సీల వలెను
సిద్ధపడిన భక్తుల జూచి ॥సిలువ॥

1. కొండలాంటి బండలాంటి - మొండి హృదయంబు మండించు
పండియున్న పాపులనైన పిలుచుచుండె పరముచేర ॥సిలువ॥

2. వంద గొర్రెల మందలో నుండి - ఒకటి తప్పి ఒంటరియాయె
తొంబది తొమ్మిది గొర్రెల విడిచి-ఒంటరియైన గొర్రెన్ వెదకెన్ ॥సిలువ॥

3. తప్పిపోయిన కుమారుండు - తండ్రిని విడిచి తరలిపోయె
తప్పు తెలిసి తిరిగిరాగా - తండ్రి యతని జేర్చుకొనెను ॥సిలువ॥

4. పాపిరావా పాపము విడిచి - పరిశుద్ధుల వింతలో చేర

పాపుల గతిని పరికించితివా – పాతాళంబే వారి యంతం ॥సిలువ॥

**384**

పః: సిలువపై వ్రేలాడు శ్రీ యేసుడు – నరులకై విలపించు నజరేయుడు
ఆదేవుడు చిందించిన రుధిర ధారలే–ఈ జగతిని విమోచించు జీవధారలు
॥సిలువ॥

1. నిరపరాధి మౌనమూని దీనుడాయెను – మాతృమూర్తి వేదననే ఓదార్చెను
అపరాధి అహంకార మణగిపోయెను – పగవారి పరదైసుకు ప్రార్థించెను
॥సిలువ॥

2. కలువరిగిరి కన్నీళ్ళతో కరిగిపోయెనె–పాపజగతి పునాదులే కదిలిపోయెనె
లోకమంతా చీకటులు ఆవరించెను–శ్రీ యేసుడు తలవాల్చి కన్నుమూసెను
॥సిలువ॥

**385**

పః: సిలువలో సాగింది యాత్ర – కరుణామయుని దయగల పాత్ర
ఇది ఎవరికోసమో – ఈ జగతి కోసమే... ఈ జనుల కోసమే

1. పాలుగారు దేహము పైన – పాపాత్ముల కొరడాలెన్నో
నాట్యమాడినాయి – నడివీధిలో నడిపాయి

అ.ప: నోరు తెరువ లేదాయె ప్రేమ – బదులు పలుక లేదాయె ప్రేమ! ॥సి॥

2. వెనుక నుండి తన్నింది ఒకరు – తన ముందు నిలిచి నవ్వింది
మరియొకరు – బంతులాడినారు – బాధలను పెట్టినారు ॥నోరు॥

3. ఛెళ్లుమని కొట్టింది ఒకరు – తన మోముపైన ఊసింది
మరియొకరు – గేలిచేసినారు – పరిహాసమాడినారు ॥నోరు॥

**386**

పః: సిలువలో – సిలువలో – సిలువలో నా ప్రభువా
శ్రమలలో – శ్రమలలో – శ్రమలలో నలిగేవా

1. సిలువలో నీమేను – నిలచెను మేకులతో
బరువుతో నీ తనువు – ఒరుగెను వేదనతో ॥సిలువ॥

2. ముళ్ళతో నీ మకుటం – అల్లెను నీ తలపై
చిరకతో నీ దాహం – తీర్చెను ఈ లోకం ॥సిలువ॥

3. ప్రక్కలో బల్లెముతో – గ్రక్కున పొడిచిరా
రక్తమే చిందెను – శాంతమే మిగిలెను ॥సిలువ॥

**387**

పః: సిలువలో – వ్రేలాడే నీ కొరకే
యేసు నిన్ను – పిలచుచుండె – ఆలస్యము నీవు చేయకుము

1. కల్వరి శ్రమలన్ని నీ కొరకే – ఘోర సిలువ మోసే కృంగుచునే
గాయములాచే బాధనొంది – రక్తము కార్చి హింసనొంది ॥సి॥

2. నాలుక యెండెను దప్పి గొని – కేకలు వేసెను దాహమని
చేదురసమును పానము చేసి – చేసెను జీవయాగమును ॥సి॥

3. అగాధ సముద్ర జలములైనా – ఈ ప్రేమను ఆర్పజాలవుగా
ఈ ప్రేమ నీకై విలపించుచూ – ప్రాణము ధార బోయుచునే ॥సి॥

**388**

పః: సిలువలో ఆ సిలువో – అఘోర కల్వరిలో
తులువల మధ్యలో – వ్రేలాడిన యేసయ్యా
వెలియైన యేసయ్యా బలియైన యేసయ్యా
నిలువెల్ల నలిగితివా – నీవెంతో అలసితివా

1. నేరము చేయని నీవు – ఈ ఘోర పాపికొరకు
భారమైన సిలువ మోయలేక మోసావు
కొరడాలు చెళ్ళని చీల్చెనే – నీ సుందర దేహమునే
తడిపెను నీ తనువునే – రుధిరంపు ధారలే ॥వెలి॥

2. వధకు సిద్ధమైన గొఱ్ఱెపిల్ల వోలె
మోమున ఉమ్మివేయ – మౌనివైనావే
దూషించి అపహసించి – హింసించిరా నిన్ను
ఊహకు అందదు – నీ త్యాగ మేసయ్యా ॥వెలి॥

3. నాదు పాపమే నిన్ను – సిలువకు గురిచేసెన్
నాదు దోషమే నిన్ను – అణువణువున హింసించెన్
నీవు కార్చిన రక్త ధారలే – నా రక్షణాధారం
సిలువను చేరెదను – విరిగిన హృదయము తోడు ॥వెలి॥

**389**

పు॥: సీయోను పాటలు సంతోషముగ – పాడుచు సీయోను వెళ్లుదము

1. లోకాన శాశ్వతానందమేమియు – లేదని చెప్పెను ప్రియుడేసు
పొందవలె నీ లోకంబునందు – కొంతకాలమెన్నో శ్రమలు ॥సీయో॥

2. ఐగుప్తును విడచినట్టి మీరు – అరణ్యవాసులే ఈ ధరలో
నిత్య నివాసము లేదిలలోన –నేత్రాలు కానానుపై నిల్పుడి ॥సీయో॥

3. మారాను పోలిన చేదైన స్థలములద్వారా పోవలసియున్న నేమి
నీ రక్షకుండగు యేసేనడుపును మారని తనదు మాటనమ్ము ॥సీయో॥

4. ఐగుప్తు ఆశలన్నియు విడచి రంగుగ యేసుని వెంబడించి
పాడైన కోరహు పాపంబుమాని విధేయులై విరాజిల్లుడి ॥సీయో॥

5. ఆనందమయ పరలోకంబు మనది అక్కడనుండి వచ్చు నేను
సీయోను గీతము సొంపుగ గలిసి పాడెదము ప్రభు యేసుకు జై ॥సీయో॥

**390**

పు॥: సీయోనులో నేనిన్నే చూడాలి – హూరేబులో నీతోనే గడపాలి
కర్మేలులో నీ ధ్యానమే చేయ్యాలి
ప్రియుడా – ప్రియుడా – నా ప్రియుడా
ప్రియుడా – ప్రియుడా – నా ప్రాణ ప్రియుడా

1. ఏకాంత వేళలో నేనీతోనే గడపాలి
నీవాక్యధ్యానములో నా బ్రతుకంత సాగాలి.
సీయోను ధ్యానమే నాలోని గానమై
నీసన్నిధానమే నాకు ప్రాణమై
యుగయుగాలు నేనీతో నిలిచి యుండాలి

2. కల్వరికొండపై – నీత్యాగమే చూడాలి
మోరియ కొండపై – నా జీవితం అర్పించాలి
యోరుషాలేములో – నీతోనే ఉండాలి
యోర్ధానులోని శక్తిని పొందాలి
నీలోని ప్రేమా నాలోని నదులై పారాలి

3. షారోనుపొలములో – ద్రాక్షవల్లివి నీవయ్య
నీలోన నిలిచేటి – ద్రాక్షతీగెను నేనయ్య
బాషానులోన ఊటలు త్రాగాలి
పూత పట్టాలి – ఫలములు ఇవ్వాలి
నీరాకకై నేను – నిత్యము నిరీక్షించాలి

## 391

ప॥: సీయోనులో స్థిరమైన పునాది నీవు
నీ మీదే నా జీవితము అమర్చుచున్నావు

1. సూర్యుడులేని – చంద్రుడులేని
చీకటి రాత్రులు – లేనే లేని
ఆ దివ్యనగరిలో కాంతులను
విరజిమ్మెదవా నా యేసయ్యా ॥సీయోను॥

2. కడలిలేని – కడగండ్లులేని
కల్లోల స్థితిగతులు – దరికే రాని
సువర్ణ వీధులలో – నడిపించెదవా – నా యేసయ్యా ॥సీయోను॥

3. కలతలు లేని – కన్నీరు లేని
ఆకలి దప్పులు – అసలే లేని
నీ శాశ్వత రాజ్యముకై – సమకూర్చుచున్నావా–నా యేసయ్యా ॥సీ॥

4. సంఘ ప్రతిరూపము – పరమ యెరూషలేము
సౌందర్య సీయోనులో – నీ మనోహరమైన ముఖము దర్శింతును
నీతోనే నా నివాసము – నిత్యము ఆనందమే ॥సీయోను॥

**392**

ప॥: సుగుణాల సంపన్నుడా – స్తుతిగానాల వారసుడా
జీవింతును నిత్యము నీ నీడలో
ఆస్వాదింతును నీ మాటల మకరందము

1. యేసయ్య నీతో జీవించగానే – నా బ్రతుకు బ్రతుకుగా మారెనులే
నాట్యమాడేను నా అంతరంగము
ఇది రక్షణానంద భాగ్యమే ॥సుగుణా॥

2. యేసయ్య నిన్ను వెన్నంటగానే – ఆజ్ఞల మార్గము కనిపించెనే
నీవు నన్ను నడిపించగలవు
నేను నడవవలసిన త్రోవలో ॥సుగుణా॥

3. యేసయ్య నీ కృప తలంచగానే
నా శ్రమలు శ్రమలుగా అనిపించలేదే
నీవు నా కిచ్చే మహిమ యెదుట
ఇవి ఎన్నతగినవి కావే ॥సుగుణా॥

**393**

ప॥: సుధామధుర కిరణాల అరుణోదయం
కరుణామయుని శరణు అరుణోదయం
తెరమరుగు హృదయాలు వెలుగైనవి
మరణాల చెఱసాల మరుగైనది

1. దివిరాజుగా భువికి దిగినాడని
రవిరాజుగా ఇలను మిగిలాడని
నవలోక గగనాలు తెరిచాడని
పరలోక భవనాలు పిలిచాడని
ఆరని జీవన జ్యోతిగ వెలిగె తారొకటొచ్చింది
పాడే పాటలు పశువులశాలను ఊయలచేసింది
ఆ జన్మమే ఒకమర్మము – ఆ బంధమే అనుబంధము ॥సుధా॥

2. లోకాలలో పాపశోకాలలో – ఏకాకిలా బ్రతుకు అవివేకులం
క్షమ హృదయాలు సహనాలు సమపాలుగా
ప్రేమానురాగాలు స్థిరఆస్థిగా నమ్మినవారిని
రమ్మని పిలిచే రక్షకుడాయేసే – నిత్యసుఖాల
జీవజలాల పెన్నిధి ఆ ప్రభువే
నిను కావగా నిరు పేదగా జన్మించెగా ఇలపండుగ ॥సుధా॥

## 394

ప॥: స్తుతి పాడెదనూ – ప్రతిదినమూ –స్తుతి పాడుటే నా అతిశయము
దవళవర్ణుడా మనోహరుడా – రత్నవర్ణుడా నా ప్రియుడా
1. ఆరాధించెద – అరుణోదయమున – అమరుడా నిన్నే
ఆశదీరా – ఆశ్రిత జనపాలకా అందుకో నా స్తుతి మాలికా ॥దవళ॥
2. గురిలేని నన్ను ఉరి నుండి లాగి – దరి చేర్చినావే పరిశుద్ధుడా
ఏమని పాడెదదేవా – ఏమని పొగడెద ప్రభువా ॥దవళ॥
3. మతిలేని నన్ను శృతి చేసినావే – మృతి నుండి నన్ను బ్రతికించినావే
నీ లతనై పాడెద దేవా నా పతివని నే పొగడెద ప్రభువా ॥దవళ॥

## 395

ప॥: స్తుతి చేయుచున్నాము తండ్రీ – సమీపముగ వున్నావు తండ్రీ
(మా) నా మనవులను ఆలకించుచున్నావు
(మా) నా ప్రార్ధనలకు చెవియొగ్గు చున్నావు
1. అరణ్య యాత్రలో ఇశ్రాయేలుకు – తోడై నడిచావు నీవు
పగలు మేఘ స్థంభమై రాత్రి అగ్ని స్థంభమై
కనానుకు చేర్చావు నీవు (పరమ)
2. నిందల పాలైన యోసేపునకు – తోడై యున్నావు నీవు
అవమానము నంత ఆనందముగ మార్చి
అధికారమిచ్చావు నీవు
3. సింహాల బోనులో దానియేలునకు – తోడై నిలిచావు నీవు

సింహాల నోళ్లను మూయించి నావు
సింహాసనమును ఇచ్చావు నీవు

**396**

పః: స్తుతి పాడుచు – స్తోత్రము చేయుచు
ఆరాధింతును నిన్ను – యేసయ్య – ఆత్మతో సత్యముతో (2)

1. దీనులకు కృపచూపువాడవు – ఘనులకు గడ్డి మేపెదవు (2)
నీవంటి వారెవరు లేరు – నీవే మహోన్నతుడవు (2) ॥స్తుతి॥

2. ఏ దిక్కు లేని నన్ను – నీ దరికి చేర్చావు (2)
నాతోడు నీడగా – నిలిచావు నీవు – నీవే కృపానిధివి (2) ॥స్తుతి॥

3. పాపములో పడియున్న నాకై – నీ ప్రాణమిచ్చావు (2)
నీ రక్తముతో నన్ను శుద్ధి చేసిన పరిశుద్ధుడవు నీవు (2) ॥స్తుతి॥

**397**

పః: సూర్యుని ధరించి – చంద్రుని మీద నిలిచి
ఆకాశములో కనుపించె ఈమె ఎవరు?

1. ఆత్మల భారం – ఆత్మాభిషేకం
ఆత్మ వరములు – కలిగియున్న
మహిమ గలిగిన – సంఘమే ॥సూర్యుని॥

2. జయ జీవితము – ప్రసవించుటకై
వేదన పడుచు – సాక్షియైయున్న
కృపలో నిలిచిన – సంఘమే ॥సూర్యుని॥

3. ఆది అపోస్తుల – ఉపదేశమునే
మకుటముగా – ధరించియున్న
క్రొత్త నిబంధన – సంఘమే ॥సూర్యుని॥

**398**

పః: స్తోత్రబలి స్తోత్రబలి మంచి దేవా నీకేనయ్యా
శుభవేళ ఆనందమే నా తండ్రి నీ చిరుపాదమే

కోటి కోటి స్తోత్రం తండ్రీ

1. నిన్నటి బాధలంతా – నేటికి మాయమయ్యే
నెమ్మది ఉదయించె – శాశ్వతమైనదయ్య – అది ॥కోటి॥

2. రేయంతా కాచితివి – మరుదినమిచ్చితివి
మరువని నా స్నేహమా – కలసి సంతోషింతును–నే ॥కోటి॥

3. నీ సేవ మార్గములో – ఉత్సాహం నొసగితివి
ఉరికురికి పనిచేయ – ఆరోగ్యమిచ్చితివి – నాకు ॥కోటి॥

4. వేదన దుఃఖమైన – ఎన్నడు విడదీయదు
యేసయ్య నీ నీడలో – దిన దినము జీవింతును – నే ॥కోటి॥

**399**

ప॥: స్తోత్రబలి స్తోత్రబలి తండ్రినీకే –
స్తుతియుఘనత మహిమయు తండ్రి నీకే ॥2॥

1. ప్రేమించావు వందనమయ్యా –
ఆదరించావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

2. రక్తం కార్చావు వందనమయ్యా –
రక్షణనిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

3. వాక్యమునిచ్చావు వందనమయ్యా –
పరిశుద్ధాత్మనిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

4. సంఘమునిచ్చావు వందనమయ్యా –
సహవాసమునిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

5. అభిషేకమిచ్చావు వందనమయ్యా –
దీవెనలిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

6. స్వస్థతనిచ్చావు వందనమయ్యా –
సంతోషమిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

7. ఆశీర్వదించావు వందనమయ్యా –
ఆరోగ్యమిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

8. తోడుగ ఉన్నావు వందనమయ్యా –
నాలో ఉన్నావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

9. సాతాన్ని గెలిచావు వందనమయ్యా –
విజయమిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

10. మరణం గెలిచావు వందనమయ్యా –
తిరిగిలేచావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

11. తిరిగిరానైయున్నావు వందనమయ్యా –
నిత్యరాజ్యమునిచ్చావు వందనమయ్యా ॥2॥ ॥స్తోత్ర॥

## 400

ప॥: స్తోత్రించెదను – స్తోత్రించెదను యేసునాధుడా
మాజీవనాధా – ప్రేమానాధ స్తోత్రించెదను ॥స్తో॥

1. ఏదునక్షత్రములను – కుడిచేతపట్టుకొని
యేడుదీపంబులమధ్య – సంచరించువాడా ॥స్తో॥

2. మొదటివాడ కడపటివాడ – మృతుడైనవాడ
మృతినిగెల్చి లేచినవాడా మదినిను దలచెదమూ ॥స్తో॥

3. వాడియైన రెండంచుల ఖడ్గము కలవాడా
పాడి నిను భజియించెదము పరమపురివాస ॥స్తో॥

4. అగ్ని జ్వాలవంటి కన్నులు కలిగినవాడా
అపరంజిని బోలిన పదముల దేవునికుమార ॥స్తో॥

5. ఏడు నక్షత్రములు దేవుని యేడాత్మలునూ
కలగినవాడా కరుణించి మము కాపాడుమయ్యా ॥స్తో॥

6. దావీదు తాళపుచెవిని బడసినవాడా
సత్యస్వరూపి పరిశుద్ధుండా – సంఘములకు కర్తా॥ ॥స్తో॥

7. ఆమెన్ అనువాడ – నమ్మకమైన నాధుడా
సత్యసాక్షి దేవుని సృష్టికి ఆదియునీవేగా ॥స్తో॥

## 401

ప॥: స్తోత్రం చెల్లింతుము – స్తుతిస్తోత్రం చెల్లింతుము
యేసునాధుని మేలులు తలచి

1. దీవారాత్రములు – కంటిపాపవలె కాచి
దయగల హస్తముతో – బ్రోచి నడిపించితివి ॥స్తోత్ర॥

2. గాడాంధకారములో – కన్నీటి లోయలలో
కృశించి పోనియక – కృపలతో బలపరచితివి ॥స్తోత్ర॥

3. సజీవయాగముగా – మా శరీరము సమర్పించి
సంపూర్ణ సిద్ధినొంది – శుద్ధాత్మను నొసగితిని ॥స్తోత్ర॥

4. సీయోను మార్గములో – పలుశోధనలుగా రాగా
సాతాన్ని జయించుటకు – విశ్వాసము నిచ్చితివి ॥స్తోత్ర॥

5. సిలువను మోసుకొని – సువార్తను చేపట్టి
ఏసుని వెంబడింప – ఎంత భాగ్యము నిచ్చితివి ॥స్తోత్ర॥

6. పాడెదహల్లెలూయ – "మరనాత" హల్లెలూయ
సదాపాడెద హల్లెలూయ – ప్రభుయేసుకి హల్లెలూయ ॥స్తోత్ర॥

## 402

ప॥: స్తోత్రించి కీర్తింతుము – ఘనపరచెదము – కొనియాడెదము
ఆదరించి – కాపాడువాడు – ఈడేర్చువాడు

1. మనకింత వరకు సహాయపడెన్ – తానప్పగించుకొనె మనకై
మనల నడిపెను సుఖముగను
తనదు సత్యము నేర్పించి – కనుపాపగ కాచె ఆ... ॥స్తో॥

2. ఈ ధరలోని నరులలో – యదార్ధ హృదయులకు
ముదమున తన చిత్తము తెలుపున్
పదిలముగ ప్రభుకన్నులు – పృథివిని పరుగెత్తు ఆ... ॥స్తో॥

3. అన్ని సమయములలో – కన్నులతో బోధించును
నన్ను మార్చెను తప్పినన్

పన్నుగ హృదయము నాదరించె – అన్న గురుయేసు ఆ... ॥స్తో॥

4. అగ్ని వంటి కన్నులు – విఘ్నముల నుండి విడిపించు
తగిన సహాయము చేయును
ఎక్కాలమందును కునుకవు – మక్కువ పిల్లలకు ఆ... ॥స్తో॥

5. హాగరును చూచిన కన్నులు – అనేకుల చూచెను
ఇశ్రాయేలుల కనికరించె
ఎజ్రాకు సహాయపడెన్ – నిద్రించవు నెపుడు ఆ... ॥స్తో॥

6. నీతిమంతుల జూచె – దాదిబోలి కాచెన్
జ్యోతుల వలె నుండును
అతిబలమిచ్చు అవసరతన్ – క్షితినివిడువదు ఆ... ॥స్తో॥

7. ఏడు కన్నులు గలవాడు – నాడు నేడు కాపాడును
ఎడతెగని చెడుగుల బాపున్
రేడుల నేర్పరచువాడు – పాడుడి హల్లెలూయా ఆ... ॥స్తో॥

## 403

ప॥: స్తోత్రింతుము నిను మాదు తండ్రి
సత్యముతో, ఆత్మతో నెపుడు

అ.ప: పరిశుద్ధాలంకారములతో – దర్శించెదము శరణం శరణం ॥స్తో॥

1. శ్రేష్ఠయావుల యూటనీవే – శ్రేష్ఠకుమారుని యిచ్చినందున
త్రిత్వమై యేకత్వమైన త్రి–లోకనాథా శరణం శరణం ॥స్తో॥

2. పాపిమిత్రుడ పాపనాశక – పరమవాసా ప్రేమపూర్ణా
వ్యోమపీఠుడా స్వర్ణమయుడా పరిశుద్ధాంగుడ శరణం శరణం ॥స్తో॥

3. ధవళవర్ణుడ రత్నవర్ణుడ – సత్యరూపి యనబడువాడా
నను రక్షించిన రక్షకుండవు – నాథ నీవే శరణం శరణం ॥స్తో॥

4. బంగారు వెంట్రుకలు తలపై – ఉంగరములుగ కనబడినవి
వేలలో నతి కాంక్షణీయుడా – వేలకొలది శరణం శరణం ॥స్తో॥

5. గువ్వలవంటి కన్నులు – పువ్వుల వంటి చెక్కిళ్లు

మంచి రూపము కలిగినందున – మాకు నీవే శరణం శరణం ॥స్తో॥

6. చేతులు బంగారుమయము – చెక్కిన రత్నముల వంటివి
కాళ్లు రాతి స్తంభములవలె – కన్పడుచున్నందున శరణం ॥స్తో॥

7. సంఘమునకు శిరస్సు నీవే – రాజా నీకే – నమస్కారములు
ముఖ్యమైన మూలరాయి – కోట్లకొలది శరణం శరణం ॥స్తో॥

8. నీదు సేవకుల పునాది – జ్ఞానమునకు మించిన తెలివి
అందముగను కూడుకొనుచు – వేడుకొందము శరణం శరణం ॥స్తో॥

9. రాజ నీకే స్తుతి స్తోత్రములు – గీతములు మంగళ ధ్వనులు
శుభము శుభము శుభము నిత్యం–హల్లెలూయా ఆమేన్ ఆమేన్ ॥స్తో॥

## 404

ప॥: స్తోత్రము స్తుతి చెల్లింతుము – నీకే సత్య దేవుడా
యుగయుగాలకు ఆధారమా – నీవే అద్వితీయుడా
నీవే మార్గం, నీవే జీవం – నీవే సత్యం, నీవే సర్వం (2)

1. మరణమైనను, ఎట్టి సంద్రమైనను – నీ తోడు నాకుండ భయమేలను
శత్రుసైన్యమే నా ఎదుట నిలచిన – నా ఎడ బలమైన కోటనీవేగా
నా దుర్గమా, నా శైలమా–నా అతిశయమా, నా ఆనందమా ॥నీవే॥

2. హింసలైనను, పలు నిందలైనను – నీ చల్లని రెక్కలే నా కాశ్రయం
చీకటైనను, అగాధమైనను – నీ కృపాకిరణమె వెలుగు మార్గము
నీతి సూర్యుడా, నా పోషకుడా–నా వైద్యుడా, నా మంచి కాపరి ॥నీ॥

## 405

ప॥: హృదయమా... కలత చెందకుమా...
ఓ మనసా... చెమ్మగిల్లకుమా...
జీవమూ గల గొప్ప దేవుడు తోడుఉన్నాడుగా... తోడుగున్నాడుగా

1. లోకపు కాకుల గావుకేకలకు కృంగిపడిపోకుమా..కుప్పకూలకుమా (2)
లోక రక్షకుడు నీలో ఉండగ నీరసించకుమా... కన్నీరు కార్చకుమా...
హృదయమా... హృదయమా... ఓ.... హృదయమా....

2. ధనబల గర్వంతో సొంతవారే దూరము చేసారా...
నిన్ను హేళన చేసారా.... (2)
శ్రీమంతుడే నీ వెన్నంటి ఉండగా ఒంటిరివికాదుగా.. తోడు ఉన్నాడుగా..
హృదయమా... హృదయమా... ఓ.... హృదయమా...

3. శోధన వేధన దూషనలెన్నైనా ఇరుకు ఇబ్బంది ఇక్కటులెన్నైనా
దిగులుపడిపోకుమా.. దిగజారిపోకుమా... (2)
ఇమ్మానుయేలు నీకు తోడుగా ఆదుకుంటాడుగా... ఆశ్రయం ప్రభువేగా..
హృదయమా... హృదయమా... ఓ.... హృదయమా...

## 406

ప॥: హృదయారణ్యములో నే కృంగిన సమయములో
వినిపించుచున్నదీ... కేక నాకు ఒక కేక నాకు

1. నాకు కన్ను దృష్టి ఉన్నంత వరకు చదువలేదు నీ వాక్యము
దృష్టింతా పొయ్యాక... చదవాలని ఉంది నీ వాక్యము ॥2॥ ॥విని॥

2. నాకు ధనము ఉన్నంతవరకు ఇవ్వలేదు ప్రభు సేవకు
ధనమంతా పోయ్యాక – ఇవ్వాలని ఉంది ప్రభు సేవకు ॥2॥ ॥విని॥

3. నాకు బలము ఉన్నంత వరకు నమ్మలేదు నా యేసును
బలమంతా పోయాక.. నమ్మాలని ఉంది నా యేసుని ॥2॥ ॥విని॥

4. నాకు స్వరము ఉన్నంత వరకు పాడలేదు నీ గీతముల్
స్వరమంతా పోయ్యాక... పాడాలని ఉంది నీ గీతముల్ ॥2॥ ॥విని॥

5. కాళ్ళు చేతులు ఉన్నంత వరకు చేయలేదు నీ కార్యముల్
కృంగితి నీ నా ప్రభువా లేవనెత్తుము ఈ పాపిని ॥2॥ ॥విని॥

6. నేను రోగినై పడియుండినప్పుడు పిలువలేదు ఏ మనుష్యుడు
పిలువగనే బదులిచ్చి ఆదరించాడు నా యేసుడు ॥2॥ ॥విని॥

## 407

ప॥: హల్లెలూయ పాట – యేసయ్య పాట
పాడాలి ప్రతి చోట – పాడాలి ప్రతి నోట

హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ

1. కష్టములే కల్గినా కన్నీరే మిగిలినా
స్తుతిపాటలే పాడుమూ – ప్రభు ఏసునే వేడుమా ॥హల్లె॥

2. బంధాలు బిగియించినా చెరసాలలో వేసినా
స్తుతి పాటలే పాడుమా – ప్రభు యేసునే వేడుమా ॥హల్లె॥

## 408

ప॥: హల్లెలూయ పాడెద – ప్రభు నిన్ను కొనియాడెదన్
అన్ని వేళలయందున – నిన్ను పూజించి కీర్తింతును
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్

1. వాగ్ధానముల నిచ్చి – నెఱవేర్చువాడవు నీవే
నమ్మకమైన దేవా – నన్ను కాపాడువాడవు నీవే
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్

2. నాదు శతృవులను – పడద్రోయు వాడవు నీవే
మహా సామర్ధ్యుండవు – నా రక్షణ శృంగము నీవే
ప్రభువా – నిన్నునే కొనియాడెదన్

3. ఎందరు నిన్ను చూచిరో – వారికి వెలుగు కల్గెన్
ప్రభువా నే వెలుగొందితిన్ – నా జీవంపు జ్యోతిని నీవే
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్

4. భయమును పారద్రోలి – అభయము నిచ్చితిని
ఎబినెజరు నీవై ప్రభు – నన్ను సంరక్షించుచుంటివి
ప్రభువా – నిన్నునే కొనియాడెదన్

5. కష్టములన్నింటిని – ప్రియముగా భరియింతును
నీ కొఱకై జీవింతును – నా జీవంపు దాతవు నీవే
ప్రభువా నిన్ను నే కొనియాడెదన్

6. ఈ జీవిత యాత్రలో – ఏమిసంభవించిన
మహిమనీకే ఓ ప్రభూ – ఇదియే నా దీన ప్రార్థనా ప్రభువా

నిన్ను నేను కొనియాడెదన్

**409**

పః: హల్లెలూయ పాటలతో – స్తోత్ర గీతాలతో
హోసన్న నిన్నే పాడనా – యేసన్న నిన్నే చేరనా
హల్లెలూయా – హల్లెలూయా హోసన్న (2)

1. నిన్ను చేరగానే – నన్ను నేను మరచి
తేనె వంటి మాటలలో –లీనమైతిని
నీ నోటి మాటలు – ఏనాటికైనా మరువను యేసయ్య

2. నిన్ను పాడగానే – బంధకాలు తొలిగే
నా కున్న సంకెళ్ళు – విడిపోయెనే
ఏ చోటనైనా నీ పాటలే – నేను పాడెదా యేసయ్యా

3. నిన్ను చూడగానే – నా మదిలోన
ఎనలేని ఆనందము పొంది పొర్లెనే
నా హృదయములో నీ ప్రేమనాథం – వినిపించు యేసయ్య

**410**

పః: హల్లెలూయా ప్రభు యేసుకే
సదాకాలము పాడెదను హల్లెలూయా

1. ఆనంద మానంద మానందమే
శాశ్వత ప్రేమచే నన్ను ప్రేమించి
సొంత పుత్రునిగా మార్చినది నా జీవిత భాగ్యమే ॥హల్లె॥

2. ఆనంద మానంద మానందమే
ఆనంద తైలంతో అభిషేకించి
అతి పరిశుద్ధ స్థల ప్రవేశమిచ్చె నా జీవిత భాగ్యమే ॥హల్లె॥

3. ఆనంద మానంద మానందమే
జ్యోతియైన సీయోన్ నివాసమే
తండ్రి కుడిపార్శ్వ నిరీక్షణయే నా జీవిత భాగ్యమే ॥హల్లె॥

**411**

1. హల్లెలూయా యేసు ప్రభున్ – యెల్లరు స్తుతియించుడి
వల్లభుని చర్యలను – తిలకించి స్తుతియించుడి
బలమైన పనిచేయు – బలవంతున్ స్తుతియించుడి
ఎల్లరిని స్వీకరించు – యేసుని స్తుతియించుడి

పః: రాజుల రాజైన యేసు రాజు – భూజనులనేలున్
హల్లెలూయా హల్లెలూయా – దేవుని స్తుతియించుడి

2. తంబురతోను వీణతోను – ప్రభువును స్తుతియించుడి
పాపమును రక్తముతో – తుడిచెను స్తుతియించుడి
బూరతోను తాళములన్ – మ్రోగించి స్తుతియించుడి
నిరంతరము మారని – యేసుని స్తుతియించుడి ॥రా॥

3. సూర్య చంద్రులారా ఇల – దేవుని స్తుతియించుడి
హృదయమును వెలిగించిన – యేసుని స్తుతియించుడి
అగ్ని వడగండ్లారా మీరు – కర్తను స్తుతియించుడి
హృదయమును ఒప్పించిన – నాథుని స్తుతియించుడి ॥రా॥

4. యువకులారా పిల్లలారా – దేవుని స్తుతియించుడి
జీవితమున్ ప్రభు పనికై – సమర్పించి స్తుతియించుడి
పెద్దలారా ప్రభువులారా – యెహోవాను స్తుతియించుడి
ఆస్తులను యేసునకై – అర్పించి స్తుతియించుడి ॥రా॥

5. అగాధమైన జలములారా – దేవుని స్తుతియించుడి
అలల వలె సేవకులు – లేచిరి స్తుతియించుడి
దూతలారా పూర్వ భక్తులారా – దేవుని స్తుతియించుడి
పరమందు పరిశుద్ధులు – ఎల్లరు స్తుతియించుడి ॥రా॥

**412**

పః: హల్లెలూయ స్తుతి మహిమ
ఎల్లప్పుడు దేవుని కిచ్చెదము

ఆ... హల్లెలూయ... హల్లెలూయ... హల్లెలూయ...

1. అల సైన్యమునకు అధిపతియైన
ఆ దేవుని స్తుతించెదము
అలసంద్రములను దాటించిన
ఆ యెహోవాను స్తుతించెదము ॥హల్లె॥

2. ఆకాశము నుండి మన్నాను పంపిన
ఆ దేవుని స్తుతించెదము
బండ నుండి మధుర జలమును
పంపిన ఆ దేవుని స్తుతించెదము ॥హల్లె॥

**413**

ప॥: హోసన్ననుచూ – స్తుతి పాడుచూ
సీయోనుకు – చేరెదం
హోసన్న – హోసన్న – హోసన్న – హోసన్న (2)

1. ఈలోక యాత్రలో – బాటసారులం
ఈ జీవన కడలిలో – పరదేశులం
క్షణ భంగురం – ఈక్షయ జీవితం
అక్షయ నగరం – మనకు శాశ్వతం ॥హోసన్న॥

2. మన్నయిన ఈ దేహం – మహిమ రూపమై
ధవళవర్ణ వస్త్రములు – ధరియించెదం
నాధుడేసుకు – నవవధువులం
నీతిపాలనలో – యువరాణులం ॥హోసన్న॥

3. ప్రతిభాష్ప బిందువును తుడిచివేయును
చింతలన్ని తీర్చి చెంతనిలచును
ఆకలి లేదు దప్పికలేదు
ఆహా – మన యేసులో నిత్యానందం ॥హోసన్న॥

**414**

ప॥: హల్లెలుయా, హల్లెలుయా స్తోత్రములు ॥4॥

1. రాజుల రాజా ప్రభువుల ప్రభువా రానైయున్నవాడా ॥2॥
మహిమ మహిమ ఆ యేసుకే –
మహిమ మహిమ మన యేసుకే ॥2॥

2. కొండలలో లోయలలో జీవులలో ఆ జలములలో ॥2॥ ॥మహిమ॥

3. సూర్యునిలో, చంద్రునిలో, తారలలో ఆకాశములో ॥2॥ ॥మహిమ॥

4. ఆశ్చర్యకరుడా – ఆదిసంభూతుడా
యుగయుగముల నిత్యుడా ॥2॥ ॥మహిమ॥

5. ప్రేమస్వరూపుడా శాంతిస్వరూపుడా
కరుణామయుడవుగా ॥2॥ ॥మహిమ॥

**415**

ప॥: క్షణికమైన బ్రతుకు పైన తపన ఎందుకు
నాది నాది నాదనే వాదనెందుకు, వేదనెందుకు
ఏది నీది కాదుగా నిఖిల యందునా
నీ బ్రతుకు ఎపుడు ముగియునో నీకు తెలియునా?

1. కులము బలము ధనము ఘనము ఏది నిఖరము
అంద చంద బంధువర్గమేది నిలుచును
కాని దాని కొఱకు నీవు కాలుదువ్వుచూ
కలసి రాలేదని కలత చెందకూ ॥క్షణి॥

2. నిత్యమైన రాజ్యమొకటి ఉంది తెలియునా
సత్యమైన పాలనయే జరుగునచ్చట
యేసుక్రీస్తు ఎల్లవేళ రాజ్యమేలగా
నీతి న్యాయములు ఎపుడు నిలిచి యుండును ॥క్షణి॥

3. పాపకూప లోకమందు పరితపించగా
శాపకూప తత్వమైన బ్రతుకు ఎందుకూ

ప్రాణ ప్రియుడు యేసు శరణు కోరివేడిన
చేర్చి నిన్ను పరలోక రాజ్యమందునా ॥క్షణి॥

**416**

పః: క్షమియించుము ఓ ప్రభువా – పడిపోతిని నిను వీడి
నా హృదయమును కడిగి – పవిత్రుని చేయు ప్రభూ

1. నీ సన్నిధినే వదలి – అపవాదికి లోనైతీ
తెగిపోయిన పటమువలె – పయనించితి శూన్యములో ॥క్షమి॥

2. నిను వీడిన నా మనసు – వేసారెను వేదనతో
చిగురించని మోడువలె – వాడెను నా జీవితము ॥క్షమి॥

3. ఆ కల్వరి రక్తములో నను శుద్ధుని చేయుమయా
కలుషములను ఎడబాసి – నిలుపుము నీ మార్గములో ॥క్షమి॥

4. నశియించిన నా ఆత్మన్ – రక్షించుము ఓ దేవా
శుద్ధాత్మని నా కొసగి – నడుపుము నీ సత్యములో ॥క్షమి॥

5. నను దీక్షతో ప్రేమించి – నా కొరకై మరణించి
నా పాపము హరియించు – నా భారము తొలగించు ॥క్షమి॥

6. నేనున్నది ప్రభులోనే – నా ప్రాణము ప్రభుకొరకే
నా కాపరి యేసేలే – నాకే కొదువను లేదు ॥క్షమి॥

**417**

పః: చెవులు ఉన్నాయా – వినే చెవులు ఉన్నాయా ॥2॥
ఫస్ట్ వినాలి నెక్స్ట్ నమ్మాలి ॥2॥
చెవులు ఉంటే తప్పక నీవు వినాలి ॥2॥ ॥చెవులు॥
వినూ ఇదే ఆఫర్ వినకపోతే డేంజర్
యేసు మాట వింటే నీవు బ్రతుకుతావు ॥2॥

1. సాతాను మాటలా దేవుని మాటలా
ఏది వింటావు ఏమి చేస్తావు
కాకి విన్నది చేప విన్నది – గాడిద విన్నది సృష్టి విన్నది ॥2॥

యేసయ్యా విన్నాడు ప్రాణం పెట్టాడు – వింటేనే రక్షణ

యేసు కర్పణా ॥చెవులు॥

2. ఫ్రెండ్స్ మాటలా పేరెంట్స్ మాటలా

ఏది వింటావు ఏది చేస్తావు

బూతు మాటలా సినిమా పాటలా?

వద్దు బాబోయ్ దురద చెవులు ॥2॥ ॥బూతు॥

దేవుని మాటలు వినే చెవులు ఉండాలనీ

బైబిల్‌లో మనకోసం వ్రాయబడినదీ ॥చెవులు॥

## 418

ప॥: ముద్దులొలికే చిన్ని నోటితో

మృదువైన పెదవులతో

అబద్ధాలు చెప్పొద్దు

నిజమే చెప్పాలి

1. అబద్ధమాడిన గెహాజీ – కుష్ఠరోగి అయ్యాడు

అననీయ సఫీర చచ్చిపోయారు

అబద్ధాలు నేర్పువాడు – మన విరోధి సాతానే

అబద్ధమాడిన వారు – అగ్నిగుండములో పడతారు ॥ముద్దు॥

2. సత్యమంటే యేసయ్యే – సత్యసాక్షి అయ్యాడు

సత్యమునే చెప్పాడు – సిలువపై మరణించాడు

ప్రాణం పోతున్నాగానీ నిజమే చెప్పాలి

దేవుని మెప్పుని కోరాలి – జీవ కిరీటం పొందాలి ॥ముద్దు॥